SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

నరసింహంపంతులు, ఎ. వి.

విజ్జలదేవి : సౌందర్య తిలక

మద్రాసు, 1915

Record no. 472

Narasiṃhampantulu, E. Vi.

Vijjaladēvi : saundarya tilaka

Madrāsu, 1915

Record no. 472

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

నరసింహంపంతులు, ఎ. వి.

విజ్జలదేవి : సౌందర్య తిలక / ఎ.వి. నరసింహంపంతులుగారిచే రచింపఁబడినది.- మద్రాసు : ఎ.వి. నరసింహంపంతులు, 1915.

xiv, 306 p. :ports. ;17 cm.

Record no. 472

Narasiṃhampantulu, E. Vi.

Vijjaladēvi : saundarya tilaka / E.Vi. Narasiṃhampantulugāricē racimpam̐baḍinadi.- Madrāsu : E.Vi. Narasiṃhampantulu, 1915.

xiv, 306 p. :ports. ;17 cm.

Record no. 472

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

సారస్వత నికేతనము
వేటపాలెం
పుస్తకము పేరు విజ్జలదేవి
గ్రంథకర్త ఎ. వి. నరసింహం పంతులుగారు
పుస్తకము సంఖ్య 3261 వర్గ సంఖ్య

The Novel Publishing House Series

EDITED BY

Y. CHENCHURAMIAH.

శ్రీ

నవలాగ్రంథమాల. ప్రథమ కుసుమః

విజ్జలదేవి

(సౌందర్యతిలక.)

ఇది

చెన్నపురి దొరతనమువారి స్త్రీలకళాశాలయందు

ఆంధ్రపండితులగు

ఎ. వి. నరసింహంపంతులుగారిచే

రచింపఁబడినది.

నవలాగ్రంథమాలాధికారులచే

ప్రకటితము.

మద్రాసు.

1915

మ్య సంగృహీతము]

భావగర్భంబునవ నన్నుఁ ♦ బరఁగఁ దాల్చి
ప్రౌఢిఁ గనయించె తనదుగు ♦ ణౌఘములను
ధన్యఁ గాఁ జేసి దనరిచె ♦ దాన, దీని
నాంధ్రమాతనుఁ జేసితి ♦ నంకితంబు ''

శ్రీ విజయనగర చక్రవర్తి మూరురాయర గండఁడు

శ్రీ కృష్ణదేవరాయలు.

ప్రభుత్వకాలము. క్రీ. శ. ౧౫౦౯—౧౫౩౦.

" తుళువ వంశ సుధాంభోధి—తుహినకరుఁడు చంద్రతమమూఁగ వినయశ—శ్చంద్రికలను
సాంధ్రలోకంబు దనియించె—యలరురాజు కృష్ణరాయఁడు నునువెకిను—కృష్ణుఁడగుదు."

శ్రీ

సంపాదకీయపీఠిక

ఆంధ్రప్రపంచమందు, రసికహృదయులగు పాఠక మహాశయుల మహారాజులును మెండుకొని మిక్కుటముగ భాషనభిమానించెదరు. ఆ యుదారభావనైపుణిచే వాక్ప్రౌఢిమ దనరార నేనాటిలోకమునైన దాద్రూప్యముగఁ గాన్పించు ధిషణీ నిధులు సైతము వెలయుచున్నా[illegible]

ఇట్టిసౌకర్యము లేర్పడియును, ఏలకో నాగరికాగ్రగణ్యయగు వ యాంధ్రభాష తక్కిన భాషలకంటె మేలిమి నొందకున్నది. ఇట్టిలోప గుర్తెఱిఁగి, ధనసంపన్నులకును విద్యానిధులకును మధ్యవర్తులుగా ని[illegible] కొన్నిగ్రంథమాలలయొక్క అధికారులు దమకు శక్యమయినంత భాషా[illegible] చేయుచునే యున్నారు.

ఐనను, నాగరకము క్షణక్షణాభివృద్ధినొందు నిక్కాలమున నట్టి పరిశ్రమ యాఁగకుండుట లోకవిదితము. కాఁబట్టియే మేము భాషనలరింటకై యత్నించి, నవలాగ్రంథమాల పేరఁ గార్యాలయము స్థాపించి, పని ప్రారంభించినారము. సర్వవిధముల చమత్కారధర్మములును, పెక్కురీత్త యుద్గుణములును బుంజీభవించిన చిత్రప్రబంధమే నవలయగుచున్నదిగా భాషాపోష[illegible]రకట్టి గ్రంథములఁ బ్రచురించుటయే కర్తవ్యమని మామతము. [illegible]శయుల మతము సైతమట్టిదే యగును.

[illegible]ంధ్రమునకు శాశ్వతమైన మహోపకార మొనరించిన, ఆంధ్ర భోజుండగు కృష్ణదేవరాయల పరిపాలనమున మనదేశమెట్టి స్థితియందుండెనో, యెట్టినాగరకమున దైవారుచుండెనో, విశదీకరించు, విజ్జలదే[illegible]ను మానవలా గ్రంథమాలకుఁ బ్రథమప్రసూనముగ సమర్పిం[illegible] మహనీయుల సమక్షమందుంచెదము.

20.

ఇవ్విధముగానే యాంధ్రకల్పద్రుమమున వైదుష్యఖనుల భావదో
ంబునంజేసి యుప్పతిల్లు ప్రసూనములను మూఁడు నెలల కొకటివంతున
యింప నుద్దేశించి యుండువారము. మా ప్రయాసపాటు, పాఠక మహా
యులకును మహారాజులకును అంగీకార యోగ్యమై వారియాదరము
ప్క గలుగునను నమ్మకమే మాయుద్యమమునకుఁ బ్రోత్సాహ మిచ్చు
న్నది.

సంపాదకుడు.

విషయసూచిక

సంఖ్య.

1. గుప్తసహవాసము ... ...
2. తానొకటి దలఁచిన దైవమొకటి దలఁచును ...
3. పయోముఖ విషకుంభము ... ...
4. క్షుద్రులకెన్నఁడు క్షేమము గలుగదు ... ...
5. తలకువచ్చినది తలపాగతో పోయినట్లు ... ...
6. బుద్ధి కర్మానుసారము ... ...
7. దుష్కాలమునకు బుద్ధియు మందగించును ... ...
8. చెఱుపఁదలఁచిన వారే చెడుదురు ...
9. వినాశకాలే విపరీతబుద్ధిః ...
10. ఘనులకు ప్రభునాజ్ఞయె కర్తవ్యము ...
11. ఆహా! చిలుక చనిపోవునప్పుడు జాతిమాఁట మఱచునా
12. కామానాయకుని మేనత్త కూఁతురే విజ్జలదేవి
13. దారిద్ర్య మెట్టి నైచ్యములకును లోఁగఁజేయునుగదా
14. తెక్కరింపఁబోయి వెల్లగిలఁబడినట్లు ... ...
15. చేతికందినది నోటి కందకపోయెను ... ...
16. వెన్నయెత్తి వచ్చునప్పుడు కుండ పగిలినది ...
17. ఈనునంతదాఁకఁ గాచియుండి నక్కలపాఁత బెట్టినట్లు...
18. ఆశాభంగము ... ...
19. అంతకునకు నొకయంతకుఁడు గలఁడు ... ...
20. సౌహార్దమహిమ ... ...

పుట.

...ాధి...	... ...	187
...గల్గుటయందును విశ్వాసము	... ...	191
...దిస్థితి శాకయం దేదో మర్మమున్నది	...	195
...దుర్వ్యవసాయ ఫలము దుఃఖము	... :	201
సౌందర్యతిలక కాలపాశములకుఁ జిక్కెను	...	207
...ఉపాయమువలని ప్రయోజనము	... ...	217
...కున్నవానికి చెడుగుబుద్ధి	... ...	226
...ధర్మమున కన్నంటికైనను దండనము గల్గును	...	232
ఆహా! వారి పురుషకారమునకు దైవము సహ్కరించినది	...	237
ఒడంబడికగండ దళపతి ప్రయాస ఫలించినది	...	241
అహా! సంయోగ వియోగము లీశ్వరాధీనములు	...	250
...వనుం... [illegible]		261
[illegible]		[illegible]
[illegible]		[illegible]



ఉపోద్ఘాతము

"ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అను వాక్యరూపి భగవద్గీతలోనిది. కాఁబట్టియే, ధర్మస్థాపనమునకుఁ బాటుపడినట్టి ప్రత్యక్షత్రియునిఁ బ్రత్యాచార్య పురుషుని భగవత్స్వరూపునిఁగా హిందువులిప్పటికి నమ్ముచున్నారు, ప్రజలలోని క్షోభల మాన్చి ధర్మసంస్థాపనము చేయు మహనీయుఁ డీశ్వర ప్రతిభుఁడనుటచేతఁ బొరపాటు గ[illegible].

సూక్ష్మ పరిశీలనము చేయుచోఁ గాలానుగములగు విపత్తు[illegible]లను, వాని యుద్ధరణమునకు మహాపురుషుల యవతారములను వాని యొక్క [illegible]స్త కార్యములను విశదీకరించు చరిత్రము గ్రంథములవల్ల వెల్లడి యగుచు యున్నది. ఆ యా కాలములయందు దుప్పతిల్లిన గ్రంథసముదాయము వే[illegible] దేశచరిత్రమును వెల్లడిపఱచుచుండ భరతఖండమునకుఁ బ్రత్యేక చరిత్ర గ్రంథము లేదనియుఁ జరిత్ర రచనమునకుఁ బరికరములు చాలవనియు నుడువుట ప్రశంసార్హములయిన యంశములు గావు. హిందూదేశమునకుఁ దోఁచిన సంకటములను వాని నపనయించిన ఘను[illegible] యించుక మన మిచట విమర్శింతము.

విజ్ఞానాభివృద్ధియు సర్వసద్వస్తు సమృద్ధియుఁ గలిగి భూలోకస్వర్గమువలెఁ బ్రొల్లి యొకప్పుడు దనరారుచుండిన హిందూదేశమునకు గౌతమబుద్ధుని కాలమారంభము చేసికొనియే దౌర్భాగ్యము ప్రారంభించెన నవలయును. అతఁ డుదయించునంతకే యిందలి యార్యధర్మములు సుప్రసిద్ధములయిన కర్తవ్యనిష్ఠలను వహించి ప్రతిపక్షమతములను [illegible] దుర్వ్యాపకములుగఁ బరిఢవిల్లుచుండె ననుట నిర్వివాదాంశము

బౌద్ధమతము, హైందవ హృదయంబులలో సుస్థిరములుగ నిలకొన్న వైషయికాచారంబులకును, నిత్యనైమిత్తికానుష్ఠానములకును ప్రతిస్పర్థిగా జన్మించియున్న నతికాలముననే విజృంభించినది. బౌద్ధమత మహాప్రవాహోద్రేకము వర్ణవ్యవస్థలన్నియుఁ గొట్టుకొని పోవలసినదే. బౌద్ధమతము, పారమార్థిక ప్రపంచమునకు మహోపకార మాచరించినదని వేనోళ్లఁ బొగడక తప్పదు ఐనను, వ్యావహారికలోకము నభివృద్ధి కెంతయు నిరోధముచేసెను. జనులలో 'హిందువులు బౌద్ధులు' అను భేదముత్పత్తిల్లి పరస్పర ఘర్షణకలన దేశములోని సర్వుల బలసమగ్రతకు భంగమేర్పడె; సేనకూడుటలోడఁ ప్రభువులయందే శాంతముమేర శాత్రవ సహనము, హింసమేర శౌర్యవినాశము అనునవి గలిగినవి. కాఁబట్టియే, యవనాది (గ్రీకులు మొదలగు) విదేశీయులీ దేశమున సులభముగఁ బ్రవేశింపఁగలిగిరి.

ఎట్లుగా బౌద్ధమతవ్యాపకమువలన దేశమునకొక వినాశమేర్పడఁ ... వలంచి శౌర్యనిధులయిన సార్వభౌములు గొందఱును, మేధానిధులగు విపశ్చిద్వరులు గొందఱును అప్పుడప్పుడుద్భవించిరిగాని, దాని యుద్ధతి శంకర భగవత్పాదుల పరిశ్రమ వలన నుపశమిల్లినది గాదు. వారు, బౌద్ధమతోత్కృష్ట ధర్మములనైతము గొన్నిఁటి స్వీకరించి చాతుర్వర్ణ్యము ... ములుగా సనాతనముగ స్థాపించిరి. వారిచే సుస్థిరముగ స్థాపింపఁబడిన యద్వైతమహామత మప్రతిహత ఖ్యాతమై సర్వజన శ్లాఘాపాత్రమై యుండుచున్నది. పిదప, బౌద్ధమహామతోద్ధతికి క్షీణతగలిగి, దాని నామ ... యిప్పటికీదేశమునందు నామమాత్రావశిష్టముగ నున్నది.

పిమ్మట, దేశమొకటిగా ప్రజావిక్షోభ మొలంగి నెమ్మది చెందియుండెను. ఈ నెమ్మది చిరకాల మీదేశమున నిలకొనకగ జని మామూదుత్తర హిందూస్థానమును ప్రవేశించునంతవఱకు నేవెలయుచుండెననవలయును. పదపదు విదేశీయులు దండయాత్రలు వెడలివచ్చుచుండుటయు, రాష్ట్రములనేకములు మునుఁగుచుఁ దేలుచు మారుచు నుండుటయు జరిగినగాని యుత్తరహిందూస్థానమున కలవనుచుండెఁగాని, వింధ్యకు దక్షిణ

భూభాగమునకట్టి విప్లవము చిరకాలము తటస్థింపకయే యుండెను. గ... రాష్ట్రమునకు వేయిమైళ్ళదూరమునన్న సోమనాథమువఱకుఁ దన సైన్యములు నడిపించుకొని వచ్చిన మామూదునకు దక్షిణాపథము చాలదవ్వునుండెననుట దగిన సమ్మతిగాదు. ఆ ముహమ్మదీయ మహాయోధ ... తడవలను దండయాత్రలు వెడలి యుత్తరహిందూ దేశముపై దాడివెచున్న తరుణమున దక్షిణాపథమునందు రాజేంద్రచోడుని ప్రతాపమహోగ్రముగాఁ బ్రజ్వరిల్లి వాని శిఖలు, ఘాదిదేశము (బొందిల్ఖండవ బేహారము, సువర్ణభూమి (బర్మా) శ్రీవిషయనిక్కవరద్వీపములు (నికోబా అండమను దీవులు) లోనగువానిపై వ్యాపించి దేదీప్యముండెను. కావున మామూదు దక్షిణముపై దండయాత్ర వెడలలేకపోవుటయేగాక, యుత్తరహిందూస్థానమందైనను మహమ్మదీయ రాజ్యస్థాపనము చేయలేక పోయె. ఆకాలమునందొత్తరీయులు సైతము బలసమగ్రులుగనె యుండిరి. ఆ ... క్రింది నూదనమునుబట్టి, సమగ్రముగఁ దెలిసికొనవగును.

" When Rajaraja Chola died in A.D. 1013, the Chol Empire included in the north Kalinga (The Moder Vizag and Ganjam Districts) and in the west Gangava and Nalambavadi, that is almost the whole of the reg now known as the state of Mysore. Rajendra did n attempt to extend this vast empire during the first thre years after he ascended the throne. Between the fourt and fifth year of his reign he reduced to subjection Ida turai Nadu (Edatore in Mysore) Vanavasi (The ancien Banawasi in the North Kanara District) and Kollipakka (Kollipeke, one of the capitals of the Western Chalukya king Jayasimha) and pushed the frontiers of his empir up to the foot of the Western Ghats. Before the end o the eighth year he defeated the Kerala and Kadamb Kings, extending his empire to the shores of the Wester

ean Within the next two years he invaded the west-
1 Chalukya kingdom north of the Tungabadra and
rced king Jayasimha to retreat before his victorious
my.

"Elated by these successes in the wars with neigh-
uring princes he equipped his armies for a career of
nquest which is unparalleled in the annals of the Tamil
ngs. His veteran soldiers commanded by able generals
erthrew every obstacle on their march, and opposing
ngs were either captured or forced to flee from the
ttle-field. Indradan of the ancient lunar race was
iptured with all his family and treasures. Dharmapala
as defeated in a pitched battle. Ranasura and his forces
ere routed. Govindachandra who advanced at the
ead of his army "fell from his elephant and fled". as
ated in the curt language of the inscriptions Mahipala
King of Bengal)retreated in haste before the Chola army
bandoning his wives and treasures. The fortress of
hakkarakkoddam, the Kingdom of Madra race,the Kona
ountry, Panchapalli, the Sennadesa, Odda veshaya Ko-
alainadu Dakshina lata, Vangala desa,Uttara-lata,were
ll successively conquered and his troops did not rest till
hey reached the banks of the sacred Ganges. His thirst
or conquest was not however appealed by these brilliant
eats of his army, or by the immense expansion of his
mpire. He searched for new lands to be brought under
is sway. and fitted out a fleet of ships to carry his army
o the eastern shore of the Bay of Bengal which was
nown as the Suvarna Bhumi or the Golden land Land-
ng near the Pannai creek, one of the mouths of the

Irawady, his army proceeded up the river and seized t
King of Kedaram (The ancient capital of the Pro
Kingdom). The flourishing seaports of Takkolam a
Matama (Martaban) were taken and the whole of t
Kingdom which was named Sri Vishaya and Nikkavara
or the Nicobar and Andaman Islands were annexed
the Chola dominions.

పెక్కు సంవత్సరములకుఁ బిదప మహమ్మదు ఘోరీ, ఉత్తరహి
ందూస్థానమునందు మహమ్మదీయ రాజ్యము స్థాపింపఁగలిగెను గాని,
యోధుల వాహినులు, ఆంధ్రసార్వభౌముల ప్రతాప ప్రతిష్ఠముల
క్షీణింపవలసి వచ్చునని మోడి దక్షిణదిశకుఁ బ్రసరింపలేకపోయెను.

ఈతీరుగానే, కాలచోదితముగ దక్షిణాపథపు టుత్తర భూము
గొంతకాలము భామినీరాజ్యములయి, మహమ్మదీయాక్రాంతములయియు
యాదనున హిందువులు, తచ్ఛీల వేషభాషాదుల మగ్నతనొంది క్షీణింపఁ
శ్రీకృష్ణదేవరాయసార్వభౌముఁ డవతరించి, దౌర్భాగ్యోద్ధతి నెంతయో మా
వఱచి మతములను గ్రంథములను కర్ణాటకాంధ్ర భాషలను బరిపోషించె
ప్రజలలో సుఖసంతోషముల నభివృద్ధి పఱచెను.

పలుమాటలేల ! ఇటీవల దక్షిణహిందూస్థానమంతయు భయా
పితముగాఁ జేయుచు నిండలి హిందూసుందరుల మానధనమును, హైం
వాచార ప్రవిష్టుల మత ధర్మమును జూఱగొనుచు, మహమ్మదీ యేతరు
డన్న బాధించుచు లేదా యిస్లాము మత దీక్షనైనఁ బ్రసాదించుచు, వ
టలకు గవ్యముగాని యనువున విరంకుశాధికారమూని విజృంభించియు
'టిప్పూసుల్తాను' అనెడి శ్రీరంగపట్టణపు సింహకిశోరముయొక్క గర్వ
ద్ధతి నణఁచివైచి హిందువులకు నెమ్మది నొసఁగూర్చిన యాంగ్లేయప్ర
భువులు నరశాంపురుషులేకదా ! ప్రజాసుఖైకాను రక్తిగనువారు చిత్త
త్తియుఁ గల మహనీయు లీశ్వర ప్రతిభులనిన దోషమేమి ? టిప్పుసుల్తా

హోద్ధతికి నాంగ్లేయుల శౌర్యధను లడ్డపడరేని యిప్పటికి మన మెటు లగుమో బుద్ధిమంతుల యూహాపుఁ దప్పక పొడకట్టఁ గలదు.

మఱియు, నప్పటి యాంగ్లేయ ప్రభువులు, దము జయించిన రాజ్యము నూరు రాజసంతతి కొసఁగు తరుణమున, వైధవ్యపీడితలయి శేషించి యున్న రాజపత్నులు, దమ కృతజ్ఞతను దెలుపుచు నాంగ్లేయదొరతనము నకు వ్రాసిన శ్రీముఖమును జదివిరేని యిట్టివారికిని గంట నీరు చిప్పిలిక పోదు. అది యీనం దాత్రఁ గందోహమని యూహింపవలదగు.

"Your having conferred on our child the Govern-
ent of Mysore, Nagar and their dependencies, and
pointed Purniya to be the Dewan, has afforded us the
eatest happiness. Forty years have elapsed since our
vernment ceased. Now you have favored our boy with
e government of this country, and nominated Purniya
be his Dewan. We shall, while the sun and moon
ntinue, commit no offence against your government.
'e shall at all times consider ourselves as under your
otection and orders. Your having established us must
r ever be fresh in the memory of our posterity, from
e generation to another. Our offspring can never for-
t an attachment to your government, on whose support
e shall depend.

(Signed) **Lachtmi Ammani.**

24th June 7)9.

De.aji Ammani.

కావున నే ప్రజారక్షణా తత్పరులయి, లోకమున సర్వసమ్మత ధర్మ ములస్థాపించుచు, క్షీణించిన యుత్కృష్టధర్మమును నుద్ధరించుచుఁ బోలు చిన ఘనులు దప్పక యవతారపురుషులే యగుదురు. అట్టివారిలో నొక్కఁడైన శ్రీకృష్ణదేవసార్వభౌముని పరిపాలనమున దేశమున్న స్థితిని దెల్పి వివరించుటయే యీ నవలయొక్క ముఖ్యోద్దేశమగుచున్నది.

సాధారణముగాఁ జరిత్రములు వ్రాయుటకంటెను జరిత్రాత్మక నవలలు వ్రాయుటకై గ్రంథకర్త, తన గ్రంథపరికర సంపాదనార్థము, తత్కాలిక గ్రంథములను సునిశిత బుద్ధితోఁ బర్యాలోచింప వలసినది కర్తవ్యము. చరిత్రకారున కనుపయోగములగు విషయములు సైతము నవలఁ రచించువారి కమూల్య పరికరములగును. ఏలనఁగా, వేయిసంవత్సరములకు మున్ను జరిగిన సంగతులనుగూర్చి చరిత్రకారుఁడు గ్రంథముఖమున దెల్పఁ వలసిన యంశములు దేశస్థితి రాజకీయము, వాఙ్మయస్థితి, నాగరకస్థితి లోనగునవియే యగును. నవలాకారుఁడంతటితోఁ దృప్తినొందలేఁడు. ఆ కాలపు ప్రజలను గూర్చి భావించుకొని యప్పటి సామాన్య కుటుంబము వారియొక్కయు దిన చర్యను గూడ వ్రాయఁదగినవాఁడు. కాలచోదిత ములయిన స్థితిగతులను దెలిసికొనుటయందు మాత్ర మింత పాటుపడవల యును. ఇంకను గార్హ్యధర్మంబుల నేమి, రచనాచమత్కారముల యందేమి, లోకజ్ఞతయందేమి వేవిధంబులఁ దన ప్రగల్భతను గాన్పించవలయును పలుమాటలేల? చరిత్రరచనమునకును దృశ్య శ్రవ్య కావ్య రచనలకును వలసియున్నంతకంటె నిరుమిక్కిలి ప్రౌఢిమ యొకనవలకుపయోగింపవల యును. పైని జెప్పినట్లు విజ్ఞాన ప్రవరు లెంతయో పరిశ్రమచేసి యాంధ్రభా రతికిభూషణప్రాయంబులగు నవలలను వ్రాయుచున్నారు. గుణగ్రాహులైన తత్పరులు ధనవ్యయము చేసి ప్రకటించుచున్నారు. మహారసికహృదయులగు పాఠకమహనీయు లట్టివాని నాదరించుచున్నారు. ఇట్లు రసికమెచ్చు టను వెల్లివిరిసియున్న తరుణమున, నేలకో సుధీమణులపేరఁ దనరారువారు కొందఱు నవలలన్నఁ దలచీఁదరపడెదరు. వారికి వ్రాయునట్టి శక్తియుల వడకపోవుటయో, నవలాకారుల దౌర్భాగ్యమో చెప్పలేము గాని యిట్టి చిత్రప్రబంధ రచనకు వలసియున్న ప్రోత్సాహమునకొక శంకభంగమే ర్పడుచున్నది. నవలయనఁగానే వారి మోమునకు వికాసము దప్పెడి, నాయభిప్రాయమున గ్రంథకర్తయొక్క సర్వతోముఖశాస్త్రపరిచయమును సర్వంకష ప్రజ్ఞయు వహింపకయే చక్కని నవల యొసఁగఁజాలదు.

అభినవ కృష్ణుఁడనియు నాంధ్రభోజుఁడనియుఁ బ్రసిద్ధి వహించిన శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలమునందలి దేశపుస్థితిగతులను గూర్చి ...లుపునట్టియొక చిత్ర ప్రబంధము వ్రాసి యన్నవరతము పరిరక్షించుచున్న యాంధ్రమాతకు సమర్పించువాఁడను. దీనియౌన్నత్యమునుగూర్చి చర్చించు నవసరము పాఠకమహాశయుల ననుసరించుగాన నేను దానినిగూర్చి జోక్యము గలిగించుకొనుట లేదు.

గ్రంథకర్త.

శ్రీవేంకటేశాయనమః

విజ్జలదేవి

లేక,

సౌందర్యతిలక

1.-వ ప్రకరణము.

దుష్టసహవాసము.

విజయనగర సామ్రాజ్యమునకుఁ బశ్చిమోత్తరపు పొలిమేర, దట్టమయిన యడవులతోను బడమటి కనుమలు గుట్టలతోను గూడియుండును. ఆయడవులలో నొకదానియందే పదునాఱవ శతాబ్ద ప్రారంభమునందు మన యీ చరిత్ర ప్రారంభించుచున్నది.

సూర్యుఁడపరవారాశిలోఁ గ్రుంకులిడునట్టి సమయము దగ్గఱించుచుండెను. సంజకెంజాయ నలువలంకుల నిండి మెండుకొనఁగా, నాకసము నేత్రానంద కరముగా నుండెను గాని, అడవినడుమ, మూఢుని హృదయమువలెఁ గాఱు చీఁకట్లు గ్రమ్ముకొనెను. పక్షులు, కడుపార నేరఁదిని, యుల్లాసము పెల్లుబుకఁగ గర్భ సాయనముగ గాన సుధనించుచుఁ దమకులాయములను గూడఁ బోవుచుండినవి. ఈసాయంసమయమునందు నిర్జనంబయిన యయ్యడవిలో నొంటరిగా నొకఁడు గుఱ్ఱమెక్కికొని యెదుట నే గానవచ్చుచుండిన పర్వతపంక్తికి [illegible]

వానికి రమారమి యిరువదిసంవత్సరముల ప్రాయముండును సౌందర్యవంతుఁడనియే వానిని జెప్పవలయును. వాని నడుము ట్టునందొక ఖడ్గము వ్రేలాడుచుండెను. చేతుపాకి యొకటియు బెయొకటియునే యా ఖడ్గముగాక వాఁడు ధరించియుండిన యితర యుద్ధసాధనములు.

సర్వజన భయావహంబుగ, రాత్రిసమీపించుచుండినను, మహాఘోరమైన యావిపినమునందు వాఁడు దలఁచి వచ్చిన ప్రదేశము మిగుల దాపుననే యుండునట్లు, వానిమోముపైఁ దృప్తి చిహ్నములు గానవచ్చుచుండినవి. ఆదినము వేఁకువనే లేచి, యదిమొదలు విరామములేక దీర్ఘసంచారము చేయుచుండినవాఁడు గావున నలసియున్న తనశరీరమునకుఁ గొంత తెంపును గలిగింపఁ దలఁచి, తనకడ్డముగాఁ బాఱుచుండిన యేటిలోఁదిగి రెండుమూఁడు దోసిళ్ళ నీరుత్రాగి దప్పిదీర్చుకొని, తనగుఱ్ఱమునకును నీరుచూపి, మరల నా యశ్వమారోహించు వాఁడాయెను.

ఆప్రయాణికుఁడు ధరించియున్న యుడుపులే వానిని ధనవంతుఁడని దెలుపుచుండెను. ఇతరున కెట్టివానికిని ఆయడవిలో నొకయడుగెత్తి పెట్టుటకును శక్యముగాదు. అటులుండియు నా ప్రయాణికుఁడు, బాటను జక్కఁగా గుర్తెఱిఁగిన వానివలె దార్ఢ్య
శముగా సాగిపోవుచుండెను. కొన్నినిముసములలోనే, ఁగ: ఐన
దుట కాఱుమేఘములు గ్రమ్మినటులున్న గాఢాంధకా వా
మినుకు మినుకుమని వెలుఁగుచున్న చిన్నదీపకళికలు రెం వ్చు
నికిఁ గానవచ్చెను. ఆబాటసారి, ఆ చిన్నదివ్వెలు గా

చోటికిఁ జూటిగాఁ దనయశ్వమును బోనిచ్చుచుఁ దుదకా చోటును జేరి తన గుఱ్ఱమునుండి దిగెను.

అచ్చట, చిన్నవైనతోళ్ళగుడారములు గొన్ని వానికిఁ గానవచ్చినవి. ఆ గుడారములకు వెనుక ప్రక్కనఁ గట్టెలమంటలు వేయఁబడియుండినవి. ఆ మంటకు దాపునఁ బన్నిద్దఱు పురుషులు గూరుచుండి చలిఁ గాచుకొనుచుండిరి.

ఆ పురుషులు, చల్లాడములును దోలుటోపీలును దక్క మఱేమియు ధరించి యుండలేదు; ఒకరిని జూచిన మఱియొకరిని జూడవలసిన యవసరములేదు; వారందఱును దృఢగాత్రములతోడి భీకరాకారులు; ఈఁటెలు, చేతుపాకులు తరవారులు వారి సమీపమునందే యుండినవి. కరుణారసమన్న నెట్టిదో స్వప్నావస్థయందును వారికిఁ దెలిసియుండదు. వారెట్టి దుస్సాహసకార్యమునకును వెనుదీయక సాహసింపఁ గలరు; వీరా కాలమున, గోవా నగరమునుండి మచిలీబందరు దనుకఁ బ్రయాణముచేయు వర్తకులను బ్రయాణికులను భయకంపితులనుగాఁ జేయుచుండిన మనుష్య వానరములను బోలినదొంగలు.

మన బాటసారి, వారిని జూచి, మోమునఁ జిఱునగవంకురింపఁగా దాపునకుఁ బోయెను. వారు, వాని నింతకు మున్నే చూచి యున్నవారి వలెను, బరిచయముగల వారివలెను గన్పట్టించిరి.

ప్రయాణికుఁడు, వారిప్రార్థన చొప్పున నచ్చట కూర్చుండియు వారిని జూచి, "మనము సావకాశముగ మాటలాడుకొందము. నేను జాగుచేయక యిప్పుడే మీ నాయకునిఁ జూడవలసియున్నది" అనెను.

వెంటనే దొంగలలో నొకఁడు, "మీ కోరిక యట్లుండిన
ా వెంబడినే మీరు రావచ్చును" అని, వానిని బిలుచుకొని
ఖుంకను గ్రిక్కిఁగసి యున్న చెట్ల నడుమఁ దూఱి చుట్టి చుట్టి
కుదకే. యొక త్రోవను బోయెను. వారాతీరునఁ బది పదు
ఱు నిముసముల దనుకఁ బోవుచుండి, చీఁకటి యెడవిడువక
ఁపురము సేయుచున్న యొక మహోన్నత వృక్షచ్ఛాయ
మందు మినుకు మినుకుమనుచున్న యొక దీపకళికను గాంచిరి.
న బాటసారిని బిలుచుకొని పోయిన దొంగ, ఆవృక్షమున్న దె
నుగూర్చి యీల గొట్టెను. వెంటనే యచటనుండి మఱియొక
ఈలవారికి వినవచ్చెను. అంతట మహోగ్రాకారుఁడైన
స్త్రాయుధపాణి యొకఁడు వారున్న చోటికి సద్దుచేయక వచ్చి
లిచెను.

బాటసారిని బిలుచుకొని పోయిన చోరుఁడు, క్రొత్తగా
వచ్చిన దొంగకు వాని నప్పగించి 'ఈ ప్రయాణికుఁడు మన యజ
మానుని దర్శింపవలయునఁట; పిలుచుకొనిపోయి యాతని వద్ద
వదలుము' అని, తానున్న చోటికి మరలెను.

వాఁడా బాటసారిని చిన్న దీపకళిక గానవచ్చిన చోటికిఁ బిలు
చుకొనిపోయి, యచట నున్న గుడారములలో నొకదాని వెలుపల
నిలుచుండి, 'ఇంక మీ రీ గుడారములోనికిఁ బోయి వారిని
దర్శింప వచ్చును' అని తా నచ్చోటనే నిలుచు వాఁడయ్యెను.

ఈ గుడారము, మనమింతకుమున్ను దెలిసికొని యుండి
గుడారములకంటెఁ బెద్దదిగాను బట్టుపగ్గములతోను బదను వెట్టి
తోలులతోను నిర్మితమయియుండెను. లోవైపున నేలపై రత్న
కంబళములు పఱచియుండిరి. అందొక ప్రక్క పట్టుమెత్తయు నొ

గుదిండులును వెలయుచుండినవి. ఆ మెత్తపై నొకపురుషుఁ
మిగుల ఠీవిగలిగి కూరుచుండియుండెను. వానిప్రక్కలయందు
రత్నఖచితములయిన పిడులనుగల రెండు ఖడ్గములును, ఈ[illegible]
రెండును, రెండు తుపాకులును నుండినవి. [illegible]
సాధనములు డేరాలోని పటభిత్తిక పొడుగు[illegible]

ఆ చర్మకుటీరమున నున్న పురుషుఁడు [illegible]
ప్పది సంవత్సరముల ప్రాయమువాఁడు, [illegible]
ఱేఁడుగానుండినప్పటికిని, మిగులఁ దేజోవంతుఁడుగాను సింహ
సంహననుఁడు గాను నుండెను. ధైర్యమున నచలసదృశుఁ డనుట
పొరపాటుగాదు. అతఁడు చుఱచుఱమని చూచు చూపు
చూపఱ గుండియలను బ్రద్దలు గావింప నోఁపును. చూపుచే
తనే యెట్టి వాని నైనను స్వవశమునకుఁ దెచ్చుకొని పరిపాలిం
నోపు పాటవముగల వాఁడు. ఆ కాలమున 'జయసింహుఁడు' అను
వానిపేరు. దక్షిణానులోని యెట్టివానికిని గుండియ కదుర
పుట్టింపక మానదు. వానిపేరిని విన్నచో నేడ్చునట్టి బిడ్డఁడు సై
తము భయవిహ్వలుఁడై నోరుమూయును.

ఆ జయసింహుఁడు, బాటసారిని జూడఁగానే, మందహాస
ముచే మోము వికసింపఁగా. 'ఓయి వీరభద్రుఁడా! నీ విప్పుడే
యిచ్చటికి వచ్చుచున్నట్లున్నది. నీవుపట్టుకొని వచ్చిన వింతసంగతి
యేమి?' అని ప్రశ్నించెను. అందులకు మన ప్రయాణికుఁడు:--

అయ్యా, నాయకుఁడ! ఇప్పుడే వచ్చినాను. విషయములన్ని
ను నిదివఱకుఁ దృప్తికరములుగానే యున్నవి. మీ రానతిచ్చి
నలే రత్నాంగుళీయము రాణిగారికి సమర్పించితిని. ఆబిడ, కృష్ణా
ఌముత్తరపు టొడ్డు నొడ్డుకొని యే పయనముచేయునట్లు దిట్ట

అచితిని. ఆయువతి మితపరివారముతో బెల్‌గామునుండి కదలి
పోయెను. ఆబిడ, యుద్దేశించిన ప్రదేశమును జేరుట కీయడవి
రాఁదుగానే పోవలయును, ఇఁకమీఁద జరుగవలసిన పనులు
మా పరివారము వారి సాహస సామర్థ్యముల నిరీక్షించు
చున్నవి''అనెను.

జ.—ఇన్ని శ్రమలు లేక నేను జెప్పిన చొప్పుననే యీ
యుంగరము నాచేతఁ బెట్టియుందు వేని మన యభీప్సితమింత కే
నాగి యుండును. అయినను. నీవుచెప్పిన ప్రబలములయిన
కారణముల నుద్దేశించి యీపద్ధతిని చేపదలవలసి వచ్చెను. నీ
వ్పుడును, ఇంతకుఁ బూర్వమును జెప్పియున్న సంగతులన్నియు
నిజమని నమ్మవచ్చునే కదా!

వీ.—(ఆ మాటలకించుక విషణ్ణుఁడై) అయ్యా, నాయ
కుఁడ! నేనేల వ్యర్థపుఁ బనులకిట్లు ప్రయాసపడవలయును? మీ
చిత్తమునకు సమ్మతమగునేని, మఱియొక తడవకును జెప్పెదను.
అవధానముగలిగి వినఁగోరెద. బెల్గామునకుఁ బ్రకృతపురాణియు
...రకర్ణరాయనికి మనుమరాలును నగు విజ్జలదేవికిఁ బెద్ద మేన
మామ యే ముదగల్లును బరిపాలించుచుండెను. ఇటీవల నారా
జ్యము తురుష్కాక్రాంతమయ్యెను గదా! ముదగల్లువిభుఁడైన
నరసింహరాయఁడు బిజపూరు మహమ్మదీయులతోఁ బోరి రణ
నిహతుఁడాయెను. ఆతనికి బాహ్యప్రాణమనఁ దగియుండిన యీ
కని మంత్రి కొండారెడ్డిగారు, వార్ధక్యదశయందింకను జీవిం
చియుండువారు. వారికోరికే, ముదగల్లు ప్రాంతారణ్యమున
నందఱచే శ్లాఘింపఁదగిన భూలోకనందనమునకు మార్గము దెలి
యును. ఆనందనమునందు షడృతువు లొద్దికగలిగి మెల...

చుండు ననుట యతిశయోక్తి గాదు. దాని చుట్టునున్న గుట్ట
గవులలో, ముదగల్లు విభుని బొక్కసమంతయు నున్నది. మఱియు
రత్నముల రాసులును, నానావిధాయుధముల ప్రోవులును
నున్నవనుట సత్యమే. కొండారెడ్డిగారు, సాలుకు రెండుతడవల
కచ్చటి కేఁగి కొన్నాళ్ళచ్చటఁ గడిపి వచ్చుచుండుటనాకుఁ దె
లియును ఆ వైనమునాకుఁ దెలియఁ బట్టియే వారి నాశ్రయించి
తిని. ప్రకృతము, ఆ వనమునకు మార్గము దెలుపు నిమిత్తమే
వారా కన్యకను రావింప నన్నుఁ బంచిరి. ఈ మాటలయందు
మీరు సందేహింపఁగల పలుకొక్కటియును లేదు.

జ.—వీరభద్రుఁడా! నీ మాటలను నేను సందేహించె
నని దలఁపకుము. నేనిదివఱకు వినియున్నదానికిని నీవు చెప్పు
దానికిని దారతమ్య మించుకంతయు లేదు. అయినను, నా
సందర్భముల ననుసరించి, యొకతడవకు రెండుతడవలుగా నిన్ను
డిగి విషయమును నిర్ణయించుకొనవలసి యున్నది. నీ మాటల
యందు నాకు విశ్వాసములేక పోవునా? నీవు నాయొద్దనే
యీరేయి గడుపుము; ఉదయముకాఁగానే లేచి ముదగల్లునకు
బయనము కావచ్చును.

వీరభద్రుఁడు, జయసింహునితోడఁ రాత్రిభోజనము జేసి
ఆ దొంగలజేని యిచ్చచొప్పున నాయడవియందే రేయి
గడపువాఁడాయెను.

2-వ ప్రకరణము

తానొకటిదలచిన దైవమొకటిదలంచును

పై సంభవము జరిగిన మూఁడవదినము, ప్రాతఃకాలమున గాయడవియందే దిగువఁ జెప్పనట్టి యొక వింతసంగతి జరిగి ను. ఆ దివసము వసంతర్తువులోనిది గావునఁ దటాకములు ర్మలవాఃపూర పరిపూరితములయి యొసఁగుచుండెను. అందలి హరించు జలవిహంగమ నివహంబులు, మిధున మిధునంబు ంగ, జతలుగూడి వినోదించుచుండినవి. సంతోషసమన్విత చిత్త ములయి మయూరనికరములు మహోల్లాస జనకంబులుగఁ ంకరించుచు నర్తించుచుఁ దమ యానందము వెల్లడిపఱచు ండెను, వృక్షశాఖాగ్రము లధిష్ఠించి పిక నికరంబులు కర్ణ పాయనంబుగఁ గూజితములు సలుపుచుండెను. శుకములును గారికలును మనోజ్ఞతమంబుగ గానసుధనించుచుండినవి. వన పుష్ప సౌరభంబులను భరించి మందమారుతము హృదయా హ్లాద జనకముగా నడయాడుచుండెను. ఫలవృక్షముల యందం టనుబండ్లుపండి నేత్రపర్వముగ నెసఁగుచుండెను.

ఇట్టితరుణమునం దా యడవిలోనుండి రాయచూరికిఁ బోవు మార్గమున నొకవైపున నున్న పెద్ద పొదచాటున నాయుధపాణు ంగు పురుషు లార్గురు దాఁగియుండిరి. వారిపార్శ్వమున నే మాఱు గుఱ్ఱములు పచ్చికమేయుచు నడయాడుచుండెను. పాఠ కులారా! వీరు మీకు నపరిచితులుగారే! వీరు జయసింహుని కటపర్గమును జేరిన దొంగలు.

ఆ యార్గురిలో నధికారి యగువానికి వీరప్పయని పేరు. వాఁడు తక్కినవారినిజూచి—'మిత్రులారా! మన ముద్దేశించి

వచ్చిన కార్యమునకుఁ గాలము సమీపించినది. మన యజమ నుఁ డానతిచ్చిన యాజ్ఞలను మీ కింకఁ దెలిపెదను. పరాకు వినుఁడు. మీ రారీతికిఁ గొంచెమయినను బొరపాటులేక మెల వలయును. కొంత యశ్రద్ధతో మెలఁగి కార్యము చిన్నపు తిరా, మనయజమానుని దండన ఘోరముగా నుండు న టను గూర్చి నేను మీకు మండలింపవలసిన పనిలేదు' చెప్పుచుండఁగానే, మఱియొకఁడు వీరప్పను జూచి.—

మిత్రుఁడా! ఇప్పుడు మనమేసంగతిని గూర్చి పాటుప బోయెదము? రెండుమూఁడు తడవలుగా మన యజమానుని మంతనము లాడిపోవుచుండు వీరభద్రుఁడను వాఁ డెవఁడ నీకు సమస్తము దెలిసియుండునే కద!

వీ.—హితులారా! నేను మన యజమానునకుఁ గుడి మును బోలినవాఁడ ననుట యసత్యముగాదు. అట్టి నాకు నే మీ విషయము లన్నియుఁ గొత్తలుగానే యున్నవి. ఈ సం తులయందు మీ కెంతమాత్రము దెలియునో యంతమట్టున నాకును దెలియునని దృఢముగాఁ జెప్పఁగలను. అటులుండి విశేషముగా నేనూహించిన విషయము లొకటిరెండు లేకపో మనము 'సయ్యాదు మర్ఘాయరు' విషయముగా నాజ్ఞాపిం బడినప్పుడు, మఱియొక దొంగల తండమును జూచి మన నా కుఁడు చెప్పిన మాటలను మీరుకూడ వినియున్నారు గదా! యేర్పాటులన్నియు వీరభద్రుని కొఱకుఁ జేయఁబడిన పని నమ్మెదను. మన కీయంశముతో జోక్యమెంతమాత్రము లేద ఇంక మనమువచ్చిన పనిపై గమనము చెల్లింతము. ఇప్పుడ ఒక వీరుఁ డిరువురు భటులతో నీమార్గముగానే, బిజాపూరినుం

మునమై విజయనగరరాష్ట్రమునకుఁ బోవుచున్నాఁడు. మన
ఆ ముప్పురినిఁ బ్రాణములతోఁ బట్టుకొనిపోయి మన నాయ
కకు సమర్పింపవలయును. మన జీవముల కపాయముగలుగు
న్నుండిననే గాని వారిని జంపుటకు సాహసింపరాదు. వారిని
ప్రాణములతో సమర్పించిననే గాని మన యజమానునకు
తుష్టిగలుగదు. తెలిసెనా? నాయకుని యాజ్ఞలను జ్ఞప్తి
యుంచికొనుఁడు. నేను వాడుకచొప్పున తరుణముదెలిసి రెండు
వవల కీలగొట్టుదును. మొదటి యీలకు మీరు సంసిద్ధులు
వలయును; రెండవ యీలకుఁ బనికిఁ బ్రారంభింపవలయును."

ఇట్లు వీరప్ప చెప్పి ముగించునంతకే గుఱ్ఱపుగిట్టల ధ్వని
డ్డకు వినవచ్చెను. ఇంతలో ముప్పు రాశ్వికులు, ఒకరివెంబడి
కరుగా వారు పొంగియున్న బాటమీఁదుగానే వచ్చుచుండిరి.
రి రాకను జూచి వీరప్ప.—

మిత్రులారా! ఇదిగో, వచ్చుచున్నారే, వీరే; జాగ్రత్త

తత్క్షణమే యాదొంగలు దమతమ గుఱ్ఱముల యొద్దకుఁ
యి నిలిచిరి.

ప్రయాణికులు ముప్పురును నిర్మలహృదయులయి, ఒండొ
లతో సంతోష సల్లాపములు సలిపికొనుచు దొంగలు దాఁగి
న్నచోటిని దగ్గఱించిరి.

ఒకటిరెండు నిమిషములలో వీరప్ప యొకయీలఁ గొట్టెను
ంటనే దొంగలందఱును దమతమ యశ్వములనధిష్ఠించిరి.
ఱియొకటి రెండు నిమిషములలోనే యింకొక యీలకొట్టెను
వేళ కాప్రయాణికులు వారుదాఁగి యున్నపొదకు దాపుగా
చ్చివేసిరి

వీరప్ప రెండవతడవ కీలగొట్టఁగానే యందఱు అశ్వముఁ
నెక్కిరి. సింహము గర్జించిన చో, మహారణ్య గర్భమునందఁ
జంతుసంతానములు వెల్లు ద్రుల్లి భీతివశములయి యెట్లు ప
గలునాఁటునో యావిధముగా నా దొంగలు, తమ తత్తగుల
వాయువేగ మనోవేగముల ననుకరించెడినోయన నడవిలోని పొ
లలోను జెట్ల సందులలోను వంకరటింకరలుగాఁ దమయశ్వ
ములను బోనిచ్చుచు, మెఱుపుమెఱసి నట్లా యాగ్గురును ముప్పు
రు బాటసారులను జుట్టుకొనిరి. అందు మొదటఁ బోవుచుండి
నానిని వీరప్పయు మఱియొక దొంగయునుగాఁ బట్ట నుద్య
మించిరి తక్కిన యిరువురుని మిగిలిన నలువురు దొంగల
దాఁకిరి.

ఇవ్విధముగా నా దొంగలు, తమ్మున్నటులుండి చుట్టుకొ
గానే, యా జోదులు, జెప్పపాటు కాలములో, కోశములను
ఖడ్గములఁ గుడిచేతులకును చేతుపాకుల నెడమచేతులకును దెచ్చు
కొనఁ గలిగిరి. ఆ ముప్పురు శూరులు దమ్ముఁ జుట్టుకొని యున్న
దొంగలలో ముప్పురిని దుపాకులుగాల్చి నేలఁగెడిపిరి. వీరప్ప
తన సహచరుల పాటునుజూచి, మహోగ్రుఁడై కోశమునుండి
ఖడ్గముదూసికొని యాశూరునితో ఘోరముగాఁ బోరఁదొడఁ
గెను. గుఱ్ఱముల మీఁదనుండు నట్లే యాయిరువురకును నైద
నిముసముల దనుక యుద్ధముజరిగెను. ఇంతలోఁ దక్కిన బాట
సారులతోఁ బోరుచుండిన యిరువురు దొంగలకు బలమగుఁ
గాయములు దగిలెను. ఆ దుస్థితిని వీరప్పగాంచి, తమపరిభాష
తో 'జీవములను గాఁపాడికొనుఁడు' అని తన నెయ్యురను
హెచ్చరిక గొలిపెను. వారికిఁ దనయానతి

పగుటకేమో చెప్పశక్యము గాదు గాని యందఱకు ముందు ాఁ దాను బాఱిపోవువాఁ డాయెను, ఇవ్విధముగా నాదొం లు క్షణములోనే యాబాటసారులు ముగ్వురి బారికిఁ దమ మూర్గురురిలో ముగ్వురిని సమర్పించి మరలి చూడక పలా యితు లయిరి.

మహాశూర నిధులగు నా ముగ్వురా శ్వికులకు నీశ్వరాను గహమున హఠాత్తుగఁ దగిలిన యాపద దప్పెను. వారిలో మొదట నేఁగుచుండిన వీరుఁడు, విజయనగర సామ్రాజ్యాధిపతి యగు శ్రీకృష్ణదేవసార్వభౌముని కుడిభుజమునుబోలి, మహో ద్దండపరాక్రమ నిధియైన సేనాని కామానాయకుఁడు. ఆతని [illegible] వచ్చు నిరువురును గ్రమముగాఁ ద్ర్యంబకరావు, కొండమ యను మహాయోధులు. ఆ శౌర్యనిధులు ముగ్వురును దమ సార్వభౌముని యాజ్ఞలను నిర్వర్తింప, మాఱువేసములను బూని బిజపూరు సుల్తానయిన 'ఇస్మాయిల్ ఆదిల్ షాహా' యొద్దకు రాయబారమేఁగి, మరలి తమరాష్ట్రమునకు వచ్చు చుండిరి. సామ్రాజ్యము ననుసరించిన యంశములు పెక్కులుం డెను, అందు ముఖ్యములయినవి, రాయలవారికి విశ్వాసపా త్రుఁడుగా నుండిన 'జేకబ్' అను పోర్చుగీజు భూగోళశాస్త్రి జ్ఞని గోవానగరమునందలి చెఱనుండి వదలిపెట్టుట; రాయలవా రికశ్వములను దెచ్చియిచ్చినట్లుచెప్పి 50 లక్షల ధనమును దీసి కొని, మోసగించి బిజపూరును జేరియున్న 'సయ్యదుమర్ఘాయ ఁను రాయలవారికప్పగించుట; ఇఁక నొకరిద్దఱు చిన్నసంస్థానాధి పతుల స్వేచ్ఛనొప్పుకొని వారి సంస్థానములు, వారికిచ్చివేయుట

సుల్తాను, రాయలవారి రాయబారమును

శ్లో:
య
వ
య
వా
వా
య
భం

ఆత:-
జరిగెను.

కా-త్ర్యం
అయినను. వీరిట్లు మ...
నిలిచినట్లే తుపాకులు గాల్చియుండిరేని
లుండునో కదా! వారిట్లు మార్గోన...
మనము తప్పిబ్రదుకు నుపాయము గలిగెను
నా యూహకుఁ దోఁచకున్నది.

త్ర్యం-మిత్రుఁడా! వీరు, బిజపూరు విజ...
ముల పొలిమేర భూములను భయకంపితములుగా జేయు
మహాక్రూరులగు దొంగలలోనివారుగానే నేను నమ్మెదను. వీరి
మనలను జంపివేయుటకంటెఁ బ్రాణములతోఁ జెఱపట్టుకొ
పోయినయెడల మనవిడుదలకై గొప్పమొత్తమును బొందవచ్చు
ననుట వీరియుద్దేశమని దలఁచెదను.

మ్మె
ఋని
క్కీ
యా
కుఁ
గల
దెలి
ర్వము

ంత దూ
రణనిహతుల
...ధర్మము. ఇంతేగాక
...ర్థి కారులకుఁ దెలుపవలసి నదియును
ఇన్నిటి కను కూలముగా సమీపమునందే
...గపడు చున్నదా, కనుఁగొనుము' అని, కా
...ండమ రెడ్డిని జూచి పలికెను. కొండమరెడ్డి,
...యొక మహోన్నత వృక్షమెక్కి నలువలం
... చూపు నిగిడ్చెను; సమీపమునందే యనఁగా రెండు
...ఋపుల దూరమునందే యొక గ్రామము కాన వచ్చుటను
...లిసి తనమిత్రునకుఁ జెప్పెను.

పిదప నాశూరు లా గ్రామమునకుఁ బోయి చేరిరి. వారు
...రిగినసంగతుల నందలి గ్రామాధికారితోఁ జెప్పిరి. జయసి

రెండవ ప్రకరణము

వాలని పరి జనులా గ్రామపుఁ బొలిమేరదనుక వచ్చి వేసిన స...
తిని విని, ఆగ్రామజనులు గుండియలవియు నట్లు పెల్లుగ భీతిల్లి

ఆ బాటసారులు మువ్వురును, రణనిహతుల ప్రేతముల...
బూడ్చియుంచునట్లు గ్రామాధికారితోఁ జెప్పి యేర్పాటుచే
కొంతదనుక నచ్చట విశ్రమించి యుండి, పిదపఁ దమయశ్వము
నెక్కి ప్రయాణముసేయఁ దొడఁగిరి. వారు వాలుటాహుటిన్నై ...
గడియలు ప్రయాణము చేసిన పిమ్మట, వారేగుచుండిన బా
మూఁడుపాయలుగాఁ జీలునట్టి యొక చోటికివచ్చి ముగిసెను
ఆబాటలో నది విజయనగర రాష్ట్రమునకుఁ బోవునదియొ
వారికి దురూహ్యంబుగ నుండెను. ఎవరినైనను [illegible]
వారు చుట్టు ప్రక్కలకుఁ జూపు ప్రసరింప [illegible]
దవ్వున నొక పొలము గసిమున్నై వయోధిక [illegible]
యుండుట గానవచ్చెను.

కామానాయకుఁడు వాని దాపునకుఁ బోయి, [illegible]
విజయనగరమునకుఁ బోవు బాటయెది?' యని యడి[illegible]
దులకు వృద్ధుఁడా బాటసారిని మెల్లగాఁ బిలిచి [illegible]
మార్గములలో నొకదానిని జేయిచాపిచూపెను. అందుల
పాంథుఁడు సంతసిల్లి వాని యెదుటఁ బడునట్లుగా నొక వె
నాణెమును విసరివైచి, తన నెయ్యురను గూడి ముసలివాఁ
చూపిన బాటగుండా పయనము సేయఁ దొడఁగెను.

ఆ వృద్ధుఁడు యదార్థముగా నొక కాఁపువాఁడుగా ను
న సంతోష పూర్వకముగా నా బాటసారి బహూకరిం
రూపాయనెత్తుకొని పదిలము చేసికొని యుండును. ఇంతేగ
కూర్చున్నట్లే చేయిచాపి చూపుట కొఱకు రూపాయి నొసఁ

ముదారికిఁ దనకృతజ్ఞతను వందనరూపముగాఁ జెల్లించియు ంచును; వాఁడట్టి వాఁడు కాఁడు. ఆబాటసారులు మఱుఁగఁ ంనే తటాలున లేచి, మిక్కిలి యేవతో నావెండి నాణెమెత్తు ొని, చెట్లసందులలోఁ బడి పాఱిపోయి ప్రయాణికుల కన్నుల గపడక చెట్ల మఱుఁగున నున్న యొకచిన్న గుడిసెలోఁ గాఁజెను.

అంత నాపురుషుఁడు తన వృద్ధవేషమును వీడ్చివైచి, తాను చ్చిన రూపాయను నేలమీఁదికి విసరిగొట్టి, "ఛీ, ఛీ, జన్మవిరోధి ు నిన్నుఁ దలఁచియున్నాను. అట్టి నీ వొసంగిన రూపాయనా నుపయోగించుకొందును? నేను జయసింహునిఁ జేరిన దినము దిచేసికొని యిదివఱకు నపజయమనిన నెట్టిదో తెలియకుం ు; అట్టినాకపయశమును గలిగించిన నీవు నా మాయావాగు నుండి పూర్తిగాఁ దప్పించుకొంటివా?' అని యుచ్చైస్స్వన ుతోఁ బలికెను. ఆయదనున మఱియొకవృద్ధుఁడు, గుడిసెలోఁ ాఱి, 'హితుఁడా! ఏలయిట్లు విరక్తుని వలె మాటలాడెదవు? ు చేయఁదలఁచిన పని నెఱవేఱక పోయెనో?" అని ప్రశ్నిం ను.

'మిత్రుఁడా! నన్నుమందలింపమంచితరుణమునకే వచ్చి ితివి. అదిగో, నేలపాఱవైచియున్న నావేసమును నీవు వేసి ొని నీ వేషము నాకొసంగుము. ఈక్షణమందే గుఱ్ఱమును సిద్ధ ు చేయుము. నామోమునకలఁదిన చాయను గడిగికొనుటకుఁ ంచెము నీటినిసైతము దెమ్ము. నేను దలఁచి పోయిన పని ృఁగానే కొనసాగెను. నేనిట్టివాఁడనని యామూఢులు గనుఁ నలేకపోయిరి" అని యా వేషధారివృద్ధుఁడు పలికెను.

పాఠకులారా! ఈ వేసము వేసికొనిన ముసలివాఁడు, మానాయకుని మోసపుచ్చఁ దలఁచి యట్లు మెలఁగిన వీరప వీనికి కామానాయకుని వలని యపజయక్లేశము హృదయము మిక్కుటముగా బాధించుచుండెను.

అశ్వారోహకులయి యాశూరులట్లుగొంతదవ్వేఁగిరి. అఁ డు త్ర్యంబకరావు కామానాయకునిఁ జూచి

మిత్రుఁడా! మనకుఁద్రోవ చూపినముసలివాని చూ లును, వాఁడు నీ వొసంగిన యీవియెడలఁ గాన్పించిన యనాద భావమును గూర్చి విమర్శించుచో నాకుసందియము గలు చున్నది.

కా.—నెయ్యుఁడా! నీవుకుశాగ్రబుద్ధివనుట యొప్పకొనఁ దప్పదు. అయినను, వాఁడు కుగ్రామవాసి! వానికి నగరవాస లౌకిక ధర్మము లెట్లు దెలియనగును. అదియునుగాక, వా స్వభావమట్టిదిగానుండరాదా? దానిని గూర్చిమనము విచారిం వలసిన యవసరము లేదు. వాఁడు చూపిన త్రోవ సరిగానుండిఁ జాలును.

త్ర్య.—నాకా విషయమునందే సందియము గలిగెన అంతయుఁ బోనుపోను దెలియవచ్చునే కదా!

ఆముగ్గురట్లు కొంతదూరము సాఁగిపోవఁగా నామార్గవ సంకోచమగుచు వచ్చి తుదకొక కాలిబాటవలె సన్నగిలెన ప్రొద్దుగ్రుంకు సమయముకూడా సమీపించినది. అప్పు కామానాయకుఁడు దన మిత్రులనుజూచి, "హితులారా! కాలిబాటయా మనలను విజయనగర రాష్ట్రమునకుఁ గొ పోయి వదలునది? నాకు సందియముగనున్నది.

త్ర్య-మిత్రుఁడా! ఆదుష్టుఁడు మనకుఁ దప్పాత్రోవనే గనఁ
బడెను. మనకెట్టి యాపదయుఁ గలుగకుండుట కీశ్వరుఁడను
గ్రహింపవలయును.

ఇట్లు వారచట నిలిచి సంభాషించుచుండు నప్పుడే, పార్శ్వ
మునందు జలజలమను సవ్వడితో నొక సెలయేఱు పాఱుచుండు
టని వారికి వినవచ్చెను. నాయకుఁడా ధ్వనినివిని, "మిత్రు
లారా! సెలయేఱొకటి దాపుననే ప్రవహించుచున్నటు లున్నది
దాని నీటిని ద్రావి దప్పిదీర్చుకొందము రండు" అనెను.

వారందఱు సవ్వడివినవచ్చు దెసనుగూర్చి పోయి యా
సెలయేటిని జేరిరి. దాని గట్టునందలి మహోన్నత వృక్షచ్ఛాయ
నొకపట కుటీరముండుటను గాంచి-"ఆహా! ఇచ్చట మనవలెనే
యెవరో బాటసారులు బసదిగియున్నారు! పోయి వారిని గని
పించుకొందము" అని యామువ్వురా గుడారము పొంతకేఁగిరి.
ఆహా! ఏమి యాశ్చర్యము! చూచుచుండఁగానే చూపఱ చిత్త
ధైర్యములఁ గొల్లకొట్టునట్టి పటిమగల మనోహర యువతీవతంస
మును దర్శించిరి. ఆయొప్పులకుప్ప యొయ్యారంబు దైవార,
గుడారాకువెలుపల తెల్లుపై మేనువ్రాల్చి తనచేడియ లిరువురితో
సల్లాపించుచుండెను.

3-వ ప్రకరణము.

పయోముఖవిషకుంభము.

ఆసెలయేటియొద్దను తెల్లుపై నొరగియున్న కన్నియ
రమారమి యిరువది సంవత్సరముల ప్రాయముండును. స్ర
ష్టకర్త, సౌందర్యమునంతటి నాయాకృతిగా సృజించెనో య
నొప్పునట్టి యాయోషిన్మణి, నీలంపుసరుల నైగనిగ్యముఁ
గేరు నెఱుల వేణీభరంబును, దర్పణముల ధాళధళ్యంబుల
కరించు నునుఁజెక్కులను, విశాలనేత్రములను, మౌక్తికాభద
పంక్తిని, రమణీయ బాహువల్లరులను గలిగి దైవారుచుండె
ఎంతవర్ణించినను గవులకుఁ దనివిని బ్రసాదింపలేని సౌంద
రేఖ గల యాయువతీవతంసము, ధరించియున్న మేలయిన ప
మును రత్నాభరణంబులును, దాని చూపుచేతనే హృదయ
దెలిసి మెలఁగనేర్చిన చేటికలును, ఆ సౌందర్యకలాపయొక
యున్నతిని దెలుపుటకు సాక్ష్యము లయినవి.

ఆయువతీమతల్లి, తన హృదయమున నేదో గాఢచింతగ
యుండుటచే కామానాయకుఁడు కొంత దాపునకు వచ్చునం
వఱకును, వానిరాక దానికిఁ దెలియదు. అట్టె మంచితరుణ
తటస్థించుటచేతనే కొంత దవ్వుగనుండునట్లే కామానాయకుఁ
గనులార దాని సౌందర్యలక్ష్మిని దర్శింపఁగలిగెను.

"ఆహా! 'వనదేవతలు,' అని కవిశిఖామణులు కా
ముల వర్ణించియుండుటను జదివియున్నాను. కాఁబట్టియే యి
డిట్లు నాకన్నులకు విందుగల్గించు నీవిగ్రహమును వనదేవత
యని దెలియఁగలిగితిని ఇయ్యువతియు వనదేవతయే కా

...ను. లేక యప్సరో వనితయో? భూలోకకాంతకు నింత ...చర్య మెక్కడిది? అట్లుండెను పో! అది దీనివలె నీనిర్జనా... యందొంటరిగా నుండలేదు." అని యనుకొనుచునే కామా...యకుఁడు దాని దాపునకుఁబోయెను. దానియమరిక మన...యకుని మనస్సును నీరుగాఁ గరఁగించివైచెను.

పాఠకులారా! ఇంతులకు శరీర సౌందర్యమువలెనే వారి ...హృదయము నుండెనేని, పసిఁడికి వాసనయేర్పడుటయు నరుదు...దు. "మధుతిష్ఠతివాచి యోషితామ్, హృదిహాలాహల...న కేవలమ్" అనులోకజ్ఞుఁడగు భర్తృహరి సుభాషితము ...ప్తికి వచ్చుచున్నది. మన కామానాయకుని హృదయము ...కుఁ బారవశ్యము గలిగించిన యా యింతిగుణమెట్టిదనుట ...నకింకఁ బోనుపోను దెలియవచ్చును. ఎట్లనఁగా నీసుందరి ...యాచరిత్రయొక్క తుదివఱకు నప్పుడప్పుడు సర్వసాధారణ...గ వచ్చుచుండునదియే.

కామానాయకుఁడు సమీపమునకు రాఁగానే, యాకన్యక యున్నటులుండి యన్యుని రాకను గనుగొన్న దానివలె జం...ను సిగ్గును వహించి దేశాచారానుసారము లేచి నిలుచుండి య్యెదతో నిండుముసుఁగువైచికొనెను.

కా—"ఓయమ్మలమిన్నా! నేను విజయనగర రాష్ట్రము...కుఁ బోవునట్టి యొక ప్రయాణికుఁడను. మార్గముతప్పినట్లూ...గాంచెదను; ఈ బాట విజయనగరమునకుఁ బోవునదియే కద!" ...ని యా సుందరిని బలుకరించెను.

సుం—అయ్యా, ఇది విజయనగరమునకుఁ బోవు బాట కాదని యే చెప్పవలయును. అయినను బూర్తిగా నట్లు చెప్పుట

కును సాహసింపలేను. ఏలనఁగా—ఈబాటమీఁదుగానే కొ... దవ్వేఁగినయెడల, నిది, విజయనగరమునకుఁ బోవు పెద్ద బ...లోఁ గలుపఁగలదు. నేను సైతమా నగరమునకే పోవ...యున్నది. నాప్రయాణమునకుఁ గావలివారలను దిట్ట ప...యున్నాను. వారు నన్నిచ్చటఁ గలసికొనునట్లు చెప్పిరి. ఏల... వారిదివఱకును రాకున్నారు; వారికేదైన నభ్యంతరము గలిగె...యని చింతిల్లెదను. ఇంతదనుక వారినిమిత్తమే యేనును నా...కత్తెలును నిచట నిరీక్షించుచున్నాము.

కా-ఒక్కఁడు మాకుఁ దప్పత్రోవను జూపెన...లుండియు మేము మీకుఁ దోడుపడఁగలిగినందులకై చేసిన యపకార ముపకారముగానే పరిణమించెనని సం...దను. ఈ ప్రాంతములం దపాయములు పెక్కులు గ...చ్చును. నీ వనుమతియొసఁగితివేని మీకుఁ దోడుగా ...టకు మా కభ్యంతరములేదు.

సుం-మీ కీప్రాంతమునం దపాయమేదైనను గలిగె...

కా-"అపాయము గలిగి చాలకాలము కాలేదు. జయసింహుని యొక్కయు వాని పరివారము వారియొక్కం...జర్యలను కట్టుకదలుగా భావించియుంటిని. నేటి యుదయమ... సంభవించిన సంభవముచే నవి యదార్థములని దెలియఁగ...తిని." అని తనకును దొంగలకును జరిగిన పోరాటపు సంగ...లను వివరించి చెప్పెను.

ఈ మాటలు వినఁగానే సుందరి కామానాయకుని యొ...మోమును దేరిపాఱఁజూచెను. జయసింహుఁడని వాఁడు చె...నప్పుడు దాని దేహము కంపించి ముఖమున వింత వికార

చెను. పిదప నా కన్యక—"అయ్యా! పూర్వపుణ్యవశమున నే
రట్టి దొంగలకుఁ జిక్కియుఁ దప్పించుకొనఁ గలిగితిరనవల
ను. మేము రోగియైన మా బంధువును జూచుటకయి యేఁగి
ండి విజయనగరమునకు మరలుచున్నాము. మేము మాట
ై దిట్టముచేసికొనియుండిన కావలివాండ్రు, ఇదివఱకు రాకు
రు. ఔను, వారు మోసపుచ్చిరనియే భావించెదను. మా
ద్ద సిద్ధముగనున్న సాధారణపు భోజనము, మీకుఁ దృప్తికర
గనుండునేని, మాతో భుజించి పయనము కావచ్చును. మన
వకు నడుమ నొక కోటగలదు. దాని యజమానుఁడు నా
ప్తబంధువు. ఈ రేయి మన మచటఁ గడపి, ఉదయము కాఁ
నే నగరమునకు పయనము కావచ్చును. నా చెలికత్తెలు
నెయ్యుర నుపచరించుటకు సిద్ధముగానున్నారు" అనెను.

తదనంతరము, వారందఱును గలిసి యాగుడారమునకు
ఁపలఁ గూరుచుండి భుజించి లేచిరి. కొంతయలసటను దీర్చుకొని
ప వారార్గురును గుఱ్ఱము నెక్కి పయనమయిరి.

మార్గమధ్యమున కామానాయకునితో సంభాషించుచు
నప్పుడు, ఆయువతి సందర్భోచితముగా, తనపేరు సుందరి
నటయు, తాను మిగుల సంపన్నురాలగుటయుఁ, దనకెవ్వ
ం బెద్దలు లేకపోవుటచే స్వేచ్ఛను వహించి యుండుటయును,
ంకను బాణిగ్రహణము కాకయుండుటయును, అప్పుడప్పుడు
చించుచు వచ్చెను. కామానాయకుని స్నేహము లభించి
త్యల్పకాలమే యయ్యును, చిరకాల మలవాటుపడిన
మ్యుని వలె భావించి, ధారాళముగ వానితో నా సుందరి
భాషింపఁ దొడఁగినది.

కామానాయకుని బుద్ధిశాలియనియే చెప్పనగును అం
నను వాఁడు, దాని సౌందర్య మహాసాగరమున నిమగ్నుఁడం
దాని మాయావాగురయందుఁ జిక్కుఁగాఁ దగులుకొనెను.

అక్కటా! కామినీ మణి యనెడు కార్చిచ్చునకుఁ జికి
నిర్దగ్ధము కాని మానసంబనునది యొకటిగలదా! మహా మే
నిధు లగు పెద్దలు సైతము క్వాచిత్కముగ నైనను స్త్రీలఁ
లకుఁ జిక్కి చిత్తభ్రమనొందెద రనుచో, గామానాయక
గూర్చియా చెప్పవలయును. వాఁడు యౌవనవంతుఁడు. వాఁ
సుందరీ సౌందర్యనిమగ్నుఁడై చిత్తచాంచల్యమొందుట వి
యవ నగునా? కాంతల వైపునకు మరల్పక మనస్సును స్వా
మున నుంచుకొన నేర్చినవాఁడే కదా ఘనుఁడు!

ఇట్లు సుందరియొక్క మోహ సముద్రమున
కామానాయకుడు, దాని పార్శ్వమున నే దన గుఱ్ఱమును
కొని పోవుచుండెను. వాని నెయ్యురు, దాని చేడియలు
పించుచు కొంతయెడము గలిగి వెంబడినే పోవుచుండిరి.
వారు పయనము చేయుటచేతనే, ముందుగా నేఁగుచున్న స
దరీ కామానాయకులకు శృంగార వైషయిక సల్లాపములకుమం
సందర్భము గలిగెను. వాఁడట్లు సుందరితో సల్లాపించుట ప్ర
బక రావున కెంతయుఁ దృప్తికరముగాదు. అయినను, మిత్రు
కుఁ దనయభిప్రాయము దెలుపుటకు సరియైన తరుణము వాఁ
దటస్థింప లేదు.

ముందుగా నేఁగుచుండిన యా యిరువురు సరససంభాష
ముల సలిపికొనుచున్న యదనున వివాహమును గూర్చిన
స్తావము గలిగెను. అప్పుడు సుందరి దనకుఁ జాలసంపదగలదని

నిష్టపడిన పురుషునిఁ బరిణయమాడుటయందు ననుమతి నందగిన వారెవ్వరును లేరనియును, అయినను దన మెచ్చునకు వచ్చిన యుత్తముఁ డిదివఱ కెవ్వఁడును గానరాక పోటచేఁ దా నంతవఱకుఁ గన్యకాశ్రమము వహింప వలసియుండె ననియును జెప్పెను.

అనంతరమున నాయకుఁడా యువతిని జూచి—'నీప్రీతిని సంపాదింపఁ దగిన పురుషున కెట్టి లక్షణము లుండవలయును?' అని ప్రశ్నించెను.

నాయకుని మాటలకు బదులుగా, సుందరి,తన్ను వరియించు పురుషున కీ యాలక్షణము లమరియుండవలయునని చెప్పుచున్నప్పుడే, కామానాయకుని మదిని గలవరమును సందియమును గొంచెము కొంచెముగాఁ దలలెత్తఁ దొడఁగెను. ఏలగా—సుందరి యాచిహ్నములన్నియుఁ దనయందే లక్ష్యమగుచున్నదని వాఁడు చక్కఁగా నూహించెను.

అటులుండియు, వాఁడు దాని యభిప్రాయము నూహింప లేనివానివలె, 'నీవు చెప్పునట్టి లక్షణములును సుగుణములును గలిగిన పురుషుఁడు లభించుట సులభ సాధ్యముఁ గాదనియే తలఁచెదను' అనెను.

సుం—కాదు, అటులు కాదు— ఈశ్వ రానుగ్రహ వశమున నేను జెప్పుచు వచ్చిన లక్షణములను సుగుణములను వహించి యుండు పురుషు నొకనిఁ గనుఁగొంటిని. నే నాతని వరించినట్లు లాతఁడు నన్ను వరియింపఁ గలుగునా? ఈ యంశమున నీ యభిప్రాయమేమి?

కామానాయకున కేమి చెప్పుటకును దోఁచలేదు. వాఁడు దానియెడల మొట్టమొదట మితిలేని యనురాగము గలిగియుండినది సత్యమే. అయినను దానిమాటల ధోరణిచే, పైపై వాని హృదయమున నిండుకొనుచుండిన సొంపు రానురాన దగ్గుచువచ్చెను. అది యింతశీఘ్రముగా స్త్రీలకుఁ బెట్టని భూషమయిన సిగ్గును సైతము దిగఁజార్చి తన మోహమును వెలిఁ బుచ్చుటచే నుత్తము రాలుగాదనియే వాఁడు భావించెను. కాఁబట్టియే వాఁడు దానియెడల వహించిన గౌరవబుద్ధి క్రమక్రమముగ మాఱిఁజొచ్చెను. అటులుండియు దాని ప్రశ్నకు బదులు పలుకకపోవుట మర్యాదగాదని "నీవంటి కన్యక తన హృదయమును వెల్లడి పఱచుచో బదులునకు వాఁడును బ్రీతి గనఁబఱచకపోవునా?" అని యుక్తియుక్తముగ మాఱుపలికి యాసంభాషణ మంతటితో నిలిపి మఱియొక యంశయునుగూర్చి ముచ్చటింపఁ దలఁచి-"అదిగో, ఇండ్లు గానవచ్చుచున్న [illegible] దాపుగా నే సియాపుత్తు కోటయున్నదా?" అని ప్రశ్నించెను.

సుం-లేదు, ఇంత దాపున లేదు. నీకుఁ గనఁబడుచు[illegible] కావల నర్ధక్రోశమాత్ర దూరమునందున్నది. ఇప్పు[illegible] వచ్చుచున్నట్టివి యీబాటతోఁ జేరిన యొక గ్రామ[illegible] యిండ్లు.

కా-సరి, అటులయిన మన మాగ్రామమును బ్రవేశించి నాలుగైదు నిముసములకైన నందువిశ్రమింపఁ గోరెదను ఈలోపుగ మన యశ్వములకు మేఁతవెట్టి నీరుచూపవలయును ఇవి చాల బడలియున్నవి, అట్లు చేయమేని యివిముందునకొ యడుగైన నెత్తిపెట్టలేవు.

సుం-అలాగే చేయుదము.

కొంతసేపుననే వారా గ్రామమునఁ బ్రవేశింపఁ గలిగిరి తమ ఱ్ఱములకుఁ బచ్చిక తెచ్చివేసి నీరు చూపునట్లు, త్ర్యంబక రా ొక ముసలివాని నేర్పాటు చేసెను. వాఁడొక మోపు పచ్చిక చ్చి యా గుఱ్ఱములకు విభజించివేయుచో, సుందరి యెక్కి చ్చిన గుఱ్ఱమును నిదానించి చూచి, దానిపార్శ్వమున ముద్రిం యున్న యొకవాతను గాంచి, యేదోవింత గనుఁగొన్నవాని లె నులికిపడి భ్రమపడెను. వెంటనే యావృద్ధసేవకుఁడు దనకే డిన భ్రామికి యొకవిధముగా నణఁచికొని తనపనియెడల గమ ము చెల్లించెను. వానియందలి గన్పట్టిన వింత వికారమును ్ర్యంబకరావృక్కరుఁడే కనుఁగొనుచుండెను. పిదప నందఱును ోటను గూర్చి పయనమయిరి. ఏదో పనియుండి ముసలివాని లెఁ ద్ర్యంబకరావు వెనుకకుఁ దక్కి యా ముసలివానిని జూచి

"ఓ వృద్ధుఁడా! ఇంతకుమున్ను నీవా గుఱ్ఱములలో నొక గానిని జూచి, యంతకలఁత నొందితివే యందులకేమి కారణము?" ని విచారించెను. అందులకా ముసలివాఁడు త్ర్యంబకరావును దానించి చూచి

"అట్టిదేమియును లేదు; ఆ గుఱ్ఱమును మున్నెప్పుడో చూచియుండినట్లు జ్ఞప్తికి వచ్చెను.

వెంటనే త్ర్యంబకరావు, ముసలివాని చేతిని బట్టుకొని, మందొక వెండినాణ్యమిడి, "ఓవృద్ధుఁడా! ఏలజంకెదవు; భయ డకు, ఎట్టి రహస్యమైనను నాకుఁ జెప్పుటచేతఁ బొరపాటుగ గదు. ఆవింత నా కొక్కనికి మాత్రము చెప్పి త్వరగా నీ యింటికిఁ బోయుచేరుము." అనెను.

ధనమునకు దుస్సాధమగు కార్యమొకటి గలదా! ఆవెండి నాణెమును జూడఁగానే ముసలివానికి మితిమీఱిన షము పుట్టుకొని వచ్చెను. పిదప వాఁడా బాటసారి లకుఁ బిలుచుకొనిపోయి యేవ్వ్రా యొకటి రెండుమాటలు చెవులకు మాత్రము వినవచ్చునటులు రహస్యముగఁ జ మరలి చూడక తనదారిని బట్టెను.

ఆమాటలు వినఁగానే త్ర్యంబకరా వులికిపడి త్వరలోనే దిటవు దెచ్చుకొనెను. పిదప, వాఁడు దనగుఱ్ఱమును దౌ కొలిపి కొంతముందు వెన్కలఁ దనవారిని గలసికొనఁ గలిగె

తదనంతరము త్ర్యంబకరావు దనమిత్రున కొకటి రెం మాటలు రహస్యముగాఁ జెప్పఁదలఁచి శక్యమగు నంతవఱకుఁ బ్రయత్నించి చూచెను గాని యందులకు సుందరి యవకాశ మొసఁగినది గాదు.

సాయంసమయమునకు వారందఱును సుందరి చెప్పిన గోటను జేరఁగలిగిరి. అక్కడ, పనికత్తె యొకతెయుఁ దోట మాలి యొక్కరుఁడును దక్క నితరులెవ్వఱును లేరు. ఆ పనికత్తె సుందరికిఁ బరిచితురాలయినట్లు లుపచరింపఁ దొడఁగెను. కామానాయకునకును వాని మిత్రులయిన కొండారెడ్డి త్ర్యంబకరావులకును బ్రత్యేకము లయిన విడది గదులొసఁగఁ బడినవి.

కొంతసేపునకుఁ బిదప సుందరియు కామానాయకుఁడును నొకచోట భోజనము చేయఁ గూరుచుండిరి. అప్పుడు సుందరి నాయకునిఁ జూచి, "మిత్రుఁడా! నేను చెప్పిన యీ కోట యధికారియగు నా యాప్తుఁడు ప్రకృతమిచట లేఁడు. ఏదో

...కార్య గౌరవముపైఁ బోరుగూరికిఁ బోయియున్నటులు దెలియ
...న్నది అతఁడొకఁడు లేకపోయిన నేమి? ఇచట మన
...లకే లోపమును గలుగఁ జాలదు. మన మీ పోటికి
...ండ్రను బోలి సకలోపచారము లొందుట కొటం
...ము లేదు" అని మోహామములూరు చూపులఁ జూచికలకలయిక
దోఁప బలికెను.

వెంటనే భోజనము వడ్డింపఁ బడెను. భోజనసమయమున
...కల ధారాళముగా సుందరి కామానాయకునితో మాట
...డఁ దొడఁగెను. కామానాయకుని ... మో
...ము గొన్నట్లు వానికిఁ దనహృదయమును వెల్లడి పఱచెను.
ఇట్టి మాటలతోనే వారు భుజించి లేచిరి. ఆ యూరియందు
విక్కుటముగా దొరకునట్టి యొకవిధ మయిన మధురమగు
మధువును వారు ద్రాగఁ దొడఁగిరి. కొంత త్రాగినను ఎక్కువ
లాహిరిని గలిగించుటే దాని విశేషగుణము. సుందరి పెక్కు
తడవలకు వాని నుపచరించి యా మధువును ద్రావించెను.
దాని యుపచారములను ధిక్కరింపలేక, యది మధువొసఁగు
నప్పుడెల్లను వాఁడు ద్రాగుచు వచ్చెను; మితికిమీఱి, లాహిరి
వాని తలకెక్కెను; శరీరముమీఁది స్మరణ యొచటికో వలస దీసి
నది. వాఁడు గూరుచుండిన కుర్చీమీఁదఁ బ్రేతమువలె నొరగు
మెడవ్రైచి కూలఁబడి యుండెను.

ఈ తరుణమునకు సరిగా వారున్నగదిలోఁ ద్ర్యంబకరావు
ప్రవేశించెను. అట్లు బలముగాఁ దలుపు దెరవఁ బడిన సవ్వడిని
నాయకుఁడు విని, మెల్లగాఁ దలను పైకెత్తి, స్త్రీపురుషు ...త
గోష్ఠిసలుపు ప్రదేశమునం దెట్లు జేరఁగలిగితివి?" అని దట్టించి

పలికి లేవఁబోయెను గాని, లేచుటకు శక్యముగాక పోయెను
నోటినుండి మాటయు నిర్గమింపలేదు; అంతలో నాజ్ఞాపకమున
పలాయన మయ్యెను. లాహిరి యంతలో విజృంభించుటచే వా...
బొందికిని చిత్తమునకును గలిగి యున్న సంబంధము బొత్తి...
ఖండిత మాయెను.

కామానాయకునకుఁ బ్రజ్ఞవచ్చినప్పుడు, ఏదో వింతసంభ
వము సంభవించినట్లు వానిమదికిఁ దోఁచెను. తనకు సమీ...
మున దీపమొకటి వెలుఁగుచుండునట్లును, తా నొకమంచము
పైఁ బరుండియుండునట్లును, తన మిత్రుఁడు త్ర్యంబకుఁడు దగ్గఱ
గూర్చుండియుండునట్లును వాఁడు తెలియఁగలిగెను. అశ...
నాయకునిమోము నే తెప్పవాల్పక చూచుచుండిన త్ర్యం...
రావు, "మిత్రుఁడా, త్వరగా లెమ్ము;" అనిన మాటలు సైతము
వాఁడు గ్రహింపఁగల్గెను. శిర మెక్కువభారముగా నుండుట
చేతను, తలచుట్టి కనులకుఁ జీకటులు గ్రమ్ముటచేతను వాఁడు
లేచి కూరుచుండుటకు శక్యము గాకపోయెను. వాఁడు, మరల
బ్రయత్నపూర్వకముగఁ దనకన్నులువిచ్చి, తన యెదుట నున్న
వానిని జూడఁదొడఁగెను. మధువునందలి సుందరి గలిపిన లాహి...
వస్తువులు వానిని దలయెత్త నీయక చేయుట యొక వింతగాదు
అట్టియెడఁ ద్ర్యంబకుఁడు వానికుడిచేతిని బట్టుకొని
'నెయ్యుఁడా! నేను ద్ర్యంబకుఁడను. గొప్పయాపద మనల నా...
రించుకొని యున్నది," అనెను. ఇంతలో సమీపమున నొ...
పాత్రయందు నీరుండుటను వాఁడు గాంచి, బట్టను జింపి నీట
దడిపి కామానాయకుని శిరముపై వైచెను. కొంతనీటితో వా...
కన్నులు దుడిచి, త్రాగుటకు సైతమించుక జలమొసఁగెను.

"ఆపద" యనుమాట వినరాఁగానే యెచ్చటికో ప్రస్థాన మేగియున్నవాని ప్రజ్ఞబొంది నాశ్రయింపఁ గలిగెను. త్ర్యంబకరావు చేసిన శైత్యోపచారములు సైతమువానికిఁ బ్రజ్ఞగలుగుట కెంతో తోడ్పడెనవి. తత్క్షణమే నాయకుఁడు లేచికూర్చుండి, తన యొద్దఁ గూరుచున్న వానిని జూచి 'హా! మిత్రుఁడా, త్ర్యంబకా! నీవా?" అని ప్రశ్నించెను.

త్ర్యం- నెయ్యుఁడా! లెమ్ము; జాగు చేయకు. ఒకనిముస మాలస్యము చేసినప్పటికిని మనము గొప్ప యాపదకు గురికావ -సి వచ్చును.

ఆపదయనఁగానే, సమగ్రమగు ధైర్యమే మూర్తీకరించి టులొప్పారు నాశూరనిధి తననడుమునఁ దగిలించుకొని యున్న ఖడ్గమును కోశమునుండి దూసికొనఁ బోయెను. ఎంతబలమును బ్రయుక్తపఱచి లాగినప్పటికిని గోశమునుండి ఖడ్గము వెడల దయ్యెను. ఖడ్గకోశములు రెండు నొక టేపోతగఁ గాఁచిపోసినట్లుండెను. "హా! గొప్ప మోసము గలిగిపోయినదే" అనివాఁడు బిగ్గరగా నఱచి పలికెను. ఇంతలోఁ ద్ర్యంబకరావు, ఆఖడ్గకోశములఁ బరీక్షించెను. ఒక యినుపకమ్మితో సుదృఢముగా నారెండును గట్టఁబడియుండుటను వాఁడు గాంచెను. తత్క్షణమే, వాఁడా కమ్మిచుట్టను విప్పివైచెను.

పిదప, నాయకుఁడు తనమిత్రునిఁ జూచి 'కొండనురెడ్డి యెక్కడ?' అని విచారించెను అందులకుఁ ద్ర్యంబకుఁడు బదులుచెప్పు నంతలోనే కొండమరెడ్డి యచటికి వచ్చిచేరెను

త్ర్యం- (కొండనురెడ్డినిజూచి) ఆదుష్టురాలిని గట్టివైచితివా?

కొం-ఆదౌర్భాగ్యురాలినిదానిమంచమునకే చేర్చిగట్టిగ గట్టివేసితిని దానిపనికత్తెనుగూడ ప్రక్కగదిలోఁ గట్టియుంచినాను

త్ర్య—సరి, నీపనిని జక్కఁగా నిర్వహించితివి జయసింహుని భటులువచ్చి యీకోటను ముట్టడించుటకు మునే మనము పలాయితులము గావలయును.

కా—హా! హా! [illegible] లా?
నీ స్త్రీ

త్ర్య—ఈ విషయమంతయు వివరముగా [illegible]
మిత్రుఁడా! యిది తగిన ప్రదేశము గాదు. [illegible]
మనమెంత త్వరితముగ నీప్రదేశము వదలి పాఱిపోవుదుమో యంతకంత క్షేమకరము మనకుఁ బ్రతినిమషము మిగుల ముఖ్యమయినదని భావింపుము

వెంటనే యాముగ్గురును బయలువెడలి యశ్వశాలను గూర్చిపోవుచో నొకగదియందు సుందరి మంచముతోఁ జేర్చి కట్టంబడియుండుటను గామనాయకుఁడు గాంచెను. అప్పుడు. సుందరివానిని జూచి, పరితాపకరముగా— "ఓనాయకుఁడా కృతఘ్నుఁడవై నన్నీ దురవస్థయందు వదలి నీవేగవచ్చునా శూరునకిది లక్షణముగాదే, అని దురపిల్లెను. అప్పుడు, కామనాయకుఁడు దనమిత్రులను జూచి— "మిత్రులారా! మీరే నైన మవిపరీతార్థముచేసి యిట్టిచేతకు సాహసించియుంటిరేని గొప్పపొరపాటుగాఁ బరిణమించునే అని పలికెను

త్ర్య— "మిత్రుఁడా! రమ్ము. రమ్ము; జాగుచేయకు; మేము కన్నులు మూసికొని చేసినపనికాదు.

ఇంతలో వారు మువ్వురశ్వశాలను జేరిరి. అచట నొక గదిలోఁ దోఁటమాలి పరుండి నిదురించుచుండెను. కొండమరెడ్డి వాఁడు పరుండిన గదితలుపుమూసి వెలిగొళ్ళెమిడెను. పిదపవారు మగుఱ్ఱములను గట్టులనుండి విప్పియావలకుఁదెచ్చి, సజ్జీకరించి యధిరోహించిరి. కొండమరెడ్డి తనయొద్దనిదాఁచియుంచుకొన్న యొక్కబీగపుఁ జెవితో కోటవాకిళ్లు దెరచెను. వెంటనేవారు మువ్వురు నాకోటనిర్గమించి యావలకు వచ్చిచేరి. అపుడు త్ర్యంబకుఁడు—

"మిత్రుఁడా! మన కే దెసనేఁగవలయునో దెలియదు. అటులుండియు నీశ్వరుని పై భారము మోపి యేదోయొకమార్గము వెంబడి మన గుఱ్ఱములను దౌడు గొలుపుదము" అనెను

అటులేయామువ్వురును దావాగ్నితోడి యడవినుండి విడివడిన ప్రాణులవలె, వాయువేగమనోవేగములతోఁ దమతత్తడులఁ దట్టికొనుచు నొకబాటపైఁబోయిరి. కామానాయకునకుఁ దాము గొప్పయాపదకుఁ జిక్కినట్లు చిత్తమునకు దృఢపడి యుండినప్పటికిని దాని స్వరూప మారయవలయునను, నిచ్చ పొడమినప్పటికిని, వారి కా మార్గమట్టి సంభాషణకుఁ దగి యుండలేదు.

వారు, దాపుగా నొక గంటదనుకఁ బ్రయాణముచేసి యొక పట్టణము నందున్న సత్త్రమునకుఁబోయి యా రేయి మిగులు నచ్చటఁ గడుపఁదలఁచిరి. అంతవారు 'ఆహా! ఈశ్వరానుగ్రహవశమున మనము గొప్పయాపదనుండి తప్పి బ్రదికితిమి' అని నెమ్మది నొందిరి.

ఆ వేళకు దాదాపుగా నడురేయి
అటులుండియుఁ బుణ్యాత్ముఁడయిన యా స
కాలమున వారికిఁ దగిన యుపచారములను జేసెఁ
ములను లాయమును జేర్చి యచట దాణాపాణీలు పెట్ట
సేవకుల కానతిచ్చెను. ఆతఁ డొసఁగిన కొన్ని ఫలములను ఒ
నారగించి యాశూరనిధులు దప్పిదీర్చి గూర్చుండిరి. అప్పుఁ
కామానాయకుఁడు తనమిత్రులనుజూచి, తనకుఁ దెలియక యే తెఁ
స్థించిన సంభవములను గూర్చి చెప్పుఁడనిమందలించెను.

త్ర్య—నెయ్యుఁడా! మొట్టమొదట నీ వా కన్యకను జే
సంభాషించుట మాకుఁ దృప్తికరముగ నుండలేదు. అది యే
కో నాకు మొదట నే హృదయమునందు సందియము గలిగెను
ఆ సందియము, మనకు తప్పుమార్గముగనఁబఱచిన ముస
వానిని జూచినప్పుడే నామనస్సునం దావిర్భవించిన దని చెప్ప
వలయును, ఆకన్నియ ముందు వెనుక లాలోచింపక, తనతోఁ
మనల రానిచ్చుటయు, అది యప్పుడప్పుడు నీ మోముపై
నిగుడ్చుచుండిన చూపులును, నా కేర్పడిన సందియమును స్థి
పఱచినది. పిదప నా గ్రామమున మన గుఱ్ఱములకు మేఁత వేసి
ముసలివాఁడా కన్యక యెక్కివచ్చిన గుఱ్ఱమునుజూచి బెదరెను.
దానిని దెలిసి, వానిభ్రమకుఁ గారణమడుగఁగాఁ దన కేమియుఁ
దెలియదని కప్పిపుచ్చెను. అంత, నే నాముసలివానిచేత నొక
వెండి నాణ్యమిడి యా వింతనాకుఁ జెప్పి తీరవలయునని బలాత్క
రించితిని. వాఁడు, 'ఆ కన్నియ యెక్కి వచ్చిన గుఱ్ఱముదొంగ
మేటియైన జయసింహునిది' అని నుడివెను. పిదప, నే నీసంగ

వారి పోడుగునను బ్రయత్నించితిని గాని,
గొనసాగి రావయ్యెను.

కోటలోఁ బ్రవేశించినపిదప నా కేర్పడి యుండిన ములు నన్నింటిని గొండమరెడ్డితోఁ జెప్పితిని తుదకు మే వ్వురు నెచ్చరిక గలిగి యుండునట్లు దీర్మానించు కొంటిమి. ని చెలికత్తెలు మాకు మధువు సంగి త్రాగుండని యెంతో బలాత్కరించిరి; బతిమాలిరి, వా రేపాటులు పడినప్పటికిని మే మా యాసవమును గన్నెత్తియైనను జూడ లేకుంటిమి. అంతట వారియాస, వమ్ముకాఁగా నొండొరుల మోములు చూచికొని యేదో సైగఁ జేసికొనిరి. దానివలన మా కేర్పడిన సందియ ములు మఱి యింత దృఢపడెను. ఆ యువతు లంతట మెల్ల మెల్లఁగ మే మున్న చోటులనుండి కదలి యావలకుఁ బోయిరి, ట్లగినవారు లాయమును జేరి యెవరితోడనో గుసగుసలాడఁ దొడఁగిరి. వారి సంభాషణమంతయు మాకు స్పష్టముగా విన రాక పోయినను, సారాంశమును మాత్రము దెలిసికొనఁ గలిగి తిమి. జయసింహుని నాయకులలో నొక్కఁడగు వీరప్ప ఇదివఱకే మఱియొక దొంగలనాయకునిఁ జేరి యుండుననియు, వాఁడు, త్వరలోనే కొందఱు దొంగలను వెంటఁ బెట్టుకొని వచ్చి యా కోటను ముట్టడింపఁ గలఁడనియు మాటలాడు కొనిరి. వారి యుద్దేశమిట్టిదని మాకు స్పష్ట పడఁగానే, మనము దప్పి బ్రదు కుటకుఁ బ్రతినిమిషము ముఖ్యమైనదని దెలిసి, పనికత్తెను వేయునట్లు కొండమరెడ్డిని బంచి, తత్క్షణమే నీ వున్నచోటికి వచ్చి చేరితిని. అచ్చట సుందరియుండెను. ఆ నీచు రాలితో సైఁ మర్యాద గనఁబఱచి యే మాటలాడి, నిన్నొక మంచ.

బరుండఁ బెట్టితిని. ఆ యింతియు నాతో నేమియుఁ బలుక తిన్నగాఁ దానుండిన చోటునుండి నిర్గమింపఁ జూచెను. దాని వెలుపలికిఁ బోనిచ్చిన నెట్టి యాపదను బట్టుకొని వచ్చునో య విచారించి, తుదకు సాహసించి, దాని యొద్దకుఁబోయి: 'అమ్మా ఇప్పుడు నీవు నా చెఱకుఁ జిక్కితివి. నీ వీచోటినుండి కదలుట దెగింపరాదు' అని వినయముతోఁ బలికితిని. అంతట నా చెడి 'హా' యని యఱచుటకు గొంతెత్తెను. వెంటనే దాని సవ్వ వెలికి నిర్గమింప కుండుటకై యెడమచేతితో దాని కుత్తుక గట్టిగఁ బట్టుకొంటిని. అంతలోఁ దన పనిని దీర్చికొని, సుంద చేడియలను సైతము నిట్టనిలువునకు రెండు కంబములకుఁ జే గట్టివైచి, కొండమరెడ్డి యాచోటికి వచ్చి చేరెను. ఆ సుం రిని మంచపు కోడునకుఁ గట్టి యుంచు పనియు నితనికే అప్ప సంగి, త్వరగా నీ వున్నచోటికి వచ్చిచేరితిని. పిదప జరిగిన సం తులన్నియు నీకుఁ దెలిసినవే.

కా—అట్లైన నది జయసింహున కేమికావలయునో ?

త్ర్య—ఆ వివరము లేవియుఁ దెలియవు. వానికి భార్యయో సోదరియో, ఉంపుడుకత్తెయో; నా యభిప్రాయమడిగితివే బహుశా—అది కడపటనే ననినట్లే యుంపుడుకత్తె కావ యును.

ఇట్లువారు కొంతదనుక సంభాషించుచుండిరిగాని, యా దొంగలు తమ్మువెన్నాడుటయుందే పూనికవహించుట కయి కారణము మాత్రము వారి యూహకుఁ బొడకట్ట లేదు. పిద వారు శయ్యలపై మేనులు వ్రాల్చి నిదురించిరి.

4-వ ప్రకరణము.

క్షుద్రుల కెన్నఁడు క్షేమము గలుగదు.

మన బాటసారులు దిగియుండిన పట్టణమునకు నుత్తరపుఁ
-లిమేరయొద్దఁ గృష్ణానదియొక్క శాఖయొకటి ప్రవహించు
-ండును. అది వేసవికాలమగుటచేత నాకాలువలో నీరు వట్టి
-యి నడుమ మోకాలిబంటి జలము పాఱుచుండెను. ఆకాలు
-కు దక్షిణప్రాంతములఁ దోఁటలును దోఁపులును శాలీక్షేత్రము
-లును వెలయుచుండును. ఉత్తరపు వైపుననే యడవి ప్రారం
-ంచుచున్నది.

ఆ కాలువ మీఁద సుదృఢమయిన యొకవంతెనకట్టఁబడి
యుండినది. ఆ కాలువ బిజపూరు విజయనగర సామ్రాజ్యముల
-లిమేరయగుచుండెను గాన నొకవిధముగా నది ముఖ్యమయి
-దిగానే పరిగణింపఁ బడుచుండెను. అనఁగా—నా కాలువకు
-క్షిణమున విజయనగర సామ్రాజ్యమునకు ప్రారంభమును
-త్తరపుదెస బిజపూరు సామ్రాజ్యమునకంతమును గా నొప్పా
-ఁగు చుండును.

భానుమంతుఁ డస్తంగతుఁ డగుచుండ సంజకెంజాయ వృ
-క్షాగ్రముల వ్యాపించి వనలక్ష్మికి వింత సోయగ మొనగూర్చు
-చుండెను. ఆ తరుణమున నొక యరబ్బిదేశీయుఁడు, వర్ధిలుగా
-న్నయుడుపులను దొడిగికొని యావంతెన కుత్తుమున నొక
-వృక్షచ్ఛాయను గూరుచుండి దేనినో యుద్దేశించి దీర్ఘాలోచన
సేయుచుండెను. వాని నడుముకట్టు నందు డాలు తరవారు లొప్పు

చుండినవి. ఒక చేతుపాకిని బిచువా నొకదాని నొడికట్టులో
కొని యుండెను. మోముకొంత కోమలతను జెందియుండి న-
-టికిని మీసలును గడ్డమును వాని ముదిరిన వయస్సును దెలు-
-టకు నిదర్శనములుగఁ దనరారుచుండినవి. వానికన్ను లెఱ్ఱ
బ్రజ్వరిల్లుచుండినవి. అది సహజారుణిమయో కోపచిహ్నమె
చెప్ప శక్యముగాదు.

సంజ యడఁగి చంద్రుఁడు దోతెంచినను, వానియాలో-
-నకుఁ బరిణామమేర్పడలేదు, తుదకు వాఁ డొక నిశ్చితమున
వచ్చి నిట్టూర్పు నిగిడ్చి, కూరుచున్న చోట నుండి తటాలున-
రెండడుగులు పోయెను. ఇంతలో నిరువురు పురుషులు వాఁడు-
దెసను గూర్చియే వచ్చుచుండుటను గాంచి, ఆ యవనుఁ-
సమీపమునందున్న యొక పొదచాటున దాఁగెను. అట్లు వ-
-చున్న పురుషు లిరువురు సైతమా పొదయొద్దకే వచ్చి యచ-
పచ్చిక నేలపైఁ గూరుచుండిరి. ఆ యిరువురు పురుషులును ద-
యాంతరంగిక విషయములను మాటలాడుకొనుటకై యా -
-కాంత ప్రదేశమును జేరినవారు. వారి కా యవనుఁ డున్నజా-
దెలియదు. యవనుఁడును వారిని, దాపునకు వచ్చునప్పుడు గాం-
యులికిపడి దిటవు దెచ్చికొని, వారి సంభాషణ వినుటయం-
నిర్నిద్ర జాగరూకతను వహించెను. వీరు మువ్వురే తప్ప నిర్-
-మయిన యా ప్రదేశమున నితరుల జాడ యెంతమాత్రముగ
రాదయ్యెను.

పాఠకులారా! ఆస్థలమును జేరిన యా పురుషు లిరువురు
మనకుఁ గ్రొత్తవారుగారు, వారిలో నొకఁడు జయసింహుఁ-
మఱియొకఁడు వీరప్ప. జయసింహుఁడు యౌవనవంతుఁడు-

్యవంతుఁడునుగా నుండినప్పటికిని సంపూర్ణ చంద్రబిం ము వలెఁ దళ్కొత్తు వానిముఖసీమయందుఁ జింతయు ష్టయుఁ జిందులు ద్రొక్కుచుండినవి. వారాయుర్వురపై సుఖా మలయ్యు మౌనముద్రను వహించియుండి కొంత వడికి సంభా ంపఁ దలపడిరి. మర్యాదఁ గనఁబఱచు నిమిత్తము, తనకుఁ ంత యెడగలిగి కూర్చున్న వీరప్పనుగాంచి' మేఘ గంభీరస్వ ముతో జయసింహుఁడు.—

“వీరప్పా! నీవేమి సమ్మతి చెప్పినప్పటికిని నేను వినను ా రార్గురు ముప్వురిని దాఁకి జయింపలేక పాఱిపోవుటయును ఁగతిని జ్ఞప్తికిఁ దెచ్చుకొన్నప్పుడెల్లను నిప్పులేకయే మనస్సు గ్గున మండుచున్నది.——వారిని జయించుటయందెక్కువ యవ శమున్నప్పటికిని బనికిమాలిన పందలవలెఁ బాఱిపోయి నాకుఁ వంపులుగలిగించితిరి. మీరు సంఖ్యయందార్గురుండియుఁ గృత యత్నులయ్యు యుద్ధపుఁ జింతయేలేక సామాన్య బాటసారుల లెఁ బోవుచున్న ముప్వురిని జయింపలేక పోతిమని నుడివెడవే రా న్యాయము నీకే దగియున్నది గదా

వీ—శౌరనిధీ మీ యాశ్రయము నాకు లంభించినది మొదలు నేనపజయమనిన నెట్టిదో యెఱుఁగను. దానికిదియే మొదటి తడవ ఈయపజయమునకు మీ యాజ్ఞయు నొకవిధ ంగాఁ గారణమగుచున్నది మీరు తుపాకులు ప్రేల్చరాదని డివితిరే

జ—అట్టి సంధిగ్ధ సమయమున మీరు తుపాకులను బ్ర యోగించియుండవలయును అట్లుచేయక వదలుట బుద్ధిహీన మే; ఆముప్వురిని బ్రాణములతోనో ప్రాణములులేకయో తెచ్చి

నాకు సమర్పింపరైతిరి. నా యాజ్ఞయు గదా విపరీతమునకుఁ దెచ్చి వదలెను.

వీ—నాయకుఁడా! నామనవిని గోపావేశపరి జక్కఁగావిని యుండరని భావించెదను. కాఁబట్టి, జరిగి లను మఱియొక తడవకును విన్నవించుకొనెదను. అవధానవ ఱిత్తగింపవలయును. మాకపజయముగలుగఁగానే పాఱిపో గాయములు దగిలిన యిరువురి నొక గుహలోదాఁచి, యుం విజయనగర వాసులకన్నులకగపడనట్టులు మిగులఁ ద్వరిత తోఁ బరుగెత్తితిని. మార్గ మధ్యమున నుందరిని గాంచితిని రోగియైన తన బంధువును జూచి మరలి వచ్చుచుండెను. ఆ గ్రామమునకు దాపుగానున్న కోటలో నారేయి గడ నాకుఁ దెలియును. మీకు సంతోషకరమగు కార్యము సుం బ్రీతికరమగుట వింతసంగతికాదు. కాఁబట్టి, విజయనగరవాసు మాదొరసానిగారిని సంధించునట్లు చేసిన నామె వారినెట్టులయినన గోటకుఁ బిలుచుకొనిపోవునియును, ఇంతలోఁ గొందఱనుసి పఱచుకొని వచ్చి యాముప్వురిని జెఱపట్టనగునియు ను శించితిని.

జ—నీ యుద్దేశము ప్రశంసార్హమైనదే! అదినెఱవేఱ మార్గమును బర్యాలోచించితివా?

వీ—నాయకుఁడా! పూర్తిగా వినవలయును. నాయుద్దే మును మాయజమానురాలికి విన్నవించితిని, ఆబిడ యందులక సమ్మతించెను. అంతశీఘ్రముగాఁ బాఱిపోయి, యొక మున కాఁపువానివలె వేసము వేసికొని, ఆముప్వురేగునట్టి బా ముప్వుఁకలుగాఁ జీలునట్టిచోటును చేరితిని. క్రొత్తగాఁ బ్రయ

కి నా ప్రదేశమునందు సందేహము గలు
కావున, నా బాటసారులు నన్నుఁదప్పక మార్గ
వారిరాక నిరీక్షించుచుంటిని. వారును నేనుద్దేశిం
త్రోవ యడుగఁగా సుందరియున్న వలనుకుఁ జేయి
తిని. వారు నాకను మఱఁగి పోవఁగానే యాచోటువదలి,
నుగతిని బోయి, సూరప్పను గలసికొని, వాని పరివారము
రితోఁ గోటనుజేరి యాబాటసారులను ముగ్వురిని జెఱపట్టి
సన్నిధానమునకుఁ దెచ్చునట్లు చెప్పిపంపినాను. వారింతకే
జెఱపట్టి పిలుచుకొనివచ్చుచుందురు.

జ— నీ యాలోచన గొనసాఁగఁ గలదని నేను నమ్మ
ఈ నడుమ నెన్నియో యిక్కట్టులు గలుగవచ్చునని భా
దను. ఇంతేకాదు; సంతోష కరముగా సంగతి ముగిసి
యుండిన నా ప్రాణ వల్లభయగు సుందరి యింత జాగుచేసి
యుండదు, అది యట్లుం డనిమ్ము.

“బెల్గామునుండి ముదగల్లు నగరమునకు, రూప జితాప్స
నికు రంబ యగు విజ్జలదేవి, తనయిరువురు చేడియలతో నీ
మార్గము వెంబడినే వచ్చుచున్నది. ఆ యువతులను జెఱపట్టు
మిత్తమే నే నీచోటఁ బరివారము వారితో సూరప్పను నియ
మించియుంటిని. నీవు వారిని కోటకుఁ బంపివేసితివి. నీకు నేనునిర్ణ
యించిన పనిని సాధింపలేక యపజయ మొందుటేగాక, నే నొక
నిమీఁద నియమించి యుండిన వారిని సైతము దవ్వులకుఁ
పివేసితివి. ఈ నిముసమో పైనిముసమో యా విజ్జలదేవిని
ర్చిన సంగతులు దెలియవచ్చును. అట్టితరుణమున భటులు
లేక యేమి చేయ నుద్దేశించితివి ?

వీ— నాయకుఁడా ! మీ రానతిచ్చునటులే విజ్జలదేవి, తె
యిరువురు చేడియలతో మాత్రము వత్తురేని, ఆ యబలల
జెఱపట్టుటకు మనయిరువురము చాలియుండమా ?

జ— వీరప్పా, ఇ వెట్టిమాటలు ? వీరభద్రుని మాటల
సడ్డచేయక, విజ్జలదేవి జాగ్రత్తను వహించి యాయుధపా
లగు వీరభటులను దోడు దీసికొని వచ్చిన నేమిచేయుదువు
వీరభద్రుని మాటల విశ్వసించి మనము జాగ్రత్త దప్పి దోల
దగునా ? చెప్పుము.

వీరప్ప కామాటలకు బదులు పలుకుటకు శక్యముగా
పోయెను. లజ్జయు జంకును వానిని దొట్రువెట్టగాఁ మోవ
వాంచికొనెను. నాయకుఁడా ! మీ రన్నివిషయములను దు
తుదవఱకును గూఢముగానే యుంచికొనెదరు. ఈ యుల్ల
యములన్నియుఁ గొంతముందుగాఁ దెలిపి యున్నచో
గూడ దోఁచిన యాలోచనన జెప్పుటకుఁ జోటుండును.

జయసింహుఁడు, కోపావిష్టుఁడయి ‘వీరప్పా! నాకల
వారివలన నాలోచనపొందవలసిన యావశ్యకములేదు. నా
వారి హితబోధలు గావలసినదియు లేదు. ఆజ్ఞాపింప వలసిన
యొకటియే నా కర్త వ్యాంశము. అటులు మెలఁగ వల
నది మీకు విధి.

వయస్సునందు వీరప్పకంటె జయసింహుఁడు చిన్నవా
డుగా నుండినప్పటికిని, సింహగర్జకు మదగజమువలె వీరప
వాని భీషణోక్తులకు గడగడ వడఁకెను. పిదప, ‘ఓ శూరుఁడా
నేను బొందిన యపజయమునకై యనుభవించు పరితాప
నాయలవికి మీఱిన దండనగా నన్ను బాధించుచున్నది. అం

ము, కామానాయకుఁడును వాని మిత్త్రులును, ఎవ్విధమున
నను చెఱపట్టుకొనఁబడుదురు. ఈ సందర్భమున విజ్జలదేవిని
ార్చి నేను జేయవలసిన యూడిగమేదియు లేదా ? ఆనతిచ్చినఁ
ిలును. ఒక్కపరుగునఁ బాఱిపోయి, ఆచేడియలు, ఈ యెడ
కిఁ బడమటనున్న నగరమునందలి సత్రమున విడియుటయో,
క, యీబాటతోఁ జేరియున్న గ్రామమును బ్రవేశించుటయో
మఁగొనివచ్చి మీకు విన్నవించెదను. అట్లు చేసినచోఁ బై
ర్య జరుపుటకు మీ కించుక సౌకర్యముగలుగును గదా!

జ.—వీరప్పా ! నే నా పనికి భటుని పంపక యే నిదురించు
న్నానని దలఁచితివా ?

ఇట్లు వీరు సంభాషించుచున్న తరుణమున నగరవాసి
ముపులను ధరించిన యొక పెద్దమనుష్యుఁడు, గుఱ్ఱపుస్వారి
ఁచువచ్చి యీ యిరువురు దొంగలున్నచోటిని డాసెను.
లేతెంచిన యాపురుషునిఁ జూచి, జయసింహుఁడు—'ఓరి
న్నా ! నీ సంగతియేమి ? అని ప్రశ్నించెను. అందులకు
డు.—

"దేవరా! మీ రానతిచ్చినట్లు నేను పొరుగూరికి వెలు
ల బాటయోర నిలుచుండి యువతీమణుల రాక నిరీక్షించు
ంటిని. అత్యంత సౌందర్య సమన్వితయగు నాయిక యొక్క
ియు, రూపవతులగు నిరువురు దాని చేడియలును గుఱ్ఱము
క్కి యీ బాటమీఁదుగానే విచ్చేసిరి. వారంతట, తమగుఱ్ఱ
ులను ముందుకు సాగింపక దక్షిణముగాఁ బార్శ్వమునకుఁ
మగుఱ్ఱములను మరల్చిరి. ఆసంగతిని మనవిచేయు నిమిత్తమే
ఇంతత్వరగా నిచటికి వచ్చినాను.

జ.—బాగుగానున్నది; నీవు మిగుల తెలివిగలవాఁడవే
ఓరి దౌర్భాగ్యుఁడా ! వారు గ్రామమున బ్రవేశించిరో, లేక
నగరపుసత్త్రమును జేరిరో కనుఁగొనలేకపోతివే? వారు గ్రామ
మునఁ బ్రవేశించి యుండిరేని మనకు వశులగుట సులభము
వారు సత్రమును జేరియుందురేని, మనప్రయాసలన్నియు వ్యర్థ
ములే; సాహసించితిమేని ముప్పనకే మార్గము వెదకుటయగును.
ఆసత్రపు టధికారి, సర్వదా తనసత్రము జేరునట్టి బాటసారుల
కందఱకు నావిజయవార్తలను జెప్పి భయపెట్టుచుండుట నీకుఁ
గ్రొత్తకాదే ? అట్టివాఁడు, మగదిక్కు లేక నెమ్మదిగాఁ పయ
నము చేయుచున్న విజ్జలదేవికిఁ జెప్పక పోవునా ? వాఁడో
యన్నిటను సమర్థుఁడు. క్షణకాలములో నెందఱనైనను ఆయు
ధపాణులను నేకరింపఁగలఁడు; అంత ప్రయాసపాటేల ? వాని
యొద్దనుండు పరిచారకులును బనివాండ్రును కొడుకులును అల్లు
ను గుమికూడిన యొకదండునకు సరిపోవుదురే ! వాఁడు
మనస్సు పెట్టిన సులభముగా విజ్జలదేవిని మన సంచారప్రాంత
ముల కావల దాఁటింపఁగలఁడు. అప్పుడు మనమేమి చేయ
నగును ?" అని తనలోఁ గొంతవఱ కేదో యాలోచించు
కొనెను. తుదకు వెంకన్నను జూచి—"ఓరీ ! త్వరగా నీ యుడు
పులను వీడ్చి యిమ్ము" అనెను. వాఁడట్లు చేయఁగా జయ
సింహుఁడు వానిని ధరించి, సరి, ఇదియే కర్తవ్యము. మొదట
ముఖ్యమయినది చేతికి దొరకినయెడల పిదప విజ్జలదేవిని గూర్చి
యాలోచించుకొందము, అని తనలో నిశ్చయించుకొని, వెంక
న్నయెక్కివచ్చిన గుఱ్ఱమెక్కికొనెను. వాఁడు చేతుపాకి నొక
దానిని చొక్కాయ లోపలిజేబులోఁ బదిలపఱచుకొనెను.

గోపల నడుకట్టులో నొక బిచువాను సైతము చెరవుగొనెను. మీ రీచోటనుండి కదలిపొండు. నేను వేకువకు ముంధుగానే వచ్చి చేరిపోఁగలను" అని తనక్రిందినాయకులగు వీరప్ప వెంకన్నలకుఁ జెప్పి దాపుననే యిదివఱకు మనము దెలిసికొనియున్న నగరమును గూర్చి తనగుఱ్ఱమును నడిపించెను. అప్పుడు రేయి ముంజామున నేడుగంట లుండవచ్చును.

అప్పు డెవరయినను మనదొంగలమేటియగు జయసింహునిఁ గాంచియుండిరేని మహా నాగరకమును వహించిన బిజపూరు రాజధాని నివాసిగాఁ దెలిసికొనక మానరు, వాని సౌందర్యమునకనువైన వేషమును వహింపఁగానే యొకసంపన్నుఁడైన సునుఁడుగానే కన్పట్టుచుండెను. వాఁడు దొంగలకు ఱేఁడని యెవ్వరును జెప్ప సాహసింపరు. మాఱువేసములు వేసికొనుటయందును, వేసమునకుఁ దగినట్టి తరులు సందేహింపని విధమున మెలఁగుటయందును మిక్కిలి సమర్థుఁడు. యుద్ధమాడుటయందు సింహమును బోలిన శౌర్యనిధి యనియు, తంత్రములు పన్నుటయందు నక్కనుబోలిన జిత్తులమాఱి యనియు వీనిని జెప్పినఁ దగియుండును. ఆహా! వీఁడు తనసామర్థ్యము నంతటిని సన్మార్గమునఁ బ్రయుక్తపఱచి యుండునేని దన కెంతయో ఘనతను, దేశమున కెంతో మేలును సంపాదించి యుండు ననుటకు సందియ ముండదు.

జయసింహుఁ డశ్వారోహకుఁడై పశ్చిమదిశను గూర్చి పయనము కాఁగానే వాని యనుచరులును ఎచటికో చెదరిపాఱిరి.

పాఠకులారా! ఇంతదనుక నోపికతోఁ బొదచాటున దాఁగియుండిన యువకుని వంక కింక మరలుదము. వాని కా దొంగల

మాటలు, మిక్కిలిగాఁ జిత్తవికారము పెంచినవి. వారేఁగగానే వాఁడు లేచి నిలుచుండెను; దిశలు పరికించెను; పెద్ద నిట్టూర్పు నిగిడ్చి క్రేఁజూపుతో రెండునిముసములు కర్తవ్యాంశమును బర్యాలోచించెను. ఆ దొంగలను వెన్నాడియైనను సంహరింప నుంకించెనుగాని, దానివలనఁ బ్రయోజనమించుకంతయు లేదని యూహించి యా ప్రయత్నమును విరమించుకొనెను. పిదప నేమో వాని యాలోచనకుఁ బొడకట్టఁగాఁ బిలుపుదూరమున నొకవృక్షమూలమునకుఁ గట్టియుంచిన తన యుత్తమాశ్వమును జేరి దానికట్టు విప్పి జీని నవరించి, రికాబులు లాగి దానిపై నారోహించి జయసింహుఁ డేఁగినదెసగాఁ దన గుఱ్ఱమును సాగించి వాని వెన్నాడు వాఁడయ్యెను.

5-వ ప్రకరణము

తలకు వచ్చినది తలపాగాతో పోయినట్లు.

పై ప్రకరణమునఁ జెప్పినట్లు మాఱువేసము ధరించి, దాపుననున్న నగరములోని ప్రధానసత్త్రమును జయసింహుఁడు చేరెను. ఆరేయి, వాఁడు తనకును దనగుఱ్ఱమునకును గ్రాసవాసములు సంపాదించుకొనఁ గలిగెను. తన యశ్వమునుజక్కఁగా విచారించుకొనిరా? యని దెలియఁగోరిన వానివలెఁ దిన్నగా లేచి లాయమున్న చోటికిఁ బోయెను. అచ్చటఁ గట్టఁబడియున్న గుఱ్ఱముల నన్నిఁటిని జాడగా గమనించుచుఁ దనకు వెంకన్న చెప్పియుండిన గుఱుతులు గల గుఱ్ఱములందున్నవా యనుటను బరిశీలించువాఁడాయెను. వాఁడు దలఁచినగుఱ్ఱము లచటఁ గానవచ్చినచో శ్రమలేకయే విజ్జలదేవి యచ్చట దిగియుండుటయు లేకుండుటయు గ్రహింపవచ్చును గదా! వెంకన్న చెప్పిన లక్షణములు గల గుఱ్ఱములను వాఁడు గనుఁగొనెను. కావున నొకతిగ విజ్జలదేవియు దాని చేడియలును, ఆ సత్త్రమునందే విడిసియున్నారని వాఁడు దెలిసికొనెను.

తనకు జబ్బుచేసినట్లు, అందలి పనివానిగుండా సత్త్రపుటధికారికిఁ జెప్పిపంపి, తానున్న చోటికే బోనమంపునటులు గోరెను. ఆ ప్రకారమే బోనము పట్టించుకొని వాఁడున్న చోటికిఁ బరిచారకుఁ డొకఁడు వచ్చెను. వాఁడు తనకు వడ్డించునప్పుడు, జయసింహుఁడు వానితో లోకాభిరామములగు సంగతులు

పలుకుచుండి, తుదక చటికివచ్చియున్న ప్ర
దిగియున్న చోటులను గూర్చి జాడగాఁ దెలిసికొ
నానంతరము వాఁడు దనగది యందమర్పఁబడిన
మేను వ్రాల్చెను.

జయసింహుని వెన్నాడిచనినయవనుని వంకకింక మరలు
వాఁడు తన వెంబడి వచ్చుచుండుట జయసింహునకుఁ దెలియ
తన్నొకఁడు వెంబడించుచున్నాఁడనియుఁ దనకు వానివలన నాప
గలుగఁ గలదనియు వాఁడు సందేహించు నవసరమును లేద
జయసింహుఁడు సత్త్రమును బ్రవేశించిన కొన్ని నిముసము
కాలములోనే యవనుఁ డా సత్త్రము వాకిటవచ్చి నిలిచెన
జయసింహుఁడొక యువతీమణిని బట్టి బంధింప నేగుచున్నాఁడ
వానికి స్పష్టముగాఁ దెలిసియుండి నప్పటికిని, ఆయువతీమణియ
నా సత్త్రముననే విడిసియున్నదని గాని, అది యిట్టిదనిగాని దె
యుటకుఁ జాలినంత వీలు గలుగలేదు. సత్త్రపు వాకిట నిలుచుం
నల్లే దీర్ఘాలోచనచేసి, తాను సైతమా రేయి యా సత్త్రమునం
జయసింహుని చర్యల గమనించు నిమిత్తము విడియఁగోరెన
అందులకు శక్యమగునంతవఱకుఁ బ్రయత్నించెను. పాపము
వాని యత్నములన్నియు విఫలములయినవి. ఏలనఁగా-వాఁ
మహమ్మదీయుఁడు. హిందువులున్నచోట వానికిఁ బ్రవేశిం
వీలు గలుగదు.

ఆహేతువు ననుసరించి యాయవనుఁడు, ఆ సత్త్రమున
నైదాఱిండ్లకావలనున్న మహమ్మదీయ ముసాఫరుఖానా
విడిదిచేసికొన వలసివచ్చెను. ఆభవనమునకెదుట నొకపెద్ద మ
చెట్టును దాని మూలమునొద్ద యొకతిన్నెయు నుండెన

నామద్దిచెట్టునకుఁ గట్టి దాని జీనిసామా
ముపై నుంచి, యొకకంబళము పఱచి ఆసామా
డ గావించుకొని పరుండెను. హిందువులున్న స
న కట్టెదుటనుండఁ బట్టి యేదైనను వింతసంభవములు
వించినఁ దాను దెలిసికొనుటకు వీలుగలుగునని వాఁడొక
నఁ దృష్టివహించెను.

రమారమి, రాత్రి పండ్రెండు గంటలుగడిచెను. అందఱా
ళకు శయనములను చేరిరి, లోకమందంతటను నిశ్శబ్దము వ్యా
ంచి యుండఁదగిన రేయి గావున నా సత్రమునందు సైతము
ద్దడఁగి యుండెను. ప్రయాణికుల నందఱును నిదుర క్రమ్మి
రివశులను గావింపఁజొచ్చెను.

విజ్జలదేవి యొకగదియందు మంచముపై మేనువ్రాల్చి
యుండెను. ఆగదిలో దీపము మినుకు మినుకు మని చిన్నదిగా
లుఁగుచుండినది. ఆమంచమున కిరువలంకుల నున్న సెజ్జలపై
గాని చేడియలు పరుండియుండిరి. వారు పయనముచేత సలసిన
గారు గావున గాఢనిద్రాపరవశలుగా నుండిరి. విజ్జలదేవికి మా
కము గాఢనిద్ర లేదు. మేలుకొనియున్న దనుటకును వీలు
దు. బాహ్యవ్యాపారములు దానికి స్వప్నప్రాయముగ మదికి
చరించుచుండెననియే చెప్పవలయును. నిదుర గాఢముగ వ్యాపిం
విజ్జలదేవిని బరవశగాఁ జేయు తరుణముగా నుండెను. దాని
న్నులు ముద్రితములుగానే యుండెనవి. గాఢనిద్ర ననుభవించు
గారికివలెనే, శ్వాసమొక్క నిదానమునకు వచ్చుచుండెను. మన
సునకును శ్వాసమునకును సంబంధమేర్పడియుండుటవలన, మనస్సు
కు స్థిమితము గలిగిననే గాని శ్వాసమునకు నిదానమేర్పడ

లేదు. మేల్కని యున్నప్పుడు మానసమునకుఁ జాలన్యమ
స్వాభావికము. అప్పుడు దాని ననుసరించియే శ్వాసము సైతె
మొక్క నిదానమున నుండదు. విజ్జలదేవి యూపిరి యొక
నిదానమునకు వచ్చుచుండుట చేత దాని మదికిఁ జలనము
తప్పి యొకటి రెండు నిముసములలోనే నిద్రయను గాఢాంధ
కారము గ్రమ్మనున్నది.

ఆ సమయమున దానిని బొడవియున్న నిదుర మైకము
నందును, ఏదోవిశేష సంభవము సంభవించునటులు జాడ
గాఁ గలవర మేర్పడి, బలముగా నావరింపనున్న నిద్రను భంగ
పఱచి జాగ్రదవస్థనుఁ దార్చెను. అప్పుడు సద్దుచేయక తన
గదితలుపు కొంత తెఱవఁబడుట దెలియవచ్చెను. అది తన యెద
టనున్న పిసిపలకపైఁ దనయమూల్యములయిన రత్నాభర
ణములను, సెజ్జఁ జేరుటకు మున్ను పెట్టియుంచినది గావున
దానికిఁ మెలుకువ గలిగి యించుక కనులు విచ్చి వానిని జూడ
గానే, దొంగయను జ్ఞాపకము గలిగెను; తిన్నఁగకనుల
దెఱచి యది తెరవఁబడు తలుపు వంకకు దృష్టిసారించెను.

ఒకఁడునల్లని యుడుపులను ధరించి నలుపుబట్టతోఁ గుట్టి
నకుల్లాయతో మోము గప్పికొని యుండెను. ఆ మోము కప్ప
నందలి చూచుట కనువుగా కనులయొద్ద రెండు ద్వారములమర
యుండినవి. వాని కుడిచేత పళపళమని యొకబిచువా (చేయా
కు) కాంతులు వెడలఁ గ్రక్కుచుండెను. ఆదొంగ మెల్లగనడుగ
మీఁద నడుగుపెట్టుచుఁ దనసెజ్జను గూర్చియే వచ్చుచుండుట
ను గాంచి, విజ్జలదేవి తటాలునఁ దన కన్నులుమూసికొని, త
లో నిట్లాలోచింపఁ దొడఁగెను.

"నేను, కూయిడినచో, నాశబ్దము వెలుపలనున్న వారికివిన
బచ్చుట కష్టము. వెంటనే యొక్క పోటున మాటుకూయి నిర్గ
మించునంతలో వీఁడునన్నుఁ బొడిచి చంపివేయును. వీఁడుదొంగ
యనుటకు సందియములేదు. నిదురించు దానివలెనే మెలఁగ
వలసిన తరుణమిది. సొమ్ముపోవుట యొక గొప్ప కార్యము కాదు.
హృదయమునఁ బ్రాణరక్షణమే పరమకర్తవ్యము. తక్కిన విషయము
లను సావకాశముగఁ బర్యాలోచింతము, అని తీర్మానించుకొని
మనస్సు గట్టిపఱచుకొని నిదురించుదాని వలెనే నటించినది.
పట్లాగదిలోఁ బ్రవేశించిన చోరుఁడు జయసింహుఁడే యని చదు
వరులు దెలిసికొని యుందురు గాన, మేము వందలింపవలసిన
యావశ్యకము లేదు.

జయసింహుఁడు మెల్లఁగాఁ దలుపు దెరచి, విజ్జలదేవి
నిదురించుచున్నదా ? యని దెలియుటకు దానిమోమును గాం
చెను. ఆహా ! ఏమిసౌందర్యము ! సౌందర్యమనునది యా
యువతీమణియందే యప్రతిమానంబుగ స్వైరతను జెంది
యొప్పుచుండెను. దాని యౌవనలక్ష్మి తేజోవికాసమునుగ్ర
హింపఁగా, వాఁడు కనులు మిఱుమిట్లుగొన గుండియజల్లుమని
యొడలంతటఁ బెంజెమట గ్రమ్మెను. దానికి నాయకుఁడుగ
నోచుకొన్న వాఁడు లోకమునం దద్వితీయ పురుషుఁడుగ వెలయఁ
గలఁడని వాఁడనుకొనెను. దాని సౌందర్యమును నెట్టకేలకుఁ
గన్నులు విచ్చి సందర్శించి, శ్లాఘించుకొని దిగ్భ్రమితుఁ డాయెను.
అటులుండియు నా చోరనాయకుఁడు తన ప్రియురాలగు సుంద
రికి విరుద్ధముగ విజ్జలదేవియందు హృదయము నిలిపిన వాఁడు
గాఁడు. మనోహర దర్శనీయంబులంగాంచి కొండఱు ఘనులు

శ్లాఘించుట గలదు; అంత
పరవశులని మనము నిందించ
జేరిన వాఁడే యా దొంగల
నిద్రితవలె నటించుచుం
చీలమండ మంచముయొక్క
వ్రేలియందే యమూల్యమయి
చుండెను. ఆ యుంగర మొక
మిక్కిలి విలువగలదిగా నుండుట
రహస్యము సైతమిమిడి యుండినది.
నా యుంగరమును దాని వ్రేలినుండి
వానిదృష్టి యచటఁ బొలుపారుచుండిన
వ్యాపించ దాయెను. తత్క్షణమే వాఁడు తి
వదలి కదలెను.

విజ్జలదేవికిఁ దన విలువగల యాభరణములన్నియు
డిపోయి యుండినప్పటికిని, అంత చింత గలిగి యుండదు.
యుంగర మొకటి దప్పఁ దక్కిన రత్నాభరణము లన్నియు
దానికిఁ దృణప్రాయములు. ఇంతేగాక, యదిగొప్పగా భావిం
యుండిన రత్నాంగుళీయమును దొంగ దోఁచుకొనిపోవుటయు
దక్కిన యాభరణముల వంక వాఁడు గన్నెత్తియైనను జూ
కుండుటయును దాని కాశ్చర్యమును సందేహమును బెంచున
యయ్యెను. ఒక కారణమును నిమిత్తపఱచి దానికా యు
గర మొసఁగఁ బడెను. విజ్జలదేవిని మహోన్నత స్థితికిఁ దేఁదగి
గొప్ప రహస్యము దానియం దణఁగి యున్నది. దాని వివరమి
దని యింకను విజ్జలదేవికిఁ జక్కఁగాఁ దెలియదు. అది, ము

ప్రతిష్ఠలతో వెలయుచుండు
ుగాఁ జూపిననే గాని, యా
సికొనుటకు వీలు గలుగదు.
హాఁ డపహరించికొని పోవఁ
ను నోరాడలేదు. వాఁడా
' యని యఱచుటకు యత్నించి
నుండి నిర్గమింపలేదు.

బారలిపరుండి నిదురించునది
విజ్జలదేవి సెజ్జనుండి లేచునప్పుడు,
ను, రాత్రిజరిగిన సంభవమంతయు
గఁ దోఁచెను. తన రత్నాంగుళీయము
చిత్తమునకుఁ బొడకట్టఁగానే కొండయంత
నుంచినటులాయెను. తనవ్రేలిని జూచుకొన్నది.
ము గనఁబడలేదు. పిదప, తనచేడియలను లేపి, విజ్జలదేవి,
రేయి సంభవించిన సంభవమును గూర్చి వారితోఁ
ప్పెను. ఆ చేడియల కదివఱకు నా యుంగరము మహిమ
లియదు. వా రా యుంగరము పోవుటకుఁ జింతిల్లి యా సం
తిని సత్రపు టధికారితోఁ జెప్పుదమనిరి.

వి—కూడదు; అటులు చేయకూడదు; ఈ సంగతిని సత్రపు
ధికారితోఁ జెప్పితిమేని, వాఁడు సత్రమునకు గౌరవము
లుగఁగోరి, దండనాధి కారులకుఁ దెలుపును. వారు, దొంగను
దకుటకై మిగులఁ బ్రయత్నింతురు. ఆదొంగ సామాన్యుఁడు
ఁడు. విలువగల భూషణములన్నియు వాని యెదుటఁ బడియుం
ఁగా, వానివంకఁ గన్నెత్తియుఁ జూడక నేను ధరించియున్న

యుంగరమొక దానినే యపహరించుకొని పోవుటచే, వా
యుంగరపుగుట్టు చక్కఁగాఁ దెలిసియున్నది. ఇట్టి దొంగ
నందేదో గొప్ప మర్మము గలదు. ఆమర్మమిప్పుడు మఱీ
అంతటి మర్మజ్ఞుఁడైన దొంగ యీవేళ కెంతదూరమ
న్నాఁడో? అట్టి చోరుఁడా యధికారులకు సులభ
డగును? మఱియును, అధికారులకుఁ దెలియుట
మాలిన విచారణ లేర్పడును. దానివలన మనయు
గతులును, ఆరత్నాంగుళీయము యొక్క మహా
వెల్లడియగును.

అధికారుల విచారణ ముగియునంతవఱకు మనకి
మసలవలసి యుండును. కావున నీసంగతి మనముప్పు
త్రమే తెలిసియుండవలయును. మనమింక ముద
బోవుటచేతఁ బ్రయోజన మేర్పడదనియే యూహి
కివి, ఎటులైనను, ఇతడనుకొ బ్రయాసల కోర్చివ
ముదగల్లును సైతము ద్రొక్కిచూచితిమి. అందు, మన
గరమంపిన పెద్దమనుష్యునిఁగూర్చి జరిగిన సంగతిని దెలు
దము. పిదప నీశ్వరుని చిత్తానుసారము జరుగ నిమ్మా—''అ
చుండు నప్పుడే, సత్రపుటధికారి విజ్జలదేవి దిగియున్నగదిని జే

'అమ్మా! నేనొక సంగతినిగూర్చి మాటలాడఁ దలఁ
వచ్చితిని. మీరు, ముదగల్లునకు నీయిరువురు చేడియలతో
మాత్రము గూడి పయనముచేయుట క్షేమకరముగాదు. ఇ
టికి దాపుననున్న ప్రదేశములయందు జయసింహుని భటు
దిరుగులాడు చున్నటులు వింటిని.

వి-అయ్యా, విశ్వాసపాత్రుఁ డొకఁడు, ఈ ప్రాంతముల
త్రి దొంగలెవ్వరును లేరని నమ్మకము పుట్టునట్లు నాకుఁ
. వాఁడు ముదగల్లు వాసియే వాని మాటలనమ్మి
పయనమైతిని.

-అమ్మా, వాఁడు దెలియక పలికెనో, తెలిసియుండియు
క గలిగి యటులు చెప్పెనో, ఆ విషయమును గూర్చి
ప్రకృతాంశము గాదు. నా మాటలకుఁ జెవియొగ్గి
వినుఁడు. నిన్న రేయి జయసింహుఁడే యిచ్చటికి
డెనఁట. వాఁడు నడిరేయిని లేచి యీచోటు వదలి
యెనఁట.

పుటధికారి చెప్పినమాటలచే, తన రత్నాంగు లీయ
చినవాఁడు జయసింహుఁడే యని విజ్జలదేవి గ్రహింపఁ
, సుప్రసిద్ధుఁడును సర్వజన భయంకరుఁడును నగు
తన చేతిని స్పృశించి రత్నాంగులీయ మపహరించు
చ యది తనలో మిగుల నేవ గొనెను. ఇంతేగాక, వాని
రాకృతిదాని చిత్తా దర్శమునఁ బ్రతిఫలించినప్పుడు, ఆ యుత్త
నాయికయొక్క హృదయము పెల్లదరి వకావక లయ్యెను.
జ్జలదేవి యటులు దనలోఁ బొడసూపిన మనోవికారము వెలికిఁ
నఁబడఁచక.—

"అయ్యా, ఆలాగా! వాఁడీసత్రమునకు వచ్చినసంగతి మీ
ట్లు దెలియఁగలిగితిరి. ఇచ్చోటిని జేరినప్పుడు వాఁడెట్టి యుడు
లను ధరించి యుండెను. వాని రూప మెటులుండును? ఎంత
ను దెలిసికొని యుండుట మంచిదికదా?

అ—"అమ్మా! వాఁడొక సమయమున ధరిం
పులను మఱొక సమయమున ధరించుటలేదు. నిన్న
వాఁడొకనగరవాసి వలెవేసము వేసికొనియుండెను. వాఁడు, మహ
మాయావి; వాని యాకృతి యెత్తుగాను, ఇంచుక పుష్టినటుల
బలుపుగా నుండును, సౌందర్యమున వానితో మన్మథుఁడు సై
మీఁడు గాఁడనియే చెప్పవలయును. వాఁడే యుద్దేశముతో
సత్రము చేరినాఁడో చెప్పలేను; ఈశ్వర కారుణ్యమున నిచ్చ
బసదిగిన ప్రయాణికులలో నెవరి ముల్లెలును దోపిడి పోవలేదు
నాలుకకుఁ జవిగాఁదినుటకును, గొంతకాలము విశ్రమించియు
టకునే వాఁడీ సత్రమును జేరియుండునని దలఁచెదను ఆహా
దౌర్భాగ్యుఁడను, నాకుముందే తెలిసియుండిన వానిని బ
యధికారుల కప్పగించియుండును. నాకును గొప్ప
లభించియుండును.

"నిన్న రేయివాఁడు విశ్రమించినది దీనికిఁ గ్ర
అర్ధరాత్రమునలేచి, లాయము నొద్దకుఁబోయి, తన
విప్పి సజ్జీకరించి వెలుపలికిఁదెచ్చెను. ఆవేళకు స
తలుపులకుఁ దాళములు వేయఁబడి యుండినవి. సేవకు
పులు దెఱచి వదలునంతకు వాఁడు గుఱ్ఱముతో నచట
వలసి వచ్చెను.

"ఆవేళకు సరిగా నొకవర్తకుఁడు మన సత్రమును బ్ర
శింప వచ్చి వెలుపల నిలుచుండెను. గ్రాది తలుపుల యొద్ద వెలు
గుచున్న దీపకాంతికి జయసింహుని ముఖము వర్తకునకు స్ప
ముగాఁ గనఁబడెను. ఆ వణిజుఁడా పురుషుని జయసింహుఁడ
దెలిసికొని [illegible] యేమిచెప్పను! పాపము, వాని నిలువు సీ

...జయసింహుఁడా వర్తకునిఁ బట్టి చెఱయం ...వానివలన సహస్ర నిష్కములను రాఁబట్టి, వదలి ...ట్టెను; ...బట్టియే యా వర్తకుఁడు జయసింహునిఁ జక్కఁగ ...గ యుండును. ఆవర్తకునకంతట నేమి పలుకుటకును ...లుక గద్దలలేదు. మా సేవకునకుఁ గారణము దెలియక పోవు ...వర్తకుని వింత రీతినిగాంచి దిగ్భ్రమితుఁడాయెను. తలు ... బడఁగానే జయసింహుఁడశ్వమెక్కి మెఱపు మెఱ ... పలాయన మయ్యెను. అటుపిమ్మట, వర్తకుఁడు గుం ...కొంత దిటవుఁ దెచ్చుకొని, తన భ్రమకును భయమున ... గారణభూతుఁడు జయసింహుఁడగుటను దెలిపెను. ...మ్మా! నిన్నరేయి జరిగినసంగతి యిది. కావున మీరలు దప్పియుంటిరేని వానివలన మీకుఁ దప్పక ముప్పు ...డు" అనెను.

తరమా సత్రమున బసదిగిన ప్రయాణికుల కందఱు ...భోజనములపని దీఱెను. భోజనోత్తరము విజ్జలదేవి ...కుఁ బయనమగుటకు సిద్ధపడెను. సత్రపు టధికారి ...హా పశమునఁ దమ కంగరక్షకులుగా నుండుటకున్న ...ఫపాణులగు పన్నిద్దఱు వీరభటుల నదిసేకరించుకొనఁ ...ను.

విజ్జలదేవి యొక్కరీతి మాత్రము జాగ్రత్తపడిన దని చెప్పినఁజాలదు. జయసింహుని గూర్చినవార్త సత్రపుటధికారి ...లన నందఱి బసదిగిన వారందఱును దెలిసికొనిరి గాన యధో ...తముగా వారు వారు జాగరూకులయిరి. ఆసంగతి త్వరలోనే ...మావాడ యంతటను వ్యాపించెను, అట్టి తరుణమున మద్ది

చెట్టుక్రింద పొంచియుండిన యవనుఁ... వాఁడు, జయసింహుఁడు మరలఁ దనకగప... టకుఁ జాల పరితపించెనుగాని, వానివలన నే... కిని, ముఖ్యముగా విజ్జలదేవికిఁ గలుగ లేదనుటను ... ముగాఁ దనివిచెందెను. అయినను, జయసింహుని బ... దేవిని వదలినదిగాదని వాఁడూహించి, వెంటనే గుఱ్ఱ... తానింతకు మున్ను బసదిగియుండిన సత్రమును జేరి తనమిత్ర... లను గలిసికొనెను. అంతట తనవేసమును వీడ్చివైచి మధ్యా... భోజనముల పనిని దీర్చికొనెను. పాఠకులారా! ఈ యవనుఁ... వేషధారియేగాని నిజమైన మహమ్మదీయుఁడు గాఁడు. వీఁ... మహా శూర నిధియగు కామానాయకుఁడనినఁ దక్కిన యం... ములన్నియు మీ యూహలకు స్ఫురించునే కదా!

ఆవేళ కనుకూలముగా, నా ప్రాంతములయందుఁ ... మ్మరుచుండిన విశ్వాస పాత్రుఁడగు వేగుల వాఁడొకఁ... కామానాయకునిఁ గనిపించుకొనెను. అంత, ముఖ్యముగా... కొన్ని యొడంబడిక పత్రములను లేఖలను వాని వశమున నొ... గించి, శ్రీకృష్ణదేవ సార్వభౌముల సన్నిధిని జేర్చు నట్లు ని... మించి, కామానాయకుఁడు తన మిత్రులగు కొండమరెడ్డి త్ర్యం... బక రావు లనుసరదారుల తోడ విజ్జలదేవి వెన్నాడిపోవ ని... యించుకొనెను. విజ్జలదేవి యంగరక్షకులతోఁ బయన మ... చున్న తరుణమునకే వారు సైతము మహమ్మదీయులయి య... చోటికి వచ్చిచేరిరి.

6-వ. ప్రకరణము.

బుద్ధి కర్మానుసారము.

దేవి బెల్గామునకు రాణియనియు, దాని తాతయగు
రాయఁడు బిజపూరు సుల్తాను సైన్యములతోఁ బోరి
రంగమున వీర శయనమలంకరించెననియు మొదటి ప్రకరణ
ననందే చెప్పియున్నాము గద! వీరకర్ణుఁడు కాలగతి నొందఁ
నే వానిపుత్త్రుఁడు, వీర వసంతుఁడు బెల్గాము సింహాసన మధి
ంచెను. ఆతనికిఁ బురుష సంతానము లేదు. ఆవేళకే బెల్గా
ు బిజపూరునకు సామంతరాజ్యముగ నుండెను. దానిని బరి
లించుటకుఁ బురుషసంతతి లేకపోవుటచే రాజ్యమును బిజ
రు సామ్రాజ్యముతోఁ గలిపి సుబేదారునిచేఁ బరిపాలింపఁ
మనని … క వదంతి పుట్టియుండెను. కొందఱు కుత్సితులు
ని కుపబ. ముగా రాజ్యములోని ప్రబల ప్రయత్నము లొన
చుచుండిరి. ఇట్టి దశయందు, రాజభక్తులగు మహాశయులు,
ల్గాము రాజపీఠమున, రాజవంశ సంజాతయగు విజ్జలదేవిని
ని యామె వరించునట్టి నాయకునిఁగాని నిలిపి, రాజ్యము
త్తిగ నన్యాక్రాంతము గానటులు విశ్వ ప్రయత్నముల చేయు
ండిరి. అట్టి రాజభక్తి ధురంధరులగు సరదారులలోఁ గొంద
యుద్దేశమును గారణపఱచికొనియే విజయనగరమునం
ను బిజపూరునందును వాసముచేయుచుండిరి. వారి కృషి
నిప్రయోజనమే, కామానాయఁకుడు వహించి యేఁగిన
యుబారపుటంశములలో నొకటియగు "సామంతరాష్ట్రముల

స్వేచ్ఛ" యనునది. వారుచేసిన ప్రయత్నములవలని ప్ర…
నమే, ఆకాలమున బిజాపురమునందలి యుత్తమ పదవుల
మహారాష్ట్ర సరదారుల హృదయములయందుఁ దగ
గ్రహించినచో బిజపూరు సామ్రాజ్యమును బోర్లిం
వలయుననెడి యభిప్రాయము సుదృఢముగ నేర్పడుటయ

ఇట్టియదనున, విజ్జలదేవియొక్క సౌభాగ్య దీపకళిక జగ…
కాశంబుగఁ దేజరిల్లియున్నతిఁ గాంచునో లేక …
గట్టియణఁగిపోవునో చెప్పశక్యము గాకయుండెను…
దాని యున్నతికై రేయింబవళ్లు విరామము లేక …
డిన మహాశయులవలెనే, రాజ్యము బిజపూరు …
తోఁ జేర్చి రాజపుత్రికను సుల్తాను, ఇస్మాయిల్ ఆ…
సమర్పించి తన్మూలమునఁ బ్రఖ్యాతి చెందఁగో…,
కృషిచేయుచుండిరి గదా! కడపటఁ జెప్పినటులే కొనసాగినచో
విజ్జలదేవికి మరణముకంటెఁ బ్రశస్తమయిన దెద్దియు లేదు. కా…
ననే, యాయన్నులమిన్నయొక్క సౌభాగ్యసంపద శ్రీకృష్ణ
రాయల యధీనమునను, దౌర్భాగ్యదశ ఆదిల్ షాహా వశమునన
నెలయుచుఁ దరుణము తటస్థింపఁగానే తేల్చుటకో లేక ముంచ
టకో సిద్ధముగనుండినవని చెప్పవలయును. ఏలనఁగా, శ్రీకృష్ణ
రాయలు, శౌర్యౌదార్య విద్యావైషయికములయం దెంత కెంఁ
ప్రగల్భుఁడో, యంతకంత సుభ్రువలగు యువతీమణులయం దా
దిల్ షా ప్రియుఁడు. ఈ విషయమున నాతనిని మహారసికుఁడఁ
వలయును.

ఆహా! షాహా ఆదిల్ యిస్మాయిల్ యొక్క యట్టి రా…
క్యమే, మనవిజ్జలదేవికిఁ బ్రాణగొడ్డమయ్యెను. ఎట్టిమాయో

ములనైనను బన్నితనకార్యము సాధించుకొనుట యందు
పుణుఁడగుట మన కామానాయకునకుఁ జక్కఁగాఁ
ను.

కామానాయకుఁడును వాని మిత్రులును రాజ్యతంత్ర
లు; మహాప్రతిభాశాలులు; శౌర్యనిధులు. దొంగలు
మిత్తముగఁ దమ్మడవిలో నాడట్లు మార్కొనుటకును,
దప నొక యువతిని బరికరముగాఁ గొని వెన్నాడి బంధింపఁ
చుటకును గారణమును వారూహింపఁ దొడఁగిరి. తమ
యందు దొంగలు విరోధమువహించుటకుఁ దగిన కారణములు
వారికి గోచరింపలేదు. తాముదెచ్చిన రాయబారమునుగూర్చి
మే వారు విరోధించిరని వారు సందేహించిరి. ఆ విరోధమును
గాటింపవలసినవాఁడు; ఆదిల్ షాయనియును, ఆతనికి కుత్సితులు
రికరులనియును, కాఁబట్టి రాయభారపుఁ బత్రములను నోడం
డికలను నపహరించి తమ్ము వధించుటకు వారంత ప్రయత్న
ములను జేసిరనియుఁ వారు దలఁచిరి. కావున, దొంగలను బట్టి
యాదిల్ షాహాయొక్క కుతంత్రములను గనుఁగొనుట ముఖ్య
ర్తవ్యమని తీర్మానించుకొనిరి. తన్నిమిత్తమే, కామానాయ
కుఁడు యవనవేషమును ధరించి ముందుదినము కాలువయొద్ద
నున్న పొదచాటునఁ గూర్చుండి కర్తవ్య మాలోచించుచుం
డెను. హఠాత్తుగ దొంగలమేటియు వాని పరిజను లిరువురు
నాచోటునేచేరి సంభాషించుకొనుటలను నాయకుఁడు వినఁగానే
వాని సందేహము దృఢపడెను జయసింహుఁడు, ఇస్మాయి
లకు కుత్సితపథములకైన పరికరప్రాయుఁడని నమ్మెను. విజ్జల
దేవిని వెన్నాడిపోయినచో నా యువతీవతంసమును దుర్జనుల

నుండి యభిరక్షించుటే కాక, తమ్ము సంబంధించిన పెక్కు
కార్యముల యుదంతములను జక్కఁగఁ దెలిసికొనవచ్చు.
వారు భావించినభావన యప్పటికిఁ దగినదియే కదా! కాఁబట్టియే
యా మువ్వురు శూరనిధులును విజ్జలదేవి పయనమగు
మునకు సరిగా నగరపు సత్రమునొద్దకు వచ్చిచేరిపోయిరి.

విజ్జలదేవియొక్క యనుపమాన సౌందర్యమును దా
ప్యముగ వర్ణించుటకు మాకు శక్యముగాదు. పూజ్యుఁడై
మన్మథుని వెదకుచు నిహాలోకమున సంచరించు రతీదేవియొ
యని దానినిగనిన వారలు సందేహింపక మానరు. ఉత్తమ
లయిన కాంతామతల్లులకు నమరియుండవలసిన సకల సౌభాగ
రేఖలును బుంజీభవించి దానియందుఁ గన్పట్టుచుండినవి. ఆజ్ఞ
దండము చేతఁబూని యిమ్మహా ప్రపంచమును బరిపాలించు
నంతటి దిట్టతనము దానికిఁగలదు. శాంతము, కారుణ్యము
ధైర్యము మున్నగు సుద్గుణములన్నియుఁ దానికి బెట్టనియా
భరణములయి ప్రకాశించుచుండినవి. ఇప్పుడాయువతీ మ
యుండఁ దగిన పదవికిని యోగ్యతకునుదగిన యలంకారములన
వహించక సామాన్య యువతీమణులవలెనే తొడవులు తొడ
కొనియుండెను. దానితోఁ బయనముచేయుచున్న యిరువుర
చేడియలు సైతము రూపగర్వితలగు నుత్తమ నాయికలనియె
చెప్పనొప్పును.

వారు మువ్వురును శ్రేష్ఠములయిన యశ్వములనెక్కి
పన్నిద్దఱు వీరభటు లాయుధపాణులయి తమ్ముఁ బరివేష్టించి
కొని రాఁగా ముదగల్లునకుఁ బోవుచుండిరి. అవ్విధముగా వా
పరాహ్ణము రెండుగంటలదనుకఁ బయనముచేసి బాటకుదగ్గఁ

యొక గ్రామమును జేరిరి. ఇప్పటికి దొంగల సరిహద్దు ప్రాంతములు దాటివచ్చినట్లు వా రనుకొనిరి. కాఁబట్టి, కొంతసే పా గ్రామమునందు విశ్రమించి దప్పి దీర్చుకొని పయనము నుద్దేశించిరి. అంతట విజ్జలదేవి, తనకంగ రక్షకులు వచ్చిన పన్నిద్దఱు వీరభటుల నచటనే నిలిపివేసి తన చేడియతో ముందునకుఁ బ్రయాణముచేయఁ దలఁచెను. అయినను, వాని కా చోట నొకవింత సంగతి వినవచ్చెను. ఏమనఁగా— ఆ గ్రామమునుండి ముదగల్లునకుఁ బోవునట్టి మార్గమునందు బెబ్బులి యొకటియుండునట్లును అది బాటసారులలో నొకరిద్దఱను జంపి భక్షించినట్లును దెలియ వచ్చెను. ఆ సంగతి విననాఁగానే దాని చేడియలు మిగుల భయపడిరి.

అది కారణముగా, విజ్జలదేవి యా వీరభటులలో నిరువురను మాత్రము నిలిపికొని దక్కిన వారిని బంపివేసినది. ఆ గ్రామమునందు వారు గొంత యలసట దీర్చుకొని ముందుకుఁబయనమయిరి. చెట్లు చేమలతోను, పొదలతోను, తీవలతోను దట్టమయియున్న యడవిని బ్రవేశించి పోవుచుండిరి ఆసమయమునఁ గొంతదవ్వున గర్జయొకటి వినవచ్చెను, ఆ సవ్వడి కాయింతులు మువ్వురును బెల్లులికి భీతిల్లిరి. అంత నాయిరువు రంగరక్షక భటులా మువ్వురు కాంతల కిరువలంకుల నిలుచువారై గర్జవినవచ్చిన దెసనుగూర్చి చూపులు నిగిడ్చిరి. అంతలోపల దాపుననున్న పొదనుండి జరజరమను సవ్వడి వినవచ్చెను. వెంటనే మెఱుపు మెఱసినట్టు లొకవ్యాఘ్రము, తనకు దాపుగనున్న యొకభటునిపైఁ బ్రాఁకి గోళ్లతో నెక్కిన గుఱ్ఱముమీఁద నుండి క్రిందికిఁ ద్రోసెను. ఆ భయంకర స్థితిని గాంచిన ముద్దుగుమ్మలు

మువ్వురును భీతిచే గడగడ వడఁకిరి. పెద్దపులిని జూచి చెదరిన గుఱ్ఱముల నొకచక్కి నిలిపియుంచుటకు వారికి శక్యము గాపోయెను. ఇంతలో, నంగరక్షకుఁడు మఱియొకఁడు, తన చెలికాపాటును జూచి, యాఁపరాని కోపమును బొంది తుపాకితో బులిని గాల్చెను. ఆ వ్రేటుచేఁ బులికి గాయము దగిలినదిగాని అది చావుగాయము కాదు, కాఁబట్టి వెల్లురేఁగిన కోపమహోగ్రాకృతిని వహించిన యా శార్దూలము, ఆ భటునిపైఁ బ్రాఁకి వానిని సైతము చఱచి నేలఁగూల్చెను. వా రెక్కియున్న గుఱ్ఱములు రెండును తమసాదులు నేలఁ గూలఁగానే పులి ఆక్కి నగాయములనుండి నెత్తురు గాఱుచుండఁగా బెదరినవై యెచటికి పాఱిపోయినవి. ఆ కన్నియ లెక్కియున్న గుఱ్ఱములు కూడ బెదరినవియై చెల్లాచెదరులయినవి. ఆశ్వారోహణమున నాయువమణులు కుశలలగుటంబట్టి, క్రిందఁబడిపోవక మిగుల సామర్థ్యముతోఁ దమయెక్కియున్న గుఱ్ఱములమీఁదనే గూర్చుండఁగలిగిరి.

పైనిజెప్పిన విపత్తులన్నియు నొకటి రెండు నిమిషములలో సంభవించిన వాయెను. ఇంతలో మఱియొక తుపాకీ ప్రేట వారికి వినవచ్చెను. వెంటనే యాపులి వెల్లుద్రుల్లి నేలపైఁబ విలవిలఁదన్నుకొనసాగెను. వెంటనే యింకొక తుపాకి శబ్దము విన నయ్యెను. పులియొక్క శిరము నాగుండు భేదించివైచినఁ తత్క్షణమే యశ్వములెక్కిన మువ్వురు శూరులు బెబ్బులిపడియున్న చోటికిఁ దమగుఱ్ఱములను శీఘ్రగతిని బఱపుచువచ్చి చేరిరి. విజ్జలదేవియు దానిచేడియలును ఆచోటికిఁ గొంతదవ్వునుండి నప్పటికిని గ్రొత్తగావచ్చినవారు గనఁబఱచిన సైఁగలఁ

ంచి యపాయము దొలంగెనని దెలియఁగలిగిరి. మఱికొంత పున నే యా యార్గురొక చక్కిని జేరువారైరి.

విజ్జలదేవి, తగిన తరుణమునఁ దమకుఁదోడు పడిన శూర ధులకుఁ దమ కృతజ్ఞతను దెలుపు వందనముల నర్పించి, పులి వేటునకు నేలఁగూలియున్న యాభటుల నుపచరింప వలయునని ఁడుకొనెను.

పాఠకులారా! ఆయరణ్య గర్భమునందా చేడియలకాప ్రమయమున నట్లు దోడ్పడిన శుద్ధవీరులెవరని భావించెదరు? న కామానాయకుఁడును ఆతని మిత్రులునే.

కా. ఓయువతీమణీ! నీవు కని కరించువట్టి భటులయా ణములకుఁ గట్టులుగట్టునట్లు మామిత్రులదివఱకే నిశ్చయించు ని యున్నారు. వారి కాపులి వలన భయంకరములయిన గాయ ులు దగిలి యుండినప్పటికిని ప్రాణభయము లేదు. కొంతసేపు ాతీచోట నేయుంటిరేని, అల్లదిగో, కనఁబడునట్టి గ్రామము కుఁ బోయివారికిఁ దగిన సహాయము తోడ్తెచ్చెదను; అనుచునే ఁడు, తనగుఱ్ఱమును దౌడుగొలిపి, పదిపదునైదు నిమిషముల లములోఁ గొందఱు మనుష్యులఁ బొరుగుగ్రామమునుండి ుచుకొని యాచోటునకు వచ్చిచేరెను.

వి.—ఓ శుద్ధవీరుఁడా! ఈభటులునా నిమిత్త మీ యా దకు గుఱియైరి. కావున వీరి నెమ్మదికి పట్టినంత పైకమునే సఁగెదను. వీరికిఁ దగిన యేర్పాటులు చేసియే ముద గల్లునకుఁ యనము కావలయునని సంకల్పించుకొంటిని.

దయారసము చిప్పిలునట్లు పలికిన విజ్జలదేవి పలుకులు నఁగానే కామానాయకునకు మిఱికి మీఱిన సంతసము

గలిగెను "ఓ యమ్మలమిన్నా! నీవు చెప్పునట్టి సౌకర్యముల నన్నిఁటిని గలిగించియే నేనాగ్రామమునుండి వీరిని బట్టించుకొని పోవుటకై రెండు డోలికలతోడ మనుష్యులను బిలుచుకొని వచ్చినాఁడను. మీరిచ్చటఁ గొన్ని నిముసములుండినఁ జాలును. నేను వీరిని గ్రామమును జేర్చి తగిన యేర్పాటులను జేసి వచ్చిచేరెదను. నీవాక్షేపింపవేని నీతో మేమును ముదగల్లునకు వచ్చెదము." అని కామానాయకుఁడు చెప్పెను.

విజ్జలదేవి యాతని రాకకు మొదటఁ గొంత యనుమానించిన దనియే చెప్పవలయును. అది, తనచేడియలు దన్నుఁజూచిన చూపుల యభిప్రాయమును గ్రహించి, వారు మగతోడు లేక పయనము చేయుటకు భయపడుటను దెలిసి 'మీయిచ్చ చొప్పున నే కానిండు' అని కామానాయకుని యేర్పాటునకు సమ్మతించెను.

విజ్జలదేవి యుత్తమగుణములు గల యువతీమణియే యయ్యెను, కామానాయకుని దర్శించినదిమొదలు. దానికిని దెలియక యనిర్వచనీయమయిన వింత యనురాగము దాని హృదయమునం దావిర్భవించినది. ఆహా! జగన్నాటక సూత్రధారియగు సర్వేశ్వరునియొక్క మహా కుటుంబ నాటకములకు నిట్టి యనురాగాంకురములు పూర్వాంకములును బోలుచుండుట సాజమేకదా!

కామానాయకుఁడు, తాను జెప్పినట్లేగాయము దగిలిన వారిని గ్రామముచేర్చి, వారిరక్షణకై తగిన కట్టుదిట్టములు చేసి, విజ్జలదేవి యొసఁగిన వంద నిష్కములను సైతమువారి కొసఁగి త్వరలోనే యాపువ్వారుఁ బోయిలున్న చోటికి వచ్చి చేరెను. పిదప నాయార్గురును ముదగల్లును గూర్చి పయనమైరి.

విజ్జలదేవియును గామానాయకుఁడును సంభాషించుకొనుచు ముందుగ నేఁగుచుండిరి. దానిచేడియలు యజమానురాలికి సరిగాఁ బోవరాదు గాన వెనుక వైపుగఁ గొంత యెడ వదలిపోవుచుండిరి. ఒక నాయికతో మాటలాడుచు నేగు మిత్రుతోఁ జేరి పోవుటవలన రసభంగదోష మబ్బుటయే గాక పట్టిచేత నెంతయు ననుచితమగుటం బట్టి త్ర్యంబకరావు కొండమ రెడ్డులును వారివెంబడినే యాచేడియలతో మాటలాడి కొనుచు నేఁగుచుండిరి. ఎన్నియో సంగతులు విజ్జలదేవీ కామానాయకుల సంభాషణమునఁ బ్రస్తావింపఁ బడినప్పటికిని, వారొండొరులకుఁ దమ నిజములయిన పేళ్లను దెలుపుటకు సాహసింపలేదు; ఇంతేగాక దమ పదవులను గూర్చియైనను జెప్పికొనలేదు. ముదగల్లున కొండొరు లెట్టిపని నుద్దేశించి యేఁగువారో, వారికచట నెట్టియాప్తులు గలరో యావైనములును దెలిసికొన్నారు గారు. అయినను వారిసంభాషణము నందలి యేర్పడిన యొక విశేషమును మాత్రము మనమిచట సూచింపకదప్పదు.

వి—ఆహా! ఈయరణ్యము నందెట్టి యాపదలింక నెదురుపడనున్నవో?

కా—అటులయిన వ్యాఘ్రపు బారిదప్ప మఱేయాపదకైనను గుఱియైతిరో?

వి—అయ్యో! మానవాకార వ్యాఘ్రముఁడగు జయసింహుని గూర్చి మీరు వినియుండరా?

జయసింహుఁడను పేరిని వినఁగానే కామానాయకుఁడు, వాని వలనఁ దనకుఁ గలిగిన యెడరును, శూరనిధియయ్యుఁ దాను వానిని దండింపక వదలుటయు వాని జ్ఞాపకమునకు వచ్చి

మోము చిన్నవోయెను. "జయసింహుఁడా! ఓ దుర్జనాగ్రగణ్యుఁడు. మనము చాలదూరము పఁ వేసితిమి, ఱేపుసాయంసమయమునకే మనము బోయిచేరఁగలము. అటు పిమ్మట నెట్టిభయమును లేఁ

తొలిదినము వాని వలనఁ దనకుఁ గలిగిన యపాయ దాను యవనుని వేసమూని వారి కోఁటకుఁ బొంచియుండ విజ్జలదేవిని దన్నుఁ గూర్చి వానికిని వాని భటులకును జరిగి సంభాషణను జెప్పిన నా కన్నియ మిగుల భయపడునని దలఁచి విజయసింహుని ప్రస్తావము గలిగినప్పుడు కామానాయకుఁడట్లు పలుకవలసి వచ్చెను.

జయసింహుఁడను పేరిని నుచ్చరింపఁగానే కామానాయకుని ముఖవైఖరి మాఱి యొకతీరున బదులు వలుకుటచేత నిదివఱకే సందేహించుచుండిన విజ్జలదేవికి, కామానాయకుఁ విజయసింహుఁడను నూహగలిగెను. విజయసింహుఁడు వేసములు వేసికొనుటయందు మహానిపుణుఁడని యిదివఱకే విజ్జలదేవికి సత్రపుటధికారి చెప్పియున్నాఁడుగదా! అది, వాని మాటలను స్మరించి జయసింహుఁడే యా (కామానాయకుని వేసముతో నుపకరించుటకు వచ్చునట్లు నటించి, తరుణమున కూలింపఁగానే యెట్టిదొసఁగున కోడిగట్టువాఁడోయని బెదరెను. అక్కటా! ఇట్టి దాని యవిమృశ్యకారితనమే, ఆయువతిని బేఁ చేసి, ముందునకుఁ బెక్కిడుములకుఁ దార్ప కారణమాయెను

7-వ ప్రకరణము

దుష్కాలమునకు బుద్ధియు మందగించును.

ఇమ్మహా ప్రపంచమునందలి ప్రాణికోటులను బరిపరి విధ హింసలకుఁ దార్చి యలమట వెట్టునది కలవరము. సుఖస్థితినున్నప్పటికిని, కలవరపాటు, మనస్సును బెక్కు శంకలకుఁ బోనిచ్చి, ఇంద్రజాలికునివలె, బెక్కు సంభవములను క్షణకాలముననే కాన్పించి, యవి యన్నియు సత్యములుగాఁ దోఁచునట్లు చేసి యంతఃకరణమును సర్వదా పీడించుచుండును. ఇట్లు తనలోనే యావిర్భవించు కలవరముకంటెఁ బ్రబల శత్రు వన్యుఁడు లేఁడు. అట్టి మహావిరోధిని ధిక్కరించుటకు మనస్స్వాస్థ్యముకంటె నుత్తమపరికరము మఱియొండు లేదు. నిజముగా శరీరము దుర్దశాహతమగుచుండినప్పటికిని తన్ను స్వర్గనివాసిగాఁ జేయుపటిమ మనస్స్వాస్థ్యమునకుఁ గలదు. పాపము మనకథానాయికయగు విజ్జలదేవి కిట్టి కలవరపాటే, కామానాయకుని యెడల నసంభావితములగు పెక్కుసందియముల నుప్పతిల్లఁ జేసి, వాని నన్నిటిని సత్యములనిపించి తుదకు, దాని భావి శుభోదయములకుఁ గొంతవఱకు విఘ్నకారులయి యలమట వెట్టెను.

'కామానాయకుఁడే జయసింహుఁడు,' అను భ్రామికము వానికిఁ గలుగఁగానే దాని బొందినుండి పంచ ప్రాణములును బలాయనమైనవని చెప్పవచ్చును. ''సరి, వీఁడు మనకాపదగలిగింపఁదలఁచినచో నింతకు మున్నే చేసి యుండవలయును. వీని కనుకూలించి యున్న యరణ్యప్రాంతములన్నియుఁ గడచి యిప్పు

డొక గ్రామమును దగ్గఱించినాము. ఇంక వీనిప్రయాతములు కొనసాగవు. ఒకవేళ రేఁపు ప్రయాణము చేయనప్పుడు మాకపకరింపఁ దలఁచియున్నాఁడేమో?' అని దలఁకొనుచు విజ్జలదేవి 'అదిగో, గ్రామము డాయఁగలిగితిమి; శీఘ్రముగా రండు' అని తోడివారలను త్వరపెట్టెను. దాని యిష్టానుసారమే కామానాయకుఁడును వానిమిత్రులును దానిచెలులును గ్రామము వంకకుఁ దమ గుఱ్ఱములనుదట్టి పఱవాఱైరి.

ఏ డెనిమిది నిముసములలోనే వారార్గురును గ్రామములో బ్రవేశించి యచ్చట నా రేయి గడుపఁ దలఁచిరి. వారికి వసతియైన స్థలముగా నొకసంపన్నుని గృహమొక్కటియే కనబడెను, దాని యజమానుఁడును దాపుననే నిలుచుండుటఁ గామానాయకుఁడు గాంచి. ''అయ్యా, ఈ యువతులు వి యుట కీ రేయికి మాత్రము చోటొసఁగెదరా?'' అనియడిగెను.

అందుల కా గృహస్వామి కొంతయనుమానించుటఁ గాంచి, అయ్యా, మీ యుపకారమునకుఁ దగిన ప్రత్యుపకారము జరుగును. అనుమానింపకు, వీరుత్తమ వంశసంజాతల 'అని వాని చెవికి మాత్రము వినవచ్చునట్లు కామానాయకుఁడు పలికెను.

ఆ మాటలను వినఁగానే ధనాశగల యా పెద్దమనుష్యుఁ తత్క్షణమే యొప్పుకొనెను.

కామానాయకుఁ డంత విజ్జలదేవిని జూచి—''మీరు వారు చూపునట్టి ప్రదేశమున బసదిగుఁడు. నేను బొరుగు వీ

...యి మా కొఱకు సత్రము నేర్పాటుచేసి వచ్చెదను." ...ని, తన నెయ్యురాలితోడ నా చోటు వదలెను.

తదనంతరము, ఆ సంపన్నుఁడు విజ్జలదేవిని దాని చేడి యలను బిలుచుకొనిపోయి తనయింటి యొద్ద నిలిపెను.

అప్పుడు, విజ్జలదేవి తన చేడియలను జూచి, మిగులఁ గల రము వలని దిగులుతో "చెలికత్తెలార! ఇదియే యుక్త సమ యము. మీ గుఱ్ఱములను వాయువేగముల నతిశయించునట్లు అపుడు. అట్లు చేసిననేగాని ప్రాణములు గాపాడికొన ...ను" అనుచునే తన యశ్వమును దట్టివదలెను. ఆ పత్న్వ ...హాప మిట్టిదని తెలియక పోయినను జేడియలు దమ యజమా ...ంరాలి యిచ్ఛానుసారమే గుఱ్ఱములు పఱపు వారైరి.

ఆసంపన్నుఁడు వారట్లు పాఱిపోవుటను గాంచి చెప్ప లవిగాని భ్రామికమునకు లోంగెను. చూపు మేర దూర ము...ను దాఁటి వారు పోవునంతవఱకు వాని తెఱవఁబడిన నోరును ...న్నులును మూయఁబడినవిగావు. వాఁడు, హా! యని నిట్ట లుపునకు స్తంభీభూతుఁడాయెను,

విజ్జలదేవి వదలివచ్చిన గ్రామమునకు ముదగల్లు నగరము ...ంద్రెండు క్రోశముల దూరము నందున్నది. కలవరపాటునకుఁ ...త్తము సమర్పించిన యాచేడియలు సరియైన మార్గము దెలి యక యేదో యొక వంకకుఁ దమ గుఱ్ఱములను దట్టి వదలిరి. ...కరితో నొకరు పల్లెత్తుమాట పలుకక సుమారర్ధగంటదనుక ...నము చేసిరి. వారంతటఁ దామేఁగుచున్న బాట రెండు గాఁజీలు ...ట్టె స్థలమును జేరఁగలిగిరి. ప్రొద్దుగ్రుంకెను. ఒకవేళ జయసిం హుఁడు సంగతి దెలిసికొని తమ వెన్నాడివచ్చినచో వానికిఁ దమ

మార్గము దురూహాముగా నుండుఁ దలఁచి యట్లుచీలిన బాట లలోఁ జిన్నదిగా నున్న మార్గముననే తమ గుఱ్ఱములన బోనిచ్చిరి.

ప్రాణభీతలయి యాయువతీమణు లట్లు దెసదెలియక ప ఱిరి. వారి యశ్వము లాదిన మంతయుఁ బ్రయాణము చేసిన... గాన మిక్కిలి యలసి ముందున కొకయడుగైన నెత్తిపెట్టలే... నిలచిపోయినవి. గుఱ్ఱములకుఁ గొంతయలసట దీఱు నిమిత్తం వారచట నాలుగైదు నిమిషములు విశ్రమించిరి. అప్పుడు వి... లదేవి తమ్మావరించియుండునట్లు దలపోసిన యాపదను దా... కారణములను వారితోఁ జెప్పెను. వారు కామానాయకుఁడ జయసింహుఁడని దెలియఁగానే గడగడ వడఁకిరి.

రేయి చీఁకటులుగ్రమ్ము నారంభించినది. ఈరేయి యెట్లుగ... పుటయను కలవరము వారి హృదయముల గాఢముగ నావరి... చెను. కొంతదవ్వుసాగి పోవఁగానే యాచిన్నబాట యొక పెద్ద రహ... కుఁ దీసికొని పోయి గలిపెను. ఈరాజమార్గము జనసంచారము... కనువుగా నేర్పడిన దనియు దాపుననే యిండ్లుగాన రాఁగలవనియ వారూహించిరి ఆ మార్గముగానే సాగిపోవుచు నలువంకకులక జూపుసారించుచో నొకచక్కని దీపకాంతి గానవచ్చెను. అ... గృహము కానోపునని భావించి యాచోటికిఁ బోయి తమ గుఱ్ఱముల నిలిపిరి. ఆయింటివారిని జూచి యారేయికి మా... మిచట విశ్రమించుటకు స్థలము దొరకునా యని యడిగిరి.

ఆయింటికి యజమానురాలొక విధవ. దానికి యౌవ... వతులగు నిరువురు పుత్రికలుండిరి; వారికిఁ బరిచారికలుగా ని... వురు స్త్రీలు గలరు. ఆ పరిచారికలు వీరి గుఱ్ఱములను బట్టికొ...

పోయి లాయము చేర్పఁగానే విజ్జలదేవియు దాని చెలికత్తెలును గృహాముసఁ బ్రవేశించిరి. ఉత్తము రాలయిన యా యింటి యజమానురాలు మన కథానాయికను దాని చేడియలను నుపచరించి భోజనము పెట్టెను. అందఱును గలిసి భోజనము చేయునప్పుడు జరిగిన సంభాషణవలన, నాయింటి యజమానుఁడా ప్రాంతములలో మిక్కుటముగాఁ బ్రాకులాడు నల్లత్రాఁచులలో కదాని కాటునకుఁ జచ్చెననియు, అతఁడు కాలగతి చెంది యిప్పటి కొక సంవత్సర మగుచున్నదనియు, విజ్జలదేవికి తెలియ వచ్చెను. ఆ కుటుంబము వాఁకు సంపన్నులగుటయు నది గనుఁగొనఁ గలిగెను. ఆ యింటనున్న కన్నెలలోఁ బెద్దదానికి 19 సంవత్సరముల వయస్సు. చిన్నదానికి 17 సంవత్సరముల ప్రాయము.

'అప్పుడు, ఇంటి యజమానురాలు విజ్జల దేవినిజూచి, 'బిడ్డా! నీ విప్పుడు చూచునట్టి యీ యిరువురు గన్నియలు మాత్రమే గారు. ఈ యిద్దఱకును బెద్దకూఁతురొకతె యుండెను, అది మిగుల సౌందర్యవతి. దానిని 'పద్మావతి' యని లుచుచుందుము" అని చెప్పుచున్నప్పుడే కన్నుల నిండుగా రుగ్రమ్మి ధారలుధారలుగా స్రవింపఁ దొడఁగెను.

వి—(మిగులఁ బరితాపమొందినదై) అమ్మా, వ్యథనొం కు; అంత బాల్యముననే సర్వేశ్వరుఁడా యింతిని దనకడకు రావించుకొనుటకు విరుద్ధముగా మనమేమి చేయఁ గలము.

య—నాబిడ్డా! అక్కటా! అదికాలగతి నొందలేదు; దురదృష్టమును, అక్కటా! అట్టి దుశ్చర్యను గూర్చి తెలి పెదను. ఇంచుక చెవియొగ్గి వినుము.—

ఈ దేశము తురుష్క పరిపాలిత మనినీకుఁ దెలిసి యున్నది. దీనిని బరిపాలించువాఁడు, ఇస్మాయిల్ ఆదిల్ షా అను రాజు; కావున మహమ్మదీయుల పండుగయైన రంజా ముప్పది దినముల దనుక నీదేశమునందు మిక్కిలి ముమ్మ ముగా జరుగును. ఆ పండుగకుఁ గడపటి దినము, ఈ దేశ సుల్తానునకు సరదారులందఱును జేరి యనుపమాన సౌంద వతియగు నొక కన్నియను సమర్పించువాడుక చిరకాలము జరుగు చున్నది. ఆ పండుగ దారసిల్లుటకు నాలుగైదు నెల గల వనఁగానే వర్తకులందఱును బలుదెసలకేఁగి రూపవతియ కన్నియకొఱకెడ విడువక పాటు పడుదురు. తెలివిమాలిన కొ దఱు కన్నియలు తాము సంపదను గొప్పతనమును వహిం నగునని తాముగాఁబోయి చేరుటయుఁ గలదు; పైకమున కా పడి వారితల్లి దండ్రులమ్మివేయుటయుఁ గలదు. దొంగల యుత్తమనాయికల నపహరించుకొని పోయి విక్రయించుటయు గలదు. ఈయ సంభావితకార్యమువలనఁ బ్రతి సంవత్సరము జ లలో గొప్ప క్షోభయుప్పతిల్లుచుండును. మూఁడవ సంవత్స మునందొక వర్తకుఁ డీచోటికి వచ్చిచేరెను. ఆ మహా పా యెటులో నాప్రియ పుత్రికయగు పద్మావతిని జూచివేసెన అది సుల్తాను మదికెక్కిన సౌందర్య సంపదగలిగినదని దలఁ నా యనుమతిని వేఁడెను. వాని మాటలకుఁ గటకటపడి నేఁ వానినిదిట్టి ధట్టించితిని, ఆ మోసగాని కాపట్యము నాకుఁ దె యకపోయెను. వాఁడప్పుడు సాధువు వలెనే నా యింటనుం వెడలిపోయి, మూఁడు దినములుతాళి నా యింటఁ బ్రవేశించెన నన్నును నా యీ యిరువురు పుత్రికలను కంబములకుఁ గట్టివై

ప్రియ పుత్రిక కురరివలె వాపోయుచుండుగాఁ బలాత్క
ంచి యెత్తుకొని పాఱిపోయెను. నేనెంతో పరితాప కరముగా
ాసిని వేఁడుకొనినప్పటికిని వాని కఠిన మానసము కఱుఁగ
య్యెను. వాఁడాయుధపాణులగు కొందఱను బిలుచుకొనివచ్చి
యుండెను. ఆ తరుణమున నా పెనిమిటిగాని పనివాండ్రుగాని
యింట లేరు; పిదప వారు వచ్చి సంగతి తెలియఁగానే యాద్రో
ాహివెన్నాడి చనిరి, వాఁడప్పటికిఁ జాలదూరము పోయి యున్నం
ున వారి కగపడఁడాయెను. అచ్చటికిఁ గొంపోఁబడిన పిదప
ద్మావతినే షహాగారువరించినట్లు దెలియవచ్చెను. ఆపుత్రికను
నములతో నెడఁబాసి యిప్పటికి మూఁడు సంవత్సరము లగు
న్నవి. ఇది దాని కిరువదియొకటవ సంవత్సరము.

ఆ మాటలకు విజ్జలదేవి, మిగుల వ్యసనపడి యా యింటి
యజమానురాలినిజూచి——

"అమ్మా! ఆదిల్ షహా మిగుల నుత్తముఁడని వినియుం
ను. అట్టిరాజు తల్లిదండ్రులకుఁ ాపి పడుచులను బరిణయ
ాడనేల? ఇట్టిదుష్కార్యములు బానిసవర్తకులవి యనియే
మ్మెదను. ఆహా, యూరివారిబిడ్డను నగరివారు గొట్టిన నగరి
ారి బిడ్డను నారాయణుఁడు గొట్టును గదా! పిదపఁ బద్మావతి
ాకేదైనను దనక్షేమమును గూర్చి లేఖ వ్రాసెనా?

య——నాముద్దులబిడ్డా! ఆ షహాయొక్క యంతఃపురము
 బ్రవేశించినవారు యమసదనమును బ్రవేశించిన వారినే పోలు
రు. ప్రాణములు పోవునంతవఱకు వారిలోకమంతయునాయం
ఃపురభవనమే యగును. వారు దమ బంధువులతో నెట్టి యుత్తర

ప్రత్యుత్తరములను గాని పెట్టుకొనరాదు. ఈమూఁడు సంవత్స
ముల కాలములో నందలి గొప్పసంపదకు దాని దుఃఖ మొకభం
నుపశమిల్లియుండుననియే దలఁచెదను. అటులుండియు నన్న
దాని చెల్లెండ్రను గూర్చిన చింతయంతరంగమును సర్వదా బాధి
చుచుండు నని నమ్మెదను. దాని తండ్రిగారు కాలగతి నొంది
సంగతియు దానికిఁ దెలిసియుండుటకు గారణము లేదు.

విజ్జలదేవి యాయింటి యజమానురాలికి దుఃఖ ముప
మిల్లుటకైన వార్తలుపలికి, తన యందా యకాలమున నక్క
కము గానఁ బఱచినందులకై యామెపుత్రికలిరువురకుని రెండ
భరణములను బహూంకరించి సెజ్జచేరెను. రేయి గడచి ప్రాతఃక
లము కాఁగానే యాయువతి తన చేడియలతో ముదగల్లునకు
బయనముగాఁ దలఁచి దూరమును గూర్చి విచారించు నదనున
అచ్చటికి ముదగల్లు ముప్పదియైదుమైళ్ల దూరమునం దుండ
నట్లు దెలియవచ్చెను. అనఁగా——వీరి కలవరపాటు మఱి పద
మైళ్లదూరమును బెంచిన దనవలయును. ప్రాతఃకాలపు భో
నపుఁ బనిని సైతమచ్చటనే దీర్చుకొని వారు పయనమైరి
వీరి కంగరక్షకులుగా వచ్చుటకు భటులెవ్వ రచట లభింపరైరి
కాబట్టి యాముగ్వురు చేడియ లేమగ దిక్కులేక ప్రయాణము
చేయువలసి వచ్చెను.

ఇంక నా గ్రామమునందే మనము వదలియుంచిన కామా
నాయకునిఁ గూర్చి యింక పరిశీలింతము. కామానాయకుఁడు,
విజ్జలదేవిని దాని చేడియలను గ్రామమునందలి సంపన్నుని య
ధీనమునవదలి, తానును దనమిత్రులును, ఒకచిన్నసత్రమును జే

మపదవికిఁ దగినట్లు మేలయినగదులు లభింపకపోవుటచే ము
వ్వురును ఒక గదియందే విడిసి భోజనము చేయుచుండిరి. కామా
ాయకుని హృదయ పీఠమునుండి మనోజ్ఞవతీలలామ య
విజ్జలదేవి దివ్యవిగ్రహము దొలఁగిపోవ లేదు. అట్టి యెడ
గా యేకాంగ వీరుఁగు, సుందరీ విజ్జలదేవుల తారతమ్యములను
హూర్చి తనలోనే దలపోయుచుండెను.

వారు మువ్వు రాగదిలో భోజనము చేయుచుండఁగా—
గ్రామపు సంపన్నుఁ డున్నటు లుండి యచటికి వచ్చి, నాయ
నిఁ జూచి కోపావేశ పరవశుఁడై " నీ వెవ్వఁడవయ్యా! మిగు
యోగ్యుఁడవు ? చాల మంచికన్యకలను బిలుచుకొని వచ్చి
దలి మిక్కుటముగ నన్ను గారవించితివి. నీవట్లు సందుమొనఁ
రుగఁ గానే, ఆ మువ్వురిలోని నాయకురాలు నిన్నుఁ గూర్చి
న చేడియలతోఁ బలికికొనిన మాటల వలన నీవు పరమ
ంపన్నుఁడవని దోఁచెడిని. నీవును నీ మిత్రులును దుర్జనాగ్ర
ణ్యులని యే తెలియ వలసియున్నది. బలాఢ్యులగు నలువు
రేవురుని బిలుచుకొని వచ్చి మిమ్ముఁజక్కఁగ మర్దించినను దో
షము రాదని యనుకొనెదను" అనెను.

కా—ఏమయ్యా, వివేకములేని మూఢుఁడవుగానున్నావు!
కోరికిమీఱిన పలుకులను బ్రేలెదవేల? మనుష్యులయొక్క గౌర
వాగౌరవములను దెలిసికోని గ్రామ్యుఁడవు కాఁబోలు ఏమి
జరిగెను?

అందుల కా సంపన్నుఁడు, నడచిన సంగతిని విస్తరించి దెలి
పెను. కామానాయకుఁడు నిజస్థితి నూహించి యందులకుఁ

కారణము దెలిసికొనలేక తొట్రువడెను. ఆ సంపన్నునిపైఁ గో
పడుటచే ప్రయోజనములేదని దలఁచి నెమ్మది దెచ్చుకొని, ఆ
సంపన్నునిఁ గూర్చుండఁ బెట్టుకొని, "అయ్యా, ఇందేదో
గొప్పకిటుకున్నది. నిజముగా వారట్లు భయపడి పలాయనముగ
టకుఁ గారణమేదియుఁ గన్పట్టకున్నది. విజ్జలదేవి గావించి
యిట్టి యవమతికై కామానాయకునకు మిగుల మనస్తాపమ
గలిగెను.

8-వ ప్రకరణము.

చెఱుపఁదలఁచినవారే చెడుదురు.

విజ్జలదేవి రత్నాంగుళీయమును దోఁచుకొని, విజయసింహుఁడా నిశీథ సమయమునందే వీరప్ప వెంకన్నలుండిన కానన ప్రదేశములు చేరెను. అచటఁ దాను వచ్చునప్పుడుం డనిమొక కుటీరము వానికిఁ గానవచ్చెను.

జయసింహుఁడు గుఱ్ఱమునుండి క్రిందికి దూఁకి, 'వీరప్పా! మిసంగతి? కోటనుండి యేదైన సంగతి వినవచ్చెనా?'' అని మా తురపాటుతో నడిగెను,

వీ—(మిగులఁగలవరముతో భీతియులజ్జయుఁ దొట్రువెట్టుచుండఁగా) ఓ నాయకుఁడా! ఆ సంగతి యెంతమాత్రము తృప్తికరముగాదు. కామానాయకుఁడును వాని మిత్రులును కోటనుండియుఁ దప్పించుకొని పాఱిపోయిరి, ఈ గుడారమున సుందరిగారు వచ్చిదిగి యున్నారు.

ఇట్లు వాఁడు చెప్పుచుండఁగానే సుందరి గుడారము నుం నిర్గమించి, 'విచ్చేసితివా హృదయేశా' అని జయసింహునిఁ గౌఁగిలించుకొనెను.

మే మీసందర్భమున సుందరిని గూర్చి యించుక చెప్పలసి యున్నది. ఏలనఁగా - దొంగలమేటికిఁ గుటుంబిని యగుటచేత పాఠకులారాయీయువతీవతంసమునులాఘువపఱచుటకు హాతువున్నది. అట్లు పరిభావించుట యుక్తముగాదు. సుందరి ద్వంశసంజాత; అప్రతిమాన సౌందర్య సంశోభిత! ప్రఖ్యాత

సద్గుణ గణోపేత. నిజస్థితి దెలియక జయసింహునియందుఁ త్తము నిలిపి వానిని బరిణయ మాడెను. పిదపవాని నడవడి యిట్టిదని దానికిఁ దెలియవచ్చెను. అయినను, వాఁడు ఘనుడనియు, శుద్ధవీరుఁడనియు, వాని ననుసరించియేదో గొప్పమర్మమున్నదనియు దానికిఁ దెలియకపోవలేదు. సుందరి పతివ్రతాశిలాభరణము. కావుననే భర్తకార్యములకు సహచారిణియగుట దనకుఁ బరమకర్తవ్యమని భావించినది. కాఁబట్టియే తన పెనిమిటి వహించిన సాహసకార్యములకుఁ దానునుదోడు పడుచుండును అది, నలిగానుండిన తన తండ్రిగారినిజూడనేగి, పెనిమిటి తన్నొక సంగతిని గూర్చి త్వరగా వచ్చిచేరునట్లానతి పంపఁగావాని వాసస్థలమగు నరణ్యగర్భమునకు మరలి వచ్చుచుండినది. దీని జననిజనకులకు దీనిమగని వృత్తి యిట్టిదని దెలియదు. ఇదియింతేకమున్ను కామానాయకునిఁ జూచి కామించునట్లు పలికిన పలుకులన్నియు వానిని వంచించి బంధితునిఁ గావించుటకే గాని, తన మనోవల్లభుఁడగు జయసింహునికి విరుద్ధమయిన యభిప్రాయముతో కులటగా మెలఁగుటకుఁ గాదు. సుందరి జయసింహునకు దప్పి స్వప్నావస్థయందును మెలఁగలేదు. అది యంతరంగమునఁ దనవరతము దనభర్త యిట్టిదురుపహారవృత్తినుండి దొలఁగుటకై భగవత్ప్రార్థనము చేయుచుండును,

ముందున కీసుందరిగుణములను దెలిసి దీనిని గుణసుందరి యనియే చదువరులు చెప్పఁగలరు.

జయసింహుఁడును సుందరియు నాపటకుటీరంబునఁ బ్రవేశించి యేకాంతగోష్ఠి సలుపువారైరి. అప్పుడు జయసింహునకు గామానాయకుఁడు దప్పించుకొనిన సంగతిని విశదముగా

ప్పెను. వీరప్ప చర్య యందించుకంతయు లోపము లేదనియు,
ామానాయకుని మిత్రులు సూక్ష్మబుద్ధిగలవారనియు, వా
ంటులో సందేహించి తప్పించుకొనిరనియుఁ జెప్పెను.

జ—ఓ ప్రియురాలా! ఇప్పుడు నా యుద్దేశమిట్టిదని నీవు
నుఁగొని యుందువు. మన కార్యము నందర్థ భాగమును కూలిం
నది. ఇదిగో చూచితివా? విజ్జలదేవి దెచ్చిన రత్నాంగుళీ
యమును మన స్వాధీనమునకుఁ దెచ్చుకొనఁగలిగితిని. దీనితో
ంతమాత్రము సంబంధింపక పోయినను గామానాయకుని సం
తి యీ విషయమున కొకతీరుగా విఘ్నకారి యగును. వానిని
ాని మిత్రులను బట్టి బంధించివేసితిమేని నిరాఘాటముగా
ంనము దలఁచియున్న కార్యములన్నియు నెఱవేరిపోఁగలవు.
క్కటా! వీరప్ప దనపనిని జక్కఁగా నిర్వహించియుండిన యెడల
ంనకింత శ్రమపడవలసియుండదు.

సుం—మీరు దలపోయు కార్యమింకను మీఱిపోవలేదు.
ోటను, మనభటులు చేరఁగానే, వారు నలువలంకుల కేఁగి
ొటులయినను కామానాయకునితో వానిభటులను సైతము
ెఱపట్టి తెండనియానతిచ్చి పంపియున్నాను. వారు చక్కఁగాఁ
మ సామర్థ్యముల నుపయోగించి విజయనగరపు జోదులను
ట్టుకొని రాఁగలరు.

జ—నా ప్రియురాలా! ఆలాగైనచో నెటులయినను కా
ానాయకుఁడును వానిమిత్రులును మన చెఱకు దొర[illegible]
ుమ్వురిని గుహలోఁ జెఱయుంచి, వారియొద్దనున్న పత్రమును
్వశమునకుఁ దెచ్చుకొనుటే, బిజాపూరు మహా మన్ననలకుఁ
ాత్రుఁడయిన సయ్యద్ మర్కాయరును బానిసగాఁ జేసికొనుట

యగును. తత్కారణమున బిజపూరు సైన్యసహాయము ల
చి, కృష్ణరాయునిచే నపహరింపఁబడిన మనపూర్వికుల మ
క్షేత్రములను బొందుటకుఁ గొంతమార్గము గలుగును. నీ
తలో నీయుంగరమును వేసికొని ముదగల్లునకుఁ బోయి కోం
రెడ్డికిఁ జూపి, నేనే విజ్జలదేవి నంటివేని యెంతమాత్రమాటం
ము లేక యావృద్ధుఁడు నీకు భూలోక నందనమనఁదగిన యా
నిధులతోఁడి యుద్యానమునకు మార్గమును జూపును. అందా
ధనముతో మనము మహోన్నత స్థితికి రాఁగలము. మ
చరించిన దుష్కార్యములకుఁ బ్రాయశ్చిత్తరూపములుగ
న్నియో జనోపయోగకరములగు సత్కార్యములను జేసి శే
చిన యాయుష్కాలమును సార్థకపఱచుకొనవచ్చును.

"హృదయేశ్వరీ! నా యభిప్రాయమును దెలియఁగలి
తివి గదా! ఇంక జాగు చేయక ముదగల్లునకుఁ బయనమ
కమ్ము; అందలి నగరసత్రమునందు విడిదిచేసికొని యుంటివేః
వీరభద్రుఁడు వచ్చి నిన్నుఁ గనిపించుకొనును. అప్పటికి నీ ప
యత్నము లేకయే కార్యము లన్నియుఁ గొనసాగి పోవఁగలవు
అటులు వాఁడువచ్చి నిన్నుఁ గాన్పించుకొనక పోయెనా, నీ
యా వృద్ధునికడ కేఁగి, విజ్జలదేవి నని దెలిపికొనుము. నీ వతః
యొద్ద బెల్గాము రాణిగాఁ జాటించుకొనుటయందు నీకు నేన
నేర్పవలసిన తంత్రము లేవియు లేవు. (కొంత దీర్ఘాలోచనచేసి
సరి, కామానాయఁకుఁ డేనియు వాని మిత్రులలో నెవరేనియు
లేక యీ మువ్వురేనియు నా చోటికి వచ్చినట్లు నీవు దెలియఁ
గలిగితివేని మన ప్రయత్నములన్నియుఁ బూదిలోఁ బోసిన
యాజ్యమువలెను, వెల్లిఁ గలిపిన చింతపండువలెను వ్యర్థమగును

వును. నీవు చూడకుంటివేని వారు నావలకుఁ జిక్కిరని యొక
ంగ భావించుట కెడ ముండును. లేదా, వారు విజయనగర
ను జేరికొనఁ గలిగి రనియైనను నీవుభావింప వచ్చును. 'హా!
కిదివఱ కిట్లు కార్యముల పట్లఁ దొట్రుపాటుగలిగినది లేదు'
యా యన్నల మిన్నదప్పుడేపయనము చేసి పంపివేసెను.'

సుందరి, కామానాయకుని దృష్టిపథమునఁ బడరాదని
చినది గావున, రాధారి వదలి యడ్డు త్రోవలను బడి
ల్లును గూర్చి ప్రయాణము చేయునది యాయెను.

మఱుచటి దినము దెసలన్నియుఁ దేట దెల్లముగ వెలయు
రవిబింబము నిర్మలతమముగాఁ బ్రకాశించుచుండెను.
వేళ కేడు గంటలు కొట్టెను. అప్పుడు, జయసింహుఁడును
ంకన్న వీరప్పలును ముదగల్లునకుఁ బోవు బాటకుఁ బార్శ్వమునం
ండిన యొక పొదచాటున దాఁగియుండిరి. కామానాయకుని
్ర్యంబకరావును కొండమరెడ్డిని బట్టి తెచ్చుట కిదివఱకే
ండఱు దొంగలు సుందరిచే నిర్ణీతు లయిన సంగతి పాఠకులకు
ప్తి యుండునేకదా! అహోరాత్రితయము దైవికముగా విజ్జల
దేవిని సంధించి దానితోడ ముదగల్లునకుఁ బ్రయాణము చేయు
నుండిన నెంతో వాని యుద్యమమునకు పొరపాటు ఘటిల్లు
నియుఁ జెప్పియున్నాము. అట్టి యసందర్భ మొనగూడరాదని
లఁచియే జయసింహుఁడు మహాతాంత్రికులగు తన యిరువురు
రిచరులతో ముదగల్లునకుఁ బయనమగుచో వాని సందియము
లమగునట్లు కామానాయకుఁడు విజ్జలదేవిని సంధించిన
సంగతియు, వానికిఁ దప్పించుకొని యా యువతి దొలఁగి
పోయినపైనమును దెలియవచ్చెను

అవ్విధముగా నా పొదచాటుః
రకును మఱి యఱగంటలో గుఱ్ఱపు గిట్ట
అంతవారు జాగ రూకులయి వచ్చునట్టి
గుర్తించు వారైరి. విజ్జలదేవి తెల్లపట్టు చీ
భరణములను దొడిగికొని పయనము చేయుచు
వెంటనే, గాత్రమును ఛాయయు వలె దానిచేడిఁ
చుండిరి. సూర్య కిరణములది ధరించి యున్న వసనా
పైఁ బ్రసరించి యా సౌందర్యవతీ వతంసమును దేజః
నొనరించినది.

అంత జయసింహుఁడు సంతోషమను మహా సాగరము
నిమగ్నుఁడాయెను. సంతోషముచే వాని మోము వికసించినద
వాని హృదయములోని కలవరములన్నియుఁ దొలఁగి 'ఆహా
నేను దలఁచిన ట్లున్నతపదవి ననుభవించుకాలము డాసిపోయెన
అని యనుకొని, "వీరప్పా, వెంకన్నా! మీరలు నాసైఁగన
నిరీక్షించుచు సిద్ధముగా నుండుఁడు" అని దన పరిచరులకు దిట్ట
పఱచెను. ఆహా! ఏమి యాశ్చర్యము! వాని మోముపై
చిందులు త్రొక్కుచుండిన సంతోషచిహ్నము లన్నియుఁ దత్
ణమే యడఁగుచు వచ్చి, సూర్యబింబమును గాఱుమొయిళ్లు క్ర
మ్ముటవలెఁ గోపమును, విసుఁగును, వ్యసనమును ఆవరించినది.
ఏలనఁగా దాసిచేడియల వెంబడిగా నాయుధపాణులయిన కాయ
పుష్టిగల వీరభటులు పన్నిద్దఱంగరక్షకులుగా వచ్చుచుండిరి.
కాఁబట్టి, జయసింహుఁడు దన పరిచరులను జూచి, ఒడళ్లు వెలికిఁ
గానరానివిధమున దాఁగియుండుఁడు; అని యాజ్ఞ పాలించెను

ఘట్టమును విజ్జలదేవియు దాని
రి. దీర్ఘాలోచన పరవశుఁడయి జయ
ఱగంట దనుక మౌనము భజించుచుఁ
ను. ఒకతీరు తీర్మానమునకు వచ్చి—"ఓరీ
రవాసి యుడుపులను నాకు మఱియొక తడవ
అని వానిని దీసి తోడఁగికొని యా యిరువురకును
ులు దెలిపి పంపివేసి తాను ముదగల్లునకుఁ బయనము
ద్దేశించెను. జయసింహుఁడును సుందరి వలెనే యొగు
ఁ బడక యుద్ధు త్రోవల వెంబడి సాగిపోవుచుండెను.

ఇంక, పాఠకులారా! మనము సుందరి యొక్క చర్యలను
మనింపవలసినది యత్యావశ్యకము. సుందరి యాదిన మంతయు
త్రోవలఁ బయనముచేసి సాయం సంధ్యవేళ కొకగ్రామ
ను జేరి, యచ్చటనున్న సత్రను నందారేయి గడుప
ంచెను, తాను ముదగల్లునకుఁ బయనమయిన పిదప, తన
లెనే తన విభుఁడగు జయసింహుఁడంత త్వరితముగా ముదగల్లు
కే పయనమయి వచ్చునని యదియనుకొనలేదు. తన పెని
ంటి పన్నియున్న వలలకు విజ్జలదేవియు దాని చేడియలును
గ్రామానాయకుఁడును వాని మిత్రులును దగిలియుందురని
ందరి భావించెను.

మఱుచటిదిన మరుణోదయ వేళకే సుందరి తన చేడియ
తోఁ బయలు వెడలి మధ్యాహ్నము దనుక ప్రయాణముచేసి,
లవృక్షములతోను సెలయేళ్లతోను గూడి రామణీయ్యక
మునకు జన్మస్థానమగు నొక వనమును జేరినది. అచ్చట నొక
క్షచ్ఛాయనది చేడెలతో విశ్రమించెను. సుందరి పట్టుమెత్త

పఱచినట్లు దట్టముగా మొలచియున్న లేఁబచ్చికపై నించ
మే న్వాల్చి యేమో చింతించుచుండెను. దాని కచ్చ
గుఱ్ఱపుగిట్టల ధ్వని వినవచ్చెను. సుందరి యంత మెఱపు మెఱ
నట్లు లేచి యొక వృక్షచ్ఛాయ దాఁగియుండి వచ్చు వా
రని గమనించునది యాయెను. వెంకన్నయుఁ దన పెనిమిటియ
జెప్పియున్న యాఁ వాల్లు గల విజ్జలదేవియే వచ్చుచున్నద
యది తక్షణమే యూహింపఁ గలిగెను. విజ్జలదేవి యింత
మున్నే తన కంగరక్షకులుగా వచ్చిన భటులను బంపివేసి
దేమో, ఇప్పుడు దాని వెంట నిరువురు చేడియలు దప్ప నిత
లెవ్వరును లేరు.

"హా! వీ రెట్లో నా ప్రాణేశునకుఁ దప్పి యింతదనుక
బయనముచేయుచు వచ్చివేసిరి. మంచికాలము! నా కంట
బడిరి మన సామర్థ్యము కొలఁదిని దంత్రములు పన్ని యి
ముప్వురు చేడియలను ఖైదుచేయవలయును" అని సుంద
తనలోఁ దీర్మానించుకొని తటాలున దాఁగియున్నచోటిని వదల
వారు వచ్చుచున్న బాటయోరగా నవ్వుమోముతో వారి యా
మనము గోరి నిలుచుండెను.

విజ్జలదేవి యా దినమంతయు నెడవిడక ప్రయాణము
చేయుచు దారి తప్పిపోవకుండునట్లును దాను మజిలీ దిగవలసిన
గ్రామ మిట్టిదనియును జక్కఁగా విచారించి దెలిసికొనియే
యిప్పుడు వచ్చుచున్నది. గాని, త్రోవలోఁ గన్పట్టిన గ్రామము
లందుఁ దానికితోడుగా భటులెవ్వరును దొరకరైరి.

ఆ యదనున విజ్జలదేవి, నవ్వుమొగముతోఁ దన్నుఁ
జూచుచు బాటయోర నిలుచుండిన సుందరాంగిని జూచెను.

హో, మనవలెనే యాత్రచేయుచున్న కన్నియ కాంభోలునని
ాహించి, విజ్జలదేవి తటాలునఁ దనగుఱ్ఱమునుండి క్రిందికి
ెను. దాని చేడియలును నేలకు దిగిరి. ఆ మువ్వురును సుం
చే నుపచరింపఁబడి యది యింతకు మున్ను విశ్రమించియున్న
ఈుచ్ఛాయను జేరిరి.

తదనంతరము విజ్జలదేవియు సుందరియు నిష్టాలాపము
డఁ దొడఁగిరి. వా రెంత సంతోష స్వాంతలై సల్లాపింపఁ
డఁగినను దమ నిజస్థితులను గూర్చి యొండొరులు దెలిపికొన
ను. తమ యజమానురాండ్రవలెనే వారిచేడియలును హెచ్చు
గలిగి మెలఁగిరి. అయినను, వారిరువాగుల వారును దాము
ుదగల్లుకుఁ బోవునట్లే యొండొరులతోఁ జెప్పికొనిరి.

సుందరి విజ్జలదేవి యెడల మిక్కిలి పక్షము గలదానివలె
ోక్తులు పల్కుచు మేలములాడఁ దొడఁగెను. 'అంగిట
ల్లము, ఆత్మలో విషము;' అన్నసామెత నా యిద్దరుబోఁణి
ెడలనే చరితార్థమాయెను. దాని నోరు, తీయని మాటలతో
జ్జలదేవి మదికి సంపాదించుచున్న తరుణమునందే దాని
ృదయము, 'హా, దీనినెట్లు ఖైదుచేయుట, ఏ చోటికిఁ బిలు
ుకొని పోయి నిలుపుట?'' అను విషయములను గూర్చి పురి
ప్రాని యాలోచనల మగ్నమై యుండెను.

విజ్జలదేవితో సంభాషింపగా సంభాషింపగా సుందరికి
ాని యుద్గుణములన్నియు వెల్లడి యాయెను. కాఁబట్టి, యట్టి
రుణమునఁ దనకు స్వాభావికమైన సుగుణములే మీఁజినవై,
ాల కార్యోచితములుగ నడుమఁ దెచ్చియుంచుకొన్న వంచన
కాపట్యములోనగునవి పలాయనముగాఁ దొడఁగినవి. తుదకు

ఆతన్వంగికిఁ దనభర్త తనకొసఁగియున్న
దానియందుఁ దన పెనిమిటి వహించు
దెలిపి, వీరభద్రుని ఘాతుక స్వభావమును సై
యుపకరించి యే తీరవలయును, అక్కటా! ఈ
కరించినచో మహాపాతకమున కొడిగట్టినట్లగును,
నించు కొన్నది. అక్కటా! అది యేమిచేయును? ఇరువ
మందుచున్నకొఱవిలోని చీమవలెఁ గొంతవడికు వ్యథనొందె
కట్టకడపట మగని యాజ్ఞానుసారము మెలఁగఁ వలసినది
పరమకర్తవ్యముగ దానికిఁ దోచెను.

కాపట్యమనునది యించుకంతయు లేని సత్స్వభావయ
విజ్జలదేవి, 'ఆహా' ఈశ్వరానుగ్రహమున నాకు మంచితో
దొరకెను. ఇతరు లెట్టివారునుగాక యాఁదుతోడులు దొరక
పూర్వపుణ్యా మనవలయును గదా! అని మిగుల సంత
షించినది

—వ ప్రకరణము.

వినాశకాలే విపరీత బుద్ధిః.

ర్యా కారమును వహించిన ఘోరరాక్షసీ! పయో విషకుంభమవైన సుందరీ! మనమొకటి దలంచిన దైవ మొకటి దలంచుట నీవేల యెఱుంగవు? నీ దురాలోచన యెంత కుఁ గొనసాగునో చూతము! వినాశకాలే విపరీతబుద్ధి యనుట పొరపాటుగాదు అన్యుల కపకారము దలంచుట మూర్ఖుల లక్షణము.

గోముఖ వ్యాఘ్రి వైన యో సుందరీ! దైవమును చింత మానితివి. నీ హృదయమునఁ బరిణమించు భయంకరము లైన దురాలోచనల వెల్లడి పఱచుటకు మాకుఁ గలము లేకున్నది, ఓ యువతీ స్వరూప విపద్యంత్రమా! ఇంక నుత్తరక్షణమున నిన్ను ముంచ నున్న మహా విపత్స్వరూపము నెఱుంగ కున్నావేమి?

సుందరి యొక్కయు విజ్జలదేవి యొక్కయు నిష్టా లాపములకింకను బరిణామ మేర్పడలేదు. అకారణ బంధువుల వలెఁ దలంచి యొండొరులు వ్యవహరింపఁ దొడఁగిరి. అప్పటి వారి రీతిని గాంచిన వారు, ఆహా! ఏకగర్భ సంజాతలగు సోదరీ మణుల యందు సైతమిట్టి సౌహార్దము గానరాదే యని తప్పక యనుకొనఁ గలరు.

అటులు వారు మాటలాడు కొనుచుండఁగాఁ గావి బట్టను ధరించిన యొకపరివ్రాజిక వారున్నచోటికి వచ్చి చేరెను.

తొమ్మిదవ ప్రకరణము

ఆయింతి నెత్తిని విభూతి పెండెకట్టులును, మెడను రుద్రాక్షలును. కక్షమునందు దాని కావశ్యకములయిన కొన్ని వస్తువులతో నిండిన యెఱ్ఱని సకళాతుమడ సంచియు నొప్పారుచినవి. అప్పటికి దానికి రమారమి నలువదియైదు సంవత్సరముల ప్రాయముండును. ఆయోగిని బాల్యమునందుఁ బ్రశంసింపఁదగిన సౌందర్యవతిగా నుండు ననుటకు దాని శరీరమునందే కొన్ని కారణములు గన్పట్టుచుండినవి. అది యల్లన నీయువతీమణుల జూచి.—

“ఓ సుందర వతులారా! నాయొద్దనున్న కాటుకను సౌగంధిక చూర్ణమును గొంత దీసికొని చూడుడు. పరివ్రాజిక సౌగంధిక చూర్ణము, లోకవిఖ్యాతమయినది. దానిని గొనుటకందఱును గోరుచుందురు. మీభర్తలు మీయెడల నధికానురాగము వహింపఁదలచితిరేని నాచూర్ణమును గొనుఁడు,” అని నుడువఁగా విజ్జలదేవియు సుందరియు ముసిముసి నగవులతో మోము లెత్తియాపరివ్రాజికను జూచిరి. అంతనాయోగినియు తా వావతియై వారి దాపునకుఁ బోయి కూర్చుండెను.

ప—జగద్విఖ్యాత సౌందర్యమును వహించిన యో కన్నియలార! నాయొద్దనున్న మూలికలయొక్క యుత్కృష్టత మీకు దెలియదు. నేను దబ్బర పలుకు నొకటియైనను బలుకలేనని నమ్ముఁడు. (దానిరాక సుందరికి మాత్రమించుక కష్టమును బెంచునదియే యాయెను.) అద్భుతావహములయిన చికిత్సలు నాకుఁ దెలియును. నిరుడీపరగణా ‘వాసియగు సంపన్ను నొకని వైద్యులందఱును జేవదలిరి. ఆతనిని స్వస్థపఱచినది మహామహి

ఐయిన నా మూలికయే ఇది యేమిగంటిరి! ముదగల్లు
భుతముగా నొకరిని స్వస్థపఱచితిని.
సుం—అద్భుతముగా స్వస్థపఱచితినంటివే, ఎట్లు?
ప—కన్యకలారా! కొంతయవధానముతో వినుఁడు.
ఇప్పటికి దాదాపుగా మూఁడుసంవత్సరముల క్రింద నేను ముద
గల్లునకు వచ్చియుంటిని. అప్పుడువసంతరుతువుగాన వాసరములు
రమణీయములుగా నుండెను. ఒకదినము, ఆనగరవాసియు గౌరవ
వంతుఁడును నగు పెద్దమనుష్యుఁడొకఁడు నేనున్న యెడకు
వచ్చెను. తాను నాయౌషధముల యపూర్వశక్తిని విని నాయొ
ద్దకు వచ్చినట్లును దనసెయ్యుఁడొకఁడు మిగుల వ్యాధిబాధి
తుఁడుగా నుండునట్లును నుడివెను. పిదప, 'ఓ పూజ్యురాలా!
నాసెయ్యుఁడిచట లేఁడు. ఇచ్చటికి రెండు దినముల ప్రయాణ
మూరమునందుండువాఁడు. నీవచటికి వచ్చి యాతని స్వస్థపఱచితి
వేని నీకుఁ దృప్తికరముగ బహుమానము లొసఁగెదను'' అనెను.
ఆతఁడు ధనాఢ్యుఁడయిన గొప్ప ప్రభువగుటచేత నాతని వేఁడి
కోలునకు సమ్మతించితిని. అప్పుడతఁడు—''అయిన నొక విశే
షము చెప్పవలసి యున్నది. వారున్నచోటికిఁ బోవునట్టి మార్గము
మిగుల రహస్యమయినది గావున కొంత దవ్వేఁగఁగానే నీ కన్ను
లుగట్టి వేయవలసివచ్చును. నీ వందులకు సమ్మతించితివేని రేఁపు
ప్రాతర్వేళకు సిద్ధముగా నుండుము. నేనువచ్చి పిలుచుకొని
పోయెదను'' అని నుడివెను. మొట్టమొదట వ్యాధి కుదిర్చెదనని
వాగ్దత్తము చేసితిని గావునఁ దుదకు సమ్మతింపకపోవుట సరికాదు.
ఇంతేకాక యట్టి రహస్యప్రదేశమును జూచియుంచుట యుత్తమ
కార్యమనియు నొక యూహ దోఁచెను.

తొమ్మిదవ ప్రకరణము

"ఆ సంగతిని సమగ్రముగఁ జెప్పి ప్రియో
అంతకును గ్రంథకర్తలు దమ గ్రంథములఁ జోట
కావున సంక్షేపించియే పలికెదను. మఱుచటిదినము
కాలమున మే మిరువురమును రెండుగుఱ్ఱముల నధిరోహి
పయనమైతిమి ముదగల్లునకుఁ దూర్పు దెసగా మా యశ్వములు
పోవుచుండినవి. మే మానగరపుఁ బొలిమేరను దాఁటి యడవిలో
బ్రవేశింపఁగానే యా సంపన్నుఁడు నా కన్నులను గట్టివైచెను
మధ్యాహ్న సమయమునకు మే మొక పర్వత దరీద్వారమున
చేరితిమి. అంత నాతఁడు నా కన్నుల కట్టులను విప్పివైచెను
ఆ గుహను బ్రవేశించి, గాఢాంధకార బంధురమైన యా చోట
దీపము వెలిగించి మేము దెచ్చుకొన్న యాహారమును భుజించి
తిమి. నా కచ్చటఁ గలిగిన భీతి నేమని చెప్పుదును! మరల న
కన్నులు కట్టికొని పయనమైతిమి. గుట్టలమీఁద నెక్కుచున
దిగుచును, కనుమలను దాఁటుచును, ఇఱుకైన గొందులలో పఁ
వంకర టింకరలుగాఁ బోవుచును సాయాహ్నము దనుక
ప్రయాణము చేసితిమి. మే మొక గుహాముఖమును జేరఁగా
నా కంటి బట్ట విప్పివేయఁ బడెను. చుట్టుప్రక్కలకుఁ జూపు
ప్రసరింపఁగాఁ హా! నలువలంకుల నెత్తయిన గుట్టలు చుట్టికొ
యుండఁగా, వృక్షాదులచే దట్టమై భయమును బెంచునట్టి
ఘోరారణ్య గర్భమును బ్రవేశించి యున్నాము. ఆ గుహాన
గూరుచుండి తెచ్చుకొన్న యాహారము నందుఁ గొంత భుజించి
తిమి. ఆ సంపన్నుఁడు మరల నా కన్నులను గట్టివైచెను. అయి
నను, మేము దొల్లిటివలె నశ్వము లారోహింపక, మా గుఱ్ఱ
ముల నందే వదలి యుంచి, కాలినడకతో ముందుకు సాగితిమి

డు నా చేతిని బట్టుకొని పిలుచుకొని పోవుచుండెను.
వుచుండిన మార్గము, అచ్చటచ్చట దీర్ఘములయిన
గోఁ బడిపోవుచున్నట్లు దోఁచెను. రెండు మూఁడు
లు తెఱచి మూయఁబడినట్లు తెలియవచ్చెను. తుట్ట
దకుఁ గొన్ని సోపానములను దిగితిమి. "అమ్మా, ఇచ్చట
ట్టుమెట్లున్నవి; జాగ్రత్తగా దిగుము" అని యా సంపన్నుఁడు
న్ను హెచ్చరిక గొలిపెను. కన్యకలారా! ఏమి చెప్పుదును!
సొరంగమున దిగునట్లు క్రిందికి జాలదూరము పోతిమి. పిదప
క బయలును చేరితిమి. నాకాళ్లు నొప్పిపట్టినవి. (సుందరీ విజ్జ
దేవులు గమనముంచి దాని మాటలు వినుచుండిరి.) చలి
ఁదినకే వెల్లుగ భాధించుచుండెను. ఏటవాలుగనున్న యా
యలునఁ బైకిఁబోవను బోవను చలి విఱుఁగుచు వచ్చి, వసంత
లమునందలి లేఁత దెమ్మెర వీవఁ దొడఁగెను. గాలికి సంపూర్ణ
ముగా మాఱుదల గలిగెను, ఓయన్నుల మిన్నులార! నే నతిశ
యోక్తులఁ బలుకునట్లు భావింపకుఁడు. ఈశ్వర సాక్షికముగ నేను
గాంచిన వింతనే చెప్పుచున్నాను.

సుం—ఔ నౌను; యదార్థమనియే భావించెదను. నీవు
గాంచిన విశేషములను జెప్పుము. విశేషములుగాఁ జెప్పఁ దగి
వి యింక మీఁదనే యుండునట్లు దోఁచెడిని.

పరి—"అవును. ఓ సుందరాంగీ! అత్యద్భుత దర్శనీయము
లుండుట యింక మీఁదనే. చెవియొగ్గి వినుఁడు. తుట్టతుద కొక
కోటికి వచ్చి చేరితిమి. అచ్చట నొకశిలామయ కవాటమో,
డు యొక వాటమో యొకటియుండెను. అది యనాయాసముగఁ
దెరవఁబడి లో వైపునకుఁ బోతిమి. మేము లోపలికిఁ బోవఁ

గానే యా తలుపు గొప్ప సవ్వడితోఁ దనయంత మూసికొనెను
ఆహా, ఏమి చెప్పుదును! మిగుల రామణీయ్యకముగా జలజల
మని గాలి వీవఁ దొడఁగెను. ఆమారుతము సోఁకునకు నా
మార్గాయాసమంతయు బటాపంచలయిన దనుచోఁ జెప్పవలె
నదే మున్నది? గులాబీ పుష్పముల సువాసన నాఘ్రాణేంద్రియ
మును జూఱగొన్న దనవచ్చును. నా కా ప్రదేశమున, నాకు
దెలియకయే మితికి మీఱిన యానంద ముప్పతిల్లెను. కొంచె
దనుక మృదులమైన లేఁబచ్చిక నేల పై నడచితిమి. నాకుఁ జుట్టు
ప్రక్కల ద్రాక్షలతీవలును మనోహర ఫల వృక్షములున
దనరారుచుండినవి. నన్నుఁ బిలుచుకొనిపోవుచుండిన ఘనుఁడ
తటాలున నా కన్నుకట్టును దీసివైచెను.

"సుందరీ మణులారా, ఆహా' అప్పటి నాయాశ్చర్యమున
వర్ణింప మాటలుచాలవు, ఎత్తయిన గుట్టలకు నడుమఁ బ్రశస్త
మగు నందన వనమొకటి యున్నదనియు, నాప్రదేశమున వసంత
మాధవుఁడు స్థిరనివాస మేర్పఱచికొని యుండుననియు గ్రంథ
ములఁ జదివినదియుఁ జదివినవారు చెప్పినదియుఁ వినియుంటి
గాని ప్రత్యక్షమునఁ జూచినది లేదు. అప్పుడు కన్నులార దర్శిం
పఁ గల్గితిని. సంపూర్ణ చంద్రబింబము నిర్మలకాంతి పూర
ముల నించుచు మిన్నువంకఁ బ్రకాశించుచుండెను. నన్నుఁ
బిలుచుకొని పోయిన ప్రభువు, నా భ్రామికమును గాంచి
'అమ్మా! యీ రహస్య మితరులకుఁ జెప్పకు" అని ముసిముసి
నగవులతోఁ బలికెను. అని పరివ్రాజిక చెప్పినదనున,—

సుందరి, తాను దన పెనిమిటియుఁ బన్నియున్న తంత్రము
కొనసాగినచో నానందన వనమును బ్రవేశించి సౌఖ్య మొంద

గును గదా యను నాలోచనను గాఢముగ వహించినది. ఆ రుణముననే అక్కటా! నిష్కాపట్య యగు సుందరిని ఖైదు సేయవలసి యున్నదే యనియును జింతిల్లెను. కొంతవడికిఁ జిత్త ంచన కొక నిశ్చయము దెచ్చుకొని,

“ఓ పరివ్రాజికా! మనోహరములయిన ఫలవృక్షములను తలను దప్ప నీవు గాంచిన వింత మఱియొందు లేదా?” అని ప్రశ్నించెను.

ప—ఓ యింతులారా! (అని యిరువుర నుద్దేశించి సంబో ంచి నప్పటికిని ముఖ్యముగా విజ్జలదేవి మోముననే చూడ్కి లిపి,) అచ్చట నెప్పటికిని వసంతకాలమే యని చెప్పనొప్పును. నందనము మిక్కిలి యెత్తయిన గుట్టలచేఁ జుట్టఁబడి యున్నవి. క్రూరసత్వములు గాని, త్రాఁచులు లోనగు దుష్ట రీసృపములుగాని, గ్రద్దలు కాకులు లోనగు నీచములయిన క్షి జాలములు గాని లేవు. మానవుల కత్యంతోపయోగకరము గు మొకములును, పక్షులును, ఫలవృక్షాదులును దనరారు యుండును. ఆ చుట్టఁబడియున్న గుట్టలలో గుహాలు పెక్కులు లవుగాని యొంటరిగాఁ బోవుటకు, నాకుఁ బిదప నవకాశముం యును, భయపడి సాహసింపనైతిని. మనోహరములయిన ద్మాకరములును నిర్మల వాఃపూర పరిశోభితంబులగు ఝరీ రంబులును నందుఁ గలవు. తటాకములయందు రాజహంస ములు స్వేచ్ఛగా విహరించు చుండును, ఆహా, అచటి ఫల ములకే వింత రుచి! వింతమాధుర్యము! అది భూలోకనందన నమనుటకే యా శంకముండదు.

ఆవన మధ్యమున స్ఫటిక శిలామయ భవనములు గొన్ని నిర్మింపఁ బడియున్నవి. చంద్రకాంత శిలామయ మంటపములును గొన్ని గలవు. అట్టి మంటపములలో నొకదాని యందే నేను గాన నేఁగిన రోగి యొక మంచముపైఁ బరుండియుండెను. ఆతనికి రమారమి యఱువదియైదు సంవత్సరములుండవచ్చును. మేమానందనమున నేడుదినము లుంటిమి. అంతలో నౌషధ మొసగి యారోగిని సంపూర్ణముగా స్వస్థపఱచితిని. ఆస్థలముఁ వదలుటకు నాకెంత మాత్ర మిష్టము లేదు.

అట్టి తరుణమునఁ బ్రాణభీతయై సుందరి హాయనియఱచి తుళ్లి పడిలేచెను. విజ్జలదేవియుఁ దానిని గాంచి హా! యని కూసి లేచి నిలిచెను. మానవుల జాగ్రత్తయే మాత్రము? క్షణ కాలమున మూడునట్టి ముప్పును గానలేరు.

10-వ ప్రకరణము.

ఘనులకు ప్రభునాజ్ఞయె కర్తవ్యము

ఆ గ్రామమునఁ గామానాయకుఁడు విజ్జలదేవి వలనఁ రాభవమొంది యెటకేఁగెను? విజయనగర రాష్ట్రమునకు హారి పట్టెనా? ఘనులెన్నఁటికిని ముందిడిన యజ్జ పిరిదికిఁ డవి ఘరు. విజ్జలదేవి ముదగల్లునకు పోవుచున్నది. నేను సైతమచ ?కేపోయి దానిని దర్శించి యానందింతును గాక! అని దల ?పైనా? అట్టి చింతయుఁ గామానాయకునకు లేదు. శూరనిధులు స్త్రీల వలపును విషయపఱచి యెన్నఁటికిని దహాతహాలుపడరు. ?ంతేగాక, తన ఘనకార్యములను వదలి యొక యింతి సౌంద ?మునకుఁ జిక్కి-దానికిఁ దోడుగా ముదగల్లునకుఁ బోవ సంక ?ంచుకొనినవాఁడును గాఁడు. వానికి ముదగల్లునందలి రాచ కార్యమును గోరి పోవలసినపనియు నుండెను.

కామానాయకుఁడు, ఇస్మాయిల్ ఆదిల్‌షాహా యొద్దకుఁ ?సికొనిపోయిన రాయబారము తృప్తికరముగఁ బరిణమించినది గాదు. షహా, తన శరణుఁజొచ్చిన సయ్యదు మర్కా-యరును రాయల కప్పగించుటకు నసమ్మతినిగనఁబఱచె ననవలయును. వాఁడు మహమ్మదీయుఁడను నంశమటు లుండఁగా, రాయల యొద్ద నశ్వముల కని యపహరించిన ధనమునఁ దనకు సగము నజకుఁ గానుకగా సమర్పించినాఁడు. కా?నెట్లు కృతఘ్నుఁడయి శత్రువులకు వానిని సమర్పించును? ఆహేతువును బట్టియే, తమ సామ్రాజ్యపు సరిహద్దులలోనే యట్టి

కనుకూలముగా, సైన్యములు విడియుటకు స్థానములను సై ముపకరికించు వాఁడాయెను.

విజయనగరసంస్థానమున కింతకుమున్ను ముదగల్లు విభుఁ మిత్రులుగా నుండిరి. వారు క్షీణించి యారాజ్యము బిజపూ? నకుఁ జేరిపోయినప్పటికిని దమకు ననుగ్రహపాత్రుఁడుగ నుండిన వారిముఖ్య సేనానిజీవించియే యుండువాఁడు కాఁబట్టి శేషించియున్న మఱికొన్ని కార్యములను సైతము, ఆతని సహా యముగొని సరి పెట్టుకొనఁ దలఁచి మన కామా నాయకుఁడ ముదగల్లునకు పోవుట వింతగాదుకదా !

ఆ హేతువుచే విజ్జలదేవియుఁ గామానాయకుఁడును ముఁ గల్లున సందర్శింపఁ దలఁచి యున్న ఘనుఁ డొక్కరుఁడే ! అతఁ? వృద్ధశూరుఁడగు కొండారెడ్డి యని మేము పాఠకులను మం? లింప వలసిన పనిలేదు.

11-వ ప్రకరణము

ఆహా! చిలుకచనిపోవునప్పుడు జాతికూఁత మఱచునా?

ఒక నిమిషమునకు మున్ను సంతోషముగా సల్లాపించుచుండిన ప్రదేశమున నిప్పుడు కలవరమును ప్రాణభీతియుఁ బిక్కటిల్లి యచ్చటనున్న వారిలో గొప్ప క్షోభ జనించెను. తాను పరివ్రాజిక చెప్పిన నందనము నెన్నఁడు ప్రవేశింపఁ దరుణము కలుగును? తనకును దన మనోనాయకునకును సుఖసమృద్ధికైన కాల మెన్నఁడు దారసిల్లును? అను నూహాలతో సుందరి యా యోగిని మాటలవినుచున్న తరుణమునందొక చేతిని నేలకానించి కూర్చుండి యుండెను. ఆ పచ్చిక మొలచిన నేలయం దొక నల్లత్రాఁచుండుట నది గమనించినది గాదు. ఉన్నటులుండి యా పాము దాని యూనియున్న చేతి బొటన వ్రేలిని కప్పిబలముగాఁ గాటువైచి చేతిని జుట్టుకొనెను.

వెంటనే యాపరివ్రాజిక పాముతోఁకను బట్టి యీ వలకు గివైచి, దాపుననున్న యొకబండతో నావిష సర్పమును ర్వాణ పదవికిఁ బంపెను. ఇంతలోఁ దమ యజమాను టస్థించిన గొప్ప యాపదకు దాని చేడియలు గోడు యేడ్వఁ దొడఁగిరి. ఆ పరివ్రాజిక తత్క్షణమే తన చి విప్పి యొక మూలికను దీసి గొంత తిననిచ్చి వాది గాయమునకుఁ బూసెను; పిదప మన విజ్జలదేవినిఁ 'అమ్మా! నల్లత్రాఁచు కాటున కౌషధమే లేదని కొ మరు. ఇది బ్రదుక వలసినది యీశ్వరసంకల్పమ షధముచేతనే జీవింపవలయును" అనెను.

వి—(మిగుల పరితాపమును వ్యథను వహించినదై) "జననీ ! ఎట్లయినను నీవీ యువతిని బ్రతికింప వలయును అయ్యో, ఈయువతీరత్నము, సుగుణముల ప్రోవు చనిపో వలసి కాలము గాదే ! హా, మరణమునకా, భయంకరమయిన మరణమునకా యిది లోఁబడవలయును ! అట్లున్నటికిని దటస్థింరాదు. దీనిని బ్రతికింతువేని, అమ్మా, నీవేమి కోరినప్పటికి వెనుదీయక యొసఁగెదను" ఇట్లు పలుకుచునే సుందరిని దాని వెన్నును శిరమును దనయెదకుఁ జేర్చుకొనెను. [illegible] యువతీమణి యోగినిని జూచి "అవ [illegible] పో కార్పవా? ధైర్యము పలుకవా? [illegible] బలికెను.

ప—'అమ్మా, ధైర్యము [illegible] ఈశ్వరానుగ్రహముండిననే గాని యిది [illegible]

సుందరికి విసము శరీరమున వ్యాపింపఁ [illegible] తన యాపత్కాలమున విజ్జలదేవి యగపఱచిన యవ్యాజ కారుణ్యము దెలియరాఁగానే, దాని పుట్టుకతోడి యుద్గుణముల ప్రకాశించునవియై, కాల మనుసరించి యది వహించియుండిన కుతంత్రముల నడఁగఁద్రొక్కినవి. తన్నుఁ [illegible]త్త దనయంక ప్రదేశమునఁ జేర్చుకొని తనకై పరిపరి విధములఁ బరితపించుచుండిన విజ్జలదేవినిగాంచి, "హా! విజ్జలదేవీ! నాకు మరణకాలము సమీపించెను. నాయెడల నీవు త్రికరణ శుద్ధిగ గాన్పించిన యనురాగము నా హృదయమును నీరుగాఁ గరగించి వైచెను. నేను. హా! గుణమణివైన నీ కెంతో యపకరించి యుంటిని. నీపేరు నాకెట్లు దెలిసెనని యాశ్చర్యపడెదవా

ంత చెవియొగ్గి వినుము. అంతయు నీవె తెలిసికొనఁ గలవు. ౕన యొడినుండితీసి) మొదట దీనిని దీసికొనుము. ఈ మహా ాహిమాన్విత మగు నుంగరము నీయది. నా ప్రాణవల్లభుఁ ఁక నీ కెట్టి యపకారమును గావింపలేఁడు. నేను నీ కాపద లఁచి నందులకు నన్ను మన్నింతువా ?

ఆ యుంగరము చూడఁగానే విజ్జలదేవికిఁ గలిగిన యాశ్చ ర్యమునకు మేరలేదు. ఈ యుంగరమును జయసింహుఁడుగదా యుపహరించెను ! ఈ యుంగరము దీని యొద్ద కెట్లువచ్చెను ? ంతలో సుందరి, 'నాప్రాణవల్లభుఁడు నీ కెట్టి యుపకారమును ాావింపలేఁడు.' అని నుడువుట స్మరణకుఁ రాఁగానే—'హా ! ఈ యన్నులమిన్నయా, మహాక్రూరుఁడగు జయసింహునకు ధర్మ త్ని ! ఏమి దైవఘటనము!' అని దాని నైచ్యమునకుఁ దనలోఁ ౹రితపించినది.

విజ్జలదేవి గుణవతి; అది తనమెడరుల కన్నిఁటికిని గారణ యట్టిదని దెలియఁ గలిగినప్పటికిని, "అయ్యో, సౌందర్యరాశి యగు నీ యూపనవతి నిష్కారణముగా నింతలోఁ గాలగతి జెందుచున్నదే, అను పరితాపమున కోకటికే చిక్కినదై మిగుల వెతనొందెను.

ఓ నెయ్యురాలా ! నీవు నాకొఱ కెంత యపకారము దలఁచి యున్నను, నీపెనిమిటి నాకెంత యెడరు గావించియుండినప్పటి ని త్రికరణ శుద్ధిగ మీ యిరువురను నేను మన్నించితిని. నా యుంగరమును జయసింహుఁడే యపహరించెనని నాకింతకు మున్నే దెలియును

సుం—హా ! నెఁ
యున్నావా ! మరల నాతి
మాఱు వేసమును వేసికొని య
బట్టి యియ్యరాదు.

వి—ఓహితురాలా ! నేను బెక్కు
మనఃపూర్వకముగా జయసింహుని వ
యెప్పటికిని గొనసాగునదేయగును. అయి
నా యాభరణములెన్నియో యుండఁగా ు
యపహరింప వలయునో కారణము దెలియకున్నది.

సుం—హా ! నెయ్యురాల ! నా కన్నులు ప్రత్రిక్రమ్ము చున్నవి. ఎదుటనున్న వస్తువులుగానరావు. ప్రాణములు పోవు తరుణమాయెను. అమ్మా! మఱియొక తడవకును జెప్పెదను చనిపోవుచున్నాను. జయసింహుని యెడలఁ గ్రోధము వహింపకు ఉంగరమును బదిలపఱచికొనుము. నేను జనిపోవఁగానే నీకీ చోట నొక నిమిషమయినను దామసింపఁదగదు. వీర భద్రుని యెడల విశ్వాసముంచకు. హా ! దుష్టుఁడు ... నమ్మకు ... ఎవఁ డు ? ... వీర. భ ... (ప్రాణముల వదలుచున్నది.) ఆహా! చిలుక చనిపోవునప్పుడు జాతికూఁత మఱచునా ?

హా ! ప్రపంచమున నప్రతిమాన సౌఖ్యము ననుభవింప క్షణమునకుమున్ను ఉవ్విళులూరుచుండిన సుందరి యిప్పుడు కాష్ఠమువలె శవాకృతిని వహించినది. ఒక ముహూర్తకాల మందఱును దానిని జూచిరి. జీవచిహ్నములు లేవు. పరివ్రాజిక దాని నాడిని బరీక్షించెను. శరీరమంతటను రక్తప్రసారము నిలిచి ధాతువు స్తబ్ధమాయెను. ఇదియేకదా శవలక్షణము

సుందరీ మణియొక్క
దాని చేడియలు 'హా'
దొడఁగిరి.

యల కూఱటలు పలికి, తననెయ్య్యి
జ్ఞప్తికిఁ దెచ్చుకొని తత్క్షణమే యా
యెను.

...మ్నము మూఁడు గంటలవేళ, విజ్జలదేవియు
...ని ... గుఱ్ఱము లెక్కిపోవుచు ముదగల్లు చేరుటకు
...డుగంటలు కొట్టెను. అంత నా మువ్వురా నగరము నందలి
...త్రమున విడిది చేసికొని, రేయి యంతయు నందే గడపిరి.

మఱుచటి దినము కొండారెడ్డిగారి భవనమును గూర్చి
...చారించిరి. ఆ సత్రమునకుఁ బిలుపు దూరమునఁ దూర్పు దెస
...న్న రాజమార్గములోని భవన మగుట దెలియవచ్చెను గాని,
...మా గృహాధికారియగు రెడ్డిగా రింటలేరు. వా రేదో కార్య
గౌరవముపైఁ బొరుగూరి కేఁగియుండు నట్లును మఱచటి దినమే
...ఇంటికి వచ్చునట్లును సంగతి దెలియ వచ్చెను. కావున నా చేడి
...యలు ముువ్వురును గొండారెడ్డిగారు వచ్చునంతవఱకు సత్ర
మున నే బసచేయ నిశ్చయించుకొనిరి.

12-వ ప్రకరణము.

కామానాయకుని మేనయత్తకూఁతురే విజ్జలదేవి.

ఆ మఱుచటిదినము విజ్జలదేవి తనచేడియలను బిలుఁ కొని యశ్వములు గట్టిన కంచర మొకదానినెక్కి, కొండారె గారి బసనుగూర్చిపోయి యొక భవనము వాకిట సందేశ ముతోఁ దనకంచరము నిలుపునది యాయెను.

అప్పుడా యింటినుండి యొక పురుషుఁడు, వెలికి నిర్గమిం చెను. విజ్జలదేవి వానిని జూడఁగానే యిట్టి వాఁడని జ్ఞాప మునకుఁ దెచ్చుకొని తనదాపునకు వచ్చునట్లు సైఁగ చేసెను వాఁడా యువతీరత్నమును దర్శింపఁగానే తన్ను మీఱిన మోహ మునకు దాసుఁడై పరవశతను భజించెను. రానురాఁ ఆమోహము దిగులునకు మాఱి క్షణకాలముననే వానిగుం యలను బ్రక్కలించి వైచినది. విజ్జలదేవి వాని కలవరపాటునక గారణము దెలిసి "ఓ వీరభద్రుఁడా! ఈశ్వరాను గ్రహము నాపదలనుండి తప్పివచ్చి చేరితిని. కొండారెడ్డిగారి గృహమ దెలియనందున నెవరినైన నడిగి తెలిసికొందమని దలపోఁ చుండఁగా నీ వగపడితివి" అనెను.

వెంటనే వీరభద్రుఁడు, భయవిహ్వాలతను వెల్లడిపఱు నట్టి ముఖసీమను దెచ్చుకోలు చిఱునగవు చిందులు ద్రొక్కఁగ చేడియలతో విజ్జలదేవిని గంచరమునుండి దింపి తాను నిర్గమి చిన భవనమునకే పిలుచుకొని పోయెను. పిదప వాఁ డాయి తులమేటి నుపచరించి, రెడ్డిగారియొద్దకుఁ బిలుచుకొనిపోవునటు

వనము నందలి పరిచారికలను దిట్టపఱచి, దాని సెలవు పొంది
చ్చటికో పోయెను.

పరిచారికలు, మర్యాదతో విజ్జలదేవిని రాఁబట్టుకొని యా
తను కొండారెడ్డిగారున్న గదికిఁ బిలుచుకొనిపోయి వదలిరి.
ట్టియదనున కొండారెడ్డిగారితోఁ గామానాయకుఁడు నిలు
ండి యేవో ముఖ్యాంశముల సంభాషించు చుండెను.

విజ్జలదేవి నాయకునిఁ జూడఁగానే దాని గుండియలు
ల్లాచెదరు లయినవి. "వీఁ డిచటికెట్లు వచ్చెను ? ఏలరావల
ను ? వీని వేసమునకుఁ దగినట్లే యేపేరిని బెట్టుకొని యున్న
ఁడో ?" అని తలపోయుచులోపలఁ బ్రవేశించెను. కామా
యకుఁ డయ్యువతీమణిని జూడఁగా "ఆహా ! ఈ యువతీ
న్నము సైతమిచటికే వచ్చిచేరినది. దీని రాక కేమి కారణమో ?
న్న ధన్యునిఁ జేయుటకే యని భావించెదను" అని తనలో
కొనెను.

విజ్జలదేవియుఁ గామానాయకుఁడును కొంతదాపుగా రెడ్డి
రి పార్శ్వములయందు నిలుచుండిరి. అంతనావృద్ధుఁడా యిరు
ర నుద్దేశించి—"నా బిడ్డలారా ! నావయస్సును గౌరవపఱచి
రలింత దనుక నిలుచుండినది చాలును. ఇంక మీయున్నత
వినిని సంబంధించిన గౌరవమును నేను విస్మరింపఁదగదు.
ర్చుండుఁడు" అని యుపచరించెను.

విజ్జలదేవి యిప్పుడు తన యెదుటఁ గూర్చుండిన కామా
యకుని జూచి, 'హా ! వీఁడిట్లు మాఱువేసము వహించి యీ
ద్ధుని మోసపఱుప నిచటికివచ్చి యున్నాఁడు. సందేహము
ను. వీనిని వెల్లడిపఱచుట లేదని సుందరికి వాగ్దత్తముచేసి

యున్నానే, దానికి విరుద్ధముగా నెట్లు మెలఁగనేర్తును. మనమ
జాగ్రత్తగలిగియుండినఁ జాలును: పోనుపోను సర్వము విది
ముగాక తప్పదు" అని తలపోయుచుఁ గొండారెడ్డిగారికిఁ గ
ప్రక్కనున్న యాసనముపైఁ గూర్చుండెను.

తదనంతరము, కొండారెడ్డి విజ్జలదేవి మోమును గొం
దనుక చూచుచుండి తనలోనే యానందించుచుండెను.
జన్మోద్దేశము తాను భావించియుండుట కంటె మిక్కుటము
గానసాగఁ గలదను తృప్తి యాతని హృదయమునందుఁ బొడ
కొనెను. "అమ్మా ! నేను నీకు, నీకొక్కరితకు మాత్రమన నేల
మీ యిరువురకును గొన్ని సంగతులు చెప్పవలసియున్నది
మొట్టమొదట నేను లేఖవ్రాసి రావించిన యువతి నీవేయనుటన
నిర్ణయించుకొనక యే యాసంగతులు ప్రస్తావార్హములుగాఁ
పోవును. కాఁబట్టియో బెల్గాము ప్రభ్వీ! నీకొఱకంపిన గుఱుతున
గనఁబఱపుము" అని నుడివెను.

వి—"అయ్యా, ఇదిగో చూడుఁడు" అని వీరభద్రుఁడ
దన పేరికిఁ దెచ్చియిచ్చిన కమ్మను రత్నాంగుళీయమును వృద్ధుః
కొసఁగి, మార్గమున జయసింహుఁడ పహరించుటయు నీశ్వరాన
గ్రహావశమున నది మరలఁ దనకు సుందరివలన లభించుటయున
విశదముగాఁ జెప్పెను.

కొండారెడ్డి యా యుంగరమును జక్కఁగాఁ బరిశోధించి
చూచి, "ఔను, నేను బంపినదే యీ యుంగరము. వీరభ
ద్రుఁడు నాయానతిని దృప్తికరముగానే నిర్వహించెను. దైః
సంకల్పవశమున నీవు వచ్చినప్పుడే యీతఁడును వచ్చిచేరెను
మీకుఁ గొన్ని సంగతులను దెలుపుటకుఁ బూర్వము

నా యిద్దఱను బరిచితులను గావింపవలసియున్నది. ఇట్టివారని
యుభయులు దెలిసికొనుటయు నాకోరిక కొనసాగుట
కుపకరమగును" అనెను. మరల విజ్జలదేవిని జూచి.

"బెల్గాము రాణీ! ఈ యౌవనవంతుఁడు, కర్ణాటక
రాజ్య రమావల్లభుఁడగు శ్రీకృష్ణదేవ సార్వభౌముని ముఖ్య
ని: ఆతనికిఁ గుడిభుజమును బోలుచున్న యప్రతిమాన
ర్యనిధి" అనినుడివి, కామానాయకునిఁ జూచి "ఓ వీరుఁడా!
నీను సంబోధించునప్పుడే యీ యప్రతీకసౌందర్యరాశి, ఇట్టిదని
వు దెలిసికొని యుందువు కొన్ని కారణములచే నే నీ యువ
మణికై పాటుపడ వలసి యుండెను. వాని వివరము మీ యుభ
యులకును దురూహమే! అది యటులుండ నిమ్ము; నా వలన
యున్నల మిన్నశ్రేయము సమగ్రత చెందుట యీశ్వరా
దేశము కాఁబోలు; నిన్నిబిడకు మనోవల్లభునిగాఁ జేయు పొంటె
దైవమే నిన్నిచ్చటికిఁ దరుణమునకుఁ దెచ్చి చేర్చెను. మీరొండొ
రులు పరిణయమాడునంతటి బంధుత్వమును గలవారు. నేను
వృద్ధుఁడను గాన చాలాకాలమునకుఁ గ్రిందఁ జెదరిపోయిన మీ
కుటుంబ విషయములు నా కొక్కరునకే దెలియును" అనెను.

ఆ వృద్ధశూరుని మాటలకా యిరువుర హృదయములను
నవించిన సంతోషమునకును ఆశ్చర్యమునకును మేర లేక
పోయెను. అప్పుడు విజ్జలదేవి, కామానాయకుని మోముపైఁ
దృష్టి నిలిపి, లజ్జచే మోమొకించుక వ్రాలఁగా, మందహాస
శీలు ముఖసీమకుఁ వింతసోయగము నిగిడించుచుండ "హా!
శూరుఁడా! నీవే జయసింహుఁడవని నేనిదివఱకు భావించియుం
టిన వ్యత్యస్తభావమునకు నన్ను మన్నింపక దీరదు" అనెను.

అందులకు నాయకుఁడు—'హా! రాణీ, అంతమాటయేల? అ
సందర్భవశమునఁ గలిగిన భావన; దానికై చింతిల్ల వలదు" అ
యూఱట పలికెను.

అంతట కొండారెడ్డి, విజ్జలదేవినిజూచి, "ఓ ప్రభ్వీ! నీతండ్రియై
వీర వసంతరాయలకు సోదరియగు ముక్తలాంబ, యీ ముదగల్లు
విభుఁడయిన నరసింహమహారాజు గారి తృతీయ సోదరుఁడై
యచ్యుతదేవునకు భార్య. అచ్యుతదేవుఁడు తన బాల్య దశయం
విజయనగరరాష్ట్రమునఁ దన మాతామహులనుఁ జేరి పెరుఁ
చుండెను. కాఁబట్టి, వావియందు నీకు మామ గావలసిన
యచ్యుతదేవుఁడు విజయనగర సార్వ భౌములయొద్ద నొక
దారుఁడుగ నుండి గౌరవముగాఁ గాలము గడచి పుచ్చు
చుండెను. ముక్తలాంబ పుత్త్రుఁడే యిదిగో మనకు నేత్రోత్సవమ
గలిగించుచున్న యీ శూరనిధియగు కామానాయకుఁడు.

"నరసింహమహారాజుగారు కాలగతి నొందఁగానే యీ స్థా
నమున నెటులయినను అచ్యుతదేవుని నిలుపవలయునని కో
యుంటిని. దానికొఱకెన్నో ప్రబల ప్రయత్నము లాచరించియు
విఫలమాయెను: ఏలనఁగా—నా ప్రయత్నములు సమకూ
వచ్చునంతలో నచ్యుతదేవుఁడు కాలగతి నొందుటయే గాక
యీ సంస్థానము సంపూర్ణముగా బిజపూరు మండలమునకు
లోఁబడిపోయెను. నాయకుఁడొకఁడు లేక నే నెన్నిపాటుల
పడి ప్రయోజనమేమి? కావున నాయత్న మంతటితో మా
కొంటిని, ఈ సంస్థానాధిపతి ననుసరించిన కొన్ని రహస్యముల
నాకొకనికి మాత్రము దెలియును. అవి నాతోడనే క్షీణిం
పోవుటవలనఁ బ్రయోజనము లేదే! నా తలఁచినట్లు, అచ్యుతు

గొప్ప స్థితికిఁ దేకమానినను ఆతని పుత్త్రుఁడగు కామానాయకు
నకు నైనను దెలిపి ధన్యతను జెందరాదా యనియు భావించితిని.
ఇటీవలఁ గామానాయకుఁడు పలుతడవలకు నన్ను దర్శించి పోవు
చున్నాఁడు; వానికి నావలనఁ గావలసియుండు రాచకార్యములు
కొన్ని గలవు. అట్లీతఁడు నన్నుఁ జూచిపోవునప్పుడంతయు నట్టి
చింత గలుగుచుండునే గాని, యీతనికి సైతము దెలియని బంధు
పురాలవగు నీవు పెక్కుకష్టములకుఁ జిక్కి తొట్రిలు చున్నట్లు
...రిని. కాఁబట్టి, న్యాయపూర్వకముగ నీవు పొందఁదగిన నీ
...ల ధనమువలన నీ శ్రమలకించుక పరిహారము గలిగి సుఖింపఁ
గలవనియాలోచించి నిన్నిచ్చటికి రావించితిని; నీవు క్షేమముగ
వచ్చి చేరునంతవఱకు నోటఁదడిలేకుండెను. ఈశ్వరానుకూల్య
మునదొంగలబారికిఁ జిక్కియు నెమ్మదిగ వచ్చిచేరఁ గలిగితివి.
ఆహా! నీతోడనే యీ నాయకుఁడు సైతమిచటికి విచ్చేయు
నట్లు తటస్థించుట నీ భావికాల మహాభ్యుదయములకు సూచన
మనియు నానందించెదను" అనెను.

పిదప నావృద్ధుడుఁ కామానాయకునిఁ జూచి "నాయనా
నే నిదివఱకే ప్రభ్వికిఁ జెప్పుచు వచ్చిన సంగతులవలన నీకును
తెలియని యంశములను బెక్కింటిని దెలిసికొనఁ గలిగితివి. అయి
నను నీవీ యొకసంవత్సరముగా రాచకార్యము లనుగూర్చి నా
యొద్దకు వచ్చుచుఁ బోవుచుండుట వలననే నీ యునికి మనుకు
నుఁ దెలియఁ గలిగితినని యనుకొనవలదు. నాకు మూఁడు
సంవత్సరములు గానే నీ జాడ దెలియును. నాకు సమవయ
స్కుఁడును, నరసింహదేవ మహారాజులకు ద్వితీయ సోదరుఁడును

నగు విఠలరాయఁడు దన యన్నమరణానంతరము తీఱని వ్యాధి
జిక్కి క్షీణించుచుండెను. అక్కటా! ఆతఁడు బ్రదికియుండినచ
ముదగల్లురాజరక్తమును సంబంధించినవారు నీతోడఁ జె
యిరువురే యుందురు. ఆతఁడు కాలగతి నొంది యిప్పటి కొ
సంవత్సర మగుచున్నది.

రోగపీడితుఁడగు విఠలదేవుని నీ నగరమునందే యుం
యుండుట క్షేమప్రదముగనుండ లేదు. ఎట్లైనను రాజబంధు
జీవించియుండుట దెలియవచ్చెనేని శత్రువులు ... కాల
క్రిందనే సంహరించియుందురు. కాఁబట్టి, ...
మగు నందనవనమునం దాతని నుంచి ...
ఆతనికిఁ దగిన చికిత్స చేయింప వలయునని ...
నన్నుఁ బ్రతిభాధించుచుండి నప్పటికిని దగినవైద్యులు లభి
పరైరి.

కామానాయకుఁడా! నీ పెద్దతండ్రియగు విఠలదేవుని చి
త్సకుఁ దగినవైద్యురాలొకతె మూఁడు సంవత్సరములకుమును
ముదగల్లున బసదిగి యుండెను ఆబిడకు మూలికల ప్రభావమ
చక్కఁగాఁ దెలియును. ఆపరివ్రాజికలో కోపకారబుద్ధిని వహిం
దేశదేశములు గ్రుమ్మరుచుఁ దీఱనివ్యాధుల స్వస్థపఱచ
చుండును. ఆమెను నీ పెదతండ్రియున్న చోటికిఁ బిలుచుకొనిపోతి
దైవాను గ్రహమున విఠలున కొకవారముననే స్వస్థతగలిగెన
"ఆపరివ్రాజిక పలుదేశములను సంచరించునది గావు
విజయనగరమునందు వసించుచుండిన నీ జనకుఁడగు నచ్యుత
వునిఁ గూర్చియు నాతని కుటుంబమును గూర్చియు విచారించితి

న్నుఁ బ్రసవించిన కొన్ని నెలలోనే ముక్తలాంబ స్వర్గమేఁగె నియు నీ తండ్రియుఁ గాలగతి చెందెననియు నా పూజ్యురాలు చెప్పఁగా వింటిని. అది నీతండ్రిగారి కొకప్పుడు వైద్యముచేసి యున్నదఁట. తన్మూలమున మీ కుటుంబ వ్యవహారములను మ్మును జక్కఁగాఁ దెలిసియుండునట్లును జెప్పినది. దానివలననే, వు రాజమన్ననకుఁ బాత్రుఁడవై మేలిమి చెందియుండునట్లును దెలియఁగలిగితిని. తుదకు నీవిచటికి రాకపోకలు పెట్టుకొన్న తరువాత నీశ్లాఘాపాత్రములయిన యుద్గుణముల నిజస్వరూ మును స్పష్టముగా గ్రహించినాఁడను.

"నాయనా! నాయింట మీ యిరువురను జంటగాఁ చు భాగ్యము లభించిన యీక్షణమునందే మీ యిద్దఱను సంబంధించిన క్రొత్త యూహ నాకుఁగలిగెను. అది న్యాయూహా గాలాఘవ పఱుపకుము. అది యవిలంఘ్యమయిన యీశ్వర ప్రే ణము. మీ రొండురులను బరిణయమాడి సుఖసమృద్ధితోఁ దేహయాత్ర జరుపవలయు ననుటయే పవిత్రమయిన యీశ్వరో ద్దేశమని నమ్ముము. ఈ వీరవిజ్జలదేవిని బరిణయమాడిన నీ శౌర్యధర్మమునకు వన్నెగలుగును. ఈ ప్రభ్వి నిన్నుఁ బరిణయ మాడినచోఁ దనకుఁ బరమశాత్రవులగు బిజపూరురాజుల వినాశ మునుగాంచి యానందింపఁ గలుగును. హా! నా మహారాజుల ణదశకుఁ గారణభూతులయిన బిజపూరు సుల్తానుల వినాశము న్న పిదప నా ప్రాణములెంత సంతోషముతో బొందినుండి ర్గమించునో చెప్పుటకు మాటలు చాలవే!" అనెను.

వీరశృంగారమూర్తియై తన కట్టెదుటఁ బొలుపారుచున్న లోకమోహనదివ్యస్వరూపమును తెప్పవాల్పక యొక నిముసము జనుక నా శౌర్యనిధి చూచెను. ఇదివఱకే తనహృదయమున సంభవించియుండిన బిజపూరుసామ్రాజ్యము మీఁది శాత్ర వమున కప్పుడే జీవకళ గలిగెను. పిదపఁ గామానాయకుఁడు దీర్ఘాలోచనకుఁ జిక్కి చూడ్కులు మఱియొక వలనుకుమార్చి నిట్టూర్పు నిగిడ్చెను. విజ్జలదేవియుఁ దనభావికాల సుఖోదయములను దలఁచి ముఖవికాసముతో నవనతవదనయై క్రీఁ జూపులతో నొప్పుల కుప్పయో యన నాయాసనము మీఁదనే మిన్నక కూర్చుండెను.

పిదపఁ గొండారెడ్డి యాయువయువతీమణులను జూచి 'బిడ్డలారా! ఇదివఱకు మీకు నేను దెలిపిన నాయభీప్సితము నెఱవేరు వఱకును మీరలు నాకుటీరమును వదలిపోరాదు మీయున్నతికిఁ దగిన యుపచారముల కిచ్చుటలోప మెంత మాత్రము గలుగదనియే భావించెదను. అని తన భవనము నందలి యాయిరువురకును దగిన వేర్వేఱు విడుదులను జూపెను కామానాయకుఁడు దన మిత్రులి రువురితోడను, విజ్జలదేవి తన చేడియ లిరువురితోడను నందుండిరి. ఆదినమింతకంటె విశేషమేమియు జరుగలేదు.

13-వ ప్రకరణము.

దారిద్ర్య మెట్టి నైచ్యములకును లొంగఁజేయునుగదా!

విజ్జలదేవి కొండారెడ్డిగారి భవనమునందు బసదిగియుం ఁగా, వీరభద్రుఁడువచ్చి కనిపించుకొనెను. తన యోగ్యతకును బిడయొక్క పదవికిని దారతమ్యము వానికిఁ దోఁచినప్పటి ని, ఎట్లైనను దీనిని కష్టములకుఁదార్చి వంచనలఁబ్రుంచి పరి యఁమాడి ప్రఖ్యాతమగు రాజపదవి ననుభవింపవలయునను రాశ వదలినదిగాదు. మా యోపాయములకు దుస్సాధ దియు లేదని వాఁడు దలఁచియుండుటచే, మిగుల వినయ న్నుఁడయి, యేకాంతమున నున్న విజ్జలదేవిని సమీపించి, దేవీ! మీకీశ్వరుఁ డభ్యుదయములను బ్రసాదించును గాక! కు నావలన నేదైనను గార్యము కావలసియుండిన యెడల, మా పదవిని గౌరవించియు, మా మిత్రుఁడగు కొండారెడ్డిగారి లని మైత్రిని బాటించియు నా రక్తము వెదచల్లుటకుఁగూడ సిద్ధ డియున్నాను ... ...”అను నిత్యాది పలుకులుపలికి యా బిడకుఁ నయందు గల సందేహమును బోకార్ప బ్రయత్నించెను.

విజ్జలదేవి హృదయము సర్వదా యదార్థమునందే పరిణ ంచునది గావున వాని కపటోక్తుల నిజస్వరూపము దానికి ఁచరింపలేదు. ‘హా! యిట్టి యుత్తమవీరునిఁ గూర్చి సందేహిం తినే! అది పొరపాటు; ఔను; సుందరి తన యవసానకాలము ందు మతిభ్రమచేత నటులు చెప్పినదేమో? వీనియెడల నయవివేకాదులకు లోపము గానరాదే.” అని, వానియెడలఁ

గనికరించి, ప్రభ్విగావునఁ దాను ధరించియున్న యమూల్య కంఠహారమును వానికి బహూకరించెను.

ఆ కుత్సితుఁడు దాను నిస్పృహునివలెను స్నేహ ధర్మ మునే గొప్పగాఁ గోరువానివలెను నటించి యా బహుమాన మంగీకరింపలేదు. “దేవీ! నేను మీ రిచ్చు బహుమతిని ధరి రించెదనని కోపింపరాదు. నాకు మీ యనుగ్రహము సంపూ ర్ణముగ నుండినఁ జాలును. ఈశ్వర కారుణ్యమున సంప కెంతయును లోపములేదు. ఇంతేగాక నేనీ హార మంగీకరించి ననియే యెన్నుకొనుఁడు; ‘వీఁడు రాజాజ్ఞియొద్ద నిచ్చకముల పలికి సొమ్ము సంపాదింపవచ్చెను, అను నపఖ్యాతి చిరముగ నన్ననుసరించును. కావున, దేవీ! నన్ను మన్నింపుఁడు: నాకు మీ స్నేహముకంటె మీ రిచ్చునట్టి యీవి గొప్పదికాదు వలదు” అని వీరభద్రుఁడు వినయము గనఁబఱిచి పలికెను.

వీరభద్రుఁడు, గొన్ని నిముసములదనుక నచ్చటనుం యా చోటు వదలెను. పిదప వాఁడు రెండు మూఁడు వీథులన దాఁటిపోయి తుద కొక యిల్లుచేరెను. ఆ యింటి తలుపు మూయఁబడి యుండుట వలన మూఁడు తడవలకా కవాటమును మెల్లఁగాఁ దట్టెను. ఒక యువతి యా తలుపును గొంత దె వంగా నోరగిల్లి వాఁ డా యింటిలోఁ బ్రవేశించెను. వెంట యా యింతి తలుపు మూసి వైచి లో గొళ్లెమిడెను.

వీరభద్రుఁ డా యింటఁదూఱి, యొక గదిలో జయసింహుఁ వ్యసనాక్రాంతచిత్తుఁడయి కూర్చుండి యుండుటను గాంచెన వీరభద్రుఁడు దాపునకు రాఁగానే వాని మోముపైఁ జూటిగ జూడ్కి - నిలిపి---

జ—ఇచటికివచ్చిన వాఁడవు నీవా? హా శనైశ్చరుఁడ! నీవు
గాకు గొప్పదౌర్భాగ్య దేవతను బోలితివి, నీపనులందుఁ దల
పెట్టుకొన్నది మొదలుచేసి యొకటిపై నొకటిగాఁ బెక్కుకష్ట
ములు నన్నాశ్రయించినవి.

వీ—ఓనాయకుఁడా! ఇందు నానేర మేమున్నది? నాకుఁ
ర్తవ్యములయిన కార్యముల నన్నిఁటిని బొరపాటులేక చేసితిని.
వు చెప్పినటులే, విజ్జలదేవికి నుంగర మొసఁగినప్పుడు, నీచేతికిఁ
క్కఁగలిగిన మార్గమును దెలిపితిని. అదియును శరీరక్షకులు
క యిరువురుచేడియలను వెంటఁ బెట్టుకొని యామార్గము
ంబడినే వచ్చెను. తుదకు నీభటుల తెలివిలేమిచేఁ గార్యములు
పరీతముగా ముగిసినది. ఇందులకు నీభార్యయొక్క మరణము
తమొక కారణమగుచున్నది.

జ—హా! నాయెదుట దానిపేరు స్మరింపకు; జీవిత
లమంతయు నాకుఁ గృతజ్ఞురాలుగానుండి, మరణకాలమున
ోహామాచరించినది. అది యాయుంగరమును విజ్జలదేవి
సఁగెను. అంతపనికి సాహసించినది నాఁగుట్టును సైతము
లుపకుండునా? ...

వీ—నాయకుఁడా! లేనిపోని యూహాలతో నేమి ప్రయో
నము? తన మరణమునకు రెండుమూఁడు నిమిషముల కాల
వధిమాత్ర ముండునప్పుడు సుందరి యాయుంగరమును బెట్టు
నియేమి చేయఁగలదు?

జ—నీవు చెప్పునదియును యదార్థమే! నీవింకను 'నాయ
ఁడా' యని సంబోధించెదవే! నాకు సంభవించినసంకట
ల స్వరూపము నీకుఁ బూర్తిగాఁ దెలియదు కాఁబోలును

నిలుచుటకు జేనెఁడు నేలయులేని మహారాజును బో
యున్నాను. నాక్రింది యధికారులలోఁ బెద్దవాఁడగు వీరప్ప
నాయెడల వంచనగా మెలఁగుచుండి, తుదకు నాభటుల కం
అకును దానే నాయకుఁడయి, నాబొక్కసమును సైతము ద
యధీనమునకుఁ దెచ్చుకొనెను. ఇప్పుడొకటి రెండు వెండినాణె
ములు దప్ప నొకకాసైనను మిక్కుటముగ లేదు. ఇట్టి మహ
సంకట సమయమున వెంకన్నయొకఁడే నన్నుఁ జేవదలకున్నాఁడు
ఇట్టితరుణమున నేమి చేయవచ్చునో తగిన యాలోచనఁ జెప్పుమ
చూతము.''

వీ—ఇంకఁ జెప్పఁదగిన యాలోచన యేమున్నది? నంద
వనమును గూర్చిన యాసబొత్తిగా వదలవలసినదే.

జ—అదేల యట్లనెదవు? మంచిది, వీరభద్రుఁడా! నీ
నందన వనమును గూర్చి యెంతవఱకుఁ దెలియునో చెప్పుమ
దానికి మార్గముగలదేమో యాలోచింతము.

వీ—మిత్రుఁడా! చెప్పెదనువినుము. కొండారెడ్డిగారి
ముదగల్లురాజుయొక్క సంస్థానమునందుఁ జనువెక్కువగానుం
నట్టు నీవు సైతము వినియున్న యంశమేయిది. ఈసంస్థానపు బొ
సము బిజపూరువారికి లభింపకపోవుటయు నీకువింతగాదు. ఈ కా
ణములను బట్టి ముదగల్లు బొక్కసము కొండారెడ్డిగారికిఁ జక్క
గాఁ దెలియునని యూహించితిని. ఈ ప్రాంతములందు అన
గోచరమగు నందనవన మొకటి గలదను కింవదంతిగలదుగదా
కావున ముదగల్లు నిధులన్నియు నచ్చటనే యుండవలయున
సందేహించి కొండారెడ్డిగారి నాశ్రయించి, ఆతనికి బాహ్య
ణమునఁ దగినట్లు మెలఁగుచుంటిని. నేనెంతె యంతరంగమి

పగా మెలఁగుచుండినప్పటికిని, నాకానందనము సంగతి దెలియ
గాకయే యుండెను. అవృద్ధుఁడప్పుడప్పుడు పొరుగూరికిఁ బోయె
నని చెప్పి నాలుగైదు రోజులదనుక వెలుపలఁ గ్రుమ్మరియిల్లు
చేరుచుండును. దానివలన, రెడ్డిగారు నందనవనమునకే యేఁగు
చున్నారని దెలిసి యాతనికిఁ దెలియక యొకప్పుడు వెన్నాడి
తితిని. చెట్లతోను బొదలతోను నిండిన దట్టమయిన యడవి
యందుఁ జాలదూరము ముందువెన్కలుగాఁ బోతిమి. ఇంకనెంత
దూర మానిర్జనారణ్యమున సంచరిఁపవలసియుండునో యని
గులుపడి వెనుకకు మరలినాను.

అటుపిమ్మట నతఁడొకనాఁడు పొరుగూరికి పోయియుండి
(నందన వనమునకేయని నమ్మెదను), ఐదారు దినములకుఁ
నప నింటికి వచ్చిచేరెను. కారణము దెలియరాదుగాని, కొన్ని
వసములవఱకు దీర్ఘాలోచన పరవశుఁడయి యుండి, ఏకాంత
ంగా నొకగదిలోఁ గూరుచుండి యేడెనిమిది దివసములవఱ
మో వ్రాయుచుండెను. అతఁడు వ్రాయునప్పుడుగాని తదనంత
ముగాని మెట్టిప్రాణమిత్రులను నాగదికి రానిచ్చువాఁడుగాఁడు.
తఁడు భోజనాదులకా గదిని వదలిపోవునపుడుకూడ పదిల
ంగాఁ దలుపుమూసి బీగమువైచి యావల కడుగెత్తి పెట్టు
ండును. ఇట్టి యాతని వింతచర్యవలన నాకు సందేహము
ఁచి, అతని లిఖితములను జూచినయెడల సులభముగా నందన
మున్నచోటు దెలిసికొనుటకు మార్గముగలుగునని యూ
ంచితిని. కాఁబట్టి యాతని యజాగ్రత్త సమయము దీయని
చియుంటిని. ఆతఁడవసరపుఁ బనియుండి యొకనాఁడు గది
మూతఁపెట్టకయే హఠాత్తుగా నావలకుఁబోయెను. అది

నాయుద్దేశము నెఱవేర్చుకొనుటకుఁ దగినకాలము గను
ముందువెన్కలాలోచింపక గదిలోఁ దూఱిచూడఁగా బల్లపై
గొన్ని విడికాగితములుంచఁబడి యుండినవి. అవన్నియు పూ
ముగాఁ జదివి విషయము తృప్తికరముగాఁ దెలిసికొనుటకు న
కాశము చాలకపోయినప్పటికిని సారాంశమిట్టిదని మాత్రమ
గ్రహియింపఁ గలిగితిని. ముదగల్లు ప్రాంతారణ్యగర్భమునంద
గుట్టలకు నడుమ చిరకాలముగ నువ్విళులూరునట్లు చేయుచు
డిన నందనవన ముండుటయు, నందలి విశేషములయు, ద
కేఁగుటకుఁ దగిన బాటయు నాకాగితములయందు వివరము
వ్రాయఁబడి యుండినవి. సంగతిని మాత్రము తెలిసికొని మెల్ల
వాని నున్నచోటనే వదలి యాగదినుండి కదలితిని.

పిదపఁ గొన్నాళ్లకే నన్ను బెల్గామునగరమునకుఁ బొ
నట్లు వేఁడుకొనెను. అందులకు నేను సమ్మతింపఁగా, న
లేఖను నుంగరమును నొసఁగి వానిని విజ్జలదేవికిఁ జేర్పున
చెప్పెను. ఆహా! ఏమి చెప్పుదును! విజ్జలదేవి సౌందర్య
లోకప్రసిద్ధము. ఆయువతీమణిని భార్యగా నోఁచుకొన్నవా
నందనవన సహస్రములు తృణప్రాయములు. కావుననే వి
దేవిని బొందునట్లుచేసిన నందనవనమును నీవు పొందుటకుఁ దో
డెదనని నీతో నొడంబడికగావించుకొంటిని. ఏలనఁగా—వి
దేవికిని నందన వనమునకును గల సంబంధము మనకు స్పష్టము
దెలిసిన యంశమే; నాకు విజ్జలదేవి లభించుటయు నీకు నం
వనము దొరకుటయుఁ గష్టసాధ్యములే. సరి, సుందరికిఁ (
కార్యములన్నియు నిర్వహింపఁ బడినవా?

జ—ఆ సంగతిని గూర్చి యేల యడిగెదవు?

వీ.—కారణముండియో యడిగితిని. దాని ప్రేతకార్యములు ముగియఁగానే నీకు మనశ్శాంతి తప్పక గలుగఁ గలదు. నీవు శౌర్యస్థైర్యములను ధైర్యోత్సాహములను వదలి పిఱికి పందను బోలియుండుట నాకే యాశ్చర్యమును గలిగించుచున్నది.

జ.—ఆలాగా? నీవీక్షణమునుండి యాశ్చర్యపడుటకు సందర్భము గలుగదు. ఇది మొదలెట్టి కార్యమునకును దెగువ దెచ్చుకొనెదను, శక్యమయినచో నా ముఖ్యములయిన కోర్కెల యందు మొట్టమొదట రెంటిని సాధించుకొన్న నిప్పటికిఁజాలును.

వీ.—ఆ ముఖ్యములయిన కోర్కెలెవ్వి?

జ.—మొట్టమొదటిది నేను దొల్లిటి వలెనే స్వేచ్ఛను వహియించుట రెండవది-ధైర్యసంపన్నులును గృతజ్ఞులును నగు జనులను జేర్చుకొని యా మహాద్రోహియగు వీరప్పను ఘోరముగా దండించుట.

వీ.—పరిజనులను జేర్చుకొనుట యను పని సులభసాధ్యము గాదే! దానికి మితికిమీఱిన ధనముండవలయును గదా!

జ.—ఔను, అది కేవలము ధనైకసాధ్యమే. నీ మనస్సునందేదో యాలోచనపెట్టుకొని నన్నిట్లు ప్రశ్నించెదవు. నీ యాలోచన యెట్టిదో చెప్పుము.

వీ.—నీవు చెప్పినటులు దీర్ఘాలోచనము చేయవలసిన సందర్భమేమియు నేర్పడదు. నీకు సహజములయిన ధైర్యసాహసములను గొంత ప్రయోగించితివేని ధనమునకా చింతింపవలెను?

(ఆహా! లేమిడి యెట్టి నియమ సంపన్నునిఁగూడ నైచ్యమునకుఁ దెచ్చి వదలఁజాలును. దొంగలఱేడుగా నున్నప్పటికిని

జయసింహుఁడగౌరవకార్యములకుఁ బూనఁడు. అటులుండియు వాని ప్రకృతపు దౌర్భాగ్యము నీచకార్యముల కొడిగట్టునటుల చేసియుంచెను. దారిద్ర్యమెట్టి నైచ్యములకును లొంగజేయును గదా! ఈకీలు గనుఁగొన్న వీరభద్రుఁడు తన కష్టమునకు ఫలానివచ్చిన కార్యమునకు సాఫల్యమేర్పడెను గదా, యని తనలో నానందింపవాఁడాయెను.)

జ.—వీరభద్రా! అట్టి దేదైన నుండినఁ జెప్పుము. అది చేయఁదగిన కార్యముగా నుండిన నందులకు సాహసించెదను

వీర.—నీకుఁ వెంకన్నతోడుగా రాఁగలఁడు గదా?

జ.—ఏ యాటంకములేక రాఁగలఁడు. వాఁడీరేయి నన్నుఁజూచుట కిచ్చటికి వచ్చును. వానితో సయ్యాదు మఱియరును వాని పరిజను లార్గురు నిచటికి వత్తురు. ఒకవిధముగా మఱ్ఱియగుయొక్క యెత్తికోలు సైతము నీకృపచే దొడ్డది చున్నదని యూహించెదను.

వీర.—అభ్యంతరములేక తోడుపడుచున్నది. కామానాయకుఁడు సైతము విజ్జలదేవి విడిసియున్న బసయందే యున్నాఁడు. వేయేల, నేను కామానాయకున కొకనికే భయపడెదను. వాఁడెటులైనను విజ్జలదేవికొఱకు నేను జేయనున్న కృషికి భంగకారియగును. దైవానుకూల్యమున మఱ్ఱియరీ పనిలో బ్రవేశించినటులైన, వాని కోర్కె కొనసాగుటతోడ నాపనియు నెఱవేరఁ గలదు. సరి, ఇప్పుడొకతీరుగా నా దలఁచిన యేర్పాటు ముగింపునకు వచ్చెను.—నీవీ రేయియే నీపరివారము వారితో గొండారెడ్డి యింటికి బండ్రెండు గంటల వేళకు వచ్చిచేరి పొమ్ము ఆతని భవనపుదొడ్డి తలుపును మెల్లఁగా నైదు తడవలు

చుచు నే నచ్చటనే మసలుచుందును,
ట్టుము. నీరాకను నిరీక్షి పలవదలెను. పిదపఁ జేయఁగల కార్య
లుపు తెరచి మిమ్ము లో
ులు నాకుఁ దెలియును, వే చేయఁదలఁచియున్న యేర్పాటును
జ—మిత్రుఁడా! యును. నేను నిన్ను నమ్మక యిట్లు
ూర్చి కొంత సూచింపవలయు.
లుకుచున్నానని దలఁపక యున్న యెడలఁ జెప్పెదను వినుము.
వీ—నీ కాకోర్కి నన్నుఁ జూచిన చూపులచేత నాయెడల
ుదటిదినము విజ్జలదేవి ము గలిగెనని యూహించితిని. ఆ దిన
ాసికి మిగుల సందేహా రెడ్డిగారితో సంభాషించుటయందుఁ
ంతేయు నది కో నది తన ప్రయాణమును గూర్చియుఁ
డపినది. ఇదివఱకున ములను గూర్చియు రెడ్డిగారితోఁ జెప్పికొన
వ కేర్పడిన యిబ్బంది యున్న యెడల నతనికి నా యందుఁ బెక్కు
దు. అట్టిపట్టు చేసిం దేహా మేర్పడఁ గలదు. కొండారెడ్డి, పరిజనులు
కణ విజ్జలదేవి నొంటరిగా రమ్మనిచెప్పి యుండలేదు. నేను
ప్పినదారినే దానిని బయనముచేయునట్లును జెప్పలేదు. కొంత
దేహాముసకుఁ జోటొసఁగితిమా, పయ్యెర గాలికి బూరుఁగు
ాదివలె మన యుద్దేశము లన్నియుఁ బటాపంచలగును. కాఁ
స్తి, విజ్జలదేవిని గూర్చి మన మెక్కువ యుపాయమును
ప్రయోగింపవలసి యున్నది.

కొన్ని నిముసముల దనుక వా రుపాయముల కపాయము
ను, అపాయముల కుపాయములును దలపోయు చుండిరి.
ప వీరభద్రుఁ డా చోటువదలి యెచ్చటికో యేఁగెను.
వకుఁ

14-వ ప్రకరణము.

వెక్కిరింపఁబోయి [illegible]ాఁడు.

వార్ధక్యవశమున శౌర్యసాహసములకు దొలఁగిన ప్రశా
పోజ్వల మూర్తులు, పరమశాంతి స్వాంతులు [illegible]పోవనము
గూర్చి యేఁగునట్లు భానుమంతుఁ [illegible] యస
శిఖరి నారోహింపఁ బోవుచుండెను. [illegible]
గంటలవేళ. పైప్రకరణమునఁ జెప్పినట్లు వీరభద్రుఁ [illegible]
నుండి వెడలి పోవఁగానే జయసింహుఁడు దేని[illegible]
ముగాఁ దలపోయు చుండెను. అట్టియెడ వాని [illegible]
బాసటగాఁ వెంకన్న వచ్చిచేరెను.

వా రిరువురును గలసి యొకగంట దనుక నాలో[illegible]
పిదప వా రొకవిధమైన నిశ్చితమునకుఁ రాఁగానే తటాలున [illegible]
కన్నయా చోటు వదలెను. అప్పటికి నాలుగంటలయి యుండె
జయసింహుని వదలి, నగరవాసి యుడుపులఁ దాడిగి
యుండిన వెంకన్న, ముదగల్లు నగరమునందే, నాలుగైదువీథు
గడచితుట్ట తుదనొకవీధిని జేరెను. ఆవీధి యందొకయింటి వా
నిలుచుండి యచ్చటఁ గూర్చుండి యుండిన యొక వృద్ధు
జూచి—'అయ్యా, వర్తకులున్నారా?' అని ప్రశ్నించెను.
దులకువాఁడు, 'ఔను' అని, యున్నారనుటకు మాటుగాఁ
యూఁచెను. అంత వెంకన్నవాని చేత నొక రూపాయ [illegible]
గానే, యా వృద్ధుఁడు తలుపు తెరచి వెంకన్నను లోనికిఁ బోని
మరలఁ దలుపు మూసికొనెను.

వెంకన్న లోపలఁ బ్రవేశించెను. అచటి ముంగిలి విశాలర
ణీయమై కనులకువిందొన కూర్చుచుండినది. అందు, పలువిధ
ములపూలచెట్లుల తోట్లు వరుసలు వరుసలుగా నమర్పఁబడి
యుండినవి. వాని మనోహార పుష్పసౌరభము ఘ్రాణేంద్రియ
ములను బెల్లుగ నాదరించుచుండెను. ఆ ముంగిలి మధ్యప్రదేశ
మున రత్నకంబళము పఱచి రమణీయము లయిన దంతపుఁ
తనముగల యాసనముల వేసి యుండిరి.

అచట, సౌందర్యమున మహా ప్రశస్తిని గాంచి యున్న
బ్రాయపు జవ్వరుఁబోణులు గుంపులు గుంపులుగా విహరించు
ండిరి. ఆ యువతీ వతంసములలోఁ గొందఱు సంతోషముగ
గ్గాపించుచును, కొందఱు, గాన రసాధిదైవతములవలెఁ బాడు
ను, నేత్రపర్వముగ నర్తనములు సలుపుచును, కొందఱు
ష్పాప చయముచేసి యొండొరుల కొప్పులను ముచ్చటగఁ
వ్వులు దురుముచును, కొందరచ్చట నమర్చి యుండిన నిలువు
ద్దములద్రమోల హాయలు దళుకొత్త నిలిచి, స్వీయప్రతిబింబ
ల సొబగునుగాంచి, తదీయా నుపమాన సౌందర్య శోభకుఁ
మే చొక్కుచును బలువగల వినోదించుచుండిరి. ఆ యువతీ
దమునందుఁ బదునాఱు సంవత్సరములకుఁ దగ్గిన బాలికా
ణియు నిరువదియేండ్లకు మీఱిన తరుణీమణియు నుందున
ం గానరారు. వారందఱేర్చి యెత్తినట్లు గాన వచ్చుచుండిరి.
తెను జూచుచో నుఱియొకతె వంకకుఁ జూపులు నిగుడలేని
ర్ణ సౌందర్య సంపద, ప్రతికామినీ తిలకమునందును
ల్లు చుండెను.

ఆ యావర్తము నడుమఁ బడి వెంకన్న మఱికొంతదూరము
ముందున కేఁగెను. అచ్చట నొక యాసనముపై నలువదియేం
వయస్సుగల ముసలివాఁడొకఁడు గూర్చుండి యుండెను. వాని
నలువది సంవత్సరముల ప్రాయ మయినప్పటికిని నలువదియేం
వయస్సుగల వానివలె నవయువ సౌష్ఠవము గలిగి యొప్పుచుండెన
వాఁడు, మిగుల ధనసంపన్నులయిన తురుష్క దేశపు వర్తకు
ధరించునట్టి యుడుపులను దొడిగికొని యుండెను, ఆ పురుషుఁ
కన్నియలస్వైరవిహారములను జెప్పవాల్పక చూచుచు నా
దించు చుండెను.

పాఠకులారా! ఈనూత్న పురుషుని మీకుఁ బరిచిత
జేయవలసినది యత్యంతావశ్యకమే. గొడ్డుగోదలను గొని ల
మునకు విక్రయించువారివలె, యువతీమణులనుగొని, వా
మహామ్మదీయ మండలాధిపతులకు బానిసల క్రిందవిక్రయిం
జీవించునట్టి వర్తకుఁడైన 'సులేమాను'

వెంకన్న వాని దాపునకుఁ బోయి, వంగి, ఆపాదవిమ
ముగ నొక సలాము సమర్పించి నిలిచెను. సులేమాను వా
బూర్వపరిచితునివలె నున్నది; వెంకన్నను జూడఁగానే, ఓ
వనవంతుఁడా రమ్ము. నీకును నీమిత్రులకును క్షేమమా? వి
సంగతియేమియు లేదుగదా! అని కుశలప్రశ్న చేసెను.

వెం--ఔను, మీదయవలన క్షేమమున కే కొఱఁత
లేదు, ఒక ముఖ్యకార్యముండుటచేత మీయొద్ద కేతెంచి
అది యటులుండ నిందు; మీరు సేకరించిన యీకన్య లందఱు
సౌందర్యవతులుగా నే కన్పట్టెదరు

సు--సౌందర్యవతులని మెల్లగాఁ జెప్పెదవా ? ఇట్టి రూప
తులింకఁ బ్రపంచమునందెచ్చటను గాన రారని నేనుదృఢ
ముగఁజెప్పఁగలను.

వెం---నీమాటలు దబ్బరలనుటకుఁ దగిన హేతువులేదు.
యినను, ప్రకృతమీ నగరమునందు కొండారెడ్డిగారి గృహ
మున కొక కన్యకవచ్చియున్నది. సౌందర్యవతి యనిన దానికిఁ
ల్లును. ఆహా ! నేనేమి చెప్పుదును ? దాని మోముల వీరిచక్కఁ
నమంతయు సూర్యునకెదుట నెత్తిన దివ్వెటీలును బోలును.
ర సేకరించియున్న కన్యక లందఱయొక్క యందము నొకటిగాఁ
చ్చినను, దాని సౌందర్యమున సహస్రాంశము గాఁ జాలదు.
త్రి జగదేక సౌందర్యకలాపగానుండినప్పటికిని దాని యెడలఁ
ంద్రునందలి కలంకమువలె నొకలోపమున్నది. ఆదేమనెదవా ?
ని సౌందర్యమును గాంచినవారు, మెచ్చుకొనెడి మెచ్చుకోలు
విని యాయన్నుల మిన్నకు గర్వమతిశయించి పోయినదే
? తాను పలు తడవలకును, నేను, బెల్గాము రాణిని అని
ప్పుచున్నది. ఔను, గర్వాతిశయమే దాని యిట్టి మతిభ్రమణ
నకుఁ గారణమని నమ్మెదను. తన్నుఁ గూర్చి యడుగునట్టి
రల కందఱకది యట్లే చెప్పుటగాక, తనపేరు విజ్జలదేవియ
ము నుడువుచున్నది. కాదని చెప్పువారు దానికి విరోధులు.
రితో వాదించియైనను దనమొండిపట్టునే స్థాపింపఁజూచును.
ని యథార్థము దెలియనివారు, విజ్జలదేవియే యది యని
నపడెదరు. ఈలోపమొకటి దప్పఁ దక్కిన సంగతులయందది
మయించు కంతయులేక మెలఁగుచున్నది.

సు---అయ్యో, పాపము ! అట్టి సౌందర్యవతి కీ లోపమొ
కటి యుండవలయునా ?

వెంకన్న సులేమానులిరువురును బిదప నలుగంట నలుకుఁ
మాటలాడుచుండిరి. తుదకు వెంకన్న సులేమానునొద్ద సెలఁ
పొంది వెలుపలికివచ్చెను. వాఁడా చోటువదలి పోవునప్పుఁ
సైతము, వెలుపలఁ గావలియున్న ముసలివాని కొక రూపాం
బహూకరించెను.

ఆ రేయి దాదాపుగాఁ బన్నెండు గంటలవేళ యాగొన
కొండారెడ్డి భవమునం దందఱును నెమ్మెయిచి నిదురించుట
నచ్చట సద్దణఁగియుండినది. దొడ్డిలోటయందు మాత్ర మొకఁ
సవ్వడిచేయక పచారి దిరుగుచుండెను. వాఁడెవఁడు ? మః
ద్రోహియగు వీరభద్రుఁడు. పిండి వెదచల్లినట్లు మనోహరము
వెన్నెల కాయుచుండెను. వీరభద్రుఁడు పలుమారు దొడ్డి
వాకిలి యొద్దకుఁబోవుచు, బయ లాలకించుచు, మరలివ
యందలి యొక వృక్షచ్ఛాయను దాఁగుచుఁ దిరుగుచునుండెః
వానికొక చోటనే యుండఁబట్టలేదు. పాతిక గంటవఱకు
డిట్లే తొట్రుపడు చుండెను. ఇంతలో, దొడ్డికావల యెవరో
గుసమని మాటలాడు శబ్దము వినవచ్చెను. అప్పుడు మోఁ
దివాణపు గంటలమ్రోఁత వినవచ్చెను. దానివలన నడి
తారసిల్లెనని వాఁడు దెలియఁ గలిగెను. వెంటనే, దొడ్డివ
మెల్లఁగాఁ దట్టినట్టి సవ్వడిని వాఁడు వినెను. సద్దుచేయక వా
తలుపు దెరచెను. తలుపు దెరచుట యడ్డి, కాయః
గలిగిన పురుషులు నలువురా దొడ్డిని బ్రవేశించిరి. ఒకఁడు వెం

మఱియొకఁడు సయ్యాదు మర్కాయరు, తక్కిన యిరువురును య్యాదుని పరిచరులు.

వీరభద్రుఁ డా దుష్ట చతుష్టయమును బిలుచుకొనిపోయి మా యింటి నంతటనిజూపెను. వాఁడు, కామానాయకుఁడును ని మిత్రులును విడిసియున్న ప్రదేశమును గాన్పింపగా నచ్చట ర్కాయరును వాని పరిచరులలో నొక్కఁడును గదికి వెలు ల నాయుధపాణులయి నిలుచుండిరి. పిదప, వెంకన్నను మర్కా యరును మఱియొక భటునిఁ బిలుచుకొనిపోయి, వీరభద్రుఁడు, జ్జలదేవియుండిన గదిని జేర్చి యేవో కొన్నిసంగతులు చెప్పి ంచోటువాసెను. వాని హృదయము కలవరములతో నిండి ఁతవడియుండి నందున నేమి చేయుటకును దోఁచక, దొడ్డి ోటకుఁ బోవు మార్గమునందు నిలువఁబడియుండెను.

వెంకన్నయు భటుఁడును గదిలోఁ బ్రవేశించి, మూఁడు ంచములపైఁ బరుండి మైమఱచి నిదురించుచుండిన ముప్పురు యువతీమణులం గాంచిరి. వెంటనే వెంకన్న తనచొక్కాయ నుండి యొకపొట్లమును దీసి విప్పి యందుండిన సొక్కు డుము నాముప్పురు యోషిన్మణుల మోములపైఁ జల్లెను. టి రెండునిమిషములలో నాచూర్ణము యొక్క శక్తివలన వడుచులు ప్రజ్ఞతప్పి జీవచ్ఛవముల ననుకరించిరి.

తత్క్షణమే వెంకన్న విజ్జలదేవి నొక పసిబిడ్డవలె నవలీలగా ఎత్తుకొని యాచోటువదలి పాఱిపోయెను.

తోఁటకు పోవు మార్గము నొద్ద నిలుచుండిన వీరభద్రుఁ కిపడి తిరిగి చూఁచెను. వీఁడున్న చోటికి దాపుగా నెవరో టలాడుచుఁ బచాళి దిరుగుచున్నట్లు వీనికి వినవచ్చుటచేత

సద్దు వినవచ్చిన దెసనుగూర్చి యాలకించు వాఁ డాయెన ఆశబ్దము రానురాను బలమగుటచేత నెవరో నీఁ డున్నచోటి గూర్చియే వచ్చుచుండు నట్లు నిశ్చయింపఁ గలిగెను. అట్ల వచ్చు నతఁ డెవఁడనఁగా నా యింటి యజమానుఁడగు కొం.. రెడ్డియే. అతని గుండియలకు నిర్నిమిత్తముగా నదుగుపుట్టఁగ నీ దిగువఁ దెలిపిన చొప్పునఁ దనలో మాటలాడు కొనుచ వచ్చుచుండెను.

"హా, ఇదేమి వింత! నేను జన్మించినది మొదలిదివఁ కనుభవించియుండని కలవరము నా హృదయము నిట్ల బాధించుచున్నది. పడుకమీఁద నొడలిని జేర్చనిచ్చినది గాదు నిదుర సైతము పట్టకున్నది. నాకేల నిష్కారణమైన యీ కలవ పాటు? ఏదో విపరీతము దప్పక గలుగఁగలదని మదికి స్ఫురించెడిఁ ఈ వెన్నెలలోఁ గొంత తిరుగుచుండి పడుకను జేరెదను." అనుచ విజ్జలదేవియున్న శయనగృహమునుండి దొడ్డి దిడ్డివాకిలికి పోః మార్గము వెంబడి వచ్చుచుండెను.

"కొం.. రెడ్డిని వీరభద్రుఁడు చూచినేసెను." ..హా! మోసముగా మునిగెను. వారు విజ్జలదేవిని దీసికొని ... ప్రో వనే రావలయును. ఈ వృద్ధుఁడు వారిని జూచెనేని నా పడి యున్నిపాటులు నెల్లఁగలిపిన చింతపండగునే!' అని వ్య నొందెను.

ఇట్లు వాఁడు వెతనొందుచుండునప్పుడే, విజ్జలదేవి గ నుండి మనుష్యులు వచ్చుచున్న జాడ ముసలివానికిఁ దెలిఁ వచ్చెను. "ఈ నడికిరేయి నిచట సంచరించు వారెవరు దొంగలేయని తోఁచెడిని" అని యూహించి మిగుల జాగరూ

యి సద్దువినవచ్చిన దెసగాఁ బోయెను, ఒకఁడు దేనినో
పుమీఁద వైచికొని వచ్చుచుండెను. వాఁడు మఱియింత
గ్గఱకు రాఁగా విజ్జల దేవిని మోసికొని వచ్చునట్లు చక్కఁగాఁ
లియ వచ్చెను. వాని వెంటనే మఱియొకఁడు వచ్చుచున్నాఁడు.
ప్పటికిఁ గొండా రెడ్డి, వారు దొంగ లేయని చక్కఁగాఁ దెలియఁ
లిగెను.

ఆ యింటనున్న తన పరివారమును జేరినవారు దనకుఁ
డ్పడు నిమిత్తము 'హా' యని యాతఁడఱచెను. తక్షణమే
ఱపు మెఱసినట్లు మర్త్యాయరు భటుఁడా వృద్ధుని మీఁదఁ
డిగట్టిగఁ గుత్తుకఁ బిసికి నేల పరుండఁ బెట్టెను. పాపము!
వృద్ధుఁడు రెండు మూఁడు తడవలకు నెత్తురు గ్రక్కికొని నిశ్చే
ష్టుఁడయ్యెను. విజ్జలదేవి నెత్తుకొని దొంగలు సాగిపోయిరి.

ఆ భవనమునందే మఱియొక గదియందు శయనించియున్న
కామానాయకునకును వాని మిత్రులకును ముంజామునందలి
గాఢనిద్ర, కొంత కొంత తేటపడుచు వచ్చుచుండెను. ఆ వేళకు
వారికి మెలుకువ గలుగకపోయినను నిద్రయొక్క గాఢతకు
లము దగ్గెనవచ్చును. అట్టి తరుణమున కొండా రెడ్డి గారి
రాయి, వారికి బొత్తిగా నిదురఁబోఁ గొట్టి వైచెను. అది ప్రాణ
తులనో ఆర్తధ్వానముగాను కొండా రెడ్డి కూయిగాను దెలిసి
కొనిరి. వెంటనే తటతటయని యడుగుల సవ్వడి వినవచ్చెను.
హా! పూజ్యులగు రెడ్డిగారి కేదో యాపద ఘటిల్లినది 'అని యా
యిర్వురు జోదులు నాయుధపాణులయి తటాలునఁ దలుపు
తెరచికొని వెలికి నిర్గమించిరి.

మన మిదివఱకే దెలిసికొని యుండునట్లు సయ్యాదు
వాని భటుఁడును గదికి వెలుపలఁ బొంచియున్నారు గదా! వా
గదిలోఁ బ్రవేశింప యత్నించుచుండు నప్పుడే వారు తలు
దెరచుకొని వెలుపలికి దండపాణులను బోలి వచ్చిరి. నిద్రా
వశులను బట్టి యవలీలగా వధింపవచ్చునని దలఁచి వచ్చిన
నీచులకు, ఆ శూరనిధులతో నిలిచిపోరాడు నంతటి సామర్థ్య
గలుగునా? కాఁబట్టి పాఱిపోవుటకే ప్రయత్నించిరి గాని
యిరువురిని త్ర్యంబకరావును కొండమరెడ్డియుఁ బంచి
గా, కామానాయకుఁడు తటాలునఁ గూయి వినవచ్చిన చో
బోయి చేరెను.

త్ర్యంబకరావు మొదటి వ్రేటునకే మర్త్యాయరు భ
రెండు తునియలు చేసివైచెను. కొండమరెడ్డి బారికిఁ జిక్కి
సయ్యాదు మర్త్యాయరు, తప్పిబ్రదుకుటకు మార్గములే
దెలిసి, మహాశూరునివలెఁ గత్తివరుసలు చూపుచుండి, మె
మెఱసినట్లు మేడమీఁదినుండి క్రిందికి దూఁకి యెటులో యె
దుమ్ము దట్టికొనుచు దిడ్డిదోవనుండి పాఱిపోయెను. పిదప
యిరువురును దమ మిత్రుఁడేఁగిన వలనునకే పోయిరి.

పరమశాంతుఁడును బ్రపంచ వ్యవహారముల యందత్యం
పాండిత్యము గలవాఁడును నైన వృద్ధుఁడు నిర్జీవుఁడై నేలఁ
యుండుటను వీరభద్రుఁడు గాంచెను. అతని స్థితికి వాని గు
యలు వేయివ్రక్కలాయెను. ఆతఁడు దనయెడల సంపూర్ణ విశ్వ
ముంచి తన్నుఁ బుత్రునివలె భావించి మెలఁగిన మెలఁ
యు నా క్షణమునందే వాని కట్టెదుటఁ బొడకట్టినఁ
హా! నావలననే కదా యీ వృద్ధవీరున కిట్టి ముప

గాఁడు పరితపించెను. వీరభద్రుని హృదయ మా వికృతదర్శ
మునకు నీరుగాఁ గరఁగిపోయెను. ఈ మహాశయున కాపదగాఁ
రిణమించునట్టి దురాశ నాకేల సంభవించినది ?' అని వాఁడు
శ్చాత్తాపపడి, హా యని బాలునివలె నేడ్చుచు నాతని కళే
రముపైఁబడి పరిదేవనము చేసెను. రానురాను వీని దుఃఖ
ద్దుచే నడఁగుచువచ్చి తుదకు వాని మెదడొక యాలోచన
ొగెను.

ఈ వేళకైనదైనను వచ్చి చూచి రేని కొండారెడ్డిగారి హాత్యకు
న్నే కారణపఱతురు. ఇది నాయునికికి ననుకూల ప్రదేశము
దు' అని తలఁచి మిగులభీతుఁడై తటాలున నాచోటువదలి
ొలఁగి కొంతదవ్వున నిలిచెను.

ఇంతలో వాని మదికి మఱియొక యాలోచన పొడఁ
ెను. వెంటనే వాఁడా పీనుఁగు నొద్దకుఁబోయి, వంగి, నడుము
ద్ద తడవులాడఁగా బిగముల గొత్తుదొరకెను దానిని దీసికొని,
ండియు కిఁక లేనిదిటవు దెచ్చుకొని తిన్నఁగాఁ గొండారెడ్డిగదికిఁ
ోయెను. సద్దుచేయక గది తలుపుదెరచి లోనికిఁ బోయి, పెట్టె
ెచి యందుఁ బదిలము చేసియుంచిన కాఁగితముల కట్టనొక
ొని నె...ను. దానిపై, "నాయుంగరమును దెచ్చిచూపు యువ
మణికి కాగితము లొసఁగవలయును" అని వ్రాసియుంచెను.
ెను, నేనుదలఁచి వచ్చినది దీనికొఱకే' అనిదానిని దీసి తన
ండిలోఁ బదిలముచేసికొనెను. పిదప నాచోటువదలి తొల్లింటి
... యాగదిని బద్రముగా మూసియుంచి దొడ్డికివచ్చెను.
...టమాలి పనిముట్లు పెట్టియున్న గుడిసెలోఁ దూఱ
నెత్తుకొని, గుఱుతుగా నొక చెట్టుక్రిందఁ బల్లము

త్రవ్వి యచట నాపత్రములనుంచి మన్నుగప్పి, యాపాఱఁ
దొల్లియున్నచోట పెట్టివేసెను. మేము చెప్పుట కింతకాలవ
పట్టెను గాని యిన్ని సంభవము లొకటి వెంట నొకటి జరుగు
కైదు నిముసములుకూడ పట్టలేదు. పిమ్మట వీరభద్రుఁ డాచో
వదలి తన పడక గదికిఁబోవ యత్నించు చుండఁగా నెవరో త
వంక కొకరు వచ్చుచున్నట్లు వానికిఁ దోఁచెను. ఆ పురుషు
రాక, దావాగ్నివలెఁ దన హృదయమును దరికొల్పఁగా, వా
కేమియుఁ దోఁచక యొక వృక్షచ్ఛాయను దాఁగి యుండను
పరుగెత్తెను వచ్చుచుండినవాఁడు కామానాయకుఁడు; అతఁ
వానిని దొంగగా భావించి వెంబడించి పరుగెత్తెను. ఇంతలో
గామానాయకుని మిత్రులగు త్ర్యంబక కొండమరెడ్డులు ...
మచటికి వచ్చి చేరిరి.

వారు ముగ్గురును జేరి పాఱిపోవఁ జూచుచుండ
భద్రునిఁ బట్టుకొనిరి. నాయకుఁడు వానినిదెలిసి '
భద్రుఁడా' నీవా ? ఏలమమ్మఁ జూచి పాఱిపోయెద
నిముసములకు మున్నెవరో వా పోయునట్లు శబ్దము విన.
ఏమిసంగతి ? అని విచారించెను. ఇంతలోఁ ద్ర్యంబకరావు ...
భద్రుని బట్టలనుజూచి, 'హా ! యిదేమివింత ! నీ బట్టలపై నెత్తు
మఱకలకేమి కారణము ?' అని యడిగెను. అంత నందఱ
మఱకలను జూచి గొప్ప భ్రామికమున మునిఁగిరి.

కా—వీరభద్రుఁడా ! ఇంత నెత్తుటికేమి కారణము ? నీ
గాయమేమైనను దగిలెనా ?

ఇంతలోఁ ద్ర్యంబకరావును గొండమరెడ్డియును దమకుఁ
ంతదవ్వున నొక గాత్రము పడి యుండుటను గాంచిరి. ఆకళే
ర మె వరిదో కనుఁ గొనుటకునై యందఱచటికి బోయిచేరిరి.

కొండారెడ్డిగారే హత్యచేయఁబడి యట్లు పడియున్నారని
లియరాఁగా, కామానాయకుఁడును వాని మిత్రులును మేర
ని దుఃఖమునకుఁ జిక్కి వ్యథనొందిరి.

పిదప, వారు మువ్వు రుగ్రముగా వీరభద్రునిపైఁ జూడ్కి
డ్చిరి. వాఁడే యందలి ఘోరసంభవములకుఁ గారణ భూతుఁ
రుటకుఁ దగిన హేతువులు వారికప్పుడు దోఁచెను. వీరభ
ఁడు మొదలునఱకినచెట్టువలె కామానాయకుని పాద
లపైఁ బడిలేచి, అయ్యా! ఈశ్వరసాక్షికముగఁ బలికెదను.
రు చెప్పునట్టి కేకను వినియే నేను సైతముపడక గదినుండి
ంచి యిచ్చటికి వచ్చిచేరితిని; నేనీరెడ్డిగారి స్థితినిజూడఁ
తాపము మీఱి యాతనిపైనఁ బడి హా యని యేడ్చి
బట్టి యీ నెత్తుటిమఱకలు నా బట్టలకుఁ దగిలెను.
నేనిప్పు డొంటరిగా నితనియొద్ద నిల్లు మెలఁగు
ఎ యీ హత్యకు నన్నే కారణ పఱచివైతురేయని
ల్ల చుట్టుప్రక్కలకుఁ బోయి కేకలువేసి నలువురను జేర్త
ని పోవుచుంటిని; మీరలు రాఁగా, మీరలే యీహత్య చేసిన
ంగలని పొరపడి భయముచేఁ బాఱిపోవఁ జూచితిని. మీ
ఉ నన్నుఁ బట్టుకొంటిరి. ఇంతదప్ప, నాకుమఱేమియుఁ దెలి
దు' అనెను.

వాఁడేమి చెప్పినప్పటికిని వారికి నమ్మకముపుట్టలేదు. వీర
ద్రునిఁ జావడికిఁ బిలుచుకొనిపోయి చేర్పవలయునని నిశ్చ

యించుకొనిరి. కావునఁ జేతిపట్టుగఁ బట్టుకొని త్ర్యంబకరావే
యొకచోటికిఁ బోయెను. ఇంతలో నాయింటనున్న పరిచారకు
లో నగువారులేచి యా చోటికి వచ్చిచేరిరి. నాయకుఁ డా
మును జక్కఁగాఁ బరీక్షించి ఱొమ్మునొద్ద చెవి యిడి చూచెఁ
గుండెలు మెల్లఁగఁ గొట్టుకొనుచుండినవి. అఱచేయి యఱకా
చల్లఁబడకుండినవి. కావున జాగుచేయక కామానాయకుఁ
డానుదొలిదినముచూచి మాటలాడియుండిన, పూర్వ పరిచి
తాలగు పరివ్రాజికకుఁ గొండమరెడ్డిగుండా వర్తమానమంపెఁ
అంతట, నారేయి ప్రవేశించిన దొంగల వలన నింక నెట్టి విప
ములు గలిగెనో యని భవనమంతయుఁ జుట్టిజూచి వచ్చు
విజ్జలదేవి యపహరింపఁబడుట కామానాయకునకుఁ దెలి
వచ్చెను. ఆ భవనమున విజ్జలదేవి గనఁబడక పోవుటకు నాయకు
నిలువుసీరయ్యెను. పిదప వీరభద్రుని రావించి యెంత బెదరిం
యడిగియుఁ దథ్యము తేలలేదు.

15-వ ప్రకరణము

చేతికందినది నోటి కందకపోయెను.

కొండమరెడ్డి వలన సంగతియందఁగానే, పరివ్రాజిక రోగి
యున్న చోటిని గూర్చి బయలు దేరెను. ఇంతకు మున్నే యా
చికిత్సకురాలికిఁ గొండారెడ్డిగారిని దెలియును గదా! కాఁబట్టి
ను జికిత్సచేయఁ దగినప్రాణి యిట్టి వాఁడని యది సులభ
ఁగా గ్రహించెను. దానివెంట నొక సౌందర్యవతీ లలామయగు
యువతీరత్నముండెను. అదియు వైద్యురాలి వెంటపోవ నుద్య
ంచెను. అటులా మువ్వురును జాగుచేయక కొండారెడ్డి యిం
కిఁ బోయిరి.

పరివ్రాజిక యొకమూలికను నీటచాది యావృద్ధుని ముక్కు
నఁ బట్టువేసి, మఱియొక మూలికారసమున బట్టదడిపి యాతని
త్తిపైఁ గప్పెను. ఆమూలికల ప్రభావ మెట్టిదో చెప్పనలవిగాదు;
తని గుండియలు మెల్లమెల్లగాఁ గొట్టుకొనఁ దొడఁగెను.
ష్టగా నూపిరియును గదలసాగెను. ఇట్టులే యఱగంటలోఁ
గుండెలయదురుపాటును, ఊపిరియొక్క సరళతయు మార్గమునఁ
సినప్పటికిని అతనికి శరీరప్రజ్ఞ యలవడలేదు. అది యలవడు
కు నాఱుదివసములు పట్టుననియును, పిదప నౌషధసేవచేత
ంటిశక్తి, శరీరమున కేర్పడుటకు నొకమండలము పట్టునని
యును పరివ్రాజిక చెప్పినది. మఱియును, దాను జికిత్సచేసిన
రిలో స్వస్థపడనివారదివఱకు నెవరు లేరనియును, కొండారెడ్డి
రికిఁ బ్రాణభీతి యెంతమాత్రము లేదనియుఁ జెప్పినది.

కొండారెడ్డికి ప్రపంచస్మరణమే లేక జీవము లేలోకమునకో ప
దీసియున్నప్పటికిని, యోగిని మాటలవలన కామానాయకుఁ
లోనగువారు సంతోషింపఁగలిగిరి. కామానాయకుఁడా యో
చేతినిబట్టుకొని కొండారెడ్డిగారికి శరీరము పూర్ణముగా స్వస్థ
గువఱకు నీభవనమును వదలి దొలఁగరాదని వేఁడుకొనె
ఆమెయు మందహాసము ముఖమలరింపఁగా నొకతీరుగా
సమ్మతిని దెలుపఁ దలయూఁచెను.

పిదప గాలి ధారళముగాఁ బ్రసరించునట్టి యొకగదిలో మం
ముఁవేసి, మెత్తని పఱుపులు పఱచి కొండారెడ్డిని గొంపో
పరుండఁబెట్టిరి. ఇవ్విధముగా నాభవనము నందున్నటులు
సంభవించిన గొప్పకలవర మొకవిధముగా
చెందుటకుఁ బ్రాతఃకాలమాయెను. ఈ లో
బంధువులును మిత్రులును గుంపులు గ
పోయిరి.

నెమ్మదియుఁ దృప్తియు నొకవిధముగా
టనే కామానాయకునకు విజ్జలదేవిని గూర్చిన జ్ఞాపకము
గెను. తలంపుమాత్రముననే వానిగుండెలు బ్రద్దలయి, పిడు
పడినవానిని బోలెను. వెంటనే తనగదికిఁ బోఁగా నచ్చ
త్ర్యంబకరావు వలనఁ జెఱయుంపఁ బడియున్న వీరభద్రు
జూచి, విజ్జలదేవి యగపడమికిఁ గారణమును బలువిధము
బ్రశ్నించియును జెప్పఁడాయెను; తనకేమియుఁ దెలియ
యొక్క రీతినే సాధించెను, కామానాయకుఁడు, కొండారె
జీవచిహ్నము లేర్పడుటచేఁ గొంత స్వస్థత గలుగఁగ
యాతని వలన విజ్జలదేవి సుఖస్థితిని దెలిసికొందమని యూహిం

కేదియుఁ దెలియదని చెప్పుచుండు వీరభద్రుని వదలిపెట్టెను. భద్రుఁడును భీతుఁడై పాఱిపోవక యితరులవలెఁ దాను నా వనమునందే యుండెను. కొండారెడ్డి బ్రదుకగలిగినను, ముప్ప వలనఁ గలిగినట్లు సందేహింపఁడని వానికిఁ జక్కఁగాఁ దెలి సను. ఏలనఁగా, నా వృద్ధుఁడు దొంగలను జూచెను గాని ట్టియెడ వీరభద్రునిఁ జూడలేదు. ఇట్టి యూఁటలతో నా మిత్రద్రోహి, తనకార్యము దీఱుపర్యంతము, ఒకటి రెండు దిన లందే యుండ వలయునని తీర్మానించుకొనెను.

గడియ గడియకుఁ గొండారెడ్డిగారిస్థితి గుణాంశమునే ందుచుండెను. హీనస్వరముతో మూలుగుటయు, కొద్దిగఁ కులు కాళ్లు గదల్చుటయుఁ దటస్థించెను. ఆహారము క్రిందికిఁ ంత జావకాచి యీయఁగా నా వృద్ధుఁడు రెండు మూఁడు స్పూలకుఁ ద్రాఁగెను కొంతవడికి దేహమునఁ జెమట పట్టెను. ప తేలికగ నిదుర క్రమ్మెను. ఇంత గుణమేర్పడుటకుఁ బదిగం ప్రొద్దెక్కెను. వైద్యురాలంత దనుక నాతనియొద్దనే చికి ఝచేయుచుండి, తానును దనవెంట వచ్చిన పడుచును మజ్జ జనాది కార్యములను నిర్వర్తించుకొనుటకై తమకొసఁగఁ న యీ భవనములలోని గదిని జేరిరి. అచ్చట విజ్జలదేవి చేడి ల వలన, దేవి యపహరింపఁబడుటను విని యిరువురును లవ్యథ నొంది దుఃఖ సముద్రమున మునిఁగిరి. వీరి చింత స్పుతక్కువ కామా నాయకుని చింతకు సరిపోల్ప వచ్చును.

అచ్చట నున్నవారలకందఱకు భోజనపుఁ బనిదీఱెను. యకుఁడును వానిమిత్రులును వెలుపలఁ దిరుగఁ బోయిరి. లదేవి నపహరించిన వాఁడు జయసింహుఁడే యని కామా

నాయకుఁడు నిశ్చయించుకొనిన వాఁడు గాన, ముద రము నలువలంకులఁ జుట్టి చూడవలయునని దీర్మానించుకొనెను. తన మిత్రుల నిరువుర నిరుదెసలకుఁ బంపి తానొక దెస నేఁగెను. తాము మువ్వురొక సమయమున నందొకచోటఁ జేరవలయునని సంకేత మేర్పఱచికొని యుండిరి. ముదగల్లునకుఁ దూర్పు ప్రాఁ తములడవి పడియుండెను; తక్కినమూఁడు దెసలయందును జిట్టడవులును గుట్టలును గానవచ్చినప్పటికిని, అవి, జనసంచారయోగ్యములయిన ప్రదేశములు. అందందు గ్రామములును జనపథములును రమణీయములయిన బాటలును బాటల నిడివికి సత్రములును తోఁటలును, తోఁపులును గానవచ్చుచుండును. [illegible] రము రమణీయ గృహారామములను గలిగి, ధన [illegible] వర్తకులతోను గృషికులతోను నిండియుండెడిది. [illegible] లగు మువ్వురు నపరాహ్ణము దనుక నా చూచిరి. పురమునం దెచ్చటను విజ్జలదేవి పోఁబడి జెలియరా దయ్యెను. వారుఁ దా దాపు మూఁడు గంటలవేళ నొకచక్కిని జేరి తమ యప్రయోజకమైన పాటును గూర్చి యొండొరులకుఁ దెలిపికొనిరి.

కామా నాయకుని మనస్సు పలువిధముల, చింతకుఁ జిక్కి చీకాకు నొందియుండెను. 'హా! యొక యువతీరత్నమును సంరక్షింపఁ జాలని నా శౌర్య ధర్మము గాల్పనా?' అని తనలో లజ్జించి తలవాల్చెను. అక్కటా! అది, దొంగల చేతికిఁ జిక్కి యెట్టి దుస్థితినున్నదో? ఆ యన్నులమిన్న మానహాని కోర్వక ప్రాణవియోగమునకే సమకట్టును. అయ్యో, దానివినాశమీ లోకమునకే గొప్పనష్టము గలిగినట్లగును; అని నిట్టూర

...ు, ఇంతలో కామానాయకున కొక యాలోచన పొడసూపఁగా, తటాలునఁ దానును దనమిత్రులును బసను జేరి తమ గుఱ్ఱముల నాయత్తపఱచికొని యుద్ధసాధనముల ధరించి పుర బాహ్యప్రదేశములయందు వెదుకనేఁగిరి. తొల్లిటివలెనే వారు ముప్పురు మూఁడు దెసల నిర్ణయించుకొని, యొకటిచేరుట కొక వేళను స్థలమును సంకేతపఱచికొనిరి.

పుర బాహ్య ప్రదేశముల యందంతటను వెదకిరి. పలు మాటలేల? విజ్జలదేవి లేనిచోటుల యందంతటను వెదకి చూచిరి: దాని పోఁబడి దెలియదయ్యెను. గంటలు, అయిదు, అయిదున్నఱకు సమీపించెను. కొండమరెడ్డి నగరపుటెల్లను దాఁటి, చిట్టడవియందుఁ బ్రవేశించి యందలి యొకవృక్ష మూలమునకుఁ దన గుఱ్ఱమును గట్టియుంచి, తత్ప్రాంతముల యందంతటను వెదకి యొకచోటుఁ జేరెను వాఁడు చేరిన చోటికి రమారమి నాలుగు గజములు దూరమున నున్నయొక బండపై నిరువురు పురుషులు గూరుచుండి దీర్ఘాలోచనము చేయుచుఁ గ్రీఁజూపుతో మిన్నకుండిరి. వారిలో నొకని మోము దేజోవిహీనతను జెందియుండెను. మఱియొకఁ డనిననో జీవచ్ఛవము నే యనుకరించుచుండెను. ఆ యిరువురు పురుషులు కాలవశమున నట్టి స్థితికి లోఁగియుండినప్పటికిని, శౌర్యసాహసములఁ బేరెన్నిక గన్నవారివలె వారి యాకృతులు గానవచ్చుచుండెను.

కొండమరెడ్డి యాపురుషులెవ్వరో దెలియఁగోరి నిలుచున్న చోటనుండియే వారిపైఁ జూడ్కి నిగిడించెను. ఆవేళకు వాంచియున్న మోమెత్తి యొకఁడు మఱియొకనితో 'నెయ్యుఁడా! యిప్పుడు కార్యముల పట్ల తొట్రుపడినట్లు మున్నెన్నఁడును

పడియుండలేదు. నేను దలఁచునది యొకటియైన పరిణమించునది యొకటిగానున్నది. అది. యుండనిమ్ము; నేను జెప్పినట్లు నీవు మఱియిరువురను బిలుచుకొని పోయియుండిన [illegible] దప్పక గలిగియుండును గదా! అట్లుచేయక పో[illegible] పొరపాటు గలిగెను. చేతికిఁ జిక్కిన శత్రువులు దప్పి[illegible] గిరి. ఇంతటితో మానెనా? నిదురించునట్టి [illegible] నటులాయెను.

మఱియొకఁడు.—హా! ఇప్పటికిని నీయా[illegible] దనియే చెప్పఁగలను. ఇట్టి సంగతులయందు [illegible] హెచ్చిన కొలఁదిని వ్యవహారములు సైతము [illegible] ముప్పేఘటిల్లును.

కొం.—హా: వీరిచ్చటనా మెలఁగెదరు!

లు.—నిన్నరేయి నాబారికిఁ జిక్కి తప్పి [illegible] గదా వాఁడు! మఱియొకఁడు వేసమును బట్టి[illegible] బట్టియు జయసింహుఁడని భావించెదను. ఈ[illegible] వాఁతఁ బెట్టి నేలఁగెడపెదను.—ఔను, ఆ[illegible] సంభాషణవలనఁ గార్యసిద్ధిగలుగవచ్చును. [illegible] గొంత కాలవ్యవధి నోసఁగెదను.

జ.—నీవట్టి యాపదకుఁ జిక్కియుండఁగా [illegible] చేయుచుండెను? తన కుపబలముగా మన [illegible] డనఁ జాలును; చేయఁదగిన పనుల నన్నిఁటిని [illegible] గొనసట్లు చెప్పియుండెనే?

మర్కా.—నే ననుకొనినట్లు వాఁ[illegible] రుఁడు. ఆయుల్లరిలో వాని తలయే గానరా[illegible]

ష్టము నెఱవేరినదని వొకన్నకు బాసటపోయిన భటుఁడు పలికెను.

జ—[illegible]ధ్రుని స్వకార్యధురంధరుఁడ నెదవా? అటులుండిన
వాని [illegible]ట్లు నెఱవేరఁగలదు?

[illegible]మి యట్లు పలికెదవు? విజ్జలదేవి వాని స్వాధీ
[illegible] లేదా? విజ్జలదేవిని జెఱపట్టుటయు నొక విధ
[illegible]రించుటయే యగును. ఎట్లనఁగా—నాకుగర్భ
[illegible]మానాయకుఁడు దాని నీక లేక మోహించి యు
[illegible]డు[illegible] చెప్పియున్నాఁడు.

[illegible]గా.—అతులయిన నది మోహింపఁదగిన పురు
[illegible]ని నేర్పాటుచేసి యున్నాను. అది విధిలేక వానినే
[illegible]వలయును

[illegible] భార్యావిహీనుఁడ వగుటచే సుందరి స్థానమున
[illegible]చితివా?

[illegible] చెప్పను. నేనెప్పటికి నట్టి కృతఘ్నుఁడను
[illegible]నే పేచి, "ఇఁక నాలోచించియే నీకార్యమును
[illegible]యున్నది. ఈరేయి పది గంటలకు నేనున్న
[illegible]పించుకొనుము" అని యడుగెత్తిపెట్టెను.
[illegible]తము దన దారిఁ బట్టుటకుండెను.

[illegible]డి, తుపాకి ప్రేలెను; హా యని యఱచుచు
[illegible]ట్టినట్లు నేలఁబడి మర్యాయరు విలవిలదన్ని
[illegible]కును దనతో మాడలాడుచుండినవాని పాటు
[illegible]డై జయసింహుఁడప్పుడే కొంతదొలఁగి మరలి
[illegible]నే మఱియొకప్రేటు వినవచ్చెను [illegible]గాని యది

లక్ష్యముదప్పి జయసింహునకుఁ దగులలేదు. మెఱపుమెఱసినట్లుగా నొక పురుషుఁడు ఖడ్గపాణియై తనవంకకుఁ బరుగెత్తి వచ్చుటను జయసింహుఁడు గాంచి యొరనుండి కత్తిదూసికొని మహోగ్రుఁడై ప్రతిఘటించి నిలువఁ జూచెను. ఈలో గుఱ్ఱపుగిట్టలధ్వని దవ్వున వినవచ్చెను. అది రానురాను దనవంకకే వచ్చునట్లు దోఁచఁగా జయసింహుఁడేమి చేయుటకును గర్తవ్యాంశవపురివ్రావ నందునఁ బాఱిపోవ ప్రయత్నించెను వాని గుఱ్ఱము దవ్వున నున్నందున దానిని జేరునంత యవకాశము వీనికి లభింపలేదు. కాఁబట్టి, సమీపముననే సిద్ధముగా నిలుచుండి కొండమరెడ్డి గుఱ్ఱమును విప్పి, దానిపైఁ బ్రాకి గూరుచుండి బలముగా దౌడుగొలిపెను. క్షణకాలముననే వాఁడు, మెఱపుమెఱమాయమయినట్లు, పొదలనడుమను గుట్టలమీఁదను బడిపోం తప్పించుకొనెను. ఈసంభ్రమమంతయు రెండు మూ[illegible]లలో జరిగెనసిన నెవరు నమ్మెదురు?

జయసింహుని పలాయనమునకు విస్మయుప
వలనను గుండుదెబ్బ వలనను మరణయాతన న
నయ్యెదు మర్యాయరు నొద్దకు కొండమరెడ్డి
ఇంతలో కామానాయకుఁడును త్ర్యంబక
యచ్చటఁ దమగుఱ్ఱములనుండి దిగిరి.

మర్యాయరు విజయనగర సంస్థానమున
గలిగి మెలఁగుచుండిన సుప్రసిద్ధుఁడు! వాఁడు
రించి వేసము మార్చికొని యుండినప్పటికిని,
వాఁడు మర్యాయ రనుట దెలియక పోవునా?

...న్ని కారణములను దలఁచి వారు వానిని మర్యాయరుగాఁ ...నిపించు కొనలేదు.

కొం.—ఓరి దౌర్భాగ్యుఁడా! నిన్న దోపిడిగాండ్రతోఁ ...కిరి కొండారెడ్డిగారియింటఁ బ్రవేశించిన దొంగలలో నొక్క ...ఁడవుగావా? నిన్న నాచేతికిఁ జిక్కియుఁ దప్పించుకొనఁ గలిగి ...వి? బలే! నా బారికిఁ జిక్కినవాఁడు దప్పి యీ లోకమునఁ ...గులాడఁ డనుట నిప్పుడు దెలిసికొనుము. మంచిది, నీకు జీవ ...లపై ప్రేమగలదేని నీ యజమానుఁ డెచటికేఁగెనో వాని ...నికి పట్టేదో దెలుపుము? వాఁడు నేఁటికి దప్పించుకొన్నను ...ఁపటికిఁ దప్పి బ్రదుకుఁటకుఁ గాదు. సరి, ఇప్పుడు విజ్జలదేవి ...చటనున్నది?" అని మందుగుండు గట్టించిన తన తుపాకి మొన ...వాని మోము వంకకుఁ జూటిగాఁ ద్రిప్పి దిగులుకొల్పి

...వాఁ డనుభవించు గొప్ప బాధకుఁ దగినగాయ ...హా యని కామా నాయకుఁడు పరిశోధించి ...కాలికొకప్రక్క చిన్నగాయము దగిలినట్లును, ...మే యంత గొప్పగా బాధించునట్లును దెలియ

...య్యా! నేను దొంగనుగాను, నేను సైతము ...ద్ద మనుష్యుఁడనే! నన్నేల యిట్లు బాధించెదరు?

...గ్గి, పలువా! నీ పెద్ద మనుష్యుని తనము నాకా చాలును నిలుపుము. ఇప్పుడు నీతో సంభాషించు

చుండినవాఁడు దొంగల మేటియగు జయసింహుఁడుగాఁడా నీవుగావా నిన్న రేయి నన్ను మార్కొని పాఱిపోయినవాఁడవు

వా.—అయ్యా, మీమాటలకు నాకర్థము కాలేదు; వి రనుకొన్నవాఁడను నేనుగాను; ఇంకపోయిరండు.

కొం.— తెలియదనెదవా? తెలియకుండిన మేము ... పెదము; చింతపడకు. అని చెప్పుచుండఁగానే త్ర్యంబకరా దవ్వుల గట్టియున్న గుఱ్ఱములను రెంటిని బట్టుకొని వచ్చియుచ నిలిపెను. కొండారెడ్డి గృహమును గూర్చియందఱును పోవు రైరి. కొండమరెడ్డి గుఱ్ఱమును జయసింహుఁడెక్కి తప్పిం కొని పాఱిపోయెనని చెప్పియున్నాము గదా! యిప్పుడు మర్యా య రెక్కివచ్చిన గుఱ్ఱముపై కొండమరెడ్డి యెక్కెను. జయ సింహుని గుఱ్ఱముపై సయ్యదుమర్యాయ రెక్కెను. ఆ తొల్లి సుందరి యెక్కివచ్చిన గుఱ్ఱమగుటను త్ర్యంబకరా చక్కఁగాఁ దెలిసికొఁ గలిగెను. అట్లువారు నగరమువంకగ గొన్ని గజములు సాగిపోవుచుండఁగా, మెఱపుమెఱసి నట్లు మర్యాయ రెక్కియున్న గుఱ్ఱము త్రుళ్లిపడి పాఱిపోయెను. అ మిగుల తెలివిగలిగి జయసింహునకు విశ్వాసపాత్రముగా మెఁ గుచు న్న గుఱ్ఱము. దానికి సమయోచితమైన బుద్ధిగలద ఆము రు శూరులకును, దాని వెన్నంటి పోవుటకుఁ గాని తుప కోఁ గాల్చుటకుఁ గాని తోఁచక పోవుటచే వా భ్ర ఁ జిక్కిరి. అంతలో నాగుఱ్ఱమున్నటులుండి మా మం దో యన దృష్టిపథమునుండి తొలఁగి పోయెను.

16-వ ప్రకరణము.

వెన్నెయొత్తివచ్చినప్పుడు ఱంజపగిలినట్లు.

విజ్జలదేవికిఁ గొంతకొంతగాఁ బ్రజ్ఞ యూఱఁ దొడఁగెను. ...గుల వేగముగాఁ బోవుచున్న కంచరమునందుఁ దాను బరుండి యుండినట్లు దెలియవచ్చెను. "నేను కొండారెడ్డిగారి భవనము ...ని శయన గృహము నందొక మంచము మీఁదఁగదా పరుం డియుంటిని! ఇప్పుడు కంచరమునకు రాఁ గారణమేమి? ఇది స్వప్నమా? బండి వేగముగ పోవుట, గుఱ్ఱపుగిట్టలధ్వని చేత ...క్రములు దొరలు శబ్దముచేతను స్పష్టముగాఁ దెలియుచున్న ...! ఇదెట్లుకలయుగును? అని తలపోయుచునే కన్నులు మెల్లఁ ...ఁ దెరచినది. పిండివెదచల్లినట్లు వెన్నెల కాయుచుఁ బట్టపగటి ...నుకరించుచుండెను. తానున్న బండికి వెనుక వైపుగా నొక పురు ...ఁడు గుఱ్ఱమెక్కి వచ్చుచుండెను. విజ్జలదేవి హృదయమునం ...క లేని యాలోచనలు దలచూపినవి.

"నా కెంత మాత్రము దెలియకయే వీరు నా గృహమునుండి ...ండిమీఁది కెటులు సాగింపఁ గలిగిరి. వీరెచటికిఁ బో... కొని ...యెదరు? నా చేడియలలో నొక్కరితయుఁ గాన... కేమి? ...ది నాకు జాగ్రదవస్థయా? లేక స్వప్నావస్థయా? ఛీ! ...దా ముగా జాగ్రదవస్థయే" అని విజ్జలదేవి గొప్ప కలవర ...కు ...సై లేచి కూర్చుండినది.

అప్పుడు, ఆ బండి వెంబడినే యశ్వారోహకుఁడై ...చ్చు ...ండిన పురుషుఁడు విజ్జలదేవిని జూచి "అమ్మా! నీ కేల ...

లయును?" అనెను. ఇంతలోఁ గంచరమునకుఁ గుడిప్రక్కగా గుఱ్ఱమెక్కి పోవుచుండిన మఱియొక పురుషుఁ డచ్చటికిఁ ... గుఱ్ఱమును ద్రిప్పి, 'ఓరి, నీ వింకఁ దొలఁగుము; నే నీ బిడ్డతో మాటలాడవలసియున్నది' అనెను. ఆ పురుషుని యాజ్ఞచొప్పు ననే వాఁడు తన గుఱ్ఱమును గంచరము ప్రక్కకు మరలించెను. ఇప్పుడు, విజ్జలదేవిని బలుకరించువాఁడు 60 సంవత్సరముల యీడు గల యొకవృద్ధుఁడు. వాఁడు మేలయిన యుడుపులనే ధరించి యుండెను. ఆ ముసలివాఁడు దాపునకు రాఁగానే వానిని జూచి విజ్జలదేవి —

"అయ్యా. మీ ... గానవచ్చెదరు. అనుగ్రహించి ... తెలుపఁ గలరా?" అని దైన్యముతోఁ బలికెను.

వృ.—"అది ... ఘనకార్యము గాదు నేను నా స్వార్జిత ... నిన్నుఁ గొంటిని. ... వలెనే మఱి కొం... కొనియున్నాను. అయినను నీ సౌం... కందఱ కొసఁగిన ధనము కంటె నిరు మిక్కిలిగా ... పిలిచినాఁడను." అనెను. ఓ చదువరులారా! ... వృద్ధుఁడైన సు... మాను' అని నేను మండలింపవలసిన యావశ్యకము లేదు గదా!

ఈ మాటలను వినఁగానే విజ్జలదేవి హృదయస్థితి యెట్టి దని పాఠకులు ... యూహించుకొనవలయును. దాని ... తాద్రూప... వెనుఁగు బాసకు మాటలు చాలవే! ... గుండెయలు చెల్లాచెదరు లయ్యెను ... క్షత్రియ కన్యక గావునఁ దనకుఁ

గోఁచిన కష్టమునకు గుండెలకు దిటవు దెచ్చుకొని పరిహారము వెదుకఁ దొడఁగినది.—

వి.—ఏమిచెప్పెదవు ? నీవు దబ్బరలాడెదవు. నన్నా బాని గాఁ గొంటివి ? నే నెవతెయో నీకుఁ దెలియునా ?

సు.—అమ్మా, నేను విలిచిన పడుచులందఱిలో నీవే మిగులఁ జక్కని దానవని నాకు బాగుగాఁ దెలియును.

వి.—ఆమాటలకు దానికిఁ గోప మతిశయించి మోమెఱ్ఱ వాఱెను. కన్నులు నిప్పుకలవలెఁ బ్రజ్వరిల్లగా—"ఓయీ ! న్నిట్టిదని నీ వింకను దెలిసికొనకున్నావు. తెలిసికొంటివేని యిప్పుడే నాపాదముల కెఱఁగి నామన్ననను వేడుకొందువు. నే నేవో కొన్ని కార్యముల నుద్దేశించి కొండారెడ్డిగారి యింటికి వచ్చియుండినప్పటికిని, నన్ను బెల్గాము రాణియగు విజ్జల దేవిగాఁ దెలియుము.

సు.—అయ్యో, జగద్విఖ్యాత సౌందర్యనిధి కీ లోపమొకటి యుండవలయునా ?

వి.—ఇప్పటికి నీకు నామాటలు సందేహాస్పదములు గానే కన్పట్టును. తుదకు యదార్థము తేలి నీవు దండనకుఁ బాత్రుఁడ వగుదువు.

సు.—ఓసుందరాంగీ, నీ మాటలకు సులేమానా మోస పోవువాఁడు; ఈ వెఱ్ఱి నీకుఁ గలదని మున్నే నాకుఁ దెలియును.

వి.—సరి, నీవు నన్నెవరి యొద్ద వెలకుఁ దీసితివి ?

సు.—కొండారెడ్డిగారి యింటికి వచ్చి యుండిన మువ్వురు పురుషులలో కామానాయకుఁడను వానికి నీవు సోదరివఁట. ఆ తని యనుమతి మీఁదనే యొక యువుఁడు నిన్నుఁ దెచ్చి నాకు

విక్రయించెను. నీ సహోద [illegible] ద్ద పైకము దీ కొనుట కప్పుడు వచ్చి యుండెను. [illegible] భమను. గూర్చియ నా యువుఁడే నాకుఁ జెప్పియున్నాఁడు. న్యాయ పూర్వకముగ నెక్కువ ధన మొసఁగి నిన్నుఁ గొని యుండుటంబట్టి నాకెం మాత్రము భయములేదు. ఇంతేగాక యింక నొకటి రెండ గడియలలోనే బిజాపురమును జేరి పోఁగలము.

'అహా ! నా కిట్టి కష్టము సంభవించుటకు వీరభద్రుఁడే కారణ భూతుఁ డవవలయును' అని విజ్జలదేవి తనమదిలో దలపోసెను. అయ్యో, నా నిజస్థితిని జెప్పినప్పటికిని విశ్వసింప చిత్తభ్రమ యని పన్నుగడలు పన్నెనే యనియుఁ బరితపించెను జౌను, 'వీరభద్రుని విషయమున జాగరూకత గలిగి మెల గుము' అని సుందరి చెప్పినమాటలు నిరర్థకములైనవి గావు అనియుఁ జ్ఞప్తికిఁ దెచ్చుకొనెను. ఇంతలో దానికి మఱియొ యాలోచన దోఁచెను.

"అయ్యా, ఎన్ని సువర్ణ నిష్కములిచ్చి నన్నుఁ గొంటివో చెప్పుము. అంతకు మిక్కిలిగా నీవెంత యడిగిన నొసఁగెదను. నాయొద్ద విలువగల రత్నాభరణములు గలవు. నీవు కోరి నంతి యొసఁగెదను. నన్ను వదలి పెట్టుము" అని పెక్కు వగల గారుణ్యము దోఁచఁ బలికెను.

బిజాపూరు సుల్తానుగారి సంస్థానమునకు విక్రయించి యెడల నెక్కువ లాభము దొరకుటయే గాక ప్రఖ్యాతియు గలుగును. కాబట్టి, విజ్జలదేవి పరితాపములు గాని వాని యా గాని వాని మనస్సును గరఁగింపలేదు.

విజ్జలదేవి [illegible] దాని గతి, వెన్నయెత్తి ...చ్చునప్పుడు కుండ [illegible]ముఁ బోలినది. అది ...ంచియున్న తలంపులన్నియు [illegible]పిన చింతపండు ననుక...ంచెను. కొండారెడ్డిగారికిఁ బాపఁగిన యాపద దీనికిఁ దెలియదు. హా, నాకుఁ దటస్థించిన యాపత్స్వరూపము దెలియక వారెంత ...రితపించుచువారో ?' యని వగచెను. ప్రతాపోజ్జ్వలితమైన ...మానాయకుని సుందర ముఖభాను బింబము దాని యెదకుఁ ...డకట్టి, గాఢ తమవ్యసనాంధకారముఁ బాపెను. తత్క్షణమే ...హృదయ పీఠినుండి తన్ముఖమండలమదృశ్యము గాఁ గాఁ దొంటి ...మల్లె దాని మదిని గాఱుచీఁకట్లు గ్రమ్మునట్లు దుఃఖము పాం...తమముగాఁ గ్రమ్మెను "సర్వేశ్వరుఁడొక్కఁడు గలఁడు; ఆతఁ...కఁడే యిట్టి యిక్కట్టులయందు రక్షించుటకుఁ దగిన వలంతి. ...మాన ప్రాణముల రక్షణభార మాతనిది" అని యది యొక ...నుగా నెమ్మదిని జెంది నిట్టూర్పుతో నించుక యొరఁగెను.

అప్పుడు, రేయి పండ్రెండు గంటలవేళ; వీరు ముదగల్లు ...దిలి చాలసేపయి యుండెను. సులేమాను, విజ్జలదేవి మాట...న్నియుఁ జిత్తభ్రమవలని పలుకులనియే వెంకన్న చెప్పిన ...ప్పుడు విశ్వసించి యుండెను. అటులుండియు నేదో పార...టు జరిగినట్లు వానికి స్ఫురింపక పోవలేదు. ఏలనఁగా—విజ్జల...దేవిని తన యొద్దకుఁ జేర్పఁగానే, యాలస్యము చేయక ముదగల్లు గిరపుకెల్లను దాఁటి పోవలయునని వెంకన్న చెప్పిన మాటలను ...డు మఱచినవాఁడు గాఁడు.

వెంకన్న విజ్జలదేవి మోముపైఁ జల్లిన సొక్కుపొడి వలని ...కము దీఱుటకు జాలసేపుపట్టెను. అంతలో వారి యానము

లన్నియుఁ జాల దూరము[illegible] ప్రాతఃకాలమ...టకు మున్నే వారందఱును [illegible] ప్రవేశిం...గల్గిరి. ప్రొద్దుపొడిచినప్పుడు సులేమాను భవనమునం దఁ...ఱును ప్రవేశించిరి.

ఆదినమంతయు మార్గాయాసము దీర్చుకొనుట యం...గడచెను. మఱుచటిదినము భోజనానంతరము సులేమా...తాను రూపవతులగు బానిస కన్నెలను దెచ్చినట్లు రాజమాత...న వర్తమాన మంపెను.

వెంటనే వారి నంతఃపురమునకుఁ బంపుట్లు త్తరు వా...యొ...కాఁబట్టి, సులేమాను తానుబిలుచుకొని వచ్చిన పడుచుల న...ఱను జక్కఁగా శృంగారించి పిలుచుకొనిపోయి నగరువా...నిలిపెను.

రాజమాత యుత్తరువు ప్రకారం మొ... భోజ్జా నగ...వాకిట నిలుచుండి కెరి రాక నిరీక్షించుచుండెను వాఁ...మర్యాదతో నాపడుచులను సులేమానుఁడు బిలుచుకొనిపో...యంతఃపుర ప్రాంగణమున నొక కూటమును జేర్చెను.

ప్రతి సంవత్సరమును జరుగునట్టి యీపద్ధతిని గూర్చి ...తకు మున్నొక ప్రకరణమునందు విశదముగాఁ జెప్పియున్నా...ఇస్మాయిల్ ఆదిల్ శహాను బహూకరించు దినమునకు ...మూఁడు నెలలకుఁ బూర్వమే రాజమాత యొక్క యే ...పుత్రునకుఁ దగినదని యెన్నియెత్తి నిర్ణయించుటకాఁడుక. ...నాయింతి, కన్యకను నిర్ణయించుటకుఁ బడపడున్నదు ...ములకు మున్నే బానిసవర్తకులు పలుదెసలనుండి రూప...లగు పడుచులను దెచ్చి యంతఃపురమునఁ జేర్చుచుందురు. ఆ

రిన కన్నియలలో మిగుల సౌందర్యవతియగు పడుచును గని జమాత తనకుఁ గోడలుగా స్వీకరించును. పిదప మిగిలినపడు లను సంస్థానమునందలి మంత్రి లోనగు రాజకీయోద్యోగ లు దమ తమ యోగ్యతలకుఁ దగినటు లంగీకరింతురు.

ఇస్మాయిల్ ఆదిల్ శహాకు భార్యయగు పడుచు, పుత్రునిఁ ని పుత్రికనుగాని ప్రసవించినటు లాయెనా, అది మొదలు రునందు దానికి గౌరవ మధికమగును. రాణియని దానిని ువ నారంభింతురు. పట్టపురాణికి జరుగునట్టి మర్యాదలన్నియు నికిని జరుగు చుండుట వాడుక. అట్లుగాక గొడ్రాలాయెనా, ంపుడు కత్తెలలో నొకతెగాఁ బరిగణింపఁ బడును గాని ని యుపచారముల కెంతయు గొదవ గలుగదు.

విజ్జలదేవిని దానితోఁడి యితరకన్యకలను అంతఃపురమునకుఁ ుచుకొని పోయినప్పుడు, అచటనున్న యొక విశాలమగు ువుకూట మునుండి, దీనికని నిర్ణీతులయిన బానిసస్త్రీ లిరువది దు గురకువచ్చి, యా కన్నియలకు స్వాగతము పలికి యుప ర పూర్వకముగా పిలుచుకొని లోపలికిఁ బోయిరి. బానిస ర్తకుఁడగు సులేమానున కా ప్రదేశమునుండి పైకివెళ్లుట కధి రము లేదు. కాఁబట్టి వాఁడచటనే నిలుచు వాఁడాయెను.

ఆ బానిసపడుచులు రెండు మూఁడంగణములు దాఁటి కు విలువగల వస్తువులతో నలంకరింపఁ బడియుండిన యొక టమును జేరిరి. అందు విలువగ్గయైన దంతపుఁ బనితోఁడి యాస ులు పెక్కు లమర్పఁబడి యుండినవి. అచటఁ గొందఱుఁ ే జనులు పరివేష్టించి యుండఁగా రాజమాత గూర్చుండి ండెను. ఆరాణిగారి కేఁబది సంవత్సరముల ప్రాయమయి

నప్పటికిని ముప్పదియేండ్ల యింతికిఁ గల యారోగ్యద వహించియుండినది. ఆ పడుచులను బిలుచుకొనిపోయిన ఖోజ్జ యామెకు వందనము లర్పించి యొక్కొక్కపడుచుగాఁ బిలుచ కొని వచ్చి యెదుట నిలువఁ బెట్టెను.

రాజమాత గూర్చుండిన తావునుండి లేవకయే, యొక్క పడుచుయొక్క యంగ సౌష్ఠవమును, ముఖభావాదులను బరి లించి తన దృష్టిని మఱియొక పడుచు వంకకు ద్రిప్పును. పరి లితమైన యా కన్యక, రాణిగారి చిత్తమున కెక్కలేదని వలయును, ఇటులే, ఒక్కొక్క పడుచుగాఁ బరిశీలన ద జూచుచు వచ్చి, విజ్జలదేవిపై జూడ్కి నిలిపెను. ఆ పో సౌందర్యలక్ష్మిని బలుతడవలకు దర్శించి మదిలో నుప్పొం నానందరస మాఁపికొనలేక 'భళీ' యని తలయూఁచెను.

ఆ సమయమునందు, 'ఆహా! రాజదండము ధరించి, ప్రజ పరిపాలన మొనర్చుచుండిన మహారాణిని గానా! నాకా యీ దురవస్థ వాటిల్లుట !' అను తలంపు విజ్జలదేవికి గలిగి కోపా శయముచేఁ దటాలున దాని చెక్కు లెఱ్ఱవాఱఁగా, బలే ! యేఁ చెప్పను. దాని సౌందర్య మినుమడించెను. సంపూర్ణ చంద బింబమును గళంకవంతమని యీసడింపఁ జాలు దానిన్ని తమమయిన ముఖమండలము మిక్కిలి గంభీరవంతమై గా వచ్చెను. సాధారణముగా నందఱకు సంతోష మనుగ్రహిం సౌఖ్యాను భూతికిని, సంపత్సమృద్ధికిని నాలవాలమగు స్త్రీయసౌం ర్యలక్ష్మిపై పాపము విజ్జలదేవి కావేళ రోతపుట్టెను. దాని వ్యా యమునకా చక్కఁదన మెంతో దుఃఖమును గలిగించునది య యెను. తనరాజ్యమునందుఁ దనకంటె మించిన రూపవతుఁ

సియు నదికారణముగాఁ దన్నుఁ బ్రజలు 'సౌందర్యతిలక'
అని పిలుచుటయును విని యానందించుచుండిన విజ్జలదేవి
యిప్పుడు తన యందమును బెక్కువిధముల దూషించుకొను
ది యాయెను.

సంతోషాతిశయమున నేత్రములు ప్రజ్వరిల్లఁగా రాణి
గారు లేచి విజ్జలదేవిని కౌఁగిలించుకొని ముద్దిడికొనెను. ఆ
సూచన దెలిసి యంతఃపుర పరిచారికలు దక్కిన పడుచుల
ందఱ నచ్చోటనుండి తొలఁగించుకొని యావలికిఁ బోయిరి.
తేణమే యొక భోజ్యము విజ్జలదేవికై బానిస వర్తకుఁడు కోరు
ంత పైక మొసఁగి వచ్చునట్టులు పంపఁబడెను.

17-వ ప్రకరణము.

'ఈననంతదాఁకఁ గాచి , నక్కలపాలఁ జెట్టినట్లు'

రాజగృహము వైఖరి విశాల రమణీయముగాఁ దన
రుచున్న కొండారెడ్డిగారి భవనమునందు భోజనానంతరమందు
జనులు తమ శయనగృహములం జేరి సెజ్జలపై మేను వా
సుఖసుప్తులయిరి. కామానాయకుఁడును వాని మిత్రులి
వురును, విజ్జలదేవికై యా దినమంతయుఁ బాటుపడిన
ప్రయోజనమంతము గాకపోయెను. మహాద్రోహియగు మరా
యరు. వమ చేతికిఁ జిక్కియుఁ దప్పి పాఱిపోయినది, వారికిఁ ద
వంపులు గలిగించుచుండెను. జయసింహుని గంటఁబడియు
దప్పించుకొని పాఱిపోవుట వారికెంతో యాయాసము పెం
చుచుండెను. వాఁడొకఁడు చిక్కియుండినచో విజ్జలదేవియు
తనుగూర్చి యేమి, యింక నెన్నియో కార్యములకు ననుకూ
మేర్పడియుండును. హా! మహాప్రతాపనిధులగు నా ముష్క
శూరులు దమ తలపెట్టిన కార్యము విఫలమగుట కెంతో ప
పింపక యుందురా? సరి, ఎట్లయినను వారిని బట్టి నిర్బంధి
తమ కార్యములు కొనసాగించుకొనవలయునని తీర్మానిం
కొనిరి. అది వారికించుక యూఁగటను గలిగింపఁగా మితభ
సలిపి శయనగృహముం జేరిరి. ఆ దినము పడిన యలస
శయ్యలను జేరఁగానే త్ర్యంబకరావు కొండమరెడ్డులను
ముగా నిద్రయావరించెను. కామానాయకునకు, పాపము!
ళదేవిని గూర్చిన చింత మిక్కుటమగుటచే మంచము మ

న్న ఛితిని ననుకరించుచుండెను. వాని కూహాల మీఁదనే దా మనస్సు ప్రవర్తించు చుండినది, గాని నెమ్మది గలుగ య్యెను. తన్మూలమున నిద్రా భంగము గలుగుట వింత చెప్ప గాదు గదా!

కొండారెడ్డిగారికిఁ బరివ్రాజిక యౌషధమహిమవలన మ్మదిగలుగుచు, జీవభయము దొలఁగుట స్పష్టముగాఁ దెలి వచ్చుటం జేసి ఆభవనమునందలి పరిచారక వర్గమునకును ధువ్రాతమునకును, సుఖనిద్రపొదలెను. పరివ్రాజికయు గిమంచము నొద్దనే యొకమంచము వేయించికొని యందు ండి నిదురించెను. ఆమెతోఁడవచ్చిన రూపవతియగు పడుచు కని యేర్పఱచుకొనిన యొకగదిలోఁ బరుండి యుండినది. నికిని గొన్ని కారణములను బట్టి నిదురపట్టలేదు.

కొండారెడ్డి శరీరప్రజ్ఞ దప్పియుఁ దక్కినవారు గాఢనిద్రను నిగియుండుటంబట్టి, యిరువురు ప్రాణులు దప్ప, నాపెద్ద ననములోని వారందఱును మైమఱచి యుండఁగా నిశ్శబ్దమే ంతటను వ్యాపించియుండెను. నిశీథకాలము దరిసెను. ప్రపం చమునకు స్వాభావికమయిన 'హూ' యను శబ్దము దప్పమఱి సద్దుగాని వినరాకుండెను.

నిదురపట్టక తన శయ్యపైఁ గూర్చుండియుండిన రూప తేదో యాలోచన పొడఁగట్టి, తటాలునఁ దన పడకనుండి లే.

శబ్దము గలుగనీక మెల్లఁగా పడుగు మీఁదనడుగిడుచు ప్రక్కగదిగాఁ బ్రవేశించి శోధించునది యాయెను. అది ట్లుచేయునప్పుడు దాని ప్రక్కగదిలో నాయింటి బీగముల

గుత్తు దొరకెను. దానినెత్తుకొని తిన్నఁగాఁ గొండా కోశమున్నగదిని బ్రవేశించెను. ఏదో పోఁగొట్టుకొనిన వ వెదకు దానివలెనందలి ఒక్కొక్క బోషాణమును బీరువు దెరచియందలి ప్రతివస్తువును గాఁగితములను బరిశోధించుచు యాయెను. ఆపట్టున దానికి, విజ్జలదేవికిఁ గొండమరెడ్డి పం యుంగరమును జాబును గోచరించినవి.

ఆహా! నేను గోరినది యిదియే; ఇది నాకోర్కెని నెఱవేర గలదని నమ్మెదను' అనిదలఁచుచు నేయా యుత్తరమును విప్పిచ వెను అందు, 'నీవు నన్నువచ్చిచూచునంతలో వృద్ధుఁడనగుట కాలగతి నొందియుంటినేని, నాధనాగారమునందలి యినుప షాణములోఁ బదిలము చేసియున్న పత్రములనుదీసికొని యం గనఁబఱచియున్న మార్గమునఁ బోయి భూలోక నందనవనము నందలి వస్తువులను స్వాధీనమునకుఁ దెచ్చుకొనవలసినది' లిఖింపఁబడియుండుటను జదివినది. అంత నా జాబును మున్ను చోటనే యుంచి, యినుప బోషాణమునొద్దకుఁ బోయి దా దెరచి మిగుల జాగరూకతతో నొకటొకటిగా నెత్తి పరి ధించి చూచినది. అది యెంత పరిశోధించి నప్పటికిని ద కాపత్రములు దొరక వాయెను. పిదప నా బోషాణమును మ యుంచి యేమియుఁ దోఁచక పది నిముసముల దనుక స టనే నిలుచుండి, యది తనకు క్షేమకరమైన ప్రదేశము పోవుటచేఁ దన గదికి మరలెను. అప్పుడు, తన గ దూర్పుదిక్కుగా నెవఁడో యొకఁడు, అడుగులు సవ్వడి గ పక తిన్నఁగా దొడ్డివంకకుఁ బోవు చుండుటను గాంచె చక్కఁగా వెన్నెలకాయుచుండి నప్పటికిని, పురుషుఁ డిట్టివా

కుఁ వీలు లేకుండెను. అట్లుండియు, వాఁడు బెదరి మరలి చూచుచు నడుగుపై నడుగిడుచుఁ దిన్నఁగాఁ వుచుండుటను జూచి, 'వీనిచర్య కుత్సితముగాఁ గన్పట్టు న్నది. వీఁ డేదో మహాద్రోహకార్యమున కొడిగట్టినట్టు లున్నది. ప్పక వీని వెన్నాడిపోయినఁ గొన్ని రహస్యములు దెలియ రాఁ వు' అని దలఁచి తనగదిలోఁ దూఱి, తాను బదిలము చేసి ంచుకొనియుండిన చేతుపాకి నెత్తుకొని దొడ్డితోఁటవంకకుఁ యెను.

దొడ్డిలో నొక వృక్షమూలమునొద్దఁ గూరుచుండి వాఁ మో చేయుచుండెను. వాఁడు నేలను ద్రవ్వుచున్నట్లే భావింప సి యుండెను. ఒక యువతి తనచర్యలను బొంచి చూచు ండుట వానికిఁ దెలియదు. కనులు మూసికొని పాలుఁ ద్రావు నవలె నాదుశ్చరితుఁడు తాను జేయునట్టి పను లితరులకుఁ చరింపవనియే దలఁచి నేల త్రవ్వుచుండెను. వాఁడు మంటి తట్టని జేతులతో ద్రోసిద్రోసి, కొన్ని పత్రములను వెలికిఁ సెను.

ఆ పత్రములు వెలికిఁ దీయఁగానే చెప్పనలవికాని దుఃఖము ని హృదయాంతరాళమున నిండెను. "హా, విజ్జలదేవి! న్న నా ప్రాణ ధనముగాఁ దలఁచియుండఁగా. నీప్రాణ ధన ట్లు వదలి పలాయనమైతివే' యను వాక్య మప్పుడు, వానికిని యక బిగ్గరగా వాని కంఠము నుండి నిర్గమించెను.

చాటునఁ బొంచియుండిన యువతి కిప్పుడు సందియము కెను, ఆ భవనమునఁ దోతెంచిన గొప్ప యాపదలకుఁ కారణము వీరభద్రుఁడని యది తత్క్షణమే తెలిసికొనఁ

గలిగెను. వెంటనే మందు గట్టించియున్న చేతుపాకిని వానిమో మువంకకు గుఱిపెట్టి యా యువతీ రత్నము "ఓరి దొంగా అచట నేమిచేయు చున్నావురా?" అని యఱచెను.

తత్క్షణమే వీరభద్రుఁ డులికిపడి లేచి నిలిచెను. వాఁ మిక్కుటమయిన దిగులుచేత నేమిచేయుటకును దోఁచక ఆలో చించి గుండెలకు దటవు దెచ్చుకొనుటకుఁ బూర్వము—

"ఓరీ, నోరు దెరచితివా, ఇదిగో చూడుము! ఒ వ్రేటునకే నిన్నుఁ బొలియించివైతును. నీవు వీరభద్రుఁడవని యు నీవలననే యీభవనము కందిన్ని సంకటములు సంభవించె నియు నాకుఁ జక్కఁగాఁ దెలియును. నాప్రశ్నలకుఁ దగినయుత్త రమిమ్ము. ఆచోట నేమి పూడ్చియుంచితివో నాకుఁ ద్వరగ నిప్పివేయుము" అని యాయువతి పలికెను.

వీరభద్రుఁ డేమిచేయును? వలనుదప్పి చిక్కుకొనెను. అ కేకలువేసి జనులను జేర్చినను దనకు ముప్పుదప్పదు. లేక అది సాహసించి తుపాకిపాతఁ బెట్టినను దన కాపదతప్పదు. తాన మహాద్రోహకార్యమునఁ బ్రవేశించి, వెనుదీయక ఘోరకార ముల కొడిగట్టిన వాఁడగుటచే, సహజముగానే వానియెదకు జెప్పనలవికాని భయమలవడియుండెను. ఇన్ని యవస్థలకుఁ జిక్కి వాఁడేమిచేయఁగలఁడు? ఇన్నిఁటికిని మిన్నఁగా గొప్పభావి కము వాని హృదయమావరించియుండఁ బట్టి, ఆయువతి చే కీలు బొమ్మవలె నది యాడించునటులెల్ల నాడుటకు సంసిద్ధుఁడు నుండెను. కాఁబట్టి, వాఁడు మాఱువలుకక త్రవ్వియెత్తిన కా తముల కట్టను దాని కొసఁగఁ బోయెను.

యువతి.—"సరి, దానిని దెచ్చినాఁకు సమీపమునం
నుంచి తొలఁగిపోయి నిలువుము" అనెను. వాఁడాతీరుననే పత్రముల కట్టను దాని యొద్దనుంచి, కొంతతొలఁగి యొడలి వడఁకుతో నిలుచుండెను. అంతటనది.—"ఓరి, నీకివి యెట్లు దొరకెను?" అనిప్రశ్నించినది.

వీరభద్రుఁడు, కొండారెడ్డి ప్రేతము వలె నేలఁ గూలియున్న తరుణమున నాతని యొడినుండి తాను బీగముల గొత్తుకొని కమ్మాలమునఁ బత్రముల నపహరించుటయు లోనగు సంగతులను విశదీకరించెను.

యు—ఓరీ! నీవు మహాపాపివి! నమ్మినవారికి ద్రోహమాచరించిన మహాపాతకుఁడవు. నీకెంతో బుద్ధిచెప్పియు మేలొనఁగూర్చియు నీపుట్టుకతోడి గుణముతొలఁగలేదు. ఇప్పుడు నేనొక కేక వేసితినా గుంపులుచేరి నిన్ను యమసదనమున కతిథిని జేసివైతురు-

అని యాయువతి చెప్పినప్పుడా దుష్టుఁడుఁ భీతిపెంపుననో ముఁనఁ గుప్పకూలెను. 'అమ్మా, నన్నీతడవకు మన్నింతువు గాక! ఏదో స్త్రీచాపలమున నే నిట్టి సాహసకార్యములకు లొంగితిని. ఇఁక—

యు—సరి, చక్కఁగా మందలించితివి; ఓరీ! ఇప్పుడు విజ్జలదేవి యెచటనున్నది? చెప్పక పోతివా నీకు ముప్పుదప్పదు. చూచితివా?' అని యాతుపాకిని మఱియొక తడవకుఁ జాచి భయము గొలిపెను.

వీ.—అమ్మా, ఏమి చెప్పుమనెదవు! అది,యక్కటా! బానిసల రక్షకునకు విక్రయింపఁబడినదని వింటిని. అయ్యో, ఈను నంతే

దాఁకఁ గాఁచియుండి, నక్కలవాఁతఁ బెట్టినట్లు నాగతియాయెను; అక్కటా! దొంగలలో విశ్వాసమొకటిగలదా? మహాద్రోహయగు జ—

యు—హా! ఇంతకుమున్నే చెప్పియున్నాను; నోరుదెరవకు. ఇప్పుడే యీగుండువాఁతఁ బెట్టివేయుదును. ఈతడవకు మన్నించితిని. తొలఁగిపొమ్ము; ఉదయమగునంతలో ముదగల్లును వదలి పాఱిపోవలయును. నీ తల యింకఁ గానవచ్చెనా నీకు ముప్పు దప్పదనుకొనుము, పొమ్ము.

వీరభద్రుఁడు, మరలి నాలుగడుగులిడెను. అంతలో వానికొక యాలోచనగలిగెను. 'హా' యిది చనిపోయినది గదా! ఎటులు బ్రదికివచ్చెను? ఇది మాయలాడి. కాదు, కాదు, ఈ రూపము కాలగతి నొందిన దాని యొక్క వ్యక్తి, పిశాచము; అయ్యో! పిశాచమా నన్నిటులు వెంబడించుచున్నది! ఏమిచేయుదును? ఇది నేనిచ్చటికిఁ బోయినను వెన్నాడివచ్చి ప్రతిబాధించునే!' అని తలఁచు నప్పుడు భీతివశమున వాని యవయవములు వివశములయి కుప్పగూలగా కీఁచుమని గూయుచు నేలఁ గూలెను. 'అయ్యో, వాని కన్నటులుండి యేమి ముప్పగలిగెనో' యని వగచి, ఆయువతి పత్రముల నోడిలో నిడి చక్కఁగా సవరించుకొని, వాని యొద్దకేఁగి వంగి చూచెను. అక్కటా! నన్ను జీవములతో భక్షించుటకే పిశాచము నా యున్నచోటికే వచ్చి చేరిపోయెను' అని వాఁడు దిగులుపడి, తటాలునఁ దన చేతులతో దానికుత్తుకను బట్టిగట్టిగ నదిమెను. ఎంతసాహస కార్యమునకు తెగువచేసి యుండె నప్పటికని అది యాఁడుది. వాఁడో

భీతిపెంపున వెఱ్ఱి ముదిరి దానికంఠమును బిగ్గపట్టి యదుమఁ దొడఁగెను. అదియేమి చేయును? 'హా' యని యరచెను.

ఇట్లు దొడ్డిలో సంభవించిన సందడికిఁ బెల్లులికి మహాశూరనిధి యగు కామానాయఁకుడా చోటికి ఖడ్గపాణిగా వచ్చి చేరెను. వెన్నెల వెలుఁగున నిరువురు పెనఁగులాడు చుండుటను జూచి వారిని వదలించెను. కామానాయకునిఁ జూడఁగానే వీరభద్రుఁడు నిర్జీవి ననుకరించుట వింతకాదు. ఆయువతిని సమీపమున నిలిచి చూచుటచేఁ గామానాయకునకు గొప్పభ్రామికము గదిరెననుటయు వింతగాదు.

ఆయువతి నాయకునిఁ జూచి—'ఓశూరుఁడా! ఏల భ్రమపడెదవు? నీకన్నియు విస్తరించి చెప్పెదను. నావలన నీకు మేలే యొనకూడఁ గలదని నమ్ముము. ఆలస్యముచేయుటకు సమయ మిదిగాదు. విజ్జలదేవి కొఱకు మనము చాల ప్రయాసపడవలసి యున్నది' యను నప్పుడే యచటి కలకలమునకు మేలుకొనఁగలిగి యాయుధపాణులయి త్ర్యంబకరావును గొండమరెడ్డియు నచ్చటికి వచ్చిచేరిరి. అంతఁ గామానాయకుఁడా ద్రోహి యగు వీరభద్రుని వారి వశమున వదలి తా నాయువతితోడ నాచోటిని వదలెను.

పాఠకులారా! ఆ యువతి సుందరియనియు, ముఖ్యమునైన కొన్ని కారణము లుండియే తాను జనిపోయినటు లనిపించి మాఱువేసము వేసికొని పరివ్రాజికతోడ మెలఁగుచున్నదనియు మీ రిదివఱకే యూహించి యుందురు.

---

18 వ-ప్రకరణము

ఆశాభంగము.

బిజాపూరు రాణివాసమునందు విజ్జలదేవి రాజయోగ్యగా నంగీకరింపఁబడఁగానే దాని కుపచారములును బైగస్తులును నతిశయించినవి. తుట్టతుదకు రాజమాత విజ్జలదేవి చేతులను జెంపలను ముద్దిడుకొని గారవించెను. తనయభిప్రాయమును దెలిసి విడుదల చెందుట కదియే తగిన తరుణమని విజ్జలదేవి తలఁచి, మిగుల వినయముతో నాబేగము గారి యెదుట నిలుచుండి, 'మహారాజ్ఞీ! నేనిదివఱకును మీయెదుట మోఁకరించి నావందనములు చెల్లింపకుండుటకుఁ గారణముగా తెలివి లేమి గాదు. నేను సైతము మీవలెనే రాజదండమును జేతఁబూని ప్రజాపరిపాలనము చేయుచుండు మహారాణిని. బెల్గాము రాజ్యము పరిపాలించుచుండిన మహా ప్రతాపఖనియగు వీరకర్ణరాయని మనుమరాలను. వీర వసంతరాయలకుఁ బుత్రికను. నన్ను విజ్జలదేవి యని చెప్పుదురు. కాఁబట్టియే మీకు సమానమగు గౌరవ మపేక్షించి యితరలౌ సామాన్య యువతులవలె విధేయతతో వందనము లర్పింపకుంటిని. నేనొక గొప్ప కార్యముండి, మాఱువేసము వేసికొని ముదగల్లున కేఁగి యుంటిని.

అచ్చట కొండారెడ్డిగారి యింట బసదిగియుంటిని ఆ యింటికి వచ్చుచుఁ బోవుచుండునట్టి వీరభద్రుఁడను నొక నీచుని తోడ్పాటున నీ బానిస వర్తకుఁడు నన్నపహరింపఁ గలిగెను. నా యిష్టమును గౌరవపఱచు నిమిత్తమే యిచటికి విచ్చేసిన

దాసను గాను. ఇదిగో, మీకు మోఁకరించి నావందనములు సమర్పించెదను. నన్నీ యాపదనుండి రక్షింపవలసిన యుత్తరవాద భారమును మీ రిఁక వహింపవలయును" అని రాణిగారికిఁ దన వందనములు చెల్లించెను.

విజ్జలదేవి పలుకులు వినఁగానే రాజమాతకుఁ బరితాపమును గోపమును అతిశయించెను. ఆహా! 'సౌందర్యతిలక'యని లోకులు వేనోళ్లఁ గొనియాడునట్టి విజ్జలదేవివా నీవు? అట్లు గాకున్న యింత సౌందర్యమును నీవు వహించియుండవు. ఔను, సౌందర్యతిలకవు నీవేయనుటకు నీ చక్కఁదనమే సాక్ష్యము చెప్పుచున్నది; నిన్నుఁగూర్చి నేను పెక్కుతడవలకు వినియున్నాను. నీవు చూచుచుండఁగానే యీ నీచుని నీక్షణమునఁ గారాబద్ధునిఁ గావించెదను. వానికిఁ దగిన శిక్షవిధించెదను, అని బేగముపలుకుచుండు నపుడు విజ్జలదేవి కాపరానిసంతోషము మదిని బొదలెను. ఇట్టి తరుణమున బానిస వర్తకునకుఁ బైకము చెల్లించు నిమిత్తము పోయియుండిన ఖోజ్జా యాచోటికి వచ్చిచేరెను. వాఁడు, రాజమాతకు మోఁకరించి వందనము లర్పించి——

"మహారాజ్ఞీ! బానిసను మన్నించి యొక విన్నప మాలకింప వలయును. ఇప్పుడే యొకటి రెండు సంగతుల నత్యావశ్యకముగ మనవిచేయవలయును." అనెను.

అప్పుడు రాజమాత విజ్జలదేవిని జూచి, 'రాణీ కొన్ని నిముసము లిచటనే యుండుము. త్వరలోనే వచ్చెదను.' అని యా ఖోజాతో నాచోటుఁబాసెను.

ఈ ఖోజ్జా బానిస వర్తకునకుఁ బైక మొసగుటకేఁగియుండినప్పుడు, ఆవర్తకుఁడు, విజ్జలదేవిని గూర్చి వెఁకన్న దనకు మొదటఁ జెప్పియున్న యంశములను వానికిఁ జెప్పెను. ఆ ఖోజా, యీ సంగతిని రాణిగారికిఁ దెలిపి రెండవతడవకు నామె సమ్మతిని దెలిసికొని వానికిఁ బైక మిచ్చివేయుదమని యుద్దేశించియే యంతత్వరగా మరలివచ్చి రాజమాత యేకాంత గోష్ఠిని గోరెను.

అంతట వాఁడు రాణిగారిని జూచి, 'ఓ మహారాజ్ఞీ సులేమాన్ అను బానిస వర్తకుఁడు మీరు 'ఫసందు' చేసిన పడుచునందలి యొక విశేష చర్యను నాకుఁ దెలిపెను. అది తన యనుపమాన సౌందర్యమునకు విఱ్ఱవీఁగి తానే బెల్గాము రాణి యగు విజ్జలదేవిగా భావించి యట్లు చెప్పుచున్నదఁట' అని విన్నవించెను.

వాని మాటల వినఁగానే రాణిగారు "ఆహా! చిత్తభ్రమ గల యీపడుచు పలుకులకెంత మోసపోతిని." అని దలఁచ నప్పు డామెహృదయమును గోపమును వ్యసనము నాపరించకొని చెప్పనలవికాని మనోవికారమును గలిగించెను. మొట్టమొదటఁ దా నట్టి చిత్తవికారము గలిగిన పడుచును అంతఃపురమునఁ జేర్చక దరుమఁగొట్టివేయ వలయునని యుద్దేశించెను. అట్లు చేయుటకంటె నట్టి పొగరుకత్తెను శరీరశిక్ష విధించుట యెంతయుఁ దగియుండుననియుఁ దలఁచెను. గాని, యీ ఖోజా యామె చిత్తవృత్తిని దెలిసి 'ఓ మహారాణీ! యీపడుచ లోకాతిశయమయిన సౌందర్యసంపదను వహించినది. దానియందీ యల్పదోషము గానవచ్చినప్పటికిని దక్కిన విషయముఁ

నుందు మిగులఁ జమత్కార సామర్థ్యములు గలదనియే సులే
మాను చెప్పుచున్నాఁడు; ఇట్టి యుత్తమనాయిక దనకు రాణి
యగుటకు సుల్తాను వారు సైత మెంతో సంతోషింపఁ గలరని
మైదను, అని మనవిచేయుట వలన నా బిడ కోపము కొంచెము
శాంతి చెందెను. పిదప నా రాణి, 'సరి' నీవు యదార్థమునే పలి
కిదవు, అయనను నే నా పడుచునొద్దకుఁబోయి పలుకరించుట
నా పరువుకుఁ దగియుండదు' అని మఱియొక చోటికి మరలెను.

విజ్జలదేవి, కొన్ని నిమిషములలో మరలివచ్చునట్లు చెప్పి
పోయిన బేగముగారి రాకను చాల యాత్రముతో నెదురుచూచు
చుండెను. ఆయన్నులమిన్న దలఁచియున్న తలంపులకు విరుద్ధము
గాఁదనయొద్దకు రాణిగారు రాక యొక పనికత్తె వచ్చి నిలిచెను.
అది, దానినిజూచి, 'అమ్మా, మీకని సిద్ధపఱచియున్న ప్రదేశ
మునకు విచ్చేయుఁడు' అని చెప్పినది.

వి—ఏమి? మహారాణి యిచ్చటి కిప్పుడు రారా?

పనిక—రారు, వారి కిప్పుడు కార్యగౌరవములు చాల
లవు. వా రొకవేళ చిత్తగించిన ఱేఁపటికి మీరు వారిని దర్శిం
వచ్చును.

దానిమాటలనుఁ వినఁగానే విజ్జలదేవి, "ఓహో! గొప్ప
పొరపాటు గలిగినటులున్నది, నామాటలను రాణిగారు నమ్మని
యనువున వర్తకుఁడు పన్నుగడలు పన్ని మోసపుచ్చెను." అని
యూహించి—'ఓసీ! నన్నుఁ దెచ్చిన వర్తకుఁడు రాణిగారి
కైన సందేశము పంపినాఁడా? నీకుఁ దెలిసియుండినఁ జెప్పు
ము' అని విచారించెను.

పని—అమ్మా, నాయందనుగ్రహింపవలయును. మాకుఁ
జెప్పిన పనులు నిర్వహించుట యొకటిదప్ప నెక్కువజోలికిఁ
బోరాదు. కాఁబట్టి, దయచేసి మీ కొఱ కేర్పాటు చేసియుంచిన
చోటికి విచ్చేయుఁడు.

విజ్జలదేవి దానిమాటలకు మిగులఁ జింతిల్లినదై "హా" యింక
నన్ను సంరక్షింప వలసినభారము, ఈశ్వరు నొక్కని నేయను
సరించుచున్నది. మానవ శక్తి నతిశయించి పోయెను అని చెప్పి
కొనుచునే యాచోటువదలి పనికత్తెవెంటఁ బోవునదియాయెను.

ఆపనికత్తె, విజ్జలదేవిని బిలుచుకొనిపోయి రమణీయము
యిన యొకవిశాల ప్రదేశమును జేర్చెను. 'అమ్మా, యీప్రదే
శమే మీకని యేర్పాటుచేయఁబడినది. ఇచ్చట, మీయానతి
ప్రకార మూడిగము చేయుట కిరువురు పనికత్తెలు సైతము
గలరు, అని విన్నవించి యది యాచోటువదలెను.

విజ్జలదేవి యాప్రదేశమును జేరెను. అచ్చట మిక్కిలి
రమణీయముగా నలంకరింపఁబడిన గదులు రెండుండినవి. అందలి
పఱచియున్న రత్నకంబళములును, అమర్పఁబడి యుంచిన మంచి
పనితనము గల యాసనములును, నిగనిగమని దళుక్కుత్తునిద్దపు
గోడలును, పటములును, దివ్యాంబరాభరణ భూషితములయి
దైవారు మనోహరయువతీస్వరూపవిగ్రహములును జూచువారి
చూపులను జూఱగొనునట్లు చొప్పుగులుకు చుండినవి. విజ్జలదేవి
యొక దంతపుఁగుర్చీ మీఁదఁ గూర్చుండి తన దుర్గతిని దలఁచి
నిట్టూర్పు నిగిడ్చెను.

ఇస్మాయిల్ ఆదిల్ శహాగారి కేర్పాటు చేయునట్టి కన్యక లే
జాతివారుగా నుండినను చింతలేదు. అయినను రాజ పరిగృహీ

తంగుటకు వారియందు సౌందర్య మలవడవలసినదొకటే వారు పొందియుండవలసిన యోగ్యతావిశేషమగును, అటులుండియు వివాహదినమునకు ముందుదినము, ఇస్లాము మతానుసారము, వారికి మహమ్మదీయ దీక్షయొసంగియే రాణిగా నంగీకరించుట వాడుక. అంతవఱకు నాపడుచులు దమమతపు హక్కుల నా యంతఃపురమునందు స్వేచ్ఛతో ననుభవింపవచ్చును. ఈకారణమును బట్టియే విజ్జలదేవికని నియమింపఁబడిన యిరువురు పనికత్తెలు హిందూసుందరులు.

వెంటనే యాపని కత్తెలిరువురు విజ్జలదేవిని దగ్గఱించి, 'అమ్మా' మేమే మీకూడిగము చేయుటకు నియమింపఁబడిన వారము. భోజనము సిద్ధముగా నున్నది. విచ్చేయుఁడు' అని వినయముతో విన్నవించిరి.

విజ్జలదేవికి వడ్డించిన భోనము షడ్రస 'సమన్వితమయిన రాజభోజన మనవలసిన పనిలేదు. మహా సార్వభౌమునకు రాణీకాఁబోవు నింతికి భోజనమునకు నుపచారములకు లోపము గలుగునా?

ఆహార వస్తువులెంత రుచ్యములయిన నేమి? మనస్స్వస్థ్యము లేనియింతికీ భోనముతోను నుపచారముతోను బనియేమి? అయ్యో! స్వేచ్ఛను వహించి మహోపచారములతోఁ దనరారుచుండిన మహారాణికీయుపచారముగాని భోనముగాని యెంతమాత్రము! సాధారణ స్థితినున్న యలరుఁ బోణులకివి యెక్కువగాఁ గన్పట్టవచ్చును గాక!

కాఱు మేఘములు వియద్వీథిని దట్టమముగాఁగా నంశుమంతుని కాంతిపూరములు నేలపై వ్యాపింపలేక యంకారము

గ్రమ్ముట వింత విషయముగాదే! ఆ యనువున గాఢతమము జంత గ్రమ్మినప్పుడు ప్రతివిభాకాస మెట్టు లోనకూడును? వి దేవి రాజోచిత 'మహోపాయ చతుర. ఆపత్కాలముల య దలి ధైర్యము విడనాడునట్టి బేలకాదు. దాని సౌందర్యసం లోకాతిశయమయినదని ప్రఖ్యాతివహించినటులే, విద్యాధనము ప్రశంస కెక్కినది, దానికి రాజనీతి యందుండిన పాండిత్యవ కాలఁపు జక్రవర్తులలో నెవరికిని లేదని చెప్పుటకు సాహసి వచ్చును. దాని విద్యావైషయిక వైదుష్యము ననుసరించి 'విజ్జలదేవి' యను నన్వర్థనామము దాని కేర్పడెను.

విజ్జలదేవి యెడల మఱియొక విశేషముగలదు. పాఠక రా! నాయికా నిర్ణయమపేక్షించి, మేము పలుభంగులఁ వారములు చేయునట్లు భావింపకుఁడు. ఆహా! ఆ యను మిన్నను గూర్చి యెంతచెప్పినను న్యూనోక్తిగాఁ బరిణమించె యని లజ్జించెదము; ఆ పట్టున నతిశయోక్తిగాఁ దలఁచ ప్రమాదమగును. విజ్జలదేవి పురుషవేష మవధరించి, దం నకు ముందునిలిచి, విరోధి నరాధిపులను మార్కొని మ వ్యాఘ్రి ననుకరించుచు ఘోరముగాఁ బోరుసలిపి, విల్లు మి న యనువున దళములలో నెచ్చటఁ జూచినను దానయై, దులగు భటులను జెదర్చియు నేలఁ జమిరియుఁ జెల్లాచెదర గావించునట్టి శౌర్యపటిమ గలది. ధైర్యము, సాహసము, దల విజ్జలదేవికి స్వీయగుణములనిన నమ్మనివారు కూడ గల ఏమిచేయును? ఏనుఁగునకు సైతమొకవేళ యడుగు జా గలదు. ఆరీతినే మహాశక్తిమతి యగు నాలోకాద్భుత కీ యిక్కట్టు దోఁచెను. కావుననే మెఱపు మెఱసినట్లు

...దికిఁ దోఁచిన వ్యథ సుస్థిరతను జెందక తత్క్షణమే తిరోధాన
...మందెను.

అది యా దిన ముదయవేళ కొంచెమే ఫలవర్గములను దిని
...యుండినది గావున బోనకత్తె లిడిన యాహారమును మితముగా
...జించి లేచెను. ఎంతమాత్ర మత్తృప్తిని వెలికిఁ గనఁబఱచ
...మై మోమునఁ దెచ్చుకోలు వికాసమును వెలయించెను.
...గుల కలకలయిక గలదాని వలెనే యగపడి తనసేవకు రాం
...తో సంభాషింపఁ దొడఁగెను.

వి.—చేడెలారా! మీ రిచ్చటి యుద్యోగమునఁ గుదిరి
...న్ని సంవత్సరము లాయెను.

చే.—ఆఱు సంవత్సరములు గడచెను. ఇది యేడవ సంవ
...రము.

వి.—మా ప్రాంతములలోని కన్యక యొక్కతె యీ
...ంతఃపురమును జేరియున్నది. ఆబిడపేరు పద్మావతి; ఆ యువ
... గూర్చి మీ కేమైనను దెలియునా?

చే.—ఔనౌను, మిమ్మును బిలుచుకొనివచ్చిన వర్తకుఁడే
...ఆమెను సైతము దెచ్చి విక్రయించెను. ఇప్పు డామె కిచట
...ఛాఁద్ బీబీ' యనిపేరు. ఆమె యొక శిశువును బ్రసవించి
...ప్తాను వారి ప్రీతి కర్హురాలుగా నున్నది.

వి.—అలాగా! నే నామెను జూచి సంభాషింపవచ్చునా?

చే.—ఆమె తన యిష్టప్రకార మీ యంతఃపురము నం
...తటను విహరింపవచ్చును. అందఱితోడను సంభాషింప
...చ్చును. మీ యనుమతి యైన నే నిప్పుడే యామె యున్నచో
... బోయి విన్నవించెదను.

వి.—అటులయిన నీ వామె యొద్దకుఁ బోయి నే నాబి
సమీపబంధువుల యొద్ద నుండి వర్తమానము దెచ్చి యుంః
నట్లును ఆమెను సందర్శింపఁ గోరినట్లును దెలిపి రమ్ము!

వెంటనే యా చేడియలలో నొక్కతె ఛాఁద్ బీబీయ
ద్దకుఁ బోయి సంభాషించి పాతికగంటలో మరలివచ్చి,

'అమ్మా, ఛాఁదుబీబీ గారు ఱేపు సాయంకాలవ
మిమ్మును గనిపించుకొనునట్లు చెప్పిరి' అని చెప్పెను.

విజ్జలదేవికిఁ దనవిడుదల కొకమార్గ మేర్పడఁ గలదః
నూహ దోఁచెను, తనకెట్టులైనను, పద్మావతి దొడ్పడి తప్పిపా
పోవుటకైన నొకత్రోవ చూపదా, యని తలపోసెను. ఇటు
యా రేయి యంతయు నాయిరువురుఁ బోణికి నెమ్మది లేకయు
గూర్కు పట్టకయుఁ గడచెను. మఱుచటి దినము తా న
తలంచినటులే సాయంసమయమునకు, ఛాఁద్ బీబీ విజ్జలదే
యు న్నెడకు వచ్చి చేరెను. ఛాఁద్ బీబీ సహాయమువలన
తాను దప్పించుకొనఁ దలఁచి యుండినది గావున, ఆ బీబీని జూ
గానే లేచి మోఁకరించి దానికి వందనము లర్పింపఁ బోయెను
ఇంతలో ఛాఁద్ బీబీ విజ్జలదేవిచేతకు సమ్మతింపనిదై, తట
లున దానిని గ్రుచ్చియెత్తి కౌఁగిలించుకొని యొక యాస
ముపైఁ గూర్చుండఁబెట్టి ప్రక్కన నున్నయొక కుర్చీ మీఁ
దాను గూర్చుండునది యాయెను.

పిదప, ఛాఁద్ బీబీ యచ్చట నున్న చేడియలను జూ
'మీరు కొంత తడవు దొలఁగి యుండుఁడు' అని యుత్త
వునఁగెను. బీబిగారి యానతి చొప్పుననే చేడియ లా చోట
బాసిరి. పిదప నది, 'నీవు నా సమీపబంధువుల నుండి వర్తమ

ము పట్టించుకొని వచ్చితివి గావున నిన్ను నేనెక్కువ ప్రేమించి
ంత్రి సలిపెదను. మొట్టమొదట నా బంధువులను గూర్చిన
ంగతులను దెలుపుము' అని చెప్పెను.

విజ్జలదేవి, తాను పద్మావతియొక్క తల్లిని జూచుటయు,
ాని తండ్రి కాలగతి నొందుటయు, వారు ప్రాణముతోఁ దమ
త్రిక నెడఁబాసినందుల కనుభవించు పారములేని వ్యసనమును
ున్నుగాఁ దనకుఁ దెలిసియుండిన సంగతుల నన్నిఁటిని దెలిపి
ుగించెను. దానిమాటలకు ఛాంద్ బీబీ కన్నీరుమున్నీరుగాఁ
ార్చినది.

పిదప విజ్జలదేవి తన నిజమైన పదవిని గూర్చి విశదీకరిం
ను. అందులకు బీబీ 'అక్కటా! ఆ మహాద్రోహియగు సులే
ా నెట్టి యకృత్యమునకుఁగాని వెనుదీయఁడు. ఆ పాతకుఁడే
ప్పు నలవిగాని దుష్కార్యమునకు లొంగి, మాయింట మగ
ారు లేని తరుణము దెలిసి నన్నపహరించుకొని వచ్చి
ాచోటుఁ జేర్చెను. నీమాటలన్నియు యదార్థములనినమ్మెదను.
సౌందర్యమే యందులకు సాక్ష్యమగును. అయ్యో, ఆమహా
ాపియగు వర్తకుని మాయలకుఁ జిక్కి రాజమాత నీ పలుకుల
ందు విశ్వాస ముంచలేదు. సుల్తాను వారు, తల్లియాజ్ఞ
నెడు బంగారు సంకెలలఁ దొడిగికొని యున్నారు. వారికి
ాచకార్యములయందు స్వేచ్ఛయు సామర్థ్యమును ఎంత
ున్నప్పటికిని అంతఃపుర వ్యవహారముల యందుఁ దల్లిగారి
ంచ్చను మీఱి మెలఁగలేరు. కాఁబట్టి, ఈ పక్షము వహించి
ుల్తాను నొద్ద మాటలాడియుఁ బ్రయోజనము గలుగదు.
ధవా, సాహసించి ప్రస్తావించితిని, తుదకు సవతి మాత్స

ర్యము క్రిందనే తేలును. 'అమ్మా! విజ్జలదేవి, నీ కోరిక క
కూలముగా నేడు చెప్పుటకును మార్గములేదే, ఏమిచేయుదును
అయినను నిజముపలికెదను విను; నీవు తప్పించుకొనుట కే
నను దారియుండిన నే నడ్డమురాను. నాశక్తికిఁ దగినంత యుప
రింతునని యే నమ్ముము. ఆవిషయమునందు నాకెంతనష్టము గ
నప్పటికిని వెనుఁదీయను. అయ్యో, అట్టి మార్గమొకటి యుం
నట్లు నాకు గోచరింపదు. దీనిని వదలి పాఱిపోవుటకుఁ గాద
యందువేమో-ఇంతకుమున్ను నేను తప్పించుకొనుటకుఁ జే
ప్రయత్నములలో నిదియు నొకటి నేనుజేసిన ప్రయత్న
లన్నియు విఫలములు కాఁగాఁ దుదకిదియే నా నొసటి వ్రాఁత
జగిన యనుభవమని గుండెలకు దిటవుదెచ్చుకొని మిన్న
టిని' అని కంటనీరు పెట్టుకొనెను.

చాఁద్ బీబీ మాటలకు విజ్జలదేవి పిడుగు రాలిన ద
ననుకరించెను. సముద్రమున మునిఁగిపోవుచున్న యోడలో
ప్రాణివలెను, కంఠము నఱికి వేయఁబడిన శరీరము వలెను ని
ష్టిత యాయెను.

ఆసమయమునకు సరిగా నంతఃపురపుఁ బెద్ద ఖోజాయే
మనవిచేయుటకు వచ్చియున్నాఁడని యొక చేడియవచ్చి చెప్పె
అందులకు ఛాఁద్ బీబీ, 'సరి' వాని నిచ్చటికిఁ బంపుము'
యుత్తరు వొసఁగెను. విజ్జలదేవియు నులికిపడి తన యాసనము
సరిగాఁ గూర్చుండునది యాయెను. బీబీ విజ్జలదేవిని జూచి 'అమ
వాఁడేమి సంగతిని దెచ్చెడినో కనుఁ గొందము. నీవు నో
తెరవకు. నేనే మాటలాడెదను' అని చెప్పినది.

19-వ ప్రకరణము.

అంతకునకు నొక యంతకుఁడు గలఁడు.

ఈమహా ప్రపంచమునం దొక్కొక్క కాలమున నద్వితీ
గాన ప్రఖ్యాతివహించుచుండిన రోమకసామ్రాజ్యము, ఢిల్లి
ామ్రాజ్యము, కన్యాకుబ్జము, మగధసామ్రాజ్యములకు వెనుఁ
మునిదియై పదునాఱవ శతాబ్దప్రారంభమునందు బిజాపురము
లయుచుండెననుట చరిత్ర సుప్రసిద్ధాంశము. ఆకాలమున
క్షిణహిందూస్థానమునందీ విజాపురముతోఁ బోల్చి చెప్పుటకు
ఁయునగర మొకటియే తగియుండెను. ఈబిజాపురము, మగధ
హోన్నత దశయందుండునప్పుడు మనము వినియుండునట్లే,
మణీయ గృహోపవనాదులతోను, ధనసంపన్నులతోను,
ర్యధనులతోను దనరారుచుండును మహానందుఁడు, చంద్ర
ప్తుఁడు, అశోకుఁడు మున్నగు విఖ్యాతులగు సార్వభౌములచే
ష్ఠితమయినకుసుమపురికిఁ దీటుగా బిజపురరాష్ట్రము వెలయు
ండెను. అందలి దుర్గము లోకములోని యభేద్యదుర్గములలో
క్కటియని చెప్పవలయును. ఇదిరాజనీతి పారంగతుఁడును
ర్యనిధియు నగు 'యూసఫ్ ఆదిల్ షహా' చేత నిర్మింపఁబడి
. ఈతఁడే ఇస్మాయిల్ ఆదిల్ షహా జనకుఁడు.

బిజాపురమునందలి యాకోటకుఁ దుల్యముగా రామారి
మొక్కటియే యుండెను. రాయచూరంతకుమున్ను విజయ
ర రాజులకు సంబంధించి యుండినదిగాని మన యీచరిత్ర
లమున బిజపురమునకే లోఁబడియుండెను. రామారికిఁ

దూర్పుదెసను రమారమి యేడామడల దూరమునందే ము
గల్లు నగరమున్నది.

పలుమాటలేమిటికిఁ బనిలేదు. ఓరుగంటి కాకతీయ ప్రతా
పరుద్రసార్వభౌముల పరాక్రమ భాస్కరుం డస్తంగతుఁడై
యాంధ్రసామ్రాజ్య సంపద యంతరించిన పిదప నయ్య
ప్రవాసమేఁగి విజాపురమున స్థిరనివాస మేర్పఱచుకొని నుం
చుచుండెనని చెప్పవచ్చును.

కోటలోని దర్బారు మహలునందున్న గద్దియను, ఇస
యిల్ ఆదిల్ షహావారు అధిష్ఠించియుండిరి. ఆతని దాపున
మంత్రులును సేనాధిపతులును వెలయుచుండిరి. తక్కిన యూ
ముల పై హామీరులును రాజకార్యనిర్వహణ నిపుణులగు
దారులును దనరుచుండిరి. షహావారికిఁ గుడివైపున మూర్తీ
చిన శౌర్యసరమాయన యాకూబ్ ఖాన్ సేనానియు, ఎడ
వైపున వెంకోజీరావు దళపతియు నెసఁగుచుండిరి.

ఇస్మాయిల్ ఆదిల్ షహాగారు మిగుల సౌందర్యవంతుఁ
ఆతఁడు ధరించియున్న విలువగల భూషణాంబరము లతని సౌ
దర్య మునకు వన్నె యొసఁగు చుండినవి. ఆతఁడు నడుమ
కట్టునఁ జెరవికొని యుండిన పట్టుపుఁ గత్తి రత్నఖచితమగు
తోడై వారుచుండుటయే గాక దాని యొఱ్ఱనైరము మణి
యంబుగఁ దేజరిల్లు చుండినది. ఆతని హృదయ మగాధమన
యాతని దృష్టివలనఁ గనుఁ గొనవచ్చును. ఎట్టివారిని గ
స్వవశమునకుఁ దెచ్చుకొనఁ జాలు వచోచమత్కృతియు మ
సౌమ్యతయు నాతనికిఁ బెట్టని భూషణములు. రాజకార్యమ
యందెన్ని చిక్కులుండి యేమి? క్షణకాలముననే పరిదీర్చ బ

ధగ్గి యాతనికిఁ గలదు. అన్యుల కయినవానివలె నుండి
రాత్మకార్యములను సాధించుకొను పటిమ యుం దాతనికిఁ
లనైపుణి యా కాలమునం దతని సమకాలీనున కెవ్వనికిలవడి
యుండ లేదని ధారాళముగాఁ జెప్ప నొప్పును. అట్టి దిట్టగాఁ
ండఁ బట్టియే తక్కిన దక్షిణానులోని నాలుగు షాహీలకును
ండెకు ముల్లుగాను విజయనగర సామ్రాజ్యాధిపతులకు నోరికి
లుక గాను మెలఁగుచుండెను.

అట్టి తరుణమునందొక వీరుఁ డున్నటులుండి యా మహా
భా ప్రదేశమును బ్రవేశించెను. ఆతనిని జూడఁగానే మహాగా
లికి పడిలేచి తనయాసనమై మధ్యమునుండి దిగి యెదురేఁగి
వీరపురుషుని గౌరవ పూర్వకంబుగఁ దోడ్తెచ్చి దాపుననున్న
యొకగద్దియపైఁ గూర్చుండఁబెట్టి తదనంతరము దనగద్దియ నధి
ంచెను. ఆ వీరపురుషుఁడు మహాతేజస్వి; గావున సూర్యుల
మటనెత్తఁబడిన దీపకళికలవలె యచ్చట నున్న శౌర్యధనున
జము వెల్లవాఱెను.

ఆ పురుషుని తీక్ష్ణతమములయిన చూపులు పరహృదయ
వన చణములై పరిఢవిల్లుచుండెను. ఆతని విశాలనేత్రములిం
క కెంజాయ పర్వియుండినవి. ఆ శూరుని మోమును, విటి
యా నొసలును నిండుపుత్తిలును గై సేయుచుండినవి. ఆతని కాయ
ష్టియు శౌర్యరసాంచిత దృష్టియు నెట్టివారికి నభినవభీముఁడో
ను సందియము గలిగింపక మానవు. ఆతఁడు నెన్నొసటఁ
ట్టికొన్న కుంకుమ పుండ్రము చేతను దలను ధరించిన చక్రీ
గా చేతను, ధరించికొనియున్న యుడుపులచేతను, నడుము
నఁ జెరవికొనియున్న ఖడ్గము చేతను మహారాష్ట్ర వీరుఁ

డనుట చెప్పకయే స్ఫురింపఁ గలఁడు. ఆతఁడే యా కాలమునఁ
దలి మహమ్మదీయ ప్రభువుల గుండియలకు గాలముగా నున్న
సేనాపతి 'రఘునాథరావు.' ఆతఁడు విజయనగర సామ్రాజ్యాలం
కరిష్ణుఁడయిన శ్రీకృష్ణదేవ సార్వభౌమునకు బావ్యాపాత్రిణమనఁ
దగిన వాఁడు.

మహమ్మదీయ సంస్థానములను బ్రవేశించునట్టి ప్రతి
మానవుఁడును దవ్వులనుండునన్నె వంగివంగి యాపాదమస్తకము
సలాములుపెట్టుచు మోఁకరించినటులే గద్దియను డాసి సుల్తాను
గారి యంగిని ముద్దిడికొని, తొలఁగి పార్శ్వములయందు నోట
మాటతో నిలిచియుండ వలసినది యలవాటుగా నుండఁగా,
నటులు మెలఁగక మన సేనాపతి రఘునాథరావు, మహా సంస్థా
నమునందు ధారాళముగాఁ బ్రవేశించుటయు; ప్రవేశించి
వీరుని సుల్తానుగారే యెదుర్కొని యేఁగి యుపచార పూర్వక
ముగాఁ బిలుచుకొనివచ్చి యుచితాసనాసీనునిఁ జేయుటయును
జూడఁగా. రఘునాథరాయఁడు దుగ్ధప్రతాపనిధి యగు
నేకాంగవీరుఁ డనుట తప్పకస్ఫురింపఁ గలదు

ఇస్మాయిల్ - (మందహాసవక్త్రుఁడయి) అయ్యా! మీరాక
మాసంతోషమును బెంచెను.

రఘు — "ఔను, మాయుద్దేశము నైతమట్టిదే! మీసం
దర్శన సల్లాపముల వలని సంతోష మనుభవించుటకే విచ్చే
సితిమి" (అని మేఘగంభీర ధ్వానముతోఁ బలికెను.)

కొన్ని నిముసములదనుక సభయంతయు నిశ్శబ్దముగ
నుండెను. పిదప, యూసుఫ్ ఖానుఁడతనిఁ జూచి,

“మాకు సంతోష మొసఁగునట్టి మీరాకకుఁ గారణమె యో యని సుల్తానువారు దెలియఁ గోరెదరు. సెలవిచ్చుటకు లున్న యెడల వినుటకు వారికెక్కువ కుతూహలము” అని ుందలించి, దాపున నిలుచున్న యొక్క సరదారునిఁ జూచి ావునకు నజరులు పెట్టి పంపివేయుటకై యతిరహస్యముగఁ ొన్ని మాటలు నుడివెను.

యాకూబుఖానుని కృషి దెలిసిన రఘునాథరావు, సుల్తాను గారినిజూచి, ‘ప్రభువా ! మీరాకను దెలియఁ గోరితిరి గదా, శేష మేమియును లేదు. భామినీ సుల్తాను లేవురిలో మీరలే ప్రసిద్ధులనియుఁ బ్రతాప వంతులనియు నిటీవలనే దెలిసికొం ిమి. ఢిల్లీపాదుషహాలకు మించిన వైభవము గలవారనియు గహింపఁగలిగితిమి ముందు వెన్కల మైత్రిని ఒడంబడికలను స్మరింపఁ జేయునట్టి మీగొప్ప దౌలతును గన్నులార దర్శించి చ్చునట్లు మా సార్వభౌములానతీయఁగా, వారి యాజ్ఞలను రసావహించి వచ్చినారము.

అట్లు హాటాహుటిని బైనమయిన మేము, ఈ విజాపుర మునకు నాలుగు క్రోశముల దూరమున నున్న రామపురము ందు నేఁ డరుణోదయవేళకువచ్చి విడిసినారము. ఈ యల్ప కార్యమునకు సైన్యము వారేల పురప్రవేశము చేయవలయు ని మా వెంట వచ్చిన దళముల నందే నిలిపి, కొందఱు పరిచరుల ో మే మీదివాణమునకు వచ్చి చేరితిమి.

అచ్చటనున్న సరదారులలో నొకరు,—‘మీరు సైన్య ములతో మా ఖిల్లామీఁది కెత్తివచ్చునట్టి యావశ్యకమే ుయు లేదే!

ఓహో, మీరు మాకు భయపడవలసినంత సంగతి యిప్ప డేమియుఁ దటస్థింపదు. మీకు రణసమగ్రములయిన సైన్య ములు పెక్కులు గలవనియు, సుదృఢములయిన ఖిల్లాలు పెక్కు లున్నవనియును మాకుఁ దెలియును.

వెంకోజీరావు——రావుగారు నిష్కారణముగా మాపైనలి నట్లున్నది.

రఘు——“అయ్యా, మాయలుక యనసెంత మాత్రము మా యేలికను సంతోష పెట్టుటకు మీరు ప్రయత్నింప న యును” అని తమప్రభువుల సంతకమును వహించిన య శ్రీముఖమును జూచెను. దానిని వెంకోజీరావు, అందుకొ దుబాసి (ద్విభాషి) చేతికొసఁగఁగా నతఁడు చదివి వినిపించెను దాని యభిప్రాయము——

“మీరు బిజాపూరు సింహాసన మధిష్ఠించిన పిదప గొంతకాలము దనుక మనలో నవిచ్ఛిన్నముగా మైత్రికొనసాగ చుండినది నిజమే. అయినను ప్రకృతము మేము, మీ ‘ఫర్వాకు రా’మైతిమి. ఇంతకుమున్ను మనలోఁ బైతృకముగా నేర్ప యుండిన యొడంబడికలును, ఇప్పటి మా రాయబారములును నిష్ప్రయోజకములని మీరు భావించినట్లు మాకుఁ దెలియ వచ్చెను. కావున నోర్పు బిగ్గపట్టి యుండుట కింక శక్యముగాదు అది కారణముగా——మీ విజాపురమును సంబంధించియున్న పరగణాలపై మూఁడు నెలల లూటీకిని, చౌతుపన్ను రాఁబ టకును మా సేనాపతి రఘునాథ రావుగారికి సర్వాధికా మొసఁగి, యాతనికి బాసటగా——ఫిరంగీదళముల కధినాథుఁడై క్రిస్టొ విడిఫిగరిడో” గారిని బాసటగా పంపియున్నాము. మి

లతును మీ ప్రజలసౌఖ్యమును గాపాడు కొనవలసినది మీ ర్తవ్యమని చిత్తగించినచో, కామానాయకుని రాయబారము నవధరించుటగాక మా సంస్థానమునకుఁ జేరి యుండిన రా గారి దుర్గమును సైతము మా స్వాధీనమునకు వదలి పెట్ట యుదును.”

యా.—(సుల్తాను కనుసన్న దెలిసి) అయ్యా, గొప్ప కార్యములు, అనాలోచితములుగ నిర్వహింపఁ బడవనుట మీకుఁ దెలిసిన యంశమే. వానినిగూర్చి పర్యాలోచించి మన యుభయ సంస్థానములకును మేలు గలుగునట్లు తీర్మానించుట కొకటి రెండు నెలలు పట్టునని కామానాయకునిగారితో నుడివియే యున్నాము. మాసంస్థాన మనుసరించిన కార్యగౌరవములనిర్వహణమునందు మీ రాయబారమును గూర్చి పర్యాలోచించుటకను అవకాశము కుదురలేదు.

రఘు.— ఓనయ్యా, మీయొక్కరికే యీక్షోభమనదరా? ప్రతి సంస్థానాధిపతికిని స్వీయ కార్యగౌరవములును రాజ్యపు సుఖదుఃఖములును గలవు. రాజ్య భారమననేమి? అది యట్లుండనిండు. మీసుఖదుఃఖములతో మాకేమిపని యము మాయొడయుల యాజ్ఞలను నెఱవేర్పవలసిన వారము. రాసార్వభౌములు సిద్ధసంకల్పులని మీకుఁ దెలియదా? కాఁబట్టి, మారాయలవారి యొక్కొక్కపలుకు నన్వర్థమయినది. వానిని జరితార్థముగాఁ జేయుటకు మావంటిసేవకు లెందఱో ఒరికిఁ గలరు. కావునసిందు మీరాలోచింపఁదగిన యంశము వియును లేవు. మాయొడయుల యానతులను బాలించెదరా?

యుద్ధమున కాయత్తపడెదరా? ఈ యంశముల యం మీరెదియవధరించినను మాకుఁ జింతలేదు.

పహో, రఘునాథరావు మాటలకు మహోగ్రుఁడై నిప్పుకలవలెఁ గన్నులు ప్రజ్వరిల్లఁగా ‘బళే; ఇంతగాలు చాల క్రొవ్విపోయిది! తగిన కొండను డీకొనుచున్నదే!’ అని ఘు ముగా నఱచిపలికెను. ఇంతలో రాజహర్మ్యమునందు నాలి గొందఱు సరదారులు రఘునాథరావును బొదువుకొనుటకు అక్షణమునందే, ‘సరి, మీవినాశమునకు మీరే కారణభూతు అనుచు నొఱనుండి ఖడ్గముదూసికొని తన కిరీటమువచ్చిన నల్లనవలీలగా నఱకివైచుచు మెఱపుమెఱసినట్లు రఘునాథరా వెలుపలి హజారమునకు వచ్చిచేరిపోయెను. అప్పటివారి పరిచరులగు నేకాంగవీరులు గొందఱుండిరి. వారును వెంటఁ జేరి యాలస్యముచేయక కోటను నిర్గమించి, ముశ్వారూఢులయి పోయి, ఇంతకుమున్న చెప్పియున్న రామపురము విడిసియున్న దమ స్కంధావారమును జేరఁగలిగిరి.

20-వ ప్రకరణము

సౌహార్దమహిమ

ఇంతకు మున్నొక ప్రకరణమునందుఁ గామానాయకుఁడు
...ందరిని జూచి భ్రమితుఁ డాయెనని యంటిమి గదా! సుంద
...ము వాని భ్రమకుఁ గారణము దెలిసికొని "మిత్రుఁడా ఇది
...మకుఁ దగిన సమయముగాదు; చాల బుద్ధి ప్రసన్నత నుప
...గింపవలసిన తరుణ మిది. మనము జాగుచేయక జాగరూకత
...గి చేయవలసియున్న కార్యము ముందున కెంతో గలదు.
...తకే మనము వహించు కార్యము శక్యమునకు మీఱియుం
...నని భావించెద. చెడిన సంగతి సరి దిద్దుట యనునది సాధా
... కార్యముగాదు, నెయ్యుఁడా! విజ్జలదేవి కింతకు మున్నే
...క తరుణమున వీరభద్రుని విషయమున జాగ్రత్త గలిగి
...ఁగవలయునని చెప్పియుంటిని. మనయెదుట నిట్లనూయి
... వలె నిలుచుండునట్టి యీ నీచుఁడే. ఈ వీరభద్రుఁడే యా
...వతీమణి బన్నములకుఁ గారణభూతుఁడు. వీఁడే విజ్జలదేవి
...నిన వర్తకునకు విక్రయింపఁ బడినదని యింతకు మున్న
...ప్పెను. అయ్యో, ఆ ప్రభ్వి యింతకే విజాపురము సుల్తానునకు
...శిగా విక్రయింపఁబడి యుండును. ఆ మానినీమణి మత
...నకు మహా విప్లవము సంభవించి యా బిడ తురకలలోఁ గలి
...టకు మున్నె మనమెంతో ప్రయత్నింపవలసియున్నది. మహా
...యత్నము చేయకయే మన కోర్కికి ఫలసిద్ధి గలుగదు.
...నఁగా, బిజాపూరు సుల్తాను, సామాన్యుఁడు గాఁడు; మహా

బలిష్ఠుఁడు. కావున బలములతో వానిని సాధించి మనకోర్కి కొనసాగించు కొనవచ్చుననిన సాధ్యముగాదు; సాధ్యమగు ననియె యనుకొందము. అట్టిచేతకుఁ జాలకాలము పట్టున అంతలోనెన్నికొంపలు మునుఁగ రాదు? నిష్ఫలావసానము కార్యసిద్ధికిచేయుమహాప్రయత్నములన్నియు వ్యర్థములే కదా!

"కాఁబట్టి, మిత్రుఁడా! మనమెట్టి ప్రయత్నములు చేసను, రహస్యముగఁ గొనసాగింపవలయును; అట్టికార్యవ నిర్విఘ్నముగఁ గొనసాగఁదలఁచితిమేని యీ మహాద్రోహి (వీరభద్రుని) కారాబద్ధునిఁ గావింపవలయును; వీనికి స్వేచ యొసఁగుట మనపనికి మనమే విఘ్నము దెచ్చి పెట్టికొను యగును అనికర్తవ్యాంశము విశదముగాఁ జెప్పెను.

ఇంతలోఁ బ్రాతఃకాలము దరిసెను. పక్షిగణములు శా గ్రములఁ గలకలధ్వానములు చేయఁ దొడఁగినవి. శీత తెమ్మె మనోహరముగా నంతటఁ బ్రసరింపఁ జొచ్చెను. దిక్కులన్నియు దెలివిగాంచి యుండఁగా, పూర్వదిగ్వధుమాత్ర మరుణారుణకా తులతోనే త్రోత్సవదాయిగా నెసఁగుచుండెను.

లోకమునకు నిశీథవలె కామానాయకాదుల డెందములు గాఢవ్యసనము గ్రమ్మియుండెను. అయ్యది ప్రకృతిమూ, సుంద వాణసములు సుందరియొక్క మంజులాలాప సుధాసేచనముచే దొలఁగి ప్రాతఃకాలశోభ కనువుగాఁ దేటందనమునే వహింప నవి యాయెను, చిత్త మొకభంగి స్వాస్థ్యమునొందఁగ గామానాయకుఁడు, వీరభద్రుని విషయమునఁ ద్ర్యంబకరావు నియోగించి, తక్షణమే యొకరేఖ వ్రాసి కొండము ద్దించి చేతి సఁగి విజయనగర రాష్ట్రమునకుఁ బంపివేసెను.

వీరభద్రుఁడాదినమే, కొండారెడ్డిగారియింట జరిగిన ఘోర
సంభవములకుఁ గారణభూతుఁడయినట్లు నేరము మోఁపఁబడి
దండనాధికారుల కప్పగింపఁబడెను. వాని విచారణ జరిగి శిక్ష
విధించునంతకు ముదగల్లునందే యుండునట్లు త్ర్యంబకరావు
సంకల్పించుకొనెను. కొండారెడ్డిగారికి రానురాను స్వస్థత గలు
గుచు వచ్చెను. ఆతని యుపచారముల కాభవనమునందే యెం
దఱో పరిచారకు లుండిరి.

సుందరియుఁ గామానాయకుఁడును మాఱువేసములధరించి
విజ్జలదేవిని గూర్చి బిజపురమునకే పయనమయిరి. పరివ్రా
జకయుఁ గొండారెడ్డిగారి కొఱకుఁ గొన్ని యౌషధము లొసఁగి
పథ్యపానములను గూర్చిన నియమముల నచటి వారితోఁ జెప్పి,
తానా యిరువురినిఁ గూడి బిజాపురమునకే పయనమాయెను.

21 వ ప్రకరణము.

రాజభక్తి.

ఇఁక బెల్గాము సంస్థానమును గూర్చి యించుక విచారి
తము. బెల్గాము రాణియగు విజ్జలదేవి సౌందర్యమునందు వలె
విద్యాబుద్ధులయందును రాజ్యపరిపాలనా పటుత్వమునందున
ప్రఖ్యాతి యనుటను గుఱించి యిదివఱకే ముచ్చటించి
యున్నాము. దాని ప్రజల కదిదేవీ యపరావతారంబుగనే సంభా
వితయగు చుండెను. దానియం దెల్లరకును మక్కువ యెక్కువ
గాన, దానిమాట నందఱును శిరసావహించుచుండిరి. ఆ సం
స్థానమునందు మఱియుందు రాజకీయోద్యోగులు, మహాప్రతిభా
శాలులు గను, రాజభక్తిదురంధరులుగను, సామర్థ్యవంతులు
గను నుండుటయు దాని పూర్వ పుణ్య పరిపాకమే య
వలయును.

రాణి, బెల్గామువదలి పయనమయినసంగతి మిగుల రహ
స్యమయినది. దాని ప్రధానామాత్యుఁడగు 'ఒడయర గండ'
కొక్కనికిఁ దప్పనితరులకు నెంతమాత్రము దెలియదు. విజ్జల
వికి నొడయరగండఁడు, బాహ్యప్రాణమనఁదగును. దేశము
సుఖస్థితియందు లేనప్పుడు, సాహసించి, పరివారము వాగ
లేకయే విజ్జలదేవి యొంటరిగఁ బయనముచేయుట యతని యు
ప్రాయమునకు నాదినుండి విరుద్ధముగానుండెను. విజ్జలదే
దృఢసంకల్ప; మిక్కిలిచాతుర్యముగలది; దానికి బుద్ధి ప్రసన్న
యెక్కువ; కావున, తానామె యుద్యమముల కడ్డము రారా

...యు, ప్రభ్వికి మీఱిపలుకుట సేవకునకు ధర్మముగాదనియుఁ ...లఁచి యామె బయలువెడలువేళ మిన్నకుండెను గాని యేవేళ కెట్టివిపత్తు సంభవించునోయను దిగులు పెంపున ముందుకంటె ...బ్బడిగా కార్యములయందు జాగరూకత వహించియుండెను.

ఈవేళకు విజ్జలదేవి బెల్గామునువదలి దాదాపుగా రెండు ...లలు ముగియవచ్చెను. విజ్జలదేవిని గూర్చిన యోగక్షేమములు గాని, యాబిడ పోబడిగాని యిదమిత్థమ్మని ఒడయరగండనికిఁ దెలియవచ్చినదిగాదు. దేవి పయనమయిన కొద్దిదినములకు నాఁధి ...సా నిధియ[illegible] దళపతి కొండఱు గూఢభటులను బంపియుండెను. ఆవేళ కారహస్యచారులును దేవి జాడగనుఁగొనలేక యే ...చ్చి చేరిపోయిరి. వారిలో నొకరిద్దఱు మాత్రము దేవి ముద ...ల్లు ప్రాంతముల సంచారము చేసినజాడ దెలియవచ్చె... ...డవి పనివినిరి. ఒడయరగండనికిప్పుడు దావమాఱిదాఁగినటు లాగాయెను: ఏమిచేయుటకును దోఁచలేదు. అటులుండియు నొక ...ధముగా గుండెయకు దిటవు దెచ్చుకొని, రాచకార్యములు ...ర్వహించుటకుఁ దగినవారిని నియమించి దేవిని గనిపట్టి రాజ్యమునకుఁ బిలుచుకొని వచ్చుటకై బయలువెడలెను.

ఆకాలమున బెల్గాము రాజ్యమునకు ఇరువదినేల యాశ్వికసైన్యముండెను. ఇందలి ప్రతివీరభటుఁడును నేకాంగవీరుఁడనక ...ప్పదు. ఈ దళము, నిర్భీకముగా గొప్ప మొనలను దాఁకి జెల్లాచెదరులుగఁ జెదరఁగొట్టి చెక్కుచెదరక శిబిరమునకు వచ్చి చేరునంతటి పటిమగలది. ఆ దళమునందలి చెఱిసగము భటులను మాఱువేసములూని యాయుధ సంపన్నులుగా నెవరికిని దెలియక వనవెన్నాడి వచ్చునట్లు దిట్టపఱచి, తానును మాఱు

వేసము వేసికొని యొడయరగండఁడు ముదగల్లును గూఱి పయనమయ్యెను.

దారిపొడుగున నెంత పరిశీలించి నప్పటికిని ఒడయరగండనికి విజ్జలదేవి జాడలు గానరావయ్యెను. [illegible] ప్రయాణముచేసి యుండినఁ గదా పో[illegible] లేర్పడును. అది యడ్డుదారులఁ బడి[illegible] ప్రవేశించియు సంచరించినది గావునఁ [illegible] లేదు. ఒడయరగండఁడు ముదగల్లును [illegible] సములదనుక విజ్జలదేవినిగూర్చిన సం[illegible] టముగా నుండెను.

ఒడయరగండఁడు ముదగల్లు చే[illegible] లనేకులు జాతరకు పోవువారివలెఁ జా[illegible] రింపఁగా, వీరభద్రుఁడు గొప్ప నేరము చేసి[illegible] రణ దినమది నైనట్లును దెలియవ[illegible] మూఁకలు గట్టి దివాణమునకుఁ బోవు[illegible] గొప్ప నేరము చేసియుండవలయు ననియు[illegible] రింపఁ బడునో, ఎట్టి దండన విధింపఁబడునో [illegible] యరగండఁడు సైతము విచారణస్థలమున[illegible]

దివాణమున జనులు క్రిక్కిరియుచుండి[illegible] డఁడు పెద్ద మనుష్యుఁడుగఁ గన్పట్టుటచేత. [illegible] లకు ఎలనే యాతనికి సైతమొక యా[illegible]

న్యాయస్థలమున [illegible]దిగా ద్య్రాంబక రావు నిలిచి తగ... జరుపఁ దొడఁగెను; తగిన సాక్ష్యములు చక్కఁగాఁ బలికిన... కొండారెడ్డిగారిని హత్యచేయుటకు సాహసించినట్లును బెల్గాము

మహారాణిగారిని బానిసవర్తకునకు విక్రయించినట్లును వాని
మీఁద నేరములు దేఁబడినవి. వీరభద్రుఁడు దానట్టి నేరములకు
సంబధింప లేదనియు, జయసింహుఁడను దొంగల నేటియు
[illegible] ర్కాయులను జేరి యీ ఘోరకార్యములకు సాహా
[illegible] బ్రమాణపూర్వకముగఁ జెప్పెను గాని, తుదకు,
[illegible] దానె మార్గప్రదర్శకుఁడగుట నొక విధముగా

[illegible] యగు వీరభద్రునిఁ జూచునప్పుడే న్యాయ
[illegible] న్యాయాధిపతికిఁ గోప మతిశయించి
[illegible] నకుఁ దన ప్రాణమిత్రుఁడగు మర్కా
[illegible] చెప్పు నదనున నింగలమున గుగ్గిలపుఁ
[illegible] నస్సు బగ్గునమండఁ జొచ్చినది. కాఁబట్టి
[illegible] గా వ్యవహారమును పెంచి విచారణ
[illegible] లనివాఁడై, బ్రదికి యున్నంతదనుకఁ గారా
[illegible] దండన విధించెను. బిజపూరు సామ్రా
[illegible] నేరములు చేసినవారిని గోవానగరముతోఁ
[illegible] యుండుఁ గైదు చేయుట వాడుక. కాఁబట్టి
[illegible] దిక్కుమాలి మొఱలిడుచున్న వీర
భద్రునిఁ [illegible] సిపోయిరి. న్యాయసభయుఁ గలిసెను.
[illegible] గిన దండనయే విధింపఁబడెనని సంతో
షించుచు నెక్కడిజను లక్కడ నానంద కోలాహలధ్వనులతోఁ
ఎటాపంచలయిరి. తన ప్రభ్వి దుస్థితి యిట్టిదని దెలియవచ్చిన
[illegible]

డునో మీరలే యూహింపుఁడు. వ్రాయుటకు మాకుఁ గలము
సాగలేదు; ఆంధ్రమున మాటలను జాలవు.

మూర్తీకరించిన ధైర్యసార మనఁదగిన యా యేకాంగ
వీరుఁడు, అక్షణమునఁ దొట్రువడినట్లు వాని జన్మమునందె
న్నఁడును గలఁత నొందియుండఁడు. హా! వాని యగాధహృద
యమున దుఃఖపూరము నిండి పొంగి పొరలినదేమో చెప్పఁ
జాలము. వాని నేత్రములనిండుగ నీరుచిప్పిలి యొక బాష్ప
బిందువు సైతము రాలెను. అక్కటా! దుఃఖించుట కది తరు
ణము గాదే! అయ్యో, వ్యసనసాగర నిమగ్నులగుట శూరని
ధుల లక్షణమును గాదే! కన్నీళులుగార్చుటయు గోసుగోడున
నేడ్చుటయునా కార్యానుకూలమునకుఁ దగిన పరికరములు?
ఒడయురగండఁడు జేలగాఁడు; ముందు వెనుక లాలోచింపక
తత్క్షణమే త్ర్యంబకరావు నొద్దకేఁగి యాతని చేతినిబట్టుకొని.—

"మిత్రుఁడా! ఔను, నీ విట్టి వాఁడవని నాకిదివఱకుఁ
దెలియకుండినప్పటికిని, నిన్నంతరంగ మిత్రుఁడనుటకుఁ దగిన
కారణమున్నది. నేను బెల్గాము రాణిగారి ప్రధానామాత్యుఁ
డను; ప్రధాన దళపతిని. ఒడయురగండఁడను నాబిరుద నామ
మును నీవు సైతము వినియే యుందువు. అనుగ్రహించి నీకుఁ
దెలిసియున్నంతవఱకును మా రాణిగారిని గూర్చిన సంగతులను
జెప్పియే తీరవలయును"

నెయ్యుఁడా! నేను పదివేలదళములతోఁ గృతప్రయత్నుఁ
డను గానే వచ్చియున్నాను. దేవిగారి విడుదలకొఱకు, జీవము లీ
బొందనున్నంతవఱకుఁ బిజాపురము కోటకొమ్మలపైఁ బడి యెట్లు
[illegible]

మహారాణిగారిని బానిసవర్తకునకు విక్రయించినట్లును వాని
మీఁద నేరములు దేఁబడినవి. వీరభద్రుఁడు దానట్టి నేరములకు
సంబధింప లేదనియు, జయసింహుఁడను దొంగల నేటియు
[illegible] జేరి యీ ఘోర కార్యములకు సాహా
[illegible] ప్రమాణపూర్వకముగఁ జెప్పెను గాని, తుదకు,
[illegible] డానే మార్గప్రదర్శకుఁడగుట నొక విధముగా
[illegible]
[illegible] వీరభద్రునిఁ జూచునప్పుడే న్యాయ
[illegible] న్యాయాధిపతికిఁ గోప మతిశయించి
[illegible] నకుఁ దన ప్రాణమిత్రుఁడగు మర్హా
[illegible] చెప్పు నదనున నింగలమున గుగ్గిలపుఁ
[illegible] నస్సు బగ్గునమండఁ జొచ్చినది. కాఁబట్టి
[illegible] గా వ్యవహారమును పెంచి విచారణ
[illegible] లేనివాఁడై, బ్రదికి యున్నంతదనుకఁ గారా
[illegible] దండన విధించెను. బిజాపూరు సామ్రా
[illegible] నేరములు చేసినవారిని గోవానగరముతోఁ
[illegible] యుండుఁ గైదుచేయుట వాడుక. కాఁబట్టి
[illegible] దిక్కుమాలి మొఱలిడుచున్న వీర
భద్రుని [illegible] సిపోయిరి. న్యాయసభయుఁ గలిసెను.
[illegible] తగిన దండనయే విధింపఁబడెనని సంతో
షించుచు నెక్కడిజను లక్కడ నానంద కోలాహలధ్వనులతోఁ
ఇటాపంచలయిరి. తన ప్రభ్వి దుస్థితి యిట్టిదని దెలియవచ్చిన
దప, పాఠకులారా! ఒడయరగండని హృదయస్థితియెట్లులుం

డునో మీరలే యూహింపుఁడు. వ్రాయుటకు మాకుఁ గలము
సాగలేదు; ఆంధ్రమున మాటలను జాలవు.

మూర్తీకరించిన ధైర్యసార మనఁదగిన యా యేకాంగ
వీరుఁడు, ఆక్షణమునఁ దొట్రుపడినట్లు వాని జన్మమునందె
న్నఁడును గలఁత నొందియుండఁడు. హా! వాని యగాధహృద
యమున దుఃఖపూరము నిండి పొంగి పొరలినదేమో చెప్పఁ
జాలము. వాని నేత్రములనిండుగ నీరుచిప్పిలి యొక బాష్ప
బిందువు సైతము రాలెను. అక్కటా! దుఃఖించుట కది తరు
ణము గాదే! అయ్యో, వ్యసనసాగర నిమగ్నులగుట శూరని
ధుల లక్షణమును గాదే! కన్నీళులుగార్చుటయు గోడుగోడున
నేడ్చుటయునా కార్యానుకూలమునకుఁ దగిన పరికరములు?
ఒడయరగండఁడు వెలగాఁడు; ముందు వెనుక లాలోచింపక
తత్క్షణమే త్ర్యంబకరావు నొద్దకేఁగి యాతని చేతినిబట్టుకొని.—

"మిత్రుఁడా! ఔను, నీ విట్టి వాఁడవని నా కిదివఱకుఁ
దెలియకుండి నప్పటికిని, నిన్నంతరంగ మిత్రుఁడనుటకుఁ దగిన
కారణమున్నది. నేను బెల్గాము రాణిగారి ప్రధానామాత్యుఁ
డను; ప్రధాన దళపతిని. ఒడయరగండఁడను నాబిరుద నామ
మును నీవు సైతము వినియే యుందువు. అనుగ్రహించి నీకుఁ
దెలిసియున్నంతవఱకును మా రాణిగారిని గూర్చిన సంగతులను
జెప్పియే తీరవలయును"

నెయ్యుఁడా! నేను పదివేలదళములతోఁ గృతప్రయత్నుఁ
డను గానే వచ్చియున్నాను. దేవిగారి విడుదలకొఱకు, జీవము లీ
బొందనున్నంతవఱకుఁ బిజాపురము కోటకొమ్మలపైఁ బడి యెట్లు
లాటాడెదనో నీవే చూడఁగలవు" అని నుడివెను. త్ర్యంబక

రాయఁడు, విజ్జలదేవి విడుదల కింతకుమున్నే కామానాయకుఁడేఁగియుండుటయు, సైన్యసహాయము నిమిత్తము కొండమరెడ్డి హుటాహుటిని విజయనగర రాష్ట్రమునకుఁ బోయియుండుటయును, మహా ద్రోహియగు వీరభద్రుని విచారణముకొఱకుఁ దాను ముదగల్లునందే నిలిచియుండుటయు లోనగు నంశములను దెలిపి యొడయరగండని యూఱట గొలిపెను. మఱియును, తా నుద్దేశించిన పని ముగియుటచేత, తాను సైతము కామానాయకునకుఁ దోడేఁగఁ దలఁచియుండుటయును త్ర్యంబకరావు దెలిపెను.

ఒడయరగండఁడు, నీతోడ నన్ను రానిచ్చుటకు ననుమతి నొసఁగవలయునని వేఁడఁగా, త్ర్యంబకరావతని రాకను సంతోషపూర్వకముగ నంగీకరించెను.

ఆ యిరువుర పూర్వమిత్రులు కొండారెడ్డిగారి గృహమున కేఁగి మాధ్యాహ్నిక భోజనముచేసి, పయనమునకుఁ గృతప్రయత్నులయిరి. ఇప్పటికిఁ గొండారెడ్డికి లేచునంతటి శక్తియల నడక పోయినను, కనులుదెఱచిచూచుటయుఁ జెప్పునది గ్రహించుటయు నలవడునంతటి స్థితికి వచ్చియుండెను. ఇఁక దినక్రమమున నాహారబలముచేత శరీరమునకు శక్తి యూఁఱవలసినదే యవశిష్టము. బెల్గామాశ్విక వీరులు సైతము రహస్య విధమునఁ దమ నాయకుని గాత్రమునకు నీడవలె వెన్నంటి యేఁగుచుండిరి.

22-వ ప్రకరణము

దొంగలయందును విశ్వాసము

పాఠకులారా! మన మీ సందర్భమున జయసింహునిఁ జరిత్రమించుక దెలిసికొనియుండుట యత్యావశ్యకము. ఆ కాలమున కళింగదేశముతోఁ జేరియున్న చిన్నచిన్న సంస్థానములు గొన్ని యుండినవి. వానిలోఁ బెక్కింటికి స్వేచ్ఛ యొనగూడి యుండెను. అందు,మాడుగు ననునదియు నొకటి; జయసింహుఁడు దానికిఁ బరిపాలకుఁడుగా నుండెను. ఆతఁడు బాహుబల సమగ్రుఁడై యెట్టి సార్వభౌమునిఁగాని చీరికిఁగొనక దనరారుచుండినవాఁడు.

శ్రీ కృష్ణదేవరాయలున్నటులుండి పూర్వదిగ్విజయమునకు దండయాత్ర వెడలిన యెడనున నా చక్రవర్తి సేనలను మార్కొని ఘోరముగా మూఁడుదివసములు భండనముచేసెను. ఎంతధైర్యముతో యుద్ధమాడి ప్రయోజనమేమి? పుట్టలనుండి చెదలు వెలువడునట్లు కృష్ణరాయని సైన్యములు పైఁ బైఁ వచ్చి క్రమ్ముచుండఁగా వాని యెదుట నాతని యల్పసైన్యమెంతకాలము నిలిచి పోరాడఁగలదు?

తన వీరభటులా సంకులయుద్ధమున వీరావేశ పరవశులయి ఘోరముగాఁ బోరి వీరశయన మలంకరింపఁగా, జయసింహుఁడు, మూఁడవ దివసపు యుద్ధానంతరము, హతశేషులగు విశ్వాసపాత్రులయిన కొందఱు వీరభటులతోఁ బలాయితుఁడయ్యెను.

అవ్విధముగా రాజ్యచ్యుతిగలిగి, కష్టపరంపరలకుఁ జిక్కి రివారము వారితో జయసింహుఁడు, పాటిపోవుచున్న కాలము ందే, వాని మార్గమధ్యమునందలి యొక నగరమున నున్న యొక ప్రభువు కౌమారితయగు సుందరి వానిని బెండ్లియాడెను. త్తుక బంటి దుఃఖమున మోకాలిబంటి సంతోష మనినట్లు ని కా కష్టకాలమున సుందరియొక్క సహవాసము, వానికిఁ చియుండిన దౌర్భాగ్యదుఃఖమున కుపశమనరూపముగా గుచుండె ననుట పొరపాటుగాదు. పాపము! ఆ యువతీ ణియు విసుఁగొందక, పాతకమునక వెనిమిటిచేయు కార్యముల కిని సహధర్మచారిణియగుచుండె ననుట పునరుక్తియ నే కదా!

ఆ తిరునఁ బ్రవాసమేఁగిన జయసింహ మన్నెసుల్తాను న పరివారమువారితో బిజపూరు విజయనగర సంస్థానముల ంతరమున నున్న యరణ్య ప్రదేశమును దనకు మంచికాల ు వచ్చునంతదాఁక వాసయోగ్యస్థలముగాఁ జేసికొనెను. ఆ రుణమునవాని యొద్ద నైదువందల భటులకుండిరి. వారికంద కు నాయకులుగా నార్గురిని నియమించి యుండెను. వారిలోఁ ముఖులుగా వీరప్ప వెంకన్నలు మెలఁగుచు యజమానుని నులను బొరపాటులేక నిర్వహించుచు వచ్చిరి.

ప్రబలుఁడయిన శత్రువును మార్కొనుటకు ధనమత్యంతా శ్యకమని దలఁచి, విధిలేక జయసింహుఁడు చోరవృత్తి కొడి ట్టవలసి వచ్చెను. అతఁడట్టి కృత్యమునకు సాహసించియున్నప్ప కిని జీవకారుణ్యములోన్నుగాఁగల యుద్గుణములు వానినుండి ొలఁగినవి గావు.

వానియుద్దేశము నెఱవేరుటకుఁ జాలినంత నిధియుఁ జేరెను దానిని గొని తానున్నతిని వహింపవలసిన కాలమునందే, వెన్న వడు కాలమునఁ గుండ పగిలె నన్నసామెత చొప్పున, వీరప్ప ప్రభుద్రోహియై, జయసింహుని పరివారము వారిని వా నిధిని దన స్వాధీనమునకుఁ దెచ్చుకొని, జయసింహు నేకాకి జేసి తరుమఁ గొట్టెను.

జయసింహున కక్కటా! కష్టములపైఁ గష్టములు సంప్రాప్తములయినవి. గోరుచుట్టపై రోఁకటిపోటన్నట్లు ప్రబలము యిన శత్రువొక్కెడపైఁ బడుచుండినను, వాఁడు, ధైర్యము తగాఁ గొనియున్నంతవఱకు నిర్జించుచువచ్చెను. సర్వదష్టమై భార్య చచ్చెను తనకుఁ గూర్చు ధర్మపత్ని కాలగతి నొందఁగా, న తన యభిప్రాయమునకు విరుద్ధముగా, విజ్జలదేవికి ముంగరమిచ్చి వేసినదను మిషపై దాని మోముచూడ నొల్లఁడాయెను; తాన దుష్కృత్యముల నార్జించిన సర్వస్వము నొడిసిపట్టుకొని వీరప్ప దన్నే కాకిని జేసి వదలెను. ఇంతకంటె వాని నలమటింపఁ గల కష్టము లెవ్వి?

ఇట్టి దుష్కాలమున సైతము శరీరమునకు నీడవలె, జయ సింహుని కనిపెట్టుకొని యుండి యాతని నాదరించుటకు విశ్వాస పాత్రుఁడగు నొక ప్రాణిని, ఈశ్వరుఁ డాతని కనుగ్రహింపక పోఁ లేదు. వాఁడే వెంకన్న దండనాథుఁడు.

జయసింహుఁ డిప్పుడు తన కొంటెతావును వదలి ముదగల్లు ప్రాంతాటవులఁ జేరెను. అచ్చట, నూర్గురయిన నాయ మునకు, విజ్జలదేవిని విక్రయించుటచే లభించిన ధనమువలనన వానియొద్ద గొందఱుభటులు చేరఁగలిగిరి. ఇంతలో వీరప్పకును

జయసింహుని తోఁటిభటులకును గలఁత యేర్పడఁగా, వారు వీరప్పను దరుమఁగొట్టి తోఁటినిధితోఁడవచ్చి జయసింహునిఁ జేరికొనిరి. జయసింహుఁ డున్నతస్థితికి రాఁగలఁడను నూహకుఁ గొన్ని కారణము లేర్పడెను. ఈయత్యల్పకాలముననే జయసింహునియొద్ద రెండువందల గుఱ్ఱములును వేవురుభటులును జేరుట కవకాశముగలిగెను.

23-వ ప్రకరణము.

సౌందర్యవతి రాక యందేదో మర్మమున్నది

తదనంతరము, బిజాపురపు టంతఃపురమునంగల సంగతులకు మరలుదము. ఖాందు బీబీయును విజ్జలదేవియును, ఖోజ యెవరినిగూర్చిన సంగతిని బట్టించుకొని వచ్చునో యని మిగుల పూనిక గలిగి నిరీక్షించుచుండిరి.

అంతలో నా ఖోజాయును నచటికి వచ్చి ఖాందు బీబీ వినయముతో సలాములు సమర్పించెను. పిదప, "అమ్మా, రాణిగారూ! మీదాపునఁ గూరుచుండిన యీ రాణిగారియొక్క చెలికత్తెయఁట: ఆమె మీ దర్శనముచేయవలయునని కోరుచున్నది. తన యజమానురాలియందలి భక్తివిశేషముచేతఁ దొల్లిటివలెనే దానిచ్చట నూడిగముచేయవచ్చినట్లు చెప్పుచున్నది. మీయుత్తరు వయినయెడల నాపడుచును బిలుచుకొని వచ్చెదను" అనెను.

ఆమాటలు వినునప్పుడు విజ్జలదేవికిఁ గొంత ధైర్యము తోఁచెననియే చెప్పవలయును. 'హా! ఈశ్వరుఁడు నన్ను బొత్తిగఁ జేవదలలేదు; ఇందేదో కారణోపాయమున్నట్లు తోఁచుచున్నది. అయ్యో, దానిని రావించుకొనుటకు నాకిచ్చట నధికారమున్నదో లేదో తెలియకున్నదే అని విజ్జలదేవి కొంత తొట్రిల్లెను'

ఖాం.—అమ్మా, విజ్జలదేవి! నీ తలంపు నాకుఁ దెలియవచ్చుచున్నది. అన్యులను మన యున్నెడకు రావించుటకు రా

మాతగారి యనుమతి కావలయును. ఆమెయొద్దకు నేనే పోయి యుత్తరువు పొంది వచ్చెదను. ... ... ఇందు మఱియొకవిశేషము గలదు, వినుము. నీచెలికత్తె యొకతడవ కీ యంతఃపురమును బ్రవేశించినచో దాని యాయువున్నంతదనుక వెలుపలికిఁ బోవ రాదు. ఇను నీనిబంధన కొప్పుకొనునా యనుట దెలిసికొన వలసి యున్నది.

యజమానురాలి యభిప్రాయము గ్రహించి, యంతఃపురపుఁ బెద్దఖోజా వచ్చియున్నచేడియ సమ్మతి దెలియఁగోరి యచ్చోటువాసెను. అంతలో, ఖాదుబీబీయు నచ్చోటువదలి క్రొత్తగావచ్చిన యింతిని రావించుకొనుట కనుమతి వేడ రాజపుత్రి యున్నయెడకుఁ బోయి పదినిమిషములలో మరలి వచ్చెను ఆవేళకు వెలుపలికిఁ బోయియున్న పెద్దఖోజాయును వచ్చిచేరెను.

ఖో.—రాణిగారా! ఆ చేడియ నేనడిగిన నిబంధనలకన్నిటికిని సమ్మతించినది. కావునఁ బిలుచుకొనియే వచ్చిచేరితిని.

వి.—సరి, అటులయినదానిని మాయొద్దకుఁ దెచ్చివదలుము.

ఆ తరుణమున ఖాదుబీబీ విజ్జలదేవినిజూచి, "అమ్మా! నీక్రొత్తచేడియ వచ్చి చేరుటచేత నీవు దానితో సంభాషింప వలసిన యంతరంగవిషయములు పెక్కులుండవచ్చును. పానకమునందలి పుడకవలె నట్టి సమయములయందు నేనుండుట దగదు. నేనిప్పటికి సెలవుపుచ్చుకొని మాపటికివచ్చి నీతో సంభాషించెదను" అని దానిని కౌఁగిలించికొని గారవించి యాచోటు వదలి తన యంతిపురమును జేరెను.

తన యెడల నెంతయో ప్రేమయుంచి, తెలిసిదెలిసి కూ
మునఁ బడునట్లు, కఠినములయిన నిబంధనలకు లొంగి, త
కీశ్వరుఁ డనుగ్రహించియున్న స్వేచ్ఛను సైతము నిరాకరిం
తన కొలువుకు వచ్చియుండు యువతి యెవతెయో యని మిగుల గలవరముతో దాని రాకనే విజ్జలదేవి నిరీక్షించుచుండినది.
అటులు విజ్జలదేవి కెదుట వచ్చినిలుచుండిన యువతీమణి ల్ల
శరీరచ్ఛాయ గలది. కొంచెము పలుచగాను నెత్తుగాను ను
డెను. ఆహా! దాని సౌందర్యము లోకాద్భుతమైనది. దాని
దానెప్పుడో చూచియుండునట్లు, విజ్జలదేవి మదికిఁ బొడకట్టె
గాని, మఱేమియు దాని హృదయమున కప్పుడు స్ఫురింపలేదు.

విజ్జలదేవి యా వచ్చినపడుచును జూచి, "ఓ సౌంద
వతీ! నీ రాకయం దేదో మర్మమున్నట్లు గన్పట్టుచున్నది.
నీవెవతెవు? త్వరగా చెప్పుము" అని పలికెను.

ఆ సౌందర్యవతి, చుట్టుప్రక్కలకుఁ జూపునిగిడ్చి అం
వా రెవ్వరును దాపున లేక యుండుటను గ్రహించి, మెల్ల
మధుర కంఠధ్వానముతో, "అమ్మా! నేను పరివ్రాజిక శిష్యు
రాలను. ఆమె యాజ్ఞమైని నిచటికి వచ్చిచేరితిని" అనెను.

వి—అక్కటా! ఘోరనరకప్రాయమయిన యీ స్థలము
నుండి తప్పించుకొనుట కేదైనను మార్గముండునా? అటులున్న
ముందుగఁ జెప్పుము. తక్కిన సంగతులను పిదప మాటలా
కొందము. ఈశ్వరానుగ్రహమున దీని నుండి తప్పించుకొనుట
వీలుగలిగెనా మేలాయెను. అట్టి భాగ్యమునకు నోచుకొనకున్న
నా, శరీరము వదలుటకే సంకల్పించుకొంటిని; గాని యీ
తికి నే నెంతయు లొంగను; చిత్తమున కించుకంతయు స్వాస్థ్యో

...కి డోలాందోళన మొందుచున్నది. అక్కటా! యేమిచేయు ...నను హితముగాని యూఱటగాని పలుకు వారొక్కరును ...ంకిచట లేరు. అమ్మా, జాగుచేయక నీవు వచ్చినపనినిగూర్చి ...లుపుము; నాకు నెమ్మది నొసగుము.

సౌందర్యవతి—'అమ్మా, మీరు తప్పించుకొనుటకు మా ...ము గలదు. అయినను, ఆ విధాన మొక్క మాటతోఁ జెప్ప ...కుఁ గాదు; కొంత యోర్చియుండుఁడు; సావకాశముగఁ ...ప్పెదను.

మహోగ్రంబుగను ఘోరతమంబుగను నేర్పడుచున్న ...నదహనమునకుఁ జిక్కిన వనమునందలి మృదులలతావితాన ...ముపై నమృతంపువాన గురిసినట్లు, గాఢ వ్యసనమునకుఁ జిక్కి ...రితపించుచున్న విజ్జలదేవి డెందమునకు సౌందర్యవతియొక్క ...లుకులు సొంపుప్పతిలఁ జేసె ననుట వింతగాదు గదా! "ఈశ్వ ...ఁడు నన్నెప్పుడును జేనదలఁడు; ఈశ్వరుని నమ్మినవారి కెన్నఁ ...కిని జేటు గలిగినట లేదు" అని విజ్జలదేవి నిర్మలహృదయయయి ...లజ్జ తాపూర్వకముగ నీశ్వరధ్యానము చేసెను.

పిదప, విజ్జలదేవి తనకుఁ జేడియగా వచ్చియున్న సౌందర్య ...తిని జూచి, అమ్మా! ఇంక నీవు, పరివ్రాజికకు నేనిచ్చట ...ంను జాడ దెలియవచ్చుటకుఁ గారణమును, నీకుఁ దెలిసి ...ండినచో ముదగల్లునందలి నా విషయమునఁ బుత్రికా ...త్సల్యము వహించియుండిన కొండారెడ్డిగారి యొక్కయు ... ప్రియతములయిన కామానాయకునిగారి యొక్కయుఁ ...శలములను దెలుపవలయునని కోరెను.

సౌం—మహారాజ్ఞీ! గొప్పయాపద సంభవించెను: ధైర్యముతో వినుఁడు. అయ్యో, వృద్ధులయిన కొండారెడ్డిగారిని ధూర్తుఁడెవఁడో మృతప్రాయునిగా మర్దించెను.

ఆతని యాపదను గూర్చి వినఁగానే విజ్జలదేవి పిడుగుపడిన దానిని బోలి హా, యని కంటనీరు చిప్పిలుచుండఁగా నిట్టూర్పు నిగిడ్చి "అయ్యో, నాయెడలఁ బుత్రికాప్రేమను వహించిన ఘనున కట్టియాపదయా ఘటిల్ల వలయును?" అని పరితపించెను.

సౌం.—మా కెక్కువ సంగతియుఁ దెలియదు; విచారించుట కవకాశము సైతము లభింపలేదు. వారు మృతకల్పులుగ నెత్తురులు గ్రక్కుచు పడియున్న చోటికి దాపుగా సింహభద్రుఁడు నిలిచియుండినాఁడట. వాని యుడుపులయందు నెత్తురు మఱకలు సైతము గన్పట్టినవట. వాఁ డా సందర్భమున నెట్లో బొంకి తప్పించుకొనఁగలిగెను గాని మఱియొక సందర్భమునఁ దగిలి యాపరాధిగా నధికారుల కొప్పగింపఁబడినాఁడు; ఈవేళకుఁ వాని విచారణ దీఱి కారాగృహమున బడియుండునని నమ్మెదను. కంఠగత జీవుఁడుగాఁ గొండారెడ్డిగా రుండినప్పుడే తెల్సి ఆతఁ డున్నచోటికి నేనును బరివ్రాజికయుఁ బోయిచేరితిమి. ఆ మహనీయురాలగు యోగినిగారి సామర్థ్యబలమునఁ గొండారెడ్డిగారికిఁ బోయినప్రాణములు బొందిని జేరఁగలిగెను. ఈవేళ కాతని శరీరస్థితియును గొంత నెమ్మదికి వచ్చియుండునని నమ్మెదను. కామానాయకుఁడుగారు, తనమిత్రులిరువురితోఁ గొండమరెడ్డిని సందేశమొసఁగి రాయలయొద్దకు పంపి త్ర్యంబకరావును సింహభద్రుని విచారణము జరుపుటకు ముదగల్లునందే నిలిపి, తానొక్కఁడ నీ విడుదలను బరమార్థముగఁ దలఁచి మా వెంటఁ బయ...

సయ్యెను. ఇప్పుడాతఁడు, ఈ నగరపుకెల్లయొద్ద మాఱువేస
ముతో మెలఁగుచున్నాఁడు. పరివ్రాజిక యీ నగరమునందే
నకు నెయ్యుఁడైన యొక సంపన్నునియింట బసచేసి యున్నది.
గారి యానతిచొప్పునసే, రాణీ! నేను మీసన్నిధానమును జేరఁ
లిగితిని.

విజ్జలదేవికి దాని మాటలను వినఁగానే మాటల కలవిగా
శ్వాసము పుట్టెను, అంత నా సౌందర్యవతిని జూచి, 'నీవు
న్ను రక్షించుపాంటు శరీరము తృణప్రాయముగఁ దలఁచి
చ్చేసిన దానవు' నిన్ను సాక్షాద్దేవ్య పరావతారముగా భావిం
కదను. నీవు దలఁచి వచ్చిన పని చేకూడివచ్చినను సరే, కాక
పోయినను సరియే నా కొఱకు నిర్వ్యాజముగ నీ పగపఱచిన
గాంఘను నా జీవములున్నంత దనుక మఱచువానను గాను.
వు, యోగ్యతయం దొక తెనుఁ జేడియుగా నుండు దానవు గావని
కు స్పష్టముగాఁ దెలియుచున్నది. కాఁబట్టి, నీవిఁక నాకుఁ
ల్యమైన గౌరవము నే యనుభవింపవలసిన దానవు.

సౌం—"అమ్మా, చాటుమాటలేల ? మీరు మహా
ణిగా నగుట నాకుఁ జక్కఁగాఁ దెలియును. అటులుండఁబట్టి,
కు దాసిగా నుండుటవలన నా యోగ్యతకు నెంతమాత్రము
లినము గలుగఁజాలదు. ఇంతేగాక, ఇచ్చట నేను మీదాసి
నివలనే కొంత దొలఁగి నిలుచుండుట మంచిది" అని చెప్పి
గించునంతలోనే యందలి చేడియ లిరువురచ్చటికి వచ్చి చేరిరి.
ఁబట్టి యా దినమంతయు నింతకంటె నెక్కువ సంగతులను
టలాడుటకు సౌందర్యవతికిఁ దగినసమయమనుకూలింప లేదు.

24-వ ప్రకరణము.

దుర్వ్యవసాయ ఫలము

ఇఁక వీరభద్రుని గూర్చి యించుక విచారింతము. వాఁడ
పై నేరము చాటింపఁబడుటకుఁ బూర్వము న్యాయాధిపతిని జూ
అయ్యా, మన్నింపవలయును; ఈశ్వరుఁడెఱుఁగ నేనెట్టియపరా
మును జేయలేదు; నన్నేల హింసించెదరు" అని దీనాతిదీనములగ
పలుకులతోఁ బరితాపకరముగ న్యాయాధ్యక్షుని వేఁడుకొనెను.

న్యా—కటకటా! ఇంతటి సౌందర్యవంతుని నా కార
బద్ధునిగాఁ జేయుట! వీని యపరాధ మెట్టిదో? అని పలుకునప్పుడ
ఆకొలువునం దుండిన కొత్వాలు లేచి యిట్లు సాక్ష్యము పలుక
వాఁడాయెను.

"మహాప్రభు! చిత్తగింపవలయును. మన రాజాంగనువా
యానతిచొప్పున మన ప్రజలకు సర్వదా క్షోభ గలిగించుచున్న
జయసింహునిఁ బట్టుటకు నా పరివారము వారితోఁ బ్రయత్ని
చుచుంటిని. మా కనుప్రామి నాఁ డెట్లో మెలఁగుచున్నాఁడ
తమయెదుట నిలుచున్న యీ యౌవనవంతుఁడు జయసింహు
పరివారమునఁ జేరినవాఁడు. వీఁడు, ఇటీవలనిందలి కొండారెడ్డిగా
గృహమున నడికిరేయిని ప్రవేశించి, ఆతని ధనమంతయు గొ
కొట్టి ఆతనియింటికి విందుగావచ్చియున్న విజ్జలదేవియనుసౌ
వతిని బట్టుకొనిపోయి దాసినసత్తముల కమ్మెను. ఆయింటి య
మానుని మృతప్రాయునిగా మర్దించెను. దైవబలమున నాతఁ
బ్రదుకఁగలిగెను గాని వీని మర్దనలకుఁ బాపమావృద్ధు చా

లసినవాఁడే! మహాప్రభు! ఇన్ని యపరాధములను వీఁడే యసింహునకుఁ బరికరముగా నుండి యాచరించినాఁ డను కుఁ బ్రబలములయిన సాక్ష్యము లున్నవి.

న్యా.—అటులయిన దొంగలకు మేటియైన జయసింహుఁ బ్రాంతములయందే నడయాడుచున్నాఁడని యూహించెదను.

కో.—"ఔను, మహాప్రభు! తమ రానతియిచ్చినట్లే మ్మొదను. నిన్నటిదిన మొకవింత దెలియవచ్చెను ఈ వీర [illegible] చిక్కుటచేత, వీని యజమానుఁడైన జయసిం హుఁడు సైత మీ ప్రాంతములనే దిరుగులాడుచుండవలయు ని యూహించి యిరువదియైదుగురు వీరభటులతో బయలు డలి, యీ పురమునకు వెలుపలను లోపలను నిర్గమదుర్గమ దేశములయందంతటను జుట్టిచుట్టి వచ్చితిని. వాని జాడయే చరింపలేదు. పిదప నపరాహ్ణము మూఁడుగంటలవేళకు రల నగరమువెలుపల తిరుగఁ దొడఁగితిమి. తూర్పుదెసగా డవిలోఁ గొంతదవ్వు సైతము పోతిమి.

అచ్చటనుండిన యొకవృక్షమూలమున నొకపురుషుఁడు రుచుండి యుండెను. వానిని జూచినప్పుడే మిగుల బరితాప మైన స్థితియందుండునట్లు గానవచ్చెను. వాఁడు మమ్ముఁ డఁగానే చాల భయపడి గడగడ వడఁకెను. మేము మహావారి రు బంటులనుట వానికిఁ దెలియరాఁగా నించుక భయముదీఱి మ్మది చెందెను. పిదప వాఁడు గుండియకు దిటవు దెచ్చుకొని న సంగతినిఁ గూర్చి మాతో మొఱపెట్టుకొనఁ దొడఁగెను. ఁడు, జయసింహునితో విరోధించి యేకాకియై యన్నపాన

ములకులేక యీ యడవిలో తన్నాదరించువారు లేమిచే నొంటరిగఁ బడియుండునట్లు చెప్పెను.

"ఓరీ, ఇప్పుడు జయసింహుఁడును వాని పరివారమువారును నెచట దాఁగియున్నారని?" అని ప్రశ్నించితిని; అందులకువాఁడు

"అయ్యా, ఇప్పుడాదౌర్భాగ్యులీప్రాంతములందు లేరనియే యూహింపవలసియున్నది. ఏలనఁగా—విజయనగరపు రాజాంగము వారును, ఇమాంషాహీ, నిజాంషాహీ, బేరీద్‌షాహీ రాజాంగములవారును జయసింహుని శిరము నఱికి దెచ్చువారికి 60,000 ల వరహాలు బహుమతి చేయునట్లు [illegible] న్నారు. ఈ రాజాంగములవారును వానిని బట్టుట[illegible] త్నములు చేయుచుండుట వానికిఁ జక్కఁగా [illegible] కాఁబట్టి, వానికీ ప్రదేశమును జుట్టుప్రక్కలనున్న [illegible]లును క్షేమప్రదములు గావు" అనెను.

న్యా.—సరి, అటులయిన వాఁడు సైత[illegible] హుని పరివారములోని వాఁడుగానే యుండవలయును. వాఁడిప్పుడు మీ యధీనమునందుండువాఁడా?

కో.—మహాప్రభూ! వానియెడల చోరచిహ్నములు గానరాక పోవుటచే సాధారణముగా వాని నొక బాటసారి యనియు జయసింహునకుఁ జిక్కి దోపుడువోయినవాఁ డనియు భావించితిమి. కాఁబట్టి, వానిని ఖైదిగాఁ బట్టుకొనలేదు. అయినను వాఁడు, జయసింహునిఁ దనకుఁ దెలిసియుండునట్లును తన పేరు వీరప్పయనియును, వానిపరివారము వారిలో వీరభద్రుఁ డనెడి పేరివాఁ డొకఁడుండినట్లును జెప్పెను. మే మంతట వానిని వదలి, ముందునకుఁ బదియడుగు లుంచితిమి. ఇంతలో, దేవరకుఁ

ోఁచిన సందియమే మాకును దోఁచఁగా, మరల వాఁడున్న కోటికి మరలితిమి. ఇంతలో వాఁడు పలాయితుఁడాయెను. ఎంత వెదకియుఁ దొరకఁడాయెను. వీరప్ప చెప్పిన వీరభద్రుఁడు వాఁడేయనుటకు సందేహ మెంతమాత్రము లేదు.

కొత్త్వా లిట్లు పలుకుచుండఁగా—వీరభద్రుఁడు. న్యాయాధిపతి మ్రోలఁ జాగిలఁబడి, "అయ్యా, జయసింహుఁ డను వాఁడు దొంగలకు ఱేఁడు. వాఁడును మర్కాయరు అనువాఁడును జేరియే యీ యపరాధ మాచరించిరి. కాని వారిని నే నెప్పుడును జూచియుండ లేదు; నే నెంతమాత్ర మపరాధిని గాను; వీరు నిష్కారణముగా నాపై లేని నేరములను స్థాపించెదరు" అనెను.

వీరభద్రుని మాటలను విన్న న్యాయాధిపతి గొత్త్వాలును జూచి, "నీవు వీనిమాటలయం దెంతమాత్రము విశ్వాసముంచెదవు?" అని ప్రశ్నించెను. అందులకుఁ గొత్త్వాలు —

"మహాప్రభు! నాకు వీని మాటలయం దావంతయు నమ్మకము లేదు. వీఁడీ నేరములు దనకు సంబంధించినవి గావనుటకు సరియైన కారణములు చెప్పలేదు; ఇంతేగాక, వీఁ డెన్ని యుపరాధములను జేసిన వాఁడనుటకు సరియైన సాక్ష్యములులున్నవి" అనెను.

న్యా.—సరి, సరి; వీఁడు జయసింహుని పరివారమునఁ జేరినవాఁ డనియే నాకు స్పష్టమగుచున్నది.

ఆ న్యాయాధిపతి మాటలు వినఁగానే శిరముపైఁ బిడుగు వ్రాలిన వానిని బోలి వీరభద్రుఁడు త్రుళ్లిపడి 'హా' యని ప్రలాపింపఁ దొడఁగెను. న్యాయాధిపతిని జూచి, 'ప్రభువా! నేను,

ఈశ్వరుఁ డెఱుఁగఁ జెప్పెదను, నిరపరాధిని, నిరపరాధిని, ముమ్మాటికిని నిరపరాధిని, అని పలవరించెను.

న్యా—ఛీ! నోరుమూయుము. న్యాయపక్షమున నిలిచి పరికించినయెడల నీకు మరణదండనయే విధింపవలయును. అటులుండియు, నీ యౌవనమునుగూర్చి కనికరించి, జీవములున్నంతవఱకు కారాగృహశిక్ష విధించెదము" అని, కొత్త్వాలు వంకకు జూపు మరల్చి—

"వీఁడు దుర్మార్గులయిన దొంగలమూకను జేరినవాఁడు గావున వీనిని, విజయనగరపు వేగులవాఁడయిన 'జేకబు' అనెడు బుడుతకీచుని (పోర్చుగీజును) వైచియున్న చెఱసాలకుఁ బంపుఁడు" అని తీర్మానించెను.

వెంటనే యా భటులు వీరభద్రునిఁ బట్టుకొనిపోయి, తగి యేర్పాటులతో గోవానగరమునందలి ఱాతికోట చెఱకుఁ బం వేసిరి.

హూటాహుటిని బయనముచేసి బిజాపూరు వీరభటులును వీరభద్రుఁడును గోవానగరమును జేరిరి. అచట గట్టులలో నొదానిపై దృఢముగఁ గట్టియున్న ఱాతికోటకా భటులు వానిఁ బిలుచుకొని పోయిరి. ఆ కోటను బ్రవేశించునప్పుడు మిగుల చిన్నదిగా నున్న సోపానముల నెక్కవలయును. అట్టిమెట్లు నైదు వందలదనుక నెక్కఁగానే కోటయొక్క ద్వారబంధ మందున అచ్చట సిద్ధముగా మందుగుండులు గట్టింపబడియున్న ఫిరంగి యొకటి యుండెను, ఆ ద్వారబంధమును బ్రవేశించి ముందుకి సాగిపోవువారయిరి. అచ్చట విశాలమయిన యాయుధశాల యొకటి కలదు. గస్తుతిరుగు వీరభటుల కనువైన గదులును, వా

గాఁపురము చేయుటకైన ప్రత్యేకములైన గదులును బెక్కు-లుండినవి. ఆ ప్రదేశమునుగూడ దాఁటి లోనికిఁబోయిరి. అచ్చట విశాలమయిన ముంగిలి యొకటి గానవచ్చెను. అచటి నుండి ఱాతి సోపానముల నెక్కి పైయుప్పరిగ కాభటులు వీరభద్రునిఁ బిలుచుకొని పోయిరి. అచ్చట మిగుల దళముగానున్న మరొకమయ కవాటమును దెరచి, వీరభద్రుని లోపలఁద్రోసి, తొల్లిటివలెనే యా యినుపతలుపు మూసి గొళ్లెముపెట్టి వెడలి పోయిరి.

౨౫-వ ప్రకరణము

సౌందర్యవతి కాలపాశములకుఁ జిక్కెను.

బిజాపురపు టంతఃపురమును విజ్జలదేవిచేరి దాదాపుగ నలువదియైదు దినములాయెను. అది తన నిర్గమోపాయమున గూర్చి, సౌందర్యవతితో నాలోచించుట కొక్కనిముసమయి నవకాశము లభింపలేదు. సర్వదాయందలి చేడియలు, యన్నుల మిన్నపైఁగన్ను వెట్టియే యుండిరి. వారు, సందేహాస దగా మొట్టమొదట విజ్జలదేవిని గలపోయుచు వచ్చిరిగాని, వా సందియము రానురాను సూర్యకిరణములకుఁ బొగమంచువలె బటాపంచలయ్యెను. అట్టియదనున సౌందర్యవతితోఁ దన్ను గూర్చి సంభాషించుట కించుక యవకాశము విజ్జలదేవికి లభి చెను. ఏదో కార్యగౌరవమును వహించి చేడియలందఱుఁ మెలఁగుచుండిరి. విజ్జలదేవి దాపున వింత యింతులెవ్వరును లేర అత్తరుణమున సౌందర్యవతియు విజ్జలదేవియుఁ దమయంతరం ములయందే యింతదనుక నిమిడియున్న విషయములను గూ సంభాషింపఁ దొడఁగిరి'

వి.—నెయ్యురాలా! నా విడుదలకొఱకు నీవు దలఁ యున్న యేర్పాటును గూర్చి యిప్పుడు చెప్పవచ్చును గదా!

సౌం.—రాజ్ఞీ, ఇంతకుము న్నొకప్పుడు మీరు నాత నేమిచెప్పియుంటిరో జ్ఞప్తికిఁదెచ్చుకొనుఁడు. 'ఈ చోట నా విడుదలగలుగకపోయినచో శరీరమువదలి పెట్టెదను' అని నుఁ యుండలేదా?

వి.—ఔను, ఇప్పటికిఁ గూడ నేనాలాగే చెప్పుదును. ఇందుండి తప్పించుకొనుటకు మార్గమేర్పడక పోయినయెడల ప్రాణములనైనను బరిత్యజింతునే గాని యెప్పటికిని నీతురుష్క ప్రభువున కుంపుడుకత్తెను గాలేను. నీవేల యీమాటను బ్రస్తావించితివి ?

సౌం.—ఏలనఁగా, నేను జెప్పఁబోవునట్టి యేర్పాటునకును మీరు చేసికొనియున్న సంకల్పమునకును నొకవిధమైన యైకమత్యము గలుగుచున్నది.

వి.—(మిక్కిలి యాశ్చర్యమును భ్రామికమును గలదియై) నీ పలుకులు నాకుఁ గలవరము పెంచుచున్నవేగాని విధానమెట్టిది యని స్పష్టపఱుపలేదు; వివరముగా చెప్పుము.

సౌం.—అమ్మా! మీరు పీనుఁగుగానే యీచోటినుండి నిర్గమింపవలసియున్నది. ఒకపీనుఁగునకుఁ జేయవలసిన ప్రేతకర్మలన్నియును మీశరీరమునకును జేయవలయును. పీనుఁగై మీరొక బోషాణములో నుంచఁబడియే యీచోటినుండి వెలుపలికి నిర్గమింపవలెను.

ఆ మాటలను వినఁగానే విజ్జలదేవికి హృదయము పై కుఱుగుపడి నట్లాయెను. ఇందేదో కృత్రిమమున్నదని యది భావించినది. అంతట నదియేమియుఁ జెప్పక సౌందర్యవతి మోముపై నొకమాటు ప్రకాశముగఁ దన చూడ్కినిగిడ్చెను.

సౌందర్యవతి, విజ్జలదేవి యొక్క హృదయము గనుఁగొన్నదై "మహారాజ్ఞి, మనస్సునందు సందియమునకుఁ జోటీయకుఁడు. మీకపకరించుటవలన నాకుఁ గలుగఁబోవు ప్రయోజనమేమి? అట్లుకాదనెదరా, పరివ్రాజికగారికి మాత్రమేమి

లాభము గలుగఁ గలదు? ఆ యోగినిగారు మీవిషయమున దలఁచియున్న యేర్పాటును విశదముగాఁ జెప్పితినేని మీమదికే యంతయు విశదము గాఁగలదు; వినుఁడు చెప్పెదను.

"పరివ్రాజిక, నాకు నొకవిధమయిన భస్మమొసఁగియున్నది. అందొక వరిగింజయంత మెత్తి దేనియందైనను గలిపి త్రాఁగినయెడల శరీరమును గాఢనిద్ర గ్రమ్మును. అది త్రాఁగిన ప్రాణి కెట్టి శ్రమయు గోచరింపదుగాని, చూచువారందఱకు పీనుఁగుగానే కన్పట్టును. ఇదియే యా యౌషధమునందలి యుత్కృష్ట గుణము. ఎట్టి యాయుర్వేదనిపుణులు కళేబరమును బరిశోధించినప్పటికిని జీవకళ దెలియరాదు; మరణమునకివి కారణములనుటయు గోచరింపదు. విషప్రయోగముచేఁ జచ్చినట్టి చిహ్నము లెంతయుఁ గానరావు. సుఖమరణమనుభవించిన, ప్రాణిని బోలియే బొందియొప్పుచుండును. మఱియు నా యోగిని యొక ద్రావకము నాకొసఁగియున్నది. దానినెత్తి పెదవులరాసినఁ జాలును. స్తబ్ధముగా నుండిన యూఁపిరి తిరుగులాడి రక్తప్రసారమును దొల్లిటివలెనే ధారాళముగ నేర్పడును. ఆ ప్రాణియు నంత నిద్రనుండి మేల్కని దాని ననుకరించి లేచి కూర్చుండఁ గలదు.

"అమ్మా, మీరా యౌషధమును సేవించి శవాకృతిని వహించితి రనుకొనుఁడు. మీకొఱకు మేమేర్పాటుచేసి యుంచియున్న శ్మశానవాటికకే మీ శరీరమును సాగనంపవలయును. అట్లుచేయక దక్కరా, మేముదలఁచియున్న యేర్పాటులన్నిఁటికిని భంగము గలిగిపోవుచున్నది. అట్టి స్థితి దెలియరాఁగానే నేను మీనోటికొ ద్రావకము పూసి మేలుకొలిపెదను. వెంటనే

నేనా భస్మమునందించుక సేవించి పీనుఁగగుదును. పిదప, మీరు
ప్రయాస మెత్తుకొని మే మేర్పాటుచేసియున్న పురబాహ్యము
నందున్న శ్మశానవాటికకుఁ బంపివేయుఁడు. అచ్చట నన్ను పరి
వ్రాజిక లేపఁగలదు. అట్లుచేసిన నేనామెను గలియక పోతినా
ఏడుదలకైన క్రొత్తయేర్పాటులు చేయుటకు వీలు లేకపోవును.
...కాయౌషధముల యందు సందేహము గలిగెనేని నా శరీర
మునకుఁ బ్రయోగించి పరీక్షింపుఁడు. మీకు సమగ్రముగ వాని
యందు విశ్వాసముగలిగిన యెడలఁ దీసికొనుఁడు. అమ్మా! ప్రక్క
...మీమార్గముదప్ప మఱియొకటి ప్రశస్తమయినదిగాఁ గాన్పిం
చదు; ఇంక దినములును లేవు.

సౌందర్యవతి పలికిన పలుకుల నన్నిఁటిని విజ్జలదేవి విని
...యించుక తడవు దనలోనే దీర్ఘాలోచన చేయుచు మౌనము
భజించుచుండినది. తుదకు మనస్సున కొక విధముగా దిటవు
దెచ్చుకొని,

"నా ప్రాణములకుఁ బ్రాణమైన సోదరీ! నేనించుక
...సందేహించితిననుట యదార్థమే. అయినను నాకిప్పుడట్టిసందియమా
వంతయు లేదు. ఈ నీయేర్పాటునకు లోఁబడక పోతిననుకొనుము.
తుదకు నాకు శరణ్యముగాఁ బోవునది యాత్మహత్యయే కదా!
అట్టి ఘోరమైన యాత్మహత్యకంటె హితులవలన మరణ
...మొందుట యెంతయో ప్రశస్తమయినది. నీ యేర్పాటువలన
నాకు మేలొకడ గూడఁ గలదనియే నమ్మెదను, నాకొఱకింత
ప్రయాసపడుచున్న నీయందా నేనా యౌషధమును బ్రయో
గించి పరీక్షింపవలయును. నీ పలుకులయందు నాకు సంపూర్ణ
విశ్వాసము గలిగెను. నీ వేమి చెప్పినను విని యట్లు నులఁగుటకు

సిద్ధపడితిని. ఇంక నాలోచింపఁ దగిన యవసర మెంతయును
లేదు" అనెను.

ఆ యువతీమణు లిట్లు సంభాషించుకొని యొక తీర్మాన
మునకు వచ్చిన దినము సాయాహ్నవేళకే ఖాదు బీబీయును
విజ్జలదేవిని జూచి సల్లాపించు నిమిత్తము వచ్చెను. విజ్జలదేవి
యించుకంతయు మఱుఁగుపెట్టక తాను సౌందర్యవతియుఁ
దీర్మానించుకొన్న యంశమును ఖాదు బీబీకి విశదముగాఁ
జెప్పెను. ఖాదుబీబీ వారితీర్మానమువిని మిగుల నచ్చెరువొంది,
తుదకు, "నామిత్రురాలా! విజ్జలదేవి! ఈ సౌందర్యవతినిగూర్చి
నాకును సందియము పొడమకున్నది. నేను సైతము శక్తివంచన
లేక మీరు చేయనున్న యీ సాహసకార్యమునకు సాధ్యమై
నంతసాయము చేసెదను. అదెట్టిదనెదవా? విను; నిన్ను నిమతాను
సారమే పురబాహ్యమునను్న శ్మశానమునకుఁ బంపునట్లు లను
మతి దీసి యిచ్చెదను" అని యూఱటలుపలికెను. పిదప, ఖాదు
బీబీ విజ్జలదేవిని జూచుటకవకాశముఁ గలుగదు గావున, విజ్జలదేవి
వెలికి నిర్గమింపఁగానే, తనతల్లితోఁ బుట్టువులతోను బందుబలగ
ములతోను దన్నుఁగూర్చి జెప్పవలసిన సంగతులను సహితము
పూసగ్రుచ్చినటు లంతయుఁ జెప్పెను. తుదకు, కన్నులనీరు
చిప్పిలుచుండఁగాఁ గడపటి తూరికి గాఢముగఁ గౌఁగిలించుకొని
సెలవు దీసికొని, తన యంతఃపురమునకుఁ ఖాదుబీబీ మరలునదియాయెను.

ఆ దినము, రేయిదోఁచి రమారమి యేడుగంటల ప్రొద్దా
యెను. భోనకత్తెలు, విజ్జలదేవికిని దాని చెలికత్తె యగు
సౌందర్యవతికిని భోనమాయత్తపఱచిరి. ఆయదనున విజ్జలదేవి

ాందర్యవతి మోముపై సాభిప్రాయముగాఁ జూడ్కి నిగిడ్చినది. ానియభిప్రాయమిట్టిదని సౌందర్యవతి గ్రహించి, బోనక త్తెలు ెలుపలనున్న తరుణమును జూచి, భోసమునొద్దకుఁ బోయి, ంగారు గిన్నెలో నున్న పానకములో నా భస్మమును గలిపి, ొంటియట్లు దానున్నచోటికి వచ్చి నిలిచెను.

అంతట విజ్జలదేవి యా పైఁడిగిన్నెను దనచేతికిఁ దెచ్చుకొని, శ్చలహృదయముతో నీశ్వరధ్యానము చేసి, తత్క్షణమే ముందు ెనుకల నాలోచింపక గుటుక్కుమని యొక్కగుక్కగా దానిని ాగెను.

వెంటనే విజ్జలదేవి గుడ్లకు లోకమే గిఱ్ఱుమని దిరుగుచు ట్లు దోఁచి లాహిరిగ్రమ్మెను. తత్క్షణమే దాని యొడలు పేత ువలెఁ జలువలు గ్రమ్మి కట్టెవాఱెను.

ఆతరుణమున సౌందర్యవతి ''హా'' యని ప్రలాపింపఁ ొడఁగెను. అయ్యో, నా యజమానురాలగు కుసుమకోమలి ృత్యుదేవతనోటికిఁ గడియాయెనే యని పలవరించెను. దాని ోదన ధ్వనివిని యులికిపడి వెలుపలనున్న యంతిపురపుఁ జేడియ చ్చటికి వచ్చిచేరిరి.

విజ్జలదేవిని జూడఁగానే యా యిరువురు చేడియలును ొదలు నఱికిన మ్రాఁకులవలె భయముచేత నేలఁగూలిరి. తత్క్షణమే యీ విపరీత సంభవమును గూర్చిన సంగతి యంతః పురమునం దంతటను వ్యాపించెను. రంజాను పండుగయందును ుల్తాను వారికి బహూకరింపఁదగిన కన్యకామణి యున్నటులుండి ాలగతినొందినదియనుసంగతినివినఁగానేయందున్నవారందఱును ప్పట కలనిగాని భ్రామికమునకుఁ బాత్రులయిరి. ఇంతలో

సౌందర్యవతి దన యజమానురాలిని యెత్తి వేఱు బట్టలుదొడి యొక మంచమునఁ బరుండఁబెట్టెను. ఘాఁదుబీబీయును, అంః పురపుఁ బెద్ద ఖోజ్జాయును, కొందఱు చేడియలును, వైదు రాండ్రిరువురును నచ్చటికి వచ్చిరి. సౌందర్యవతి తీఱని వ్యథక జిక్కి పరితపించునదియై తన యజమానురాలున్న మంచప దాపునఁ గూర్చుండి యుండెను.

వైద్యురాండ్రు విజ్జలదేవి కళేబరమును దొర్లించి దొర్లిం పరిశోధించిరి. దాని గాత్రమునం దెచ్చటను జీవకళకైన సూ నము గాన్పించలేదు. 'అయ్యో, క్షణకాలమునందే యఁ యును దీఱిపోయినదే' అని దిగ్భ్రమనొందిరి.

అయినను, వారికి మరణకారణ మిట్టిదని విస్పష్టము ? లేదు. ఈ వైద్యురాండ్రిరువురును, వైద్యమునం దనుభ మును, శాస్త్రపరిజ్ఞానమును మిక్కుటముగఁ గలవారని బీః పురమునం దంతటను ప్రఖ్యాతి గలదు గాని, ఆహా! వ మేథ పరివ్రాజికయొక్క యౌషధప్రభావమును గుర్తెఱుఁ నంతటిది గాకపోయెను. ఆకాలమునం దాయోగిని కలప యుండిన మూలికాసిద్ధి యితరుల కెవ్వరికి నీ ప్రపంచముః దలవడకుండె నని ధారాళముగఁ జెప్పనొప్పును. "మరణమునక గారణమిట్టిది అని మాకుఁ దోఁచకున్నది" అని చెప్పినః నెంతయో శ్రమపడి యార్జించిన శ్లాఘాపాత్రమగు ప్రఖ్యాతి క్షణమునందే వినాశము గలిగిపోవును. ఏమిచేయుదురు? యవసరమున నా యిరువురు వైద్యురాండ్రును మిగులఁ ద్రొక్క పడుచుండిరి.

ఇట్టి మనస్సంకటముతో నా యింతు లిరువు రొండొరు ను, జూచి, అక్కటా ఈ యింతి మరణమునకుఁ గారణమేది ని చెప్పుట! అని చెప్పికొనిరి. ఆ సంగతి మన సౌందర్యవతి నుఁగొన్నదై, అయ్యో, సర్వేశ్వరా! అమాయిక యగునా జమానురాలికిబానిస వర్తకుఁడు ప్రయోగించినలాహిరియిచ్చు పు జీర్ణముగదా యింత ముప్పునకుఁ గారణమాయెను. ట్లు గొంపలు ముంచునట్టి యామహా ద్రోహిని నీవే విచారింప లయును" అని పలవరించినది.

వేగవంతమయిన ప్రవాహమునఁ బడిన ప్రాణియొక్క చేతి క దిబ్బలోని తెల్లుచిక్కిన యనువున గారణము దెలియక పరి పించు నాయిరువురు వెజ్జురాంద్రకును సౌందర్యవతియొక్క లవరింతచే యూఁతయాయెను. వెంటనే వారు, తనయంత క్షించుచున్న సౌందర్యవతి యొద్దకువచ్చి, 'ఓ యతివా? ప్పుడేమో చెప్పితివే, దాని యభిప్రాయమేమి? ఉన్నది యున్నట్లు చెప్పుము; జాగుచేయకు' అని యదలించి పలికిరి.

సౌం—పొరలి పొరలి వచ్చుచున్న తన దుఃఖ మాఁపికొను కుఁ గొంత యవకాశమెత్తుకొని, ఆ యింతుల నెగాదిగఁ చి, 'అమ్మలారా, నేనేమి చెప్పుదును! ఆమహా ద్రోహి గు బానిసవర్తకుఁడు, నా దొరసాని కేదో విషచూర్ణము ప్రయోగించి, లాహిరిఁగలిగించి యిచ్చుటకిఁ దెచ్చి చేర్చెను. మా జమానురాలు మిగుల కోమలశరీరముగలది. ఆవిషచూర్ణము యొక్క యుగ్రతకుఁ దాళఁజాలక తాను మిత్తి వాయికడి యెను. అయ్యో, నాకీ లోకమున నిట్టి యజమానురా

లెక్కడ లభింపఁగలదు? హా! యిట్టి 'ఘాతుకుల కీశ్వరుఁ డొ గతి కలిగింపకున్నాఁడే!

దాని విస్పష్టము లగు పలుకులతోడి యభిప్రాయము దవ తొట్రుపాటును మాన్పి నెమ్మది గలిగింపఁగా, నా వైద్యురా ద్రు మరల విజ్జలదేవి కళేబరము నొద్దకుఁబోయి పరీక్షించిరి 'ఔను, ఇది విషప్రయోగమువలని చేష్టయే. ఆ విషము కొన్ని నెల లీశరీరమునందే యెంతమాత్రము విఱుఁగుడు లేక యూఱ చుండంబట్టి తుద కిట్లు పరిణమింపఁ జేసినది, ఇందులకు సం యమే లేదు" అని తీర్మానించుకొనిరి, ఇంతలో రాజమాతయ నా చోటికి వచ్చిచేరెను.

వైద్యురాంద్రు రాజమాతను జూచి. "ఓ మహారాజ్ఞీ ఈ యువతికి విషము ప్రయోగింపఁబడియున్నది. కొన్ని పాషా ములకు మాత్రమే ప్రజ్ఞను దప్పించు శక్తిగలదు. అట్టి పాషా ములను వాడుకొనువారు శరీర లక్షణములను జక్కఁగ గు ఱింగి యుండవలయును. తెలియనివారు ప్రయోగించిరేని తు కిట్టి ముప్పే యుప్పతిల్లును" అని విన్నవించిరి.

ఆ యదనున ఛాఁదుబీబీయును రాజమాతను జూ మహారాజ్ఞీ, యింతకు మున్నొకప్పుడు, బానిసవర్తకుఁడగు సు మాను దనకుఁ బ్రయోగించిన విషము, లోపలనే బాధిం చుచుండునట్లు విజ్జలదేవియు నాకుఁ జెప్పియున్నది. కావున మరణమునకు వాఁ డుపయోగించిన విషచూర్ణమే కాఁ మగునని నమ్మెదను" అని సమయమున కనుకూలము బలికెను.

ఆ మాటలు వినఁగానే రాజమాతకు నాఁపరాని కోపముప్పతిల్లి, అంతఃపురపుఁ బెద్ద ఖోజ్జాను జూచి, "నీ విప్పుడే పోయి, సులేమానును దండనాధికారి కప్పగించి, విచారించి తగిన దండనను విధించునట్లు చేయుము: ఆలస్యము చేయకు, పొమ్ము" అని యానతిచ్చి పంచెను.

26-వ ప్రకరణము.

ప్రణయమువలని ప్రయోజనము.

తా నొకటి దలఁచిన దైవ మొకటి దలఁచుట సహజమే కద! రమణీయోపవనాళులయందుఁ గృతకాద్రులచెంతను, బొరిండ్లపొంతను లతాడోలికలను ఖేలాకూలంబులను సౌందర్యావవతంసమగు సౌందర్యతిలకంగూడి విహరించుచు, నా పద్మినీతి కంబుశరీర దివ్య సౌందర్యంబవలోకించుచు మంజులాలాపమ్ము కర్ణరసాయనంబులుగ నాలకించుచు, నిట్టూర్పులవలని మనోహరసౌరభంబున కెదసొక్కుచు, తదీయ మృదులమధురాధరాస ముంగ్రోలి పరవశతఁ గాంచుచుఁ బంచేంద్రియ వ్యాపారంబుల గ్లాని నొనకూర్పఁ బ్రయత్నించిన వీరభద్రున కాహా! కారాగారవాసము సంప్రాప్తమయ్యెను.

భటులు వీర భద్రుని కారాగృహమందుఁ ద్రోసి యయోమయకవాటంబుం దగ్గఱవెట్టి గొళ్లియమిడి యేఁగిరి, వీరభద్రుఁడు, తాను దన యాయువు నంతయుఁ గడచిపుచ్చవలసి ప్రదేశమును జూచెను. అది వైశాల్యమైన యొక గది. ఆ దికిఁ గుడివంకనున్న గోడలో నొకతలుపమర్పఁబడి యుండు చేత నదియొక గదిగానుండనోపు నని వాఁడు భావించెన తక్కిన మూఁడు వైపులనున్న గోడలు సుదృఢములయిన కొండ్రాలతోఁ గట్టఁబడినవి. వానియెత్తు ఇరువదియైదడుగులక దక్కువ యుండదు. ప్రతికుడ్యమునకును దాదాపుగా నిరువ యడుగులకు మీఁదఁ గిటికీ లుండినవి, ఆ గవాక్షములకుఁ దఁ

ములు లేవు. అడుగునకు మూఁడుమూఁడుకమ్ములవంతునఁ బ్రతి గవాక్షమునకును దొమ్మిదేసి కమ్ములుపాదుగఁబడి యుండినవి.

కిటికీ లున్న చోటులను బరిశీలించి చూచునప్పుడు, గోడలు మూరంగుల దళములయిన వనుట వీరభద్రునకుఁ దెలియ వచ్చెను. ఆటులు దన్నొంటరిగాఁ గారాగృహమునఁ ద్రోసి పోవఁగానే యంతయు వానికి స్వప్నప్రాయముగఁ దోఁచెను. పిదప, వాఁడు వదికిలఁగూలఁబడెను. వాఁడు దనకుఁ దటస్థించిన దుర్విధినిగూర్చి జ్ఞప్తికిఁ దెచ్చుకొనెను. వాని హృదయగోళమున నిముడఁజాలని దుఃఖము దోఁతెంచెను. కండ్లనుండి బాష్పవారి ధారలు ధారలుగా స్రవింపఁ జొచ్చెను. ఇవ్విధముగా వాఁడు దుఃఖసముద్రమునఁ బడి తెప్పదేలుచుండఁగా నింతకుమున్ను చెప్పియున్న గదియొక్క తలుపు తెరవఁబడెను. మఱి యొకటి రెండు నిముసములలోనే యొకవృద్ధుఁడు సద్దుచేయక వచ్చి వీరభద్రు నెదుట నిలిచెను. వీరభద్రుఁడా ముసలివాని నెగాదిగఁ జూడఁదొడఁగెను. వానిదర్శనమువలననుపశమిల్లక దొంటియట్లె వాఁడేడ్చుచుండెను. అప్పుడు, వీరభద్రునకు న్యాయాధిపతి చెప్పిన మాటలు జ్ఞప్తికి రాఁగా—'సరి, ఈతఁడే విజయనగరపు వేఁగులవాఁడయిన జేకబు' అనెడు బుడతకీచ భూగోళశాస్త్రజ్ఞుఁడని నిశ్చయించుకొనెను,

జేకబునకు డాదాపుగా నేఁబదిసంవత్సరముల వయస్సుండవచ్చును. పొడుగును దానికిఁ దగిన బలుపును గలిగినవాఁడు. తల వెండ్రుకలును దాడియును సగముదనుకనరపుఁబాఱి యుండినవి. వాఁడు తొడిగి యుండిన యుడుపులు, ఆకాలమునందలి సంపన్నులగు నైరోపియనుల యుడుపులను బోలినవి. అయినను

వాని శరీరము కృశించియుండుటచే నుడుపులు వదలుగాను పెక్కునెలలుగా ధరించికొని యుండుటవలనఁ బ్రాఁతగిల్లి మైఁ బగిలినవిగా నుండినవి.

ఆ ముసలివాఁడు, వీరభద్రుని దాపునకువచ్చి కొన్ని నిముసములదనుక వాని మోము నేచూచుచుండి వీరభద్రుఁడు తన మోముపై దృష్టినిలుపునప్పుడు—

యౌవనవంతుఁడా, నీ విచటఁ జెఱయుంచఁబడినట్లు తోఁచుచున్నది.

ఔనయ్యా, ఔను.

అయ్యో, పాపము! నీ విచట నెంతయేడ్చినను బ్రయోజనము లేదు; ఇచ్చటనున్నవారు కఠినహృదయులు. అక్కటికమను మాట వీరియందించుకంతయు గోచరింపదు.

ఔను, మీమాటలు యదార్థములే.

“ఏడుపు చాలించి నా వెంటరమ్ము. నే నుండుచోటిఁ చూతువుగాక!” అని, ముసలివాఁడు వానిని దనగదిలోనికి బిలుచుకొని పోయెను.

అచ్చట నొంటిఱాతితోఁ గట్టఁబడిన తిన్నయొకటి గది నడుమ నుండెను. దానికి దాపుగానే యొక ఱాతికంబముకూఁ యుండినది. వీరభద్రుఁడున్న గదికి వలెనే ముసలివాని గది ప్రక్కన నొక గదియుండెను. దానికిఁబోవుటకీ గదిలో నొక తలుపు పమర్పఁబడి యుండినది.

ఆ ప్రదేశమంతటిని జేకబు వీరభద్రునకుఁ జూపి నీ విచటనే రాత్రులయందుఁ బరుండవలయును. ఇచ్చట గాలికిని వెలుతురునకును గొదువ గలుగదు. ఇంక భోజనమును గూర్చి తెలి

దను వినుము. పగటిపూఁటల నన్నము, ఒట్టె దప్పళము మాత్రమే యొసఁగఁబడును. రాత్రులయందన్నము, పాలు, పండు, ప్రేల్చినసంజుడు వీనిని దెచ్చి పెట్టుచుందురు. వారమున కొకతడవకు నాసవముసైతమొసఁగుచుందురు. పరుండుట కొకచాపయుఁ దలగడయు నింక నీకిత్తురు, చలికాలములఁ గప్పికొనుట కనుకూలముగా నొక కంబళముకూడ నొసఁగఁబడును. ఇవి ప్రాఁతగిల్లినచోఁ గ్రొత్తవానిని దెచ్చి యిచ్చుచుందురు. మనలను జెఱయుంచినారను లోపమొక్కటియే గాని యిచటి వారివలన నెంతమాత్రము హింస కలుగుటలేదు.

అయ్యో, వీరు నన్నన్యాయముగాఁ జెఱపెట్టిరి.

నా విషయమునందుఁ గూడ యట్టి యన్యాయమే చేసినారను కొనుము. దానినిగూర్చి పిదప మాటలాడుకొందము; ముందునకు మనకెంతో యవకాశము గలదు గదా !

భోజనమును శయ్యను గుఱించిమాత్రమే చెప్పితిరి; ఈ యిఱుకుచోటువదలి, కొంత వైశాల్యమయిన ప్రదేశమున మెలఁగుటకు వీలుగలుగదా ?

ఏల ? అదిగో; కనఁబడుచున్నదే యా తలుపును తెరచి లోపలఁ బ్రవేశించినచో మిద్దెకుఁబోవు సోపానములు గానవచ్చును. వాని నెక్కి పై దళమునకుఁబోయి విహరింపవచ్చును. ప్రక్కననే సముద్ర ముండుటవలన గాలి మిగులరమ్యముగా వీచుచుండును.

అటులయిన మనము దప్పించుకొనిపాఱిపోవుటదుష్కరమే?

విశ్రమించి మరలఁ బయనమయిరి. వా రిరువురును ముదగల్లు ప్రాంతముల యందలి భూలోకనందన వనమును జేరునంతవఱకు రేయింబవళ్లు విరామము లేక సంచరింపవలయు నని సంకల్పించుకొని యట్లే పయనము చేయుచుండిరి.

27-వ ప్రకరణము

చెడనున్నవానికి చెడుగుబుద్ధి.

మహాప్రతిభానిధియగు జేకబుబుడుతకీచుఁడును వీరభద్రుఁడును మృత్యుముఖమునుండి విముక్తులయిన ప్రాణుల నను కరించుచుఁ జెఱసాలను నిర్గమించినది మొదలు పిక్కబలము కొలఁదిని బయనము చేయఁ దొడఁగిరి. అన్నము దొరకినచోటఁ దినుట, నీటిపట్టు లగపడిన చోటఁ దృషతీర్చుకొనుట, ప్రొద్దు వ్రాలి చీకటులు గ్రమ్మినచోట విశ్రమించుటగా వారు సంచరించిరి.

అనన్యసామాన్య సౌందర్యయగు సౌందర్యతిలక దనకు లభింపకపోయినను, భూలోకనందనవనమయినను లభించినచో నందలి సంపదవలన క్షణకాలములోనే తాను భోగదేవేంద్రుఁడుగా మాఱవచ్చునను దురాశ వీరభద్రుని నను క్షణము త్వరపెట్టుచుండెను. కప్ప, తనశరీరమున నర్ధభాగము సర్పముచే మ్రింగఁబడినప్పటికిని, తన కెదుటనున్న మశకమును నాలుకతో నాకి క్షుద్బాధ గోకార్చుకొనఁదలఁచినట్లు, బిజాపుర విజయనగర రాష్ట్రాధికారుల కపరాధిగా నేర్పడియుఁ దన్మూలమునఁదన ప్రాణములకు నెమ్మదిలేమిని దెలిసియు వీరభద్రుఁడు దురాశా ప్రపీడితుఁడై యాయెను. ఆహా! ఇమ్మహా ప్రపంచమున వ్యావహారిక ధర్మములఁ గొనసాగించునది యాశయేకదా! అట్టియాశయొక్కటి మాత్రము లేకపోయిన, నిహలోకమునందంతటను అమనస్కరోగులు నిండి వ్యవహార స్వరూపమునకు గొప్పవిలయము ముప్ప

తిల్లఁజేయుదురనుట కెంతయు సందియము లేదు. ఇట్టి తరుణమునందు, కొన్ని కారణముల నూఁతచేసికొని, జేకబు సైతము బిజపూరు విజయనగర రాష్ట్రాధిపతుల కంటఁబడక కొంతకాలము వీరభద్రునితో భూలోకనందన వనమున వసింపఁగోరెను, కావున వారిరువు రట్లు విరామము లేని పయనముల ముదగల్లు ప్రాంతాణ్యమును జేరువారైరి.

జే.—నీ వింకఁ జక్కఁగా నాలోచించి, నీవు చెప్పిన గుహా మార్గము కనిపెట్టుము చూతము. అది యిచటనుండి యెందూరముననున్నది?

వీ.—అల్లదిగో, కనబడుచుండు గుట్టవఱకు నే నొకప్పుడు కొండారెడ్డికిఁ దెలియక పైనము చేసి యుంటిని. ఆ తావునకు సమీపమునందే యాగుహా యుండవలయును. ఔను, కొండరెడ్డి వ్రాసియుంచిన పత్రములయందు సైతమట్లేయున్నది.

వారిరువురు నిట్లు మాటలాడుకొనుచు వీరభద్రుఁడు ముందుగాను, జేకబు వెనుకగాను నడచుచుండిరి. గుహాయున్న గుట్టయొక్క లక్షణమిట్టిదని యొకవిధముగా మనస్సునకుఁ దెచ్చుకొని వీరభద్రుఁడు నడచుచుండెను, అట్లయిదాఱుగడియలు నడచిన పిదప, చుట్టుపక్కలగుట్టలును నడుమ నొకసెలయేరును గలప్రదేశమును జేరెను; "ఆహా! ఈప్రదేశము పత్రములయందు సూచింపబడియుండుట నాకుఁ జక్కగా జ్ఞప్తియున్నది" అని జేకబుతో వీరభద్రుఁడు చెప్పెను.

ఇప్పుడు వీరభద్రునకు మఱియొక యూహ దోఁచి గుండెలు చెల్లాచెదరులైనవి. ఒకవేళ జయసింహుఁడు, మన మింతశ్రమతోఁ గనుఁగొనఁబోవు నందనవనమున వసించుచుండిన యెడఁ

నగతి యేమగును?" అనుతలంపువానికిఁగలుగునప్పుడు నిలువు
రయ్యెననుట వింతగాదుకదా! "అయ్యో! యేమిచేయుదును?
నియొద్దను యుద్ధసాధనములుగలవు! మనయొద్దనట్టివేమియు
దు. దేవుఁడు గలఁడు. మనము గుహాయొద్దకుఁబోయి చూతము
చ్చట నశ్వములు గానవచ్చిన జయసింహాదులు నందనవనము
ందుండునట్లు భావింపవలయును." అని తీర్మానించుకొనెను.
న హృదయమిట్టియవస్థ ననుభవించుచుండినప్పటికిని జయసిం
నిఁ గూర్చి జేకబుతో చెప్పుటకు వీరభద్రున కిష్టము లేదు.
లఁనగా, వానినిగూర్చి చెప్పునప్పుడు, తనవిషయములన్నియు
ల్లడిచేయవలసివచ్చును. వీరభద్రునకు తన నేరములు ప్రకాశ
ఱుచుట యాదిష్టము లేదు. కాఁబట్టియే మౌనముద్రతో కొంత
ారమునడిచెను, పిదప నెట్టులో నందనవనము యొక్క గుహా
ుఖమును జేరెను. అచ్చటగాని, సమీపమునందుఁజుట్టుప్రక్కల
చ్చటఁగాని, జయసింహుని రాకను దెలుపునట్టి చిహ్నము
వియుఁగనబట్టవయ్యెను. అచ్చటనుండి వారిరువురు గుహాలోఁ
ప్రవేశించిరి. అచ్చట లాందరును, ఒకకుప్పెయందు ద్రాక్షాసవ
మును ఉండినవి.

ఆయిద్దఱకు మార్గాయాసము మిక్కుటమై యుండుటచేఁ
కుప్పెలోని ద్రాక్షారసమును దృప్తిగఁద్రాఁగి వెంటనే లాంద
రెత్తికొని ముందుకు నడచిరి. ఒక గంటసేపులో నాగుహాను
దాఁటు వారైరి.

వీ—మనము పోవుమార్గమున నొక కాలసర్పముగలదు;
దానిని వధింపకయే పైకడఁగిపుటకుఁ గాదు. కాఁబట్టి మన మిను
పురము దుడ్డుకఱ్ఱలనెత్తికొని పోవుట యుక్తమని తలఁచెదను

జే.—నాకు దానివలని భీతికొంచెమైనను లేదు అది యథా
ర్థముగ సర్పమనియే భావింతము. ప్రాణికోటిని జేరినదైనచో
జలనము లేక యొకచోటఁబడియుండుట తటస్థింపదు. మఱియు
నిది చలికాలము కావున నది యచ్చటనుండుటకు హేతువు లేద
అట్లులున్నదనియే యనుకొందము. అప్పటికది, ప్రాణికోటి
జేరినసర్పముగాక శిల్పిచేఁజేయఁబడిన ప్రతిమయే యగున
దానిని గూర్చిన భయము నీకుమిక్కుటముగ నుండుటచే
నీవు చెప్పినట్లే దుడ్డుకఱ్ఱలనెత్తికొనిపోవుదము. దానివలనఁగలు
నష్టమేమియు లేదుగదా!

పిదప, వారిరువురు దీపము వెలిగించుకొని దుడ్డుకఱ్ఱలనె
కొని ముందునకు నడవఁదొడఁగిరి. అట్లునడచుచుండునప్ప
వీరభద్రునకు సర్పమును గూర్చినభయమధికమగుచు వచ్చె
పోనుపోను దారిసైతము సన్నగిలుచు వచ్చినది. తుదకు, నెదు
దాదాపుగా ముప్పదియడుగుల దూరమునం దేదోనల్లనియాక
మొకటినిలుచుండుట వారికిఁ గానవచ్చెను. అప్పుడు,

వీ—అయ్యా నాకగపడునట్టి యాకారము మీకుసైతమ
గాన వచ్చుచున్నదా?

జే—(చక్కఁగా దృష్టిసారించి) ఔనౌను, కానవచ్చు
న్నది. అది ఒక స్త్రీరూపముగా కనఁబడెడిని. చక్కఁగాచూ
ఆరూపమునకు దాపుననే త్రాచొకటి కూడ యున్నది.—
రెండును ఱాతి ప్రతిమలే! నేనింతకుమున్నె చెప్పియున్నా
గదా ఈయాకారములు రెండును కొన్నికారణములచేత
యిచ్చట నుంచఁబడి యున్నవి

ఇట్లు మాటలాడుచునే యా రూపములున్నచోటికి దా
ఁగ వచ్చి చేరిపోయిరి. సమీపమునకు వచ్చి చూచునప్పుడు
మారమి యైదడుఁగుల యెత్తుగలయొక పీఠముపై నొక స్త్రీ
గ్రహము నిలిచియుండెను, ఆ పీఠమునుజుట్టి యొకత్రాచుండి
డి. కాలక్రమమునఁ జల్లనిగాలి ప్రసరించి ప్రసరించి, ఆ
ాపములకు పాచిపట్టి యుండెను. వీరభద్రుఁడు దీపమెత్తికొని
యా విగ్రహములకు దాపున నేదైనను రహస్యద్వారముండు
ా యని పలువిధముల పరిశోధించి చూచెను గాని వానికేదియు
ోచరింపలేదు. పిదప, తనచేతియందున్న దుడ్డుకఱ్ఱతో, చుట్టు
ప్రక్కల మోదియుఁజూచెను. దప్పుదప్పు మని బోలు సవ్వడి
నవచ్చుచుండెనే గాని ద్వార ముందుస్థలము మాత్రము
ోచరింపలేదు; అట్టితరుణమున,

జే— యౌవనవంతుఁడా! మనము, రహస్యమైన యొక
ార్గమును కనుఁగొంటిమని భావింపుము. ఆ త్రోవమఱియొక
కిఁ దెలియకూడదనుట మనతలంపగునేకదా! కాఁబట్టి యా
ార్గము నిరోధింప వలయుననియే మనము భావింతుము. ఆ
ారియందే యెవరైనను వచ్చునట్లు తటస్థించినచో, వారట్టి
రోధమును జూచి 'అయ్యో! మనముతప్పుబాటను బ్రవేశిం
తి' మని మరలి పోవఁజూతురు కాఁబట్టియే, బాటసారులను
్రమింపఁజేయుటకే యీరూపము లమర్పఁబడియున్నవి. ఇంతే
ాదు; మహోల్లాసజనకమైన భూలోక నందనవనమునకు నే
ర్పడి యున్న రహస్యద్వారము నీ విగ్రహములే మాటుపఱచి
యుండవలయును.

"యౌవనవంతుఁడా! నిజముగా, నీవు చెప్పిన నందనవ
మునకు రహస్యమార్గము మఱియెచ్చటను లేదు. ఇదిగో
యిచ్చటనేయున్నది" అని, ఆవిగ్రహము నిలుచున్నపీఠమున
చూపెను. అప్పుడు వీరభద్రుడు, ఏమియుచెప్పలేక నచ్చెర
పొంది నిలుచుండెను.

వానికాశ్చర్యమువలని భ్రమదీఱుటకు కొన్ని నిముసము
పట్టెను. పిదప, తన కెదుటనున్న విగ్రహపీఠమును బలముగ
మోఁదెను. ఆమోఁదుచేనచ్చట నమర్పఁబడియున్న యయః
వాటముతటాలున తెరవఁబడెను. తత్క్షణమే వీరభద్రుఁడు ముంద
వెనుక లాలోచింపకలోపలఁ బ్రవేశించెను. చెడనున్నవానికి
జెడుగుబుద్ధి గలుగుట సాజము. వెంటనే యాతలుపు తనం
మూసికొనినది.

వీరభద్రుఁడు మరలి రాఁగలఁడని జేకబు చాలసేపచ్చట
నిలుచుండెను. లోపలబ్రవేశించినవా డెంతసేపటికిని మరల
డయ్యెను. వాని యట్టిచేఁతకుఁ గారణ మరయలేక జేకబ
మిగుల తొట్రుపడెను.

28-వ ప్రకరణము.

అధర్మమున కెన్నటికైనను దండనము గలుగును.

సౌందర్యతిలకయగు విజ్జలదేవియొక్క మరణవార్త యంతఃపురమునం దంతటను వ్యాపించెను. చెప్పనలవికాని క్షోభ యా రాణివాసమున నున్నటులుండి లేచెను. దాని సౌజన్యమునకు నందురువారు గొందఱు; దాని సౌరూప్యమునకు వనరువారు గొందఱు; దాని సౌశీల్యసౌహార్ద్రములకు వనట నొందువారు గొందఱు ఇట్లే, పదను వెట్టిన పంచమస్వనమోయన నందలి పికవాముల రోదన స్వనమంతటను బిక్కటిల్లెను. ఆ తరుణమున ఛాందు బీబీ రాజమాత పాదములకడ మోకరించి మిక్కిలి వినయసంపన్నయై,

"ఓ మహారాజ్ఞీ! నే నిచటికి వచ్చినది మొదలుకొని మీరు నాయందుం గనంబఱచు కారుణ్యమునకును వాత్సల్యమునకును లోపమించుకంతయుం గలుగదు. అన్ని విధముల నావాంఛితమును గొఱంతలేక నెఱవేర్చుచునే వచ్చెదరు. ఈ తరుణమున విధేయురాల నొక్క మనవి చేసికొనెదను. ఏమనంగా.—ఇదిగో; పెనుంగుగాం బడియున్న విజ్జలదేవితో నిన్న నేను సంభాషించుచుండంగా, తాను దన మతమువదలి మహమ్మదీయమతమును బొందుటకు మున్ను, కాలగతి నొందినచోం దాను వహించియున్న హిందూమతముయొక్క యాచారానుసారమే, ఇప్పుడు పురబాహ్యమున నున్న శ్మశానవాటికలోం దన శరీరమును నిక్షేపింప వలయు నని ప్రార్థించుకొన్నది. ఇది చావదనియెడి ధైర్యముచేతను, మీయందలి చనవుచేతను, దమ యనుమతిని బొంది యట్లే జరుగనిచ్చెద నని వాగ్దత్త మొసంగితిన్ని, నావాగ

త్తమును నెఱవేర్పవలసిన భారము మీది" అని ప్రార్థించుకొన్న దింతేగాక, దాని ప్రేతకార్యము లన్నియు నా సమక్షమందు నా యధికారము క్రింద జరుగునట్లు సైత మనుజ్ఞ యొసంగవ యును అనియును వేడుకొన్నది.

ఆమాటలకు రాజమాత, సహజముగానే కారుణ్యవ గల దగుటచేతను దన యధికారమును బొగడువారియె నెక్కువ పక్షము చూపునది యగుటచేతను వెంటనే ఛాందుబీ వేడినవరములన్నియు మాఱుపలుకక యనుగ్రహించెను ఇంక విజ్జలదేవి ప్రేతకార్యముల జరుప ఛాందుబీబీ యున్న గాన తనతగులాటము మానెనని దలంచి యాచోటు వాసి త యంతఃపురమును రాజమాత చేరినది.

రాజమాత యనుమతి పొంది యంతఃపురపుం బెద్ద ఖో జానిస వర్తకుండగు సులేమానును బట్టించుకొని పోయి న యాధిపతియెదుట నిలిపెను. న్యాయాధిపతి వర్తకునిం జూచి—

ఓ వర్తకుఁడా! నీవు విజ్జలదేవి యను కన్యకను రాజుగ యంతఃపురమునకై విక్రయించినావు గదా?

అయ్యా, ధర్మప్రభు! ఔను, విక్రయించినది యదార్థమ అట్టిచేత యొక నేరమా?

ఓరి మూఢుఁడా! ఏల త్వర పడెదవు? ఆ కన్నియం దెచ్చినప్పు డేదైనను లాహిరిని గలిగించు మందును ప్రయోగించితివా? అబద్ధము లాడకు."

దేవుఁడెఱుంగ యదార్థమునే పలికెదను. ఆకన్నియ త సోదరుల యొద్దనుండి నాచోటికిం దేబడినప్పుడు స్మారకవ

ప్పియే కూఁగడినది. దాని నే నల్లకంచరముపై నెక్కించుకొని
చ్చినాను.

"ఓరి మూఢుఁడా! నీనోటి క్రొవ్వుచేత నేరమును నీవే స్థా
ంచుకొంటివి. ఈయంశమును గూర్చి యేర్పడియున్న చట్ట
మును దెలియవు కాఁబోలు."

"రంజాన్ పండుగయందు సుల్తానువారికి బహూకరించు
ట్టికన్నియ యెడలియం దెట్టివ్యాధియునుండరాదు. అదియారో
గ్యవతిగా నుండవలయును. దానిని దెచ్చునట్టివాఁడు, దాని కెట్టి
ాహిరినిగాని గలిగించునట్టి యౌషధములను బ్రయోగించి
యుండరాదు. దాని యిచ్ఛకు విరుద్ధముగాఁ బిలుచుకొని వచ్చు
యుఁ దగదు. ఇట్టి నిబంధనల నుదాసీనపఱచినవాఁ డెట్టివాఁ
య్యైను దండన కర్హుఁడే. ఈ నిబంధనకు విరుద్ధముగా నీవు మె
ఁగితివి. నీవు ప్రయోగించిన యౌషధము దాని దేహమున
ముడనందుననే కదా యది కాలగతి నొందెను. అది కొన్నిదిన
ములు బ్రదికియుండె ననియే యనుకొందము. దాని యెడలి
యందలి విషము సుల్తానువారి శరీరములో నూఁటి యెంత వ్యథ
ల్పదు?" ... అనుచో సులేమాను దేహము ప్రళయమారుత
మునకుఁ గంపించు తాళ వృక్షమువలె గడగడవడకెను.

వానిహృదయగోళమునందు దుఃఖమాఁగక పోయి 'హా'
మను నిస్స్వానముతో నేడ్పు కంఠనాళమును భేదించుకొని వెలికి
ర్గమించెను. 'అయ్యో! నేనెట్టిపాప మెఱుఁగను' ... అనియేమో
చెప్పఁ బోవఁగా న్యాయాధిపతి వానినోరుమూయించి "ఓరి
గాభాగ్యుఁడా! నీకొఱకు విధించునట్టిదండనను వినుము. నీ
యధీనముననుండు నాస్తియంతయు రాజాంగమునఁ జేర్పఁబడి

ధర్మకార్యములకు వినియోగింపఁ బడును.
50 పొందిన పిదప దేశభ్రష్టుఁడవు గావలయుఁ
గంటలకుఁ బిమ్మట నీతల యీదేశమునఁ గా
డినచోటునందే నఱికివేయఁబడును. నీదుశ్చరిత
ముగా ప్రాణాంతశిక్షవిధింపఁబడమికి సంతోషింప
ట్టతోఁ బరదేశములకుఁ బాఱిపొమ్ము" అనెను.
మానుని కిట్టిదుర్దశసంభవింపఁగా వాఁడు మొఱ్ఱో
పేరికి మొఱలిడుచు నప్పుడే యా రాష్ట్రమును
డాయెను.

విజ్జలదేవి ప్రేతముగాఁ బడియున్న గదిను
తయుఁ దక్కిన బాందీలును దొలఁగిపోయిరి.
యును సౌందర్యవతియును మాత్రమే యచట శేషిం
అప్పుడు ఛాఁదుబీబీ సౌందర్యవతినిజూచి 'ఇంతీ! నీ
వర్తకునిపైఁ బగయుండి కాఁబోలు నట్లు పలికితివి! ఇద
దేవి చెప్పినయుక్తియా, నీవు పన్నినయుక్తియా?

సౌం.—అమ్మా, ఔను; నేను పన్నినయుక్తియే. ఇం
లకుఁ బ్రబలములయిన కారణములు రెండు గలవు. మొదటిది.
ఇందలి వారికి నాపైసరిదియును గలుగరాదనుట; రెండవది మ
విజ్జలదేవి కిట్టి దుర్దశను గలిగించిన పరమనీచుఁడగు సు
మాను దండనార్హుఁడు కావలయుననుట. విజ్జలదేవిని ఉత్తమకన్య
కారత్నముగ నెఱుఁగుము. అది యితరుల బాధకు నోర్వఁజా
నిది గావున నీయుక్తి యది పన్నినది కాదు.

ఇట్లువారు మాటలాడుచుండు నప్పుడు అంతఃపుర ప
చారిక లొకపెద్దబోషాణమును బట్టించుకొనివచ్చి చేరిరి

నకు శుభ్రమయిన చలువబట్టలు దొడిగి వాసన
మెల్లగా నెత్తి యాపెట్టెలోఁ బెట్టిరి.
నంతఃపురపుఁ బెద్దఖోజ్జా సౌందర్యవతియున్న
'ఓ సుందరాంగీ! మహారాజ్ఞిగారు, నీ యందు
గి యుండువారు నీకిచ్చగలదేని, తమ యొద్దనే
గానుండవచ్చు ననియును; అట్టి యిచ్చలేక, నీయ
కాలగతి నొందుటచే నీజన్మదేశమునకుఁ బోవ
ంపు గాఢముగా నుండెనేని యటుచేయుటకును
ననియు సెలవిచ్చిరి. నీకెది యభిమతమో తెలు
మందలించెను.

—మహారాణిగారు నాయెడలఁ గాన్పించిన యను
ను దలఁచి, వారికిఁ బెక్కువేల వందనములను సమ
ను. నాకుఁ బ్రాణతుల్యయగు యజమానురాలు కాలగతి
టచేత నేను నాజన్మభూమికే పోయి, అచటనున్న నాయజ
మురాలి బంధువులతో నామె మరణవార్త దెలుపవలసినది
నాకుఁ గర్తవ్యముకదా! కాఁబట్టి, ఈమె శరీరమును నిక్షేపించి
కాఁగానే తిన్నఁగా నాదేశమును గూర్చియే పయనమయ్యెదను.

అంతట నాఖోజ్జా విలువగల రత్నహారమును సౌందర్యవతి
చేతి కొసఁగి "ఓయింతీ, నీవు యజమానురాలి యెడలవహించి
యుండినభక్తికిమెచ్చి మా పెద్దరాణిగారు దీని నీకు బహూ
కరించిరి." అని, యాచోటు వాసెను.

పిదపఁగొందఱు పీనుఁగుపెట్టెను మోసికొనిపోయి శ్మశా
నవాటికను జేర్చిరి. వారివెంటనే సౌందర్యవతియు నేఁగెను

29-వ ప్రకరణము

ఆహా! వారి పురుషకారమునకు దైవ మనుగ్రహించినది

కాఱుమేఘములాకాశపథమున దట్టముగా వ్యాపించి యుండఁ బట్టి గాఢతమ తమము భూభాగమునఁ గ్రమ్మియుం డెను. మహావృక్ష నిచయంబుల సైతము వేళ్లతోఁ బెకలింపఁ జాలు పటిమగల చండమారుతము బిఱ్ఱుబిఱ్ఱుమని వీవఁదొడఁ గెను. బిజపూరునగర బాహ్యప్రదేశము నందలి పరేతనిలయో పాంతములనున్న కీచకాటవులును దాళవృక్ష సంచయములును నపకృతుఁడైన దుర్జనునిమాడ్కి గాలియురవడికిఁ బెల్లుగ ఘో షిల్లుచుండినవి. పరస్పర ఘర్షణలఁగలిగిన యట్టి భీకరధ్వాన ముల వినిన సత్పక్షీంద్రులు, 'కాళరాత్ర్యనుగ్రహ విశేషంబున గాఢాంధకారముచే మిన్నుమన్నులేక మయిన కాలమున, మిం టివంక వెలువడిన యుఱుములకు నాక్రోశించి 'సకునేను డీలు వ్రావనుగా' యని, మన్ను పటపటార్భటులు పెల్లెసఁగగ నుఱు ము చున్నదో' యని యుత్ప్రేక్షింపక పోవరు.

అహా, ఈశ్వరుని చైదముల నిర్వచనీయములు! అట్టి కాఱుచీఁకటులయందు సైతము తత్ప్రదేశమునందు వెలుతురు ను లేక పోవలేదు; చిన్నచిన్న యగ్నిగోళముల యాకృతులను వహించి కొఱవిదయ్యములా బయలు నందంతటను నిరాఘాట ముగానడయాడుచుండెను. ఉద్రేకించిన వాయువుననుకరించ చునే తన్మాత్రమగు చితాగ్నియుండియుండి మహోగ్రజ్వాల జాలంబులవెడలఁ గ్రక్కుచుండినవి.

పానశుంపరలు సైతమొకటి రెండురాలుచుండినవి. రేయి రెండవజాము ముగియ వచ్చుచుండెను. హా, భయావహమయిన యా ప్రేతభూమియందుఁ బీనుఁగుల మెక్క నడయాడు నక్కలు దక్కఁ దక్కిన ప్రాణులు గానవచ్చుట యరుదు.

ఆశ్మశానవాటిక యితరులకు నికృష్టముగా నుండునుగాక! మన సౌందర్యతిలకయగు విజ్జలదేవికి మాత్ర మట్లుగాదు. సర్వసద్వస్తుసమృద్ధమయి, దాసీజనసహస్ర నిషేవితమై తనరారు రాజపురారు నవరోధ నిలయము కంటె, నెన్నియోమడంగులు ఇంపు దళ్కొత్తునదిగాఁ దనరారును గదా? ఏలనఁగా స్వేచ్ఛలేని స్వర్గపదవియుఁ బదవి యనిపించుకొనదు. అది యంథ తామిస్రనరకవాసమువలెఁ బ్రాణికోటుల డెందములకు నొవ్వుగలిగించుచుండును. ఇది శ్మశానమే యయ్యు స్వేచ్ఛా సుఖమనుగ్రహింపనదిగ నొప్పెసఁగును. అహా వారీపురుష కారమునకు దైవమనుగ్రహించినది.

ఇప్పుడు, విజ్జలదేవి గాఢ నిద్రనుండి మేల్కొనిన దానివలె మెల్లగ ముకుళితములయిన నేత్రకైరవముల విచ్చెను. తానొక బీనుఁగు పెట్టెలోఁ బరుండి యుండుటయు దాపుననే సౌందర్యవతియుఁ బరివ్రాజికయుఁ గూర్చుండి యుండుటయును గ్రహించెను. పిదప, నాతున్నులమిన్న యొప్పులకుప్పవలె లేచి కూర్చుండెను. పీనుఁగుమంటల వెలుతురుసాయమునఁ దనకుఁ గొన్నియడుగులు దూరమున మూఁడు గుఱ్ఱములు సజ్జీకరింపఁబడి యొకతరుమూలమునకుఁ గట్టఁబడియుండుటను సైతము గాంచెను. అవి తమ మువ్వురకొఱకే, దేఁబడినట్లు నది యూహించెను. దాని పెట్టెకుఁ గుడివంకగా యొక పెద్దగోయి త్రవ్వఁబడియుండెను.

అదితన్నుఁబూడ్చుట కేర్పడినది యని యాబిడ యూహిం కుండునా ?

సంతోషము పొంగిపొరలుచుండఁగా సౌందర్యవతి విజ్జదేవిని గాంచి, రాణీ! మసలుట కిది తరుణముగాదు; శీఘ్రముగ లెమ్ము; నీయుడుపులను ద్వరగా విడ్చి యీ యుడుపులను ధరిపుమని మగవేసమునకుఁ దగిన యుడుపులమూట నొసఁగెను. విజ్జలదేవి, ఆతరుణమును దెలిసి, పెట్టెనుండి వెలికి నిర్గమించి తన తొడిగియున్న యుడుపులను విడ్చివైచి క్రొత్తబట్టలను దొడిగికొనెను. విజ్జలదేవికి మాఱుగా, దాని యుడుపులను పెట్టి పెట్టెమూసి, గోయిలోదింపి క్షణకాలముననే యాయిరువుర స్త్రీలా పల్లమును బూడ్చివైచిరి.

సాహసాగ్రగణ్యలయి యా మువ్వురు స్త్రీలు నాలస్యము చేయక యశ్వములెక్కి పయనమయిరి. వారు గొంతదవ్వేగానే యాశ్వికుఁడగు నొక పురుషుఁడు వారిని జేరికొనఁ గలిగెను. ఆనలువురును బాటపైఁ బ్రవేశించిరి. రేయి తొమ్మిదిగంటల పురముయొక్కగవని తలుపులు మూయఁబడుటచే నెవ్వరుగా నగరమును గూర్చి ప్రయాణముచేయువారు లేరైరి. ఆ చివ చీఁకటిని నిర్జనమగు నా బాటపై మనకథ ననుసరించిన నలువురు జనులు దప్పఁ దక్కిన వారి సంచారము గానరాదు. మువ్వురుస్త్రీలు వెంబడి వచ్చుచుండఁగా వారికి బాసటగానుండి పురుషుఁడు మార్గము దెలియుకొఱకొక కొఱవిని వీచి మంటపుచు ముందుగాఁబోవుచుండెను. ఆతఁడు యుద్ధపరికరములు సైతము ధరించి తరుణము తటస్థించినచోఁ దనయనుపమా పరాక్రమము వెలయించుటకుగ సిద్ధముగనుండునట్లు గన్పట్టెన

ంగవేసమూనిన విజ్జలదేవియు సౌంద[redacted]ులను రింపక యుండలేదు.

వారు ముదిగల్లునకుఁ బోవుబాటను గూర్చియే హాటా చుటిని బయనముచేసి ప్రొద్దు పొడుచువేళకు దారియోరనున్న ుక సత్రమును జేరిరి. విజ్జలదేవి యబల; అదిపడిన యిడుముల ంటె దుస్థితివలని పరితాప వహ్నికిఁ జిక్కి మిక్కుటముగ శమపడినది. కాఁబట్టి యే యా సత్రమునందుఁ గొన్ని గంటలు శ్రమింపవలసినది యత్యావశ్యకమాయెను.

ఆసత్రాధికారి యశ్వారోహకులనలువురను రాఁబట్టి యుప గార పూర్వకముగా వారికిఁ దగిన విడుదులను జూపెను. ఇం లో నాతని సేవకులలో నిరువురు, వారెక్కివచ్చిన గుఱ్ఱము ను బిలుచుకొనిపోయి లాయమును జేర్చిరి. అంత, వారువాని ుడలుతోమి దాణాపాణీలుంచిరి.

ఇంతలో నా ప్రయాణికులు నలువురును దమవిడిదిగదు లోఁ బ్రవేశించి యుడుపులను వీడ్చియుంచి కొన్నినిముసముల నుక మార్గాయాసమును దీర్చికొని, పిదపఁ గాల్యాకరణీయ ుల నిర్వర్తించికొని నాత్యుష్ణజలముల స్నానమాడిరి, వారు డుగులుగట్టి కొన్నతరువాత, భోనము సిద్ధముకాఁగానే యం ఱును భోజనముచేయఁ గూరుచుండిరి.

అహా! ఆనలువురి యెదలలో నపుడు మెదలుచుండిన హానందలహరిని వర్ణింప నెవనికి శక్యము! అందు విజ్జలదేవి యనుభవించిన సంతోషమునకు మేరయే యుండలేదు. తన్ను జపురాననందలి యంతఃపురమునుండి వెలుపలికిఁ దెచ్చి, విమి త్తము, తనప్రాణములను సైతము[illegible]ణీకరించి, యనుపమాన

సాహసమున కొడిగట్టిన సౌందర్యవతీ లలామము సుందరి యగుట దెలియరాఁగా, దాని హృదయ మనుభవించినట్టి యాశ్చర్య సంతోషములఁ దాద్రూప్యమ్ములుగ వర్ణించుట కెట్టి వానికిని వచోచమత్కృతి చాలియుండదనియే చెప్పవల[illegible] అవ్విధముననే, శ్మశానవాటికనుండి, తనకును దనతో[illegible] చున్న సుందరీ పరివ్రాజికలకును అంగరక్షకుఁడుగా న[illegible] వచ్చిన మహాయోధ, కామానాయకుఁడగుట హృదయమునకు స్పష్టమగునప్పుడు విజ్జలదేవి యెట్టి స్థితియందుండె నో [illegible] లారా! మీరే యూహింపవలయును.

ఆ యన్నుల మిన్న యిదివఱకే కొండారెడ్డిగారి గృహమునఁ గామానాయకుని జయసింహుఁడుగా భావించి నది పొరపాటుగాఁ దెలియఁగానే పరిశుద్ధమగు మోహమును వాని యెడల నిలిపినది. తనకా జన్మమునందు వాఁడే విభుఁడుగాఁ దలఁచి, యుదారంబుగఁ దనహృక్కమలహరం పరలతో నాపద్మినీకలావతంసము వాని నర్పించినది. ఇట్టి యాంతరంగిక పరిణయము కంటె బాహ్యమున జరుగు పాణిగ్రహణోత్సవము మేలిమి చెందిన దగునా?

అట్టి విభుఁడే, తనబన్నములను దీర్చి నెమ్మదిఁ గలిగించు పొంటె, నిజసౌఖ్యమును బ్రాణమును దృణీకరించి విదేశమునఁ బగవారి నడుమ దినములు గడిపి బాములు గుడిచి తుదకుఁ గృతకృత్యుఁడయ్యె ననుట దెలియవచ్చునప్పు డాహా! కామినీమణి యగు విజ్జలదేవికి మోహ మినుమడించె ననుట యతిశయోక్తి కాదుగదా? విజ్జలదేవి యుత్తమ వంశ సంజాత; అది కారణమ్మున నా యువతీవతంసము కృతఘ్న కాదు; అయినను దన

పరిజనములేని యాప్రదేశమున నాయుత్తమురాలు దనకృతజ్ఞత నెట్లువెల్లడి పఱుపఁ గలదు? దాని యానందాతిశయ మప్పటికి ఘటదీపాకృతిగ దాని డెందముననే యడఁగియుండ వలసి వచ్చెను.

భోజనోత్తరము వారెక్కువ కాల తామసము చేయలేదు. ఆవేళకుఁ దొమ్మిదిగంటల ప్రొద్దెక్కి యుండెను. గుఱ్ఱములు సజ్జీకరింపఁబడి సిద్ధపఱుపఁబడెను. సత్రాధికారి చేతఁ గొంతడబ్బు పెట్టి యందఱశ్వారోహకులయి యా చోటినుండి తరలిరి. ఇప్పటికిని విజ్జలదేవి మగవేసము నే యవధరించియుండెను వారు ప్రొద్దుగ్రుంకునంతవఱకును వాటావాటిని బయనముచేసిరి. శత్రువులయెల్లలో నుండునప్పుడు వారికెట్లు నెమ్మది గలుగును? ఎప్పుడు విరోధులు మనలఁ గనుఁగొందురో, ఎప్పుడు వారివలలను మరలఁ జిక్కవలసి వచ్చునోయను భీతి క్షణక్షణము వారి హృదయముల శల్యప్రాయమయి వెత గొలుపుచుండఁగా ఆఁకలి దప్పులనట్టులపై వారి కిచ్చ నెట్లుపొడమును? సాయంకాల మయిదుగంటల సరికి వారు నలువురును బాటదాపున నున్న యొక సత్రమును జేరిరి.

సుందరీ పరివ్రాజికలంగూడి, విజ్జలదేవి కొఱకు బిజపురమునకుఁ గావానాయకుఁడు పయనమయి పోవునపుడు తాను దెచ్చుకొన్న యుద్ధపరికరములను గొన్నికవచములను నాసత్రమునందే యొకగది నద్దెకుఁ దీసికొని యందుఁ బదిలముచేసి యుంచి యుండెను. మఱియుఁ దానుమరల వచ్చునప్పటి కనువుగాఁ గొన్ని సౌకర్యములను సైతము చేసియుంచెను. కాఁబట్టి వారు నలువు రాసత్రము చేరఁగానే వారికిని వారెక్కి వచ్చిన

గుఱ్ఱములకును నుపచారముల కెంతమాత్రము లోపము గలుగ లేదు. వారు మార్గాయాసము దీఱ నుష్ణోదకముల స్నానమాడి మడుగులు దొడిగికొనివచ్చు నంతలోఁ బోజనము సిద్ధమాయెను వారు, కడుఁఘారబోజనము దిని దమకొఱకు నేర్పడిన విడిదిగదలలోఁ బ్రవేశించి శయ్యలపై మేను వాల్చిరి.

హృదయమునుండి చింత దొలఁగుటం బట్టియు, నాదివసమంతయు విడుమరలేక సంచారముచేసి యలసి యుండుటం బట్టియుఁ బరుండఁగానే వారిని గాఢనిద్ర యావరించెను.

30-వ ప్రకరణము.

ఒడయరగండదళపతి ప్రయాస ఫలించినది.

రాత్రికాంతల మోములవలెనే దిక్కులు సైతము వెల్ల నాయెను. భగ్నకాంతములతోఁ గ్రుక్కవాకులు గూయఁ దొడఁగి వి. మందమారుత మంతటనల్లనల్లన వీవఁదొడఁగెను, బంగారు ళ్లెము భాతి బాల భాస్కరుఁడు పూర్వదెస నరుణారుణ కాంతు తోఁ బెజరిల్లెను. భానుమంతుని కరస్పర్శముల వికసించు ద్మములతోఁడఁ బద్మినీ మణియగు విజ్జలదేవియొక్క నేత్ర మరసములును వికసితము లాయెను. దాని తోడివారును ద్రనుండి లేచిరి. అందఱును ముఖప్రక్షాళనాది కాల్యకృత్యంబు ను దీర్చికొనిరి. వారు దాదాపుగా విజయనగరపు యెల్లను రినవారగుటచే నింతకుమున్ను తొట్రుపెట్టుచుండినభీతి వారి మెదలనుండి తొలఁగెను.

తమ గమ్యస్థానమిట్టిదని వారదివఱకు నిశ్చయించుకొన యే పయనముచేసినవారుగాన, తామిట్టి చోటికిఁ బోవలయు నుటను గూర్చి యచట నాలోచింపవలసినవారైరి. అప్పుడు, రివ్రాజిక తనయెత్తికోలు సుఖపరిణామకమగుటచే నింకఁదన డ్పాటు వారికక్కఱలేదని తెలిపి, యొకానొక సమయము ం దొక చోటవారిని గలిసికొనునట్లు సంకేతముచేసి సెలవుదీసి ని తనయిచ్ఛకు వచ్చినచోటికేఁగెను.

పిదప, సుందరి, కొంత కాలమువఱకుఁ దానును విజ్జలదే యు ముదగల్లుప్రాంత నందనమున నుండుట యుక్తమగుటదన

యభినుతమని దెలుపఁగా నందులకుఁ గామానాయకుఁడు విజ్జలదేవియును సమ్మతించిరి. ఏలనఁగా, దుర్గమమయిన నంద వనము మార్గమును విలిఖించియున్న పత్రములు దాని జిక్కి యున్న దనుట పాఠకులకుఁ దెలిసిన యంశమేకదా !

అంత నాముగ్గురును దమయాకృతులితరులకుఁ దెలిం కుండునట్లు కవచములను దొడిగికొని గుఱ్ఱములెక్కి తాము శించినచోటికిఁ బయనమయిరి. వారెంతచమత్కారముతో గార్యములపట్ల జాగరూకత గలిగి మెలఁగినను, ప్రయోజ మేమి? జయసింహుని భటులలో నొకరిద్దఱా నత్రమున దుండి వీరిప్రయత్నముల నన్నింటిని జక్కఁగా గుర్తించుచుండి వీరిని బోవదలుట జయసింహాదులకుఁ దలయేరుపట్టించున యను సంశయము లుండఁగాఁ జనిపోయిన తమదొరసానియగు సుందరిని వారు గన్నులారఁ గాంచిరి. సంతోష సముద్రమగ్నలు గుటచే సుందరివారి జాడఁ గనుఁగొనలేక పోయెను. కావున వీరిప్రయాణమునకు మున్నే, వీరిరాక జయసింహున కందినది.

జయసింహుఁడు ముదగల్లు ప్రాంతారణ్యముల వసించు వాఁడని యింతకుమున్నే నుడివియున్నాముగదా ! శూరవరు కవచములఁ దొడిగికొనిన యాముగ్గురు నాయరణ్యమున ప్రయాణముచేయువారైరి. వారు, దాదాపుగాఁ బదిగంటలవేళ కరణ్యముఁ బ్రవేశించి, యొక వాగుగట్టున నున్న చెట్టులకు దమగుఱ్ఱములనుగట్టి కొంత పచ్చిక వానియెదుటఁ బడవైచిరి అంతఁ దామొకవృక్షచ్ఛాయనుజేరి తాముదెచ్చుకొనినయన్న మును భుజింపఁ దొడఁగిరి

పిదప, వారచ్చోటువదలి పయనమయిరి. వారికిఁ జూపు మీర దూరమునందొక పురుషుఁడు ఖడ్గపాణియై చెట్లమాటున నక్కి నక్కి వారితోడఁ బోవుచుండెను. తమతోడ వాఁడట్లు నవ్వుల వచ్చుచుండుట యా మువ్వురకును దెలియదు.

కామానాయకుఁడా యువతీమణుల నిరువురను వెంటరానిచ్చి ముందేఁగుచుండెను. అట్లు వారపరాహ్ణము రెండు గంటల వఱకు పయనముచేసి యొకగుట్టయొక్క చఱియను జేరిరి. అచ్చటవారు మువ్వురును గుఱ్ఱములనుండి దిగిరి. పిదప గుఱ్ఱపు జీని సామానులను వానిపై కంటలముగ వేసియుండిన సామానుల సంచులను దింపి, గుఱ్ఱములను తరుమూలములకుఁ గామానాయకుఁడు గట్టియుంచెను; దాపుననే యొక గుహ యుండెను. అందు, జీని లోనగు సామానులను బదిలముచేసి, దీపము వెలిగించుకొని కాఱుచీఁకటులు కాఁపురము చేయుచున్న యాగుహలో మువ్వురును బ్రవేశించిరి. ఆగుహ మఱియొక గదికిఁ దీసికొని పోయివదలెను. అచట నొకగూటిలో తైలమునింపిన యొక పెద్దబుడ్డియు, దీపపు 'లాంద' రొకటియు నుండినవి. ప్రమిదెలో తైలముగాని వత్తిగాని లేవు వానికి దగ్గఱగానే ద్రాక్షరసాసవము నించిన కుప్పెలు రెండుండినవి. ఆ గుఱుతులను జక్కఁగఁ బరిశీలించి చూచిన కామానాయకుఁడు——

"ఆహా, ఇదేమివింత! ఇచ్చట నొకలాందరు మాత్రమే యున్నది. మఱియొకటి గానరాదు. ఈ యొక్కలాందరు నందును నూనెయు వత్తియుఁ గానరావు; పాత్రముల యందు పోయబడినట్లు, మొదటిగుహ యందేవియు లేవు. ఈ రెండవ గుహయందును దీపము వెలిగించుటకు ననుకూలించు నిప్పు

ముక్కలును చెకుముకిరాలును బ్రత్తియును లేవు" అని త తోడివారితోఁ జెప్పెను.

వి——మనము కేవలము పత్రములను నమ్మక జాగ్ర గలిగి వీనిని దెచ్చుకొన్నది మంచిదాయెను.

కా——అయినను, ఈ యల్ప తారతమ్యములే గాక దక్కి యానవాళ్ళన్నియు సరిగానే యున్నవి. ఇంకను మనమిచటనుఁ యొక్క గంట ప్రయాణముచేసిన నందన వనమును జేరఁగలము చెట్లయొక్కయు గుట్టలయొక్కయు నానవాళ్ళపై మనమిఁ దనుక దారితప్పక వచ్చి చేరినది యాశ్చర్య పడఁదగిన యంశ యగును.

అనుచునే కామానాయకుఁడు వెలుపలికి వచ్చెను. వా వెంబడినే యా వీరవనితలు సైతము వచ్చి గుహాలకు వె పల నిలిచిరి. తత్క్షణమే నలుదెసలనుండియు తుపాకులు ప్రే దొడఁగినవి.

సమయోచిత ప్రతిభగల కామానాయకుఁడా యన్న మిన్నల నిరువురను గుహలో భద్రమయినచోట దా యుండునట్లు కట్టడచేసి జీని సామానులు దనగుఱ్ఱమున దవిలించి, మందుగట్టించి యున్న తుపాకుల రెంటిని తర రిని బూని యశ్వమారోహించెను. అంతలో దా దాపు నొక వంద వీరభటులువచ్చి యాతనిని బొదివిరి.

ఆహా, కామానాయకుని రణవిహారమును గూర్చి యే వర్ణించుట! కవచధారియగుటచేఁ బ్రతిభటుల ప్రయోగ లతని శరీరమును బాధింపవయ్యెను. ఆతఁడు, తన్నుమూగిన వారిలో చిత్రగతులఁ దన యశ్వమును బోనిచ్చుచు వ్రేటు

రువురుమువ్వురుగా నటికి గూల్చుచుఁ బోయెను. కనుమూసి
తెఱచునంతలోఁ దన్నుచుట్టుముట్టిన వారిలోఁ గొందఱు దెగి
నేల ద్రెళ్లిరి. తక్కినవారు దెసకొకరుగాఁ బలాయితులయిరి.
ట్టియదనున నుత్తమాశ్వ మెక్కి జయసింహుఁడే తన్నుమా
ర్కొనవచ్చుచుండుటను గామానాయకుఁడు గాంచి, వానివం
కకుఁ దనగుఱ్ఱమును మెలపున మరల్చి గుఱిపెట్టి తుపాకిగాల్చెను.
ఆవ్రేటుతోడనే జయసింహుఁడు నేల కొఱగెను. వాఁడెక్కి
యున్న గుఱ్ఱము పిక్కబలము కొలఁది పాఱిపోయెను.

తమనాయకుని దుర్గతికిఁ దార్చిన కామానాయకుని యెడ
గ్రోధము వహించి, విజయసింహుని భటులలో హతశేషులగు
వారు, మరలివచ్చితాఁకిరి, దవ్వున గుహలోనుండి యంతయును
చుచుండిన సుందరి తటాలున నాచోటువదలి శరవేగమున
యసింహుఁడు పడియున్నచోటికి వచ్చిచేరెను. తనసామర్థ్యము
ంతటిని వినియోగించి మూర్ఛితుఁడై పడియుండిన జయసింహు
త్తుకొని యొక మఱుఁగు ప్రదేశమునఁ బరుండఁబెట్టి, దాపున
న్నబఱియనీటిని దెచ్చి వానికన్నులను మోమును దుడిచినది.
ొంతయూపిరి తిరుగఁగానే తానెత్తికొని వచ్చియుండిన పుష్పాస
మును గొంతుత్రాఁగనిచ్చెను. వానికట్టి యుపచారములచేతఁ
జ్ఞవచ్చెను. వానికి గుండువలని గాయమంత గొప్పదిగాదు;
ాని యెడమపిక్కకుమాత్రమే దెబ్బ తగలియుండెను. వాఁడు
ూర్ఛిల్లుటకుఁ గారణము, చెదరిన గుఱ్ఱమునుండి క్రిందపడు
యే యగును. తనపెనిమిటి యించుక దెప్పిరిలుటం గాంచి,
వచధారిణియైన సుందరి, మరలి విజ్జలదేవి యున్నెడకు వచ్చి
రిపోయెను.

ర్షను గారణపఱచి తాను గొన్ని యకార్యములకు లోఁబడవలసి
వచ్చెను

విజ్జలదేవి నాశ్రయింపనున్న నందనవనమునందలి మితిక
మీఱిన యైశ్వర్యమునుమాత్ర మపహరింపఁ సాహసించినద
గాని, దానివినాశమాయింతి కెంతయు సమ్మతముగాదు. అది
తలఁచియున్న విధముకంటె విపరీతముగాఁ బ్రతికార్యము పరి
ణమించినది. తనకుమరణమే యాపన్నమయినదను నూహకలి
నప్పుడు, తన్నతివేలముగ నాదరించి యక్కటికము గాన్పించి
విజ్జలదేవికి మగనియానతిలేకయే యుంగర మొసఁగినదగుటచే
నెమ్మది చెందిన పిదప తనకాంతునిమోమెట్లు చూచుట యన
మోమోటమిని, నున్నతవంశసంజాతుఁడగు జయసింహుఁడ
దుర్వ్యవసాయవిముఖుఁడగుటను, భావించి యదికాలగ
నొందినట్లు చాటించుకొనెను.

పైని జెప్పిన కారణాదులవలన సుందరి జయసింహ
నెడఁ బాయ సాహసించినదిగాని, పెనిమిటి యెడఁబాటువల
ఘోరవ్యథ దానిహృదయసీమను సదా బాధించుచుండిన
సార్వకాలిక సర్వావస్థల దానిచిత్తము పెనిమిటి యోగక్షే
ములయందే లగ్నమొంది యుండెను. ఏదో స్త్రీలకు సహజమై
చిత్తచాంచల్యవశమునఁ దాను మరణించినట్లు చాటించుకొ
తానుగా భర్తృవియోగమును దెచ్చిపెట్టుకొనినదిగాని, అ
క్షణము తనమనోనాయకుని సందర్శించి తనివొంద వలయు
నెంచి యందులకుఁ దగిన సందర్భము నిరీక్షించుచు
యుండినది.

ఆహా! సంయోగ వియోగములీశ్వరాధీనములు. సుందరి యంతకుమున్ను తాను దన మనోవల్లభునిఁ గాంచి యుపచరించు నట్లనుకొనియుండలేదు గదా; మొదట జయసింహుని పరివారము వారికిని దుడకు జయసింహునకును గామానాయకునకును భండనము జరిగిన సంగతియు, పోరునందు జయసింహుఁ డొరఁగుటయు వానిని సుందరి యుపచరించుటయును నింతకు మున్నొకసందర్భమున ముచ్చటించియే యున్నాము. ఆయన్నులమిన్నకు ప్రాణేశు నెడల నింతగాఢానురాగము లేకపోయిన నొకత్రుటిలో మెఱపు మెఱసినట్టులు పెనిమిటి పడిన చోటి కేఁగి యవలీలగా వాని నొకరహస్యప్రదేశముం జేర్చి వానినావరించి యున్న సొమ్మదీఱునటు లుపచరించి యుండదుగదా!

అక్కటా! ఆ యువతీవతంసము దనభర్తకు సొమ్మదీఱునంతవఱకు శక్యమయినంత పాటుపడి, వాఁడు కనులువిచ్చి చూచుదనుకఁ దానచ్చోట నిలువనొల్లక తొల్లి తానున్న చోటిని జేరి విజ్జలదేవిని గలిసికొనెను.

విజ్జలదేవి తనచర్యల కచ్చెరువొంది తన్నుఁ బ్రశ్నించుటకు మున్నే యాసుందరి, జీవకారుణ్యము పెంపునఁ దానొకరణపతితునకు చికిత్సచేసి వచ్చినట్లు చెప్పెనుగాని, ఆతఁడు జయసింహుఁడగుటను సూచించినదిగాదు. అదిమొదలుచేసి సుందరి మదిని చింత గాఢముగఁ గ్రమ్మఁ జొచ్చెను. వానిశరీరము స్పృశించియుండుటకుఁ దనవియోగమే కారణము గావలయునని వానియంతఃకరణమునకుఁ బొడకట్టునప్పుడు దాని నిలువేరయినటులుండెననునట్లు గుండె జల్లుమని శరీరమంతయుఁ జెమటపట్టెను.

సుందరి వ్యత్యస్తస్థితిఁ గనుఁగొనుటకుఁ జాలినంత యవకాశము విజ్జలదేవికిఁ దటస్థింపలేదు. ఏలనఁగా—ఇంతలో దాని ప్రధానామాత్యుఁడయిన యొడయరగండఁడచటికివచ్చిచేరెను కావున, విజ్జలదేవి తనగమనము ప్రధానామాత్యుని వంకకు మరల్చినది యాయెను.

తదనంతరమచట సంక్షోభవించినవారందఱారేయి యాప్రదేశముననే గడుపఁదలఁచిరి. అందలిగుట్టలచఱియల పొడుగునను గుడారములు వేయఁబడి యొడయరగండనిదళము వారందఱును విడిసిరి.

సుందరీవిజ్జలదేవులకుఁ బ్రత్యేకప్రత్యేకములు లయిన పటకుటీరము లమర్పఁబడినవి. కామానాయకాదివీరులును ప్రత్యేకవసనగృహంబుల నమర్చుకొనిరి. దండులోని వారు కట్టెలమంటవేసి రాత్రిభోజనమునకై వంటకము చేసికొనఁ దొడఁగిరి.

ఆ ప్రదేశ మరణ్యగర్భముగా నుండినప్పటికిని ప్రకృత మత్యంతరామణీయ్యకముగ స్కంధావారమున కునికిపట్టయి పొలుపొందుచుండెను. ప్రొద్దుగ్రాలి చంద్రోదయమయ్యెను. నేలపైఁ బిండివెదచల్లినట్లు వెన్నెలగాయుచుండెను. కామానాయకాది దళపతులకును, సుందరీవిజ్జలదేవులకును రాత్రిభోజనములమర్పఁబడినవి. వారందఱును దమదమపటకుటీరములఁగూర్చుండియే భుజించి లేచిరి, వారిభోజనపుఁ బనిదీఱినప్పుడు దాదాపుగాఁ దొమ్మిదిగంటలుండును. ఆ దినమంతయు నచ్చటనున్న వారందఱు దారినడచి యలసినవారగుటంబట్టి సెజ్జలపై మేను వ్రాల్చిరి. రమారమి రెండుపందల వీరభటులు వంతులువేసికొని యాస్కంధావారమునకు గస్తుదిరుగ నాయత్తపడిరి, వన

మునందలి దుష్టమృగముల రాయిడిగలుగమికి నా సేనానివేశముచుట్టును గట్టిలమంట వేయఁబడెను. దవ్వులనుండి చూచువారి కాకాంతులు దావదహనము ననుకరించుచుండె ననుట యతిశయోక్తిగాదు, కొంతసేపుననే పారావాండ్రు తప్ప నందఱును గాఢనిద్రకుఁ బరవశులయిరి.

అట్టి యదనునం దక్కటా! సుందరి సుఖనిద్రకు నోఁచుకొన్నదిగాదు. 'అయ్యో, నావల్లభుని శరీర కార్శ్యతకు నావియోగమే కదా కారణ'మని భావించును. ఆయప్రతిమాన శౌర్యనిధి నాసౌఖ్యమును గోరియే కదా యీ యరణ్యానియందిట్టి యిడుములఁ గుడుచుచు నిన్ని బన్నములకు గుఱియయ్యెను. ఆతని శ్రేయములకు విఘ్నకారిని నేనే కదా! నేను లేకున్న నాతఁడింత కెటులయిన నుత్తమ పదవిని దులఁతూఁగుచుండునే యని నిట్టూర్పు నిగుడ్చును. హా! జయసింహుఁడు సార్థకనాముఁడు. ఆశౌర్యధనుని పక్షమున, ఆమానఘనుని విషయమున నీశ్వరుఁడుకూడ కారుణ్యము నించకపోయెను గదా! యని వాని బన్నములను డెందమునకుఁ దెచ్చుకొని కన్నీరు నించును. కటకటా! ఈశ్వరునేల నిందింపవలయును? ప్రాణికోటి దమ కర్మానుసారము ఫలమనుభవించెడిని; పాతకురాలనగు నన్నునేన నిందించుకొనవలయును. అవిరతము నాసుఖము గోరి దుష్కరములయిన సాహసకార్యముల కొడిగట్టుచున్న యుత్తము నెడల దోషబుద్ధిని వహించి దూషితనైతిని. యుత్తమ సాధ్వీమణులకు విపరీతముగఁ గన్పట్టు మార్గమును ద్రొక్కి పతినెడఁ బాయుటకు సాహసించితిని. నన్నెట్టు గరితలు మెచ్చుకొనఁగల రని లజ్జపేర్మిని మోము వాంచును. అక్కటా!

విధివశమున నతిదూరాలి ప్రాణవిభునినెడఁ బాసితిహో! ప్రసన్నమాగమ సమయమునందైన నేల కలిసి కొనకపోతిని? అట్టిచేత యెట్టివారికిని దగనిదే! హా, అతనికుపచరింపఁబోయిన దానను మరలి యేలవచ్చితిని? గాటముగ నావరించియున్న సొమ్మతీఱ తెలివి యలవడినదనియా? ఒకవేళ—ఆ తెలివి—చావు తె— అయ్యో, ఈశ్వరుఁడట్టిసంకట మాకరుణానిధికిఁ దెచ్చిపెట్టఁడు! అని దానిడెందము పతినిగూర్చిన పలువగల వగలకుఁ జిక్కి చిందరవందరయగుచున్న తఱుణమునఁ గనులకుఁ గునుకుపాటొల్ల పట్టును. తననాయకుఁ డింతకే యిహలోక సంబంధనమునువీడ యుండునేమో యను శంక దోఁచినప్పుడు, ఆ పతివ్రతతిలకమున కేమిచేయుటకును దోఁచలేదు. బుద్ధికిఁ బ్రసన్నత తప్పెను. కన్నులనీరు చిప్పిలుచుండఁగా గుండెల యదురుపాటతో నాయన్నులమిన్న తటాలున లేచి నిలుచుండెను. ఘూకములయొక్కయు భేకములయొక్కయు జలకుక్కుటములయొక్కయు ధ్వానములుదప్ప, నందలిజంతు సంతానములన్నిఁటియొక్క మూల్గులణఁగి యుండినవి; అవియన్నియు సుఖశాయినులయి యొడళ్లులుమఱచి కులాయముల యందును గుహాంతములయందును గూర్కుచుండినవి. ప్రాణికోటులకన్నిఁటి ననుపమాన సౌఖ్యమును సమనుగ్రహించు నాయుత్కృష్టసమయము సుందరీవతంసమగు సుందరికిమాత్రము వ్యథనించుచుండెను. అట్టి ఘోరవ్యథ దాని మృదుల హృదయమును చాలసేపువ కట్లు ప్రతిబాధింపలేదు. అది యట్లునిలఁబడి, శోకతప్తహృదయనై 'హా' యని యుచ్చరించునప్పుడే, చిత్రము! జయసింహుఁ బిగికౌఁగిలిని దేజరిల్లునది యాయెను. సాధారణమైన దాఁ

్యమయినచో నట్టిస్థితి ననుభవించు తరుణమున వారొండొ
ల కన్నీటివెల్లువలఁ దొప్పదోఁగియుందురు; వారట్టిసాహసులు
గారు; ఆదంపతులను మూర్తీకరించిన శౌర్యసాహసములనక
ప్పదు. అటులుండియు నొండొరులతో సంభాషించునంతటి
టిమ వారిడెందముల కలవడుట కొకగడియ పూర్తిగఁ బట్టిన
నియే చెప్పవలయును.

జ—హా! ప్రాణేశ్వరీ! నాయిహలోకసర్వస్వమ! నీ
ట్టిచర్య కొడిగట్టుదువని నే ననుకొనలేదు. అటులుండియు నీ
వో ప్రబలకారణము లుండి యట్టి చర్యకు సాహసించితి
నియే యిప్పటికిని భావించెదను, నిన్ను నోనాడుటకు నేనెప్పు
ను సాహసింపలేను. నాదుష్కాలమే నీకిట్టి విపరీతబుద్ధిని గలి
ంచెను.

సు—ప్రాణేశ! మన్నింపవలయును. నాయపరాధ
మును క్షమింపవలయును.

జ—ప్రాణేశ్వరీ! నీ మరణవార్త విన్న పిదప సైతము
మొదలఁ గాన్పించిన కోప ముపశమిల్లినది గాదు. పిదప, కాల
మమున నీపై నేర్పడిన కోపాగ్ని చల్లఁబడినది. నీ యుద్గుణ
ములు నామదికిఁ దోఁచను దోఁచను నాకీ యిహలోకముపై
వృదగ్గుచుఁ దుదకు మరణమే శరణముగాఁ దోఁచెను. నీ
వియోగసమయమున నాకుఁ దోఁచిన యిడుమలన్నియు మాని
ంటికంటె నభ్యుదయము లెక్కుడుగఁ గానవచ్చుచున్నప్పటి
నీయెడఁబాటువలని వైరాగ్యము, వానియం దభిరుచి పుట్టిం
దిగాదు. హా! ప్రాణేశ్వరీ! నీవు జీవదశయం దుండున
చు కామానాయకునితోడను విజ్జలదేవితోడను సత్రమున

బసచేసియుండినట్లును తనకన్నులారఁ జూచివచ్చిన రీతిని నా
భటుఁడు చెప్పఁగా నాకుఁ దోఁచిన యానందము నెట్లు వివరిం
తును? బిజపూరు సుల్తానునకు విక్రయింపఁబడిన విజ్జలదేవి
యెట్లు తప్పించుకొని రాఁగలిగినది? దానితోడఁ గామానాయ
కుఁడును నీవును నుండుటకేమి కారణము? అని సందేహించి
తినిగాని క్షణకాలములో నంతయు నాడెందమునకు విశదమా
యెను. పెక్కువిధములఁ గామానాయకుని భంగపఱచుట నా
ముఖ్యకర్తవ్యముగ సంకల్పించుకొని యుంటిని గాన నేనే
యాతనితోఁ బోరుగలిగించు కొంటిని. నేను గుఱ్ఱము మీఁది
నుండి పడినది తెలియును. పిదప నేనొక వృక్షచ్ఛాయఁ బరుండినది
తెలియును. ప్రజ్ఞతొలఁగిన నన్నాచోటునుండి తొలఁగించి,
గాయమునకుఁ గట్టుకట్టి యుపచరించి నాకుఁ బ్రజ్ఞ గలుగఁగానే
నాకృతజ్ఞతా వచనమయిన నంగీకరింపక మెఱపుమెఱసినయును
వున తొలఁగిపోయిన కవచ ధారిణివి నీవేయని యూహించితిని.
రేయి యైసద్దణఁగిన పిదప గస్తువారికనుఁ బ్రామి నేనీ స్కంధా
వారమును బ్రవేశింపఁగలిగితిని. అందులకింత సేపుపట్టెను. నేనీ
స్కంధావారము చేరుటకు ముఖ్యోద్దేశము కామానాయకునిఁ
గనిపెట్టిపారి కొనవలెయుననుటయే; అట్టియుద్యమముతో వచ్చిన
నాకుఁ దైవయోగమున నీసమాగమము గలిగెను.

ప్రాణేశ్వరీ! నాయూహా యెంత యదార్థమయినది యైనను
నీచర్యకుఁ గారణమిట్టిదని నీవలన వినఁగోరెదను. నీపై నపరా
ధము మోపఁదలఁచియు నిన్ను దండింపఁదలఁచియు నిట్లు ప్రశ్నిం
చెదనని భావింపకుము. ఏలనఁగా. నీసౌశీల్య మిట్టిదని నాకుఁ
జక్కఁగాఁ దెలియును.

సుందరి మందహాస సుందరవదనారవిందయై, "హృదయేశ! మీయొద్ద నా రత్నాంగుళీయమును దీసికొని పోవునప్పుడు, మార్గమధ్యమునఁ జేడియతో నొకవనమున నించుక విశ్రమించితిని. ఆయదనున విజ్జలదేవి తోడి సఖ్యము గలిగెను. ప్రారంభమున దానిని వంచించి చెఱపట్టుటకే తలపోయుచు దానితో సంభాషించుచుంటిని. ఆయన్నులమిన్న యుఁద నగుట్టును బయలు పెట్టకయే సంభాషించుచు వచ్చెను. అట్టి తరుణమున పరివ్రాజి యొక్కరిత మా యున్నయెడకు వచ్చి తన యొద్దనున్న యౌషధముల మహిమల నుగ్గడింప దొడఁగెను. అప్పుడు, భూలోక నందనమును గూర్చి యాబిడ ప్రశంసించినది. నే నానందనవనమును గూర్చిన యభిలాష గలదాన నగుటచే శ్రద్ధతో వినుచుంటిని ఆ సమయమున నాహృదయము నాయధీనమునందు మెలఁగుచుండ లేదనియే చెప్పవలయును. పెక్కు సంకల్పములు నాయెదనంకురించుచు నశించుచుండినవి; కావున నాదాపునఁ బ్రాకుచుండిన కాలసర్పమును జూడనైతిని. ప్రమాదవశమున నేనావిష జంతువుపైఁ జేయి వైచుటయే యద్దియది బలముగాఁ గాటువైచెను. ఆవేళ విజ్జలదేవి గావించిన కారుణ్యమునకు మేరయిడుటకుఁ గాదు. దానికి నా పరిచయము గలిగి యత్యల్ప కాలమే యయి యుండినప్పటికిని, తన సోదర్యభ్యధికగా భావించి నాయిడుమకుఁ బరితపించినది. పరివ్రాజిక తత్క్షణమే చికిత్స చేసినప్పటికిని నాకు మరణము దప్పదను నమ్మకము గలిగిపోయెను. అట్టి ప్రాణప్రయాణ సమయమునందు గుణభూషితయగు విజ్జలదేవిని వంచింప నామనస్సు సాహసించినది గాదు. కాఁబట్టి, ఆయుంగరమును దానికే యిచ్చివేసి

తిని. పిదప, కొంతసేపటికే పరివ్రాజిక యౌషధమువలన నాశరమునందు వ్యాపించిన విసము దిగుచువచ్చి నెమ్మదిగలిగెను. ఆపూజ్యురాలి మందు నన్ను బ్రదికించినప్పటికిని నాకివాలోమున జీవించి యుండ వలయునను దలంపు గలుగలేదు. బ్రదికియుండుట భారముగానే దోఁచెను. మీరు నాయిచ్ఛానుసారము మెలఁగుట లేదు, మీ నడవడికలన్నియు నాకు వెగటు గలిగించుచునే యుండినవి. నందనవనమును పొందఁగోరి మనము చేసి దుష్కార్యములన్నియు విఫలము లయినవి. మిగుల ప్రయాసపడి సంపాదించిన రత్నాంగుళీయమును మరల దానికే యొసఁగితివని మీ రెక్కడ కోపము గొందురోయను భీతియు దలచూపెను. విఖ్యాత గుణగణ యగు విజ్జలదేవిని గాపాడ లయునను పట్టుదలయు నెదలోఁ బాదుకొనెను. కావున నేయంశములను గూర్చి పరివ్రాజికతో నాలోచించితిని. ఆబి నేను నిజస్వరూపముతో మెలఁగుటయు జీవితగా నుండుటయు నాకోర్కెలకు భంగకారులని దెలిపినది. మఱియుఁ దనయొ నొక మందున్నదనియు, దానిని సేవించినచో మరణలక్షణము లేర్పడుననియుఁ బిదప వేఱొకయౌషధముచే బ్రదికింపవచ్చునియుఁ జెప్పినది. కొంతకాలము సుందరి కాలగతినొందినది య యనిపింతము; పిదప, పోలినట్లు చుంచుకొందము. అని తీర్మానించుకొని యట్లే చేసితిని. తదనంతరము, నేను నారూపముతో విహరింపరాదని యాయోగినియిచ్ఛానుసారమే మోమునకును, జేతులకును నలుపుఛాయను పూసికొన సాఁగితిని. ఈరహస్యము నచేడియలకును, వారివలన నాతలిదండ్రులకును మాత్రమే దెలియను. ముఖ్యముగా మీకు నేను మరణమొందినట్లు దెలియవలయు

నియే నేనట్లు చేయసాహసించితిని. మఱుచటిదినమే కొండారెడ్డి ారికాపదగలిగినట్లు మాకుఁ దెలియవచ్చెను. చికిత్సకొఱకు రావింఁబడిన పరివ్రాజికతో నేనును బోయియున్న సమయమున జ్జలదేవికిఁ దటస్థించిన విపత్తు సైతము మాకుఁ దెలిసెను. వీర ద్రునికిఁ జిక్కిన పత్త్రములు నాయధీనమునకు వచ్చినవి.

"తదనంతరము, నేనును పరివ్రాజికయుఁ గామానాయకుఁ నుగా మువ్వుర మాత్రమునందే బిజాపురమునకుఁ బయనతిమి. అచ్చట నెంతో సాహసించి విజ్జలదేవిని బిలుచుకొని యిచటికి వచ్చి చేరఁగలిగితిమి. కామానాయకుఁడు నాయెడల దరీవాత్సల్యము నెఱపువాఁడు; నానిమిత్తము మీకెంతయో ఎలుచేయఁగలఁడని నమ్మెదను. అతనికి విజ్జలదేవియం దమరిన ణయ మప్రతిమాన మయినది. విజ్జలదేవికి నాతనియెడల ను రాగ మధికము. వారి పరస్పర మోహమును విచ్ఛేదింప వరికిని శక్యముగాదు. నా ప్రాణనాయకా! మనకు మంచి ాలమే తలచూపి యున్నదనవలయును. మీ రింకనిట్టి కాపథములనుండి తొలఁగవలయును. కామానాయకాదులతో మైత్రి ెఱపి, ఆచంద్రార్కము మీయున్నతోన్నత శౌర్యధర్మము గద్విదితముగా వెలయునట్లు జనపథముల విహరింపవలయును. మహావీరశిరోమణ్యులగు మీరా యీవనవాసమునఁ బ్రొద్దులు ుచ్చుట?" అని వినయ సంపన్నమై హితోక్తులఁ దనవల్లభు నాశ్వాసించుచుండునప్పుడే పలపల తెల్లవాఱెను.

32-వ ప్రకరణము.

దైవ మందఱి నొకచక్కిఁ జేర్చును.

ప్రాతఃకాల భానుమంతుఁడు, ప్రాచీదిగంగనా ఫాలప్ర శంబునందలి కస్తూరీతిలకంబు భాతి నరుణారుణకాంతులతో స రారుచుండెను. గంధమరుద్బాలుఁ డప్పుడు వికసించు వ పుష్ప సౌరభంబుల వహించి మందమంద సంచారంబుల వని జత నొనగూర్చుచుండె. తత్రస్థ తరువర నికరంబులు గంభీ నాయకులవలెఁ బొలుపారుచు విక్రమవిహారంబుల నిజశరీరంబ లఁ దృణప్రాయములుగ దలఁచి క్రీడించుధీరనిధులగు కామా నాయకాదులకు శాఖాహస్తంబులఁ బుష్పాండజులు సమర్పి చుచున్నవో యన వాయుచాలనవశమున పుష్పములు రాల చుండినవి. శూరనిధుల పరాక్రమంబులఁ బాడుచున్నవో య నఁ గోకిలములు క్రోధకషాయ నేత్రంబులయి కోకూయమా నంబులు సల్పుచుండెను. తమ ప్రభువగు వాయుదేవుని యా మనంబునకుఁ దమ యానందాతిశయంబుల వెల్లడించుచున్న యనువున జింకకదుపులు పిండులుకట్టి పేరెములు వాఱ దొడఁగెను.

ఒడయురగండని స్కంధావారములోని వీరభటులు లే కాల్యకరణీయంబులఁ దీర్చుకొనువారైరి. దాదాపుగా వారి ప కుటీరంబులు 2500 లకుఁ దగ్గినవిగావు. అందు నాలుగుఁ గుడ రములు మాత్రము పెద్దవి. అది స్కంధావార మధ్యమున బొలుపారుచుండినవి. అందొకటిని గామానాయక త్ర్యంబ

...వులు వసతి చేసికొనిరి. తక్కిన మూఁడు పటకుటీరములను, ...ందరియు విజ్జలదేవియు నొడయరగండఁడును విడుదులు చేసి ...నిరి.

ఉదయము కాఁగా నేశయనములనుండి లేచి, కామానాయ ...ఁడు నొడయరగండఁడు నహర్ముఖోచిత కర్మలఁ దీర్చికొని ...యండొరులను గుశలప్రశ్నలఁ జేసికొనిరి. అనంతరమా యిరువు ను జేరి విజ్జలదేవి యున్నెడకుఁ బోయి యాయన్నలమిన్న సేమ ...ారసిరి. అంతనామువ్వురును సుందరిని జూచుతలంపున నాబిడ ...యున్న గుడారమునఁ బ్రవేశించిరి.

ఆశ్చర్యము! ఇంత దనుక సంతోషమను దానికిఁ జిత్త ...నఁ జోటీక, వెన్నెలలు వెదచల్లునట్టి మనోహరమందహాసము ...యువదనారవిందమునకుఁ దార్పక, పెచ్చు పెరిఁగి వ్యథగొలుపు ...యోగపరితాపమును డెందముననే ఘటదీపాకృతిగ నడఁచి ...ంచిదినములు భారముగఁ గడచిపుచ్చుచున్న సుందరిలోకశ్లా ...ాపాత్రయగు సుందరి, నవ్వుమొగముతోఁ దనభర్తకుహితబో ...సేయుచుండినది. అది యట్లు చిరకాలమునకుఁ దనపెని ...టితో మంతనములాడఁగలుగుటయు నందులకుఁ దాము ...ంగకారులు గారాదనియుఁ దలఁచి కామానాయకుఁడు ముం ...నకిడినయడుగు వెనుకకుఁదివియఁ బ్రయత్నించెను.

అట్టికామానాయకుని చర్యనుగాంచిన సుందరి, 'హా! ...న్నా! అట్టిచేత యెన్నఁటికిని దగదు. నాయున్న యీస్థలము ...ాకు దుష్ప్రవేశ్యముగాదు. వీరేనాజీవితేశ్వరులు; నీమై ...నే యతివేలముగాఁ గోరుచున్నారు. అనితనవల్లభునిఁ గామా ...యకునకుఁ బరిచితునిచేసెను. శౌర్యధనులకు శౌర్యధ

నుల దర్శనము సంతోషము పెంచుననుట విరుద్ధన్యాయము గాదు. కావునఁ దత్క్షణమే జయసింహ కామానాయకులొండొ రులఁ గౌఁగిలించుకొని యతివేలముగ సౌహార్ద సంతోషమును గొల్లకొనిరి.

వెంటనే విజ్జలదేవియు సుందరియు సంతోష పూర్వక సల్లాపముల నాడఁదొడఁగిరి. ఇంతలోఁ ద్ర్యంబకరావు సైనిక చటికి వచ్చిచేరెను. ఒడయరగండఁడును త్ర్యంబకరావున సంభాషింపఁదలకొనిరి. అట్టియెడనునఁ గొండారెడ్డిగారి దేహస్థితి దెలిసివచ్చుట పరమకర్తవ్యమనివారికిఁ దోఁచెను. ఏలనఁగా ఇఁకఁ దాముకార్యముల నిర్ణయించు పర్యంతము జెల్లాపురా నివసింపఁదగిన యనపాయమైన స్థలము వారికిఁ దెలియవలసి యుండెను. ఒడయరగండని కీయాలోచన పొడమఁగానే త్ర్యం బకరావు, అందలి యాశ్వికభటులలో నొకనిని రావించి కొఁ డారెడ్డిగారి భవనమున్నచోటిని దెలిపి, ఆతని శరీరస్థితిలోనఁగ వానిని దెలిసికొనివచ్చుటకుఁ బంపెను. వాఁడు తత్క్షణమే తనయా శ్వమెక్కి ముదగల్లు నగరమువంకకుఁ బయనమాయెను.

కామానాయకునితో సంభాషించు తరుణమున, జయసిం హునకుఁ బైపైని దన యుదారములై యుద్గుణములే తలలెత్తసా గెను. వానిదుష్కాలమునను సరించి వానిహృదయమావరించికొని యున్న దుర్వ్యవసాయాసక్తియంతయు చంద్రోదయమునకుఁ జీఁకటుల మొత్తమువలెఁ జెదరిపోయెను. అంతటి, వాఁడు తన యల్పసైన్యముతో బిజపూరు సుల్తానుసైన్యముల మార్గానికి వీక్రమకేళిసలుపునట్లువాగ్దత్తముచేసెను. అందులకుఁ గామానా యకుఁడు హర్షాయత్తచిత్తుఁడయి, "మిత్రుఁడా! నీయిష్టమట్టిదే

మైన అల్పసైన్యమును గొంతయేల? మహారసికుఁడును శూరవిధియు నగు మాసార్వభౌముఁడు నీకు సైన్యసంపత్తినొసఁగూర్చి యతివేలముగ గౌరవింపగలఁడు" అని మందలించెను.

అంత వారువారు వారివారి విడుదులఁ జేరిరి. జయసింహుఁడు, సుందరియున్న గుడారమునందే యుండువాఁడాయెను. ఆతని భటులు సైతము నిర్భీకులయి యాస్థలమునకే వచ్చిచేరిపోయిరి. వంటపను లారంభమయినవి. పదిపదునొకండు గంటలలోనే ప్రేల్చిన వన్యమృగములయు పక్షులయు నంజుళ్లతోను, తేనెలతోను, వన్యఫలవర్గములతోను, రొట్టెలతోను గూడిన భోజనము సిద్ధమాయెను. అందఱును గూర్చుండి భుజించి లేచిరి.

మాసినవసనములను గట్టికొని యొకవృద్ధుఁడు సుందరియున్న గుడారమునకు వచ్చిచేరెను. ఆతని పండఁబాఱిన దాడియు మీసలును నాతనివయోఽధికుఁడని చాటుచుండి నప్పటికిని, శరీరకార్శ్యతకుఁ గారణము సౌఖ్యహీనతయే యనుట తప్పక స్ఫురించుచుండెను. ఆతఁడు బాల్యమందు మిగుల సౌందర్యవంతుఁడుగ నుండినవాఁడనుట, వాని విగ్రహమును చూచునపుడే స్ఫురింపఁగలదు. వాఁడు దొడిగియున్న యుడుపులు మహమ్మదీయ సిపాయీలు ధరించునవిగానుండి నప్పటికిని నాతఁడు ఖండాతరవాసి యగుటకు పెక్కుకారణములు, అతని శరీరమునందుఁ గన్పట్టుచుండినవి.

ఆవృద్ధుఁడు, జయసింహునిఁ జూచి, తానొక పరదేశియగుటను దెలిపి యాయటవియందుఁ దనకుఁ గొంత యాహారమిచ్చి యాదరింపవలయునని ప్రార్థించెను. పరమకరుణాళువయిన పెనిమిటి యభిప్రాయము దెలిసి, సుందరి, తమకుఁ

దెచ్చిన యాహారమున నిలువయున్న భాగమా ముసలివాని బెట్టెను. వాఁడాకలిదీఱఁ దిని వెలుపలనున్న యొకవృక్షచ్ఛాయ నించుక విశ్రమించెను. భోజనానంతరము స్కంధావారములో వారందఱు తమతమగుడారములయందు విశ్రమించియున్న త ణమున, విజ్జలదేవి పటకుటీరమున నాప్తజన సందర్శనమువలఁ యానందకోలాహలధ్వనులు పిక్కటిల్లెను. ఆసంభ్రమము జూడఁదలఁచి సుందరియు జయసింహుడును నచటికి వచ్చిచేరి సమీపమునందే యొక వృక్షచ్ఛాయను విశ్రమించియున్నవి యుఁడైన వృద్ధుఁడు సైతమచ్చటికి వచ్చెను.

అచటికి విచ్చేసియున్నవారు, కొండారెడ్డియు, పరివ్రాజికయు, సుందరియొక్కయు, విజ్జలదేవియొక్కయు, చేడెలు త్ర్యంబకరావు, ఒడయరగండఁడు కూడ అచటఁ బొలుపారుచుండిరి. త్ర్యంబకరావు పంపినయాశ్వికుఁడు, కొండారెడ్డి భవన నకుఁబోయి చేరుటకుమున్నే, పరివ్రాజిక యాచోటు చేరియుండెను. కాఁబట్టి, యావీరభటునిఁ జూడఁగానే, విజ్జలదేవి యుడకు సందఱును బయనమైరి.

కొంతకాలము దనుక విజ్జలదేవియు దాని ననుసరిం కామానాయకాదులును ఇడుములకుఁజిక్కి వసటనొందినను ఇ యెత్తి కొలునకు విఘ్నముగలుగక తుదకందఱొక్కచోట గూనట్లు తటస్థించుటవలన వారికిఁ బొడమిన యానంద మిట్టి చెప్పుట కెవనికి శక్యము. నాటిదినము వారివ్యాదయుప్రదేశ లఁ దనరారిన సంతోషము, పిదప వారికెన్నటికిని గలిగియు దనియే చెప్పవలయును. యమునివాతఁజిక్కిన కొండారెడ్డి ప్ర కటయు, బిజపూరు సుల్తాను నంతఃపురమునకు విజ్జలదేవి చి

రలఁ గలుగుటయు నెంత దుర్ఘటములో పాఠకులే యూహింపవలెను. అందఱచటఁ జేరి యికమీఁద జరుగఁ దగిన కార్యమును గూర్చి పర్యాలోచించిరి. పరిణామమునందు కొండారెడ్డి నుడివినట్లు భూలోక నందనవనమునఁ బ్రవేశించి, యందలి గుకొనవలసియున్న వస్తువులనన్నిటిని సేకరించుకొని పిదప దండయాత్రకుఁ బ్రయత్నింపవలెనని తీర్మానించుకొనిరి గాని, కామానాయకున కొకయూహ దోఁచఁగాఁ దత్క్షణమే యొక లేఖ వ్రాసి సార్వభౌమున కంపెను.

పిదప వారందఱు సంభాషించుకొనుచున్న తఱుణమున వీరభద్రుని యొక్కయు, నందనవనము యొక్కయు ప్రస్తావనలు గలిగెను. అప్పుడచటనున్న విదేశీయుఁడగు వృద్ధుఁడు, ను బుద్ధికుశలుఁడైన జేకబగుట నుడివి, వీరభద్రుఁడు తన డ గోవానగరపు చెఱసాలనుండి తప్పించుకొని పాఱివచ్చుటయు, నిప్పుడు భూలోక నందనమునఁ బ్రవేశించి మరలకుండుటయు లోనగు సంగతులను దెలిపెను. కామానాయకుఁడు, నించుక యంతయు శ్రమపడకయే భూగోళశాస్త్రజ్ఞుఁడైన జేకబును గలసికొనుటకు నపమిరితానంద భరితుఁడాయెను.

కొండారెడ్డిగారి యిచ్చచొప్పున సుందరియు విజ్జలదేవియును, వారి చెలికత్తెలును, కొండారెడ్డియు, పరివ్రాజకయు, డయరగండఁడును జేకబును, కామానాయకుఁడును, త్ర్యంరావును భూలోకనందన వనమునకుఁ బోవుట కాయత్తపడిరి.

సుందరి యెప్పటికి నితరదేశముల వింతల వినుటయందు కుతూహలముగలది గావున దారిపొడుగునను జేకబుతో సంభాషించుచు నేఁగుచుండెను.

సుందరి జేకబు చరిత్రమును గూర్చియడుగఁగా నతఁడు కొంచెమైనను దాఁచియుంచక యంతయుఁ జెప్పెను. పిదపనాతఁడు వీరభద్రుని గూర్చి నీకెట్లు తెలియునని సుందరిని బ్రశ్నింపఁగా నా యువతి వానిసంగతుల నన్నిటిని జెప్పి తుదకు వాఁడు వధ్యుఁడుగాఁ దగిన మహాద్రోహియని పలికెను.

జే—ఔను. వాఁడు కృతఘ్నుఁడే యనుట చక్కఁగఁ దెలియుచున్నది.

సుం—వాఁడిప్పుడెచ్చటనున్నాఁడు?

జే—ఆ గుహాద్వారము కొనసనున్న వాకిలిని దెఱచి లోపలఁ బ్రవేశించెను; లోనికిఁబోయినవాఁడు ఇంకను వెలుపలికి రాలేదనుట నిశ్చయము. ఆ యుద్యానవనమున నానందభరితుఁడయి పచాళితిరుగుచుండునని భావించెదను.

సుం—(మందహాసాంచిత ముఖముతో) వాఁడు నందనవనమునఁ బ్రవేశించియుండఁడు. నీవుచెప్పినకవాటమే కాక మఱియొక రహస్య ద్వారముసైతమున్నది. వాఁడెంత ప్రయత్నించినను, తెలియఁబడక యుండునని యే తలఁచెదను. వాఁడు పైకేఁగలేకయు, మరలవచ్చుటకు మార్గము దెలియకయునున్నచోటనే శరీరము వదలవలెను. ఆహా! అట్లే తటస్థించియుండినచో నా మహాద్రోహి కీశ్వరుఁడు, దగినదండననే విధించినాఁడనవలయును.

జే—పుత్రికా! అటులనకుము, వాఁడెట్టి దుష్కార్యములను జేసినను, వాని హృదయమెంత కఠినమైనదయ్యును వానిట్టిమరణము తటస్థించుటకు, మనము పరితాప పడవలసిన కర్తవ్యము.

ఇటులే, ఒకరొకరు సల్లాపించుకొనుచు బోయి పోయి గుహాముఖమును జేరిరి. పిదప స్త్రీవిగ్రహమును డాసి కొండారెడ్డి, విగ్రహపీఠమున నొకమూల నమర్పఁబడియున్న చీల నదుమఁగానే పటాలుమని తలుపు తెరచుకొనెను. జేకబుగాని, తదితరులుగాని యట్టి కీలుతలుపు నెచ్చటను జూచియుండలేదు. గాన, మహాశ్చర్యమగ్నులైరి. వెంటనే వారందఱు నాద్వారమునఁ దూఱి యందమర్పబడియున్న కొన్ని సోపానములఁ దిగిరి. అవి యొకగదికి దీసికొని పోయివదలెను. అప్పుడు కొండారెడ్డి యొకదీపమును వెలిగించుకొనెను. అందుండి మఱియొకకీలు తలుపు తెఱచి లోపలఁ బ్రవేశించిరి. అది యిఱుకైన చిన్నగది. ఆ గదికినడుమ చుట్టిచుట్టి పోవునట్లు క్రిందివంకకుఁ గొన్నిమెట్లు అమర్పఁబడియుండినవి. ఆసోపానములనుండి మిగుల జాగరూకతతో నేఁగవలయును. పోనుపోను, ఉక్కయెక్కువయగుచుండెను. అడపటిమెట్టును దిగఁగానే యచట నొక పెద్ద కవాటము గానవచ్చెను. ఆస్థలమునందొక మూలనున్న జాతిపైఁదలను జేర్చి వీరభద్రుఁడు పడియుండెను వానిగాత్రమును మొట్టమొదటఁ గాంచి జేకబునకుఁ జెప్పినది సుందరియే. పిదప నందఱు నచటికివచ్చి వానిశవమునుజూచి హా! ఈ దుష్టునకుఁ దగిన నురకమే సంప్రాప్తమయినది యని యాచోటునుండి దొలఁగిరి. వీరభద్రుఁడు పడియున్న చోటికి సమీపమునందే యొకచీల యుండినది. కొండారెడ్డి దానిని బట్టిత్రిప్పెను. తత్క్షణమే, పటాలున నొకతలుపు తెరచుకొనెను. అందఱు ద్వారబంధములోఁ బ్రవేశించిరి. వారు కొన్నియడుగులు ముందుకేఁగఁగా నాతలుపు తన యంతటమూతపడెను. అప్పుడు వసంతర్తువునందలి

మందమారుతము, గులాబీపుష్పముల పరిమళము నతివేలముగ వహించి వారిపైఁ బొలసెను. కొంతదవ్వేఁగి జేకబు తిరిగి చూచునపుడు తాముకడచివచ్చిన మార్గమిది యని కనుఁగొనలేకపోయెను. వారిచూపుల కడ్డముగ నొకపెద్దబండ యొకటి మాత్రమే గానవచ్చెను.

వారందఱా నందనవనమునఁ బ్రవేశించిన ప్రదేశము మొదలుచేసి దాదాపుగాఁ బాతికమైలువఱకు భూమియోరవంపుగనుండెను. పిదపఁ జదును నేల; ఆ ప్రదేశము చుట్టుప్రక్కల దట్టములుగఁ గొండలెత్తున కాకసమును స్పృశించుచున్నట్టులు గానవచ్చుచుండినవి. నేలపైఁ బట్టుమెత్తలు పఱచినటులు పచ్చిక దట్టముగా మొలచియుండెను. వసంతకాలోచిత ధర్మములను వహించి యచటను ఫలవృక్షములన్నియు నొప్పారుచుండినవి. నిలువెల్ల పువ్వులతో నిండిన గులాబిచెట్లు కమ్మనితావుల వెదజల్లుచు నచట నైనారుచుండినవి. అందలి వృక్షముల నల్లికొని, గుత్తులు గుత్తులుగ ఫలములను గల ద్రాక్షలతలు నేత్రపర్వములుగ నెసఁగుచుండినవి. అందలి ప్రకృతిశోభకందఱు హృదయములు సంతోష సమన్వితము లం సరవినొందుచుండెను. కొండారెడ్డి, వారి నందలి యొక లతాగృహమున రమణీయమయిన శిలావేదికపైఁ గూరుచుండఁబెట్టి యెదుటనున్న యొక కుటీరమును దూఱి యింతకుమును దాను సేకరించి యుంచియున్న ద్రాక్షాసవమును దెచ్చి యిచ్చుటయేకాక మిక్కిలి మధురములయిన ఫలవర్గములను సైతము దెచ్చి వారితోడఁ గూరుచుండి తానును దినెను. తాను

నడచివచ్చిన యలమట దీఱునట్లు వారచ్చటఁ గొంతదనుక విశ్రమించిరి.

లేళ్లకదుపులు, గొఱ్ఱెలమందలు, ఆలమొత్తములు, ఎడ్ల సముదాయము లిచ్చకు వచ్చినట్లు మేయుచు బడియు నీరు ద్రావుచు నిరంకుశ వృత్తిని విహరించుచుండుటను గాంచి కామానాయకాదులానందకందళిత హృదయులైరి. వారా స్థలము వదలి లేచి కొంతముందుకునడచిరి. అచ్చట వారు కొన్ని వేడినీటి బుగ్గలను గాంచియచ్చెరువొందిరి. మఱియుఁ గొంత దవ్వుననున్న ముత్తపుతేటఁబోని నీటినిగల తటాకములను జూచి వాని చల్లఁదనమునకు మోదమొందిరి, అందలి వింతవన్నెలనువివిధపరిమాణములను గలిగిన చేఁపలు నేత్రోత్సవదాయకములుగా విహరించుచుండినవి. ఆ తటాకములయందుఁ బలువిధములగు తామరసములును వివిధములగు కైరవములును పచ్చని పత్రములతోడను వింత వర్ణములతోడి పుష్పములతోను దేజరిల్లుచుండినవి. ఆ పద్మాకరములకుఁ జుట్టుప్రక్కలనున్న ప్రదేశముల నిక్కలు చేసికొని, నెమిళ్లు, బాతులు, నీటికోళ్లు, లోనగు జలవిహంగములు వసించుచుండినవి. అందలి వృక్షకోటరములందలి కులాయములయందును, సాధారణముగా, మానవులు, జనపథములను, వానికి దాపుననున్న యడవులయందుఁ జూచియుండని చిత్రవర్ణ భాసితములగు పక్షివర్గములు వాలుచారుచుండినవి. అందు బంగారు వన్నెపులుఁగులు, గొన్ని వెండివన్నెరు పక్షులు గొన్ని ఇవ్విధముగానే శోణపీతాది సర్వవర్ణంబులఁ దేజరిలు విహంగమములు వివిధ పరిమాణముల ొప్పారుచుండినవి. వాని మధురగానము లెట్టి శోకార్తుని

హృదయమునకును సమ్మోహనశ్రీల నాపాదింప సమర్థములయినవి.

కామాది వర్గ విదూరమయిన యోగీశ్వరు హృదయ ప్రదేశమువలె పావనవాటిక, దుష్టసత్త్వ విషసర్పాదులకు దవ్వయి దైవారుచుండెను.

వారు పైని జెప్పిన యందలి విశేషములకు సంతసిల్లుచు కొండారెడ్డిగారి వెంబడి నేఁగుచుండిరి. ఆతఁడు వారిని బిలుచుకొని యొకగుహాలోఁ ప్రవేశించెను. అహా! అందలి వింత నెట్లు వర్ణించుట! అచట రాసులురాసులుగా వేయఁబడియున్న రత్నములు పెట్టనిదీపములయి ప్రజ్వరిలుచుండినవి. ఆగుహాలో బ్రవేశించి వారుగొంత దవ్వేఁగగానే గుప్పున గంధకపుగౌఁపు వీతెంచెను, అప్పుడు జేకబు దనతోడి వారిని జూచి. మిత్రులారా! ఇంతకుమనము గాంచియున్న వేడినీటి బుగ్గలకిదిరే కారణము. అనినుడివెను. మఱియు, వెలుపలనున్న సమభూవి ప్రదేశమెంతయో పల్లమున నుండఁబట్టి యదియుష్ణభూమిగాన వసంతఋతువునందలి ధర్మములవహించినదిగాను నున్నదనియుఁ జెప్పెను.

ఆగుహాఁగడచి యావలకుఁబోయి చేరిరి. భరతఖండ జనులలోని పారమార్థికులెవరైన నాచోటిని జూచిరేని దేవనిర్మిత ప్రదేశమనియే చెప్పుదురు. ఆస్థలము దాదాపుగా నఱమైలు వైశాల్యము గలిగిన సమతలముచుట్టు నూఱడుగుల వసారా యొప్పుచుండినది. వసారాకు వెనుకప్రక్కగోడయు ముందుప్రక్క ఱాతి కంబములును దైవారుచుండినవి. రెండేసికంబములకుఁ బైనిక నూనులతిచిత్రములుగనిర్మింపఁబడి యుండినవి. ఆవసారాపాదుగునను లక్షసైన్యమునకుసమృద్ధిగఁబనికివచ్చుతను ...

ములును శిరస్త్రాణములును కృపాణములును సమర్పఁబడియుండె వి. ఇంక మహాయోధులు ధరించుటకుననువైన పలువిధముల యుద్ధసాధనము లమర్పఁబడియుండినవి. నానావిధంబుల ధనువులును వివిధ మార్గణంబులును లెక్కకు మిక్కుటంబులుగ నుంచబడియుండినవి. ఆస్థలమునందలి నడిమిభాగము రమణీయతమంబుగ నిర్మింపఁబడిన భవనరాజముతోఁ దనరారుచుండెను. అదియెప్పుడు నిర్మింపఁబడినదోగాని, నాటికి గట్టిముగిసినట్లు నూత్నకాంతులతోఁ గన్నుల మిఱుమిట్లుగొలుపుచుండెను. భవనమునకు వసారాకునంతరమునం దున్నప్రదేశము మంటపములతోను గమలాకరంబులతోను దైవారుచుండెను; ఫలవృక్షములు సైతము దైవారుచుండినవనవలయును.

ఆహా! మహారణ్యగర్భమున సార్వభౌమునంతటి వానికి నుపకరింపఁ జాలు సౌకర్యములనువహించియును సమానముగ లోకనందన వనము దేజరిల్లుచుండెనను నదనునఁ బాఠకులకే యంతో యచ్చెరువుప్పతిల్లు నముచోఁ బ్రత్యేకముగఁ జూచిన సామానాయకాదులకెంత యాశ్చర్యమొనగూడునో మనమిచట నచ్చటింపవలసిన యవసరము లేదు.

ఆభవనము వెలుపలి తటాకముదెరచికొని యంగణమును దాపలఁ బ్రవేశించిరి. లోపలికుడ్యములు సన్నగచ్చుచేయఁబడి రత్నకాంతులఁ గ్రిక్కుచుండెను. కుడ్యములకుఁ గైసేసియున్న పటములన్నియు నాంధ్రలోకమునఁ బ్రశస్తిపహించిన పురుషుల కారములే! ముదగల్లురాజ వంశజులయొక్కయుఁ గాకతీయవంశజులలోఁ బ్రఖ్యాతులగు నిరువురము

ర్వురు సార్వభౌములయొక్కయుఁ బోతపోసిన పెద్దవిగ్రహము కూడ నచ్చట నుంచఁబడి యుండెను.

ఆ యంగణము దాఁటి లోనికిఁ బోవఁగానే కొలువుకూటము గానవచ్చెను. అచ్చట నేలపై రత్నకంబళి పఱచి దంతపుఁ బనితనముగల యాసనము లమర్పఁబడి యుండినవి. కొండారెడ్డిగ యానతిచొప్పునవారంద ఱచటఁ గూర్చుండు వారైరి.

తదనంతరము, వారందఱును దమకు దైవికముగాఁ దటస్థించిన యాపదలనుగూర్చియు, వానినుండి విముక్తులగుటకు దమపడిన పాటులనుగూర్చియు, నీశ్వరకారుణ్యమున నవి ? తోష పరిణామకము లగుటనుగూర్చియుఁ గొండారెడ్డితో ప్రసంగించుచుండఁ బ్రొద్దుగడచుటయు వారికిఁ దెలియరాదయెను. వారుండునది నలువంకల గుట్టలచేఁ జుట్టఁబడిన ప్రదేశమగుట సంజకెంజాయ వెలుపలి భూభాగమునందువలె నచట నఱగడియవఱకైనను దనరారలేదు.

సుందరియొక్కయు విజ్జలదేవియొక్కయుఁ జేడియలు కాంచనకుంభములయందు వరుసగాదీపములు వెలిగించిరి. అంతలోఁ గొండారెడ్డి రుచ్యములయిన ఫలవర్గములను బుష్పాసవంబును సిద్ధపఱచెను. యువతీమణులును వారిచెలికత్తెలు ఆకూటముతోఁ జేరినటులున్న యొక గదియందును, తక్కి వారందఱా కొలువు కూటమునందును గా విశ్రమించి యా రేయి గడపువారైరి.

మఱుచటిదిన మరుణోదయవేళకే యందఱును శయ్యల నుండి లేచిరి. కొన్నిముఖ్యకార్యములు నిర్వహింపవలసి యుండుటచే యువతీమణులను వారిచేడియలను జేకొని బుడతకీచ

ందే నిలిపి, తక్కిన వారందఱును నందనవనమునుండి తరలవల
న వారైరి. అప్పటికి వారు నిశ్చయించుకొన్న ముఖ్యకార్య
ములు, వీరభద్రుని నిక్షేపించుట, నందనవనమునుండి కొన్ని
యుద్ధసాధనముల వెలికి సాగించుట, నందనవనమునం దున్న
వారికిఁ గొంతకాలము వఱకుండునట్లు లాహార పదార్థములను
తెచ్చి చేర్చుట యనునదియేగాని, పిదప వారు మఱికొన్ని పను
లను సైతము నిర్వహించు వారైరి.

అందఱును వెలుపలికి నిర్గమించిరి. వారు, దమస్కంధావా
రము చేరఁగానే యాలస్యము చేయక విజ్జలదేవి సైన్యములోని వీరభ
టులలో 2000 మంది అదివఱకుఁ దాము సేకరించి యుంచుకొని
యుండిన యాహార వస్తువులను బట్టించుకొని కొండారెడ్డిగారిని
పురస్కరించుకొని నందనవనముఁ బ్రవేశించిరి. వారంతనం చెలు
నందన వనాభ్యంతరమున నిలుచుండి తెచ్చిన వస్తుసామగ్రిని
వనములోనికి సాగించిరి. పిమ్మట, కవచాది సాధనములు
లసియున్నంత యందుండి వెలుపలికిఁ గొనిపోయి చేర్చిరి. వీర
భద్రుని కళేబరము సైతము నిక్షేపింపఁబడెను.

ఆ నందనవనమున చుట్టునున్న గుట్టలపైఁ దగిన స్థలము
లందుఁ బెద్దఫిరంగు లుంచఁబడియుండినవి. ఆ ప్రదేశము ముద
ల్లునగరము వెలుపలి వనదుర్గమును జేరినది గావున, నానగర
మును ముట్టడివేయుటకు నాదారిని వచ్చునట్టి శత్రుసైన్యముల
ఘాతము చేయుటకొఱకునే యింతకుమున్నె పెక్కుకాలముల
నుండనే యీవ్యవస్థ కలిగియున్నది. కాఁబట్టి, వృద్ధభీష్మునిఁ బోలిన
కొండారెడ్డి దళవాయి నందనవనమునఁ బ్రవేశించిన భటుల
ందే దక్కించుకొని వారి నాపర్వతముల మీఁదనున్న స్థాన

ముల పొడుగునను నిలిపి వారికిఁ దాను నాయకుడుగఁ బొ
చెను. ఇవ్విధముగా నిందలి వీరాగ్రగణ్యులు దమకు సాధ్యమ
గు నంతవఱకును వ్యవస్థలు గలిగించుకొనియు, నందనవనబాహ్య
ప్రదేశమునుండి సంగతుల రాకపోకలకు సంచెలవారిని వేగుల
వారిని నియమించియు యుద్ధకాలమును నిరీక్షించువారైరి.

33–వ ప్రకరణము.

భువనవిజయ మహాసభ.

తూర్పు దిక్కున భానుబింబము పొడచూపెను. అరుణ కాంతులతో లేయెండ, దిక్కులయందంతటను బ్రసరించి, మానవుల డెందముల కేకాక, విద్యానగర రాష్ట్రము జుట్టునుండిన వనదుర్గములోని ఖగముల యొక్కయు మృగములయొక్కయు హృదయములకును సంతోష లక్ష్మిసమకూర్చినది. సమయశోభావిశేషములనుగ్గడించునట్లు తత్రస్థపక్షినికరముల కలకలధ్వనులు పెల్లెసఁగుచుండెను. ఆతరుణమున నొకవీరుఁ డశ్వారూఢుఁడై పురాభిముఖుఁడుగ వచ్చుచుండెను.

వాఁడెక్కియున్న యశ్వముయొక్క నోటను మెడను నురుగులు పట్టి యది మాటిమాటికి మోరను వంచియెత్తుచుఁబోవుచుండంబట్టి యాయోధ యేదో కార్యగౌరవావసరమున చాల దూరమునుండి హుటాహుటిని బయనమయి వచ్చుచుండునట్లు గన్పట్టెను. వాఁడు శూరనిధులకుఁ దగిన శరీరలక్షణములను గలిగి బొలుపాఱుచున్న సౌందర్యవంతుఁడే! వాని మోమునవ్వకయే నవ్వునటు లొప్పుచుండినను, గొప్పసామ్రాజ్యములను సైతము నిర్దగ్ధపఱచి వైచునట్టి కోపము వానిహృదయ మావరించుకొని, యంత దాఁగక మొగముగుండ బహిర్గతమగుచున్నదోయన వానికన్నులయందును మోమునందును వింత గావిరి పర్వి సహజ సౌందర్యమునకుఁ గ్రొత్తసొబగు నొనగూర్చుచుండెను. కాఁబట్టియే, ప్రకృతిశోభలయం దాతని చిత్తమూయ త

మయి యింపొంద లేదు; తానెక్కియున్న గుఱ్ఱమెక్కువ యలసియుండుటఁ దెలిసియు తనకార్య వేగము ననుకరించి రికాబుల లోని మడిమలఁ దాడించుచుఁ బ్రయత్న పూర్వకముగ నాయశ్వమును ముందుకు సాగించుచుండెను.

ఆయోధ, యట్లు నగరము మొదటి ప్రాకారపుగవనిని జేరఁగానే యచటనున్న దుర్గపాలకుఁ డాతనికిఁ దన వినయమును జెల్లింప నాతఁడు మందహాసమాత్రమున నంగీకరించి మఱుమాటాడక తనతలఁచిన గమ్యస్థానమును గూర్చి యేఁగుచుండెను. ఆతఁడు, చేరఁదగిన ప్రదేశ మచటినుండి రెండుక్రోశముల దూరమున నున్నది. ఇప్పటికి పర్వత దుర్గమును మాత్రముచేరిన వాఁడగుటచే నింకను నైదుదుర్గములు దాఁటి యాఱవదుర్గమును జేరవలసియుండెను. ఆయోధ గృహము మూఁడవ ప్రాకారమున నుండఁబట్టి కొన్ని కారణములచే నచ్చటికేఁగి యశ్వమునుండిదిగెను. ఆతనిపనివాండ్రా యశ్వము నశ్వశాలకుఁ జేర్పఁగా నా వీరుఁడు నిజగృహమునఁ బ్రవేశించి స్నానమాడి మితభుక్తి సలిపెను. ఆ వేళ కిరువది గడియ లయినవి. మార్గాయాసము దీర్చుకొనుటకు సైత మాతనికిఁ గొంత యవకాశము లభింపదాయెను. వెంటనే తనదళపతి యుద్యోగమునకుఁ దగిన దుస్తులను దొడివికొని యొకస్యందన మెక్కి తనకిరుదాపులఁ బాడుచు వందిజనులును వెండికోలల పరిచరులును ముందేఁగుచుండ రాజాస్థానమునకుఁ బోయెను. ఆతఁడే కొండమరెడ్డి; ఆతఁడు కామానాయకుని వదలిరాయల సభను జేరినవాఁడు, మరలఁ బ్రభుకార్యధురంధరుఁడై చాలదవ్వులఁ బయనముచేసి, పనుల నన్నిఁటి నిర్వహించుకొని వచ్చిచేరెను.

ఆ దినము, రాజసభ భువనవిజయము అను తన పేరిని సార్థక
ఆ చేసినోయన శౌర్యరభసమునకును వైదుష్య విశేషమునకును
కిపట్టయి పూజ్యుఁడగు నింద్రుని సుధర్మ సభకంటెఁ బెక్కుమ
ంగుల నతిశయిల్లుచుండెను. ఆ సంసత్తునందు మూర్త్తీకరించిన
రరసంబేయనఁ దగిన శ్రీకృష్ణదేవసార్వభౌముఁడు మహాప్రాభవ
శోభితుఁడయి పరిఢవిల్లుచుండెను.

పూజ్యుఁడగు నింద్రునియొక్క సభ శృంగార రసాంచిత
యినట్లు విందుము. ఎట్లనఁగా, అందు, సుభ్రువలగు నప్సర
లు సర్వదా విలసిల్లుచుందురని పురాణము లుద్ఘోషించును. ఆ
భయందు బృహస్పతిని వినాయించినచోఁ బండితుఁ డొరుఁడు
నవచ్చుట గగనకుసుమమనియే నుడువవలయును. భువన
జయమట్టిదిగాదు. శ్రీ సార్వభౌముని వామభాగమునందలి
హాసనమున మహాప్రతిభానిధియుఁ దేజోనిధియు నగు తిమ్మరుసు
జరిల్లుచుండెను. ఆతఁడు త్రైలోక్య రాజ్యసంపత్తినైనను
రాయల పాదపీఠికకుఁ దార్చుపటిమయు మేధాసంపదయుఁ
ల వృద్ధయోధ. ఆతని ననుసరించి సామంతప్రభువులును, దళ
తులును, రాజకీయోద్యోగస్థులును దమతమ పరువునకుఁదగిన
హాసనములఁ బరిఢవిల్లుచుండిరి. ఆ ప్రభువుయొక్క వామ
గమునఁ బొలుపారుచుండిన మహాయోధలయం దొక్కఁ
క్కఁడును బురుషోత్తముఁడు; ఏకాంగవీరుఁడు. నారెట్టి
మనలలోఁగాని నిర్భీకులయి నిరాఘాటముగఁ దూఁటి, మాన
ంకార మహావిలయ పరికరములో యన చిత్రవిధముల రణ
రము సలిపి విజయలక్ష్మిని కైవసముచేసికొనియే దమశిబిర
లకు మరలు వారు. వారిలో దక్షిణాపథమునం దంతటను

సుప్రసిద్ధులయి, పేరిచేతనే విమతుల గుండియలకుఁ బిడుగులఁ
బోలుచుఁ దనరారువారు సాళ్వగోవిందరాజు, కుమార శ్రీ
శ్యామరాయఁడు. (మైసూరునకు మాండలిక ప్రభువు), తిమ్మ
నాయకుఁడు, రఘునాథరావు, కొండమరెడ్డి, కామానాం
కుఁడు, క్రిస్టోవిడిఫిగరిడో ప్రముఖులు. వీరిలో రఘునాథరా
ప్రభృతులు సభయందలివేరు, వారు, సార్వభౌమ కార్యధు
ధరులయి బిజపూరు ప్రాంతముల నడయాడుచుండు వారని యి
తఃకే చెప్పియున్నాముగదా! కావున వారి యాసనములు శూ
తను జెందియుండినవి.

సార్వభౌముని దక్షిణపార్శ్వమునఁ బూజ్యుఁడగు బృహ
తిని సైతము గేరు కవితాపితామహుఁడును బ్రహ్మతేజోనిధి
డును నగు అల్లసాని పెద్దనార్యుఁడును నాతని బురస్కరించుకొ
తిమ్మనాది కవిసత్తములును దైవారుచుండిరి. ఆస్థానవాఙ్మ
మహా ప్రపంచభార ధౌరేయులగు నీయష్టదిగ్గజముల పేరిట
శాస్త్రసంపన్నులగు పండితబృందమునకుఁ బురస్కృతులగుచును
తాసనములఁ బొలుపారుచుండిరి.

ఇవ్విధముగా దుర్ధర్ష పరాక్రమ నిధులగు శూరవరేణ్యు
శ్రీరాయల కెడమప్రక్కనున్న యాసనములయందును, సర
గ్వ్యాపకయశోవిరాజితులగు పండితసత్తములు కుడివైపు
దేజరిల్లుచుండఁగా భువన విజయాఖ్య సంసత్తు శౌర్యధర్మము
వైదుష్య విశేషమునను సుధర్మసభ నతిశయించుచుండెనన
యెట్టులతిశయోక్తియగును ? కావుననే యాసభ కధినాథుఁ
శ్రీకృష్ణదేవరాయ సార్వభౌముఁడు, దేవేంద్రుని మీఁజిమహా
భవశ్రీల విరాజిల్లుచుండెననుట మిథ్యకాదు. మనుసంభ

వ్యముఖముల నాతనిఁగూర్చి నుడివిన పద్యవితతియుఁ గవిప్రో
క్తులు గాఁజాలవు.

దళవాయి కొండమరెడ్డి భువన విజయంబును బ్రవేశింపఁ నే శ్రీసార్వభౌముఁడు దనసాదర కరుణార్ద్ర దృష్టినాజోదుపైఁ పెను. కొండమరెడ్డియుఁ బ్రభువునకుఁ దన వినయముతోఁడి వనములర్పించి దనయాసన మలంకరించెను. ప్రభువు పిదప టిరెండు గంటలకంతయుఁ గొలువుచాలించి, రహస్యాలో పమందిరమును జేరెను. రాయలవెంటఁ దిమ్మరుసు ప్రధాను, కొండారెడ్డి దళవాయియు నేఁగువారైరి.

కృ—కొండమనాయకుఁడ! పను లెంతవఱకుఁ గొనసాగినవి?

కొం—దేవరా! తమరు సిద్ధసంకల్పులు; తమ రానతి కార్యములన్నియు నిర్వహింపఁబడినవి. అచ్చటచ్చట మన సైన్యములు విడియుటకుఁ దగినప్రదేశములును వానికి వలసియుంటె మిక్కుటముగానే రస్తుసామగ్రియు నొనగూడినవి. వా రాజ్ఞపాలించుట యొక్కటియే యవశిష్టము. మనదళ లోనియోధులు బిజపూరు కోటకొమ్మలు వేళ్లతోఁ బెరికి గాడెదమని వీరావేశ పరవశులుగనుండువారు. ఏమి చెప్ప? దేవరా! వారి యుత్సాహశక్తి చెట్టి విమత సార్వభౌమను దుర్ధర్షముగా నుండుననియే యిప్పటి స్థితినిబట్టి చెప్పయున్నది.

కృ—ఔను, ఇప్పటికేమి, ఎప్పటికిని ఆంధ్రవీరుల శౌర్యమట్టిదని నాకుఁ జక్కఁగాఁ దెలియును. అది యట్లుండ నీవు కామానాయకునిఁబాసి వీడివచ్చిన పిదప మేము దళ రఘునాథరావును ఇస్మాయిలునొద్దకుఁ బంపి యుంటిమి.

ఆతఁడు మాకుఁబంపిన వర్తమానముచేతఁ జతుర్థోపాయమేకొన సాఁగింపక తీఱదు. శుద్ధవీరుఁడు గావున రఘునాథరావుగలహమునే మూటకట్టినాఁడు. "అక్కటా! యుపాయాంతరము లేదా? మాయందెక్కువ విశ్వాసముంచి, మైత్రిసలిపిన యిస్మాయిల్ పైఁ గత్తికట్టవలసియున్నదే యని చింతిల్లెదను.

తిమ్మ—ఏమిచేయుట? రాజధర్మమట్టిది.

కొం—దేవరా! పరువుకుమీఱి మాటలాడుటకు మన్నింపవలయును. దేవర సెలవిచ్చినటులు, మీ యుదారకారుణ్యమునకుఁ దగినకృతజ్ఞత యాపఠాణుందుఁ గానరాదే! కామానాయకుఁడు తనశక్తికిమీఱి సామముననే కార్యము సాధింపఁగోరెను. అది, దుష్కరమయిన సంగతి దేవరచిత్తమున కిదివఱకే విదితము. భేదోపాయము పన్నుటకు హేతువులేదు. ఢిల్లీపాదుషాలకును వారికిని విగ్రహము రగిలి ప్రజ్వరిల్లుచుండుట యేలినవారిచిత్తమునకుఁ గ్రొత్తకాదు; దానము చేసియైనను వహాయెద్దసాధింపఁగలయంశ మేమున్నది? ప్రభువా! మావంటి భృత్యులీవిజయనగర రాష్ట్రమున నున్నంత దనుక నా తృతీయ తంత్రము నెంతమాత్రము పేర్కొనఁ దగదు. కాఁబట్టి దళవాయి రఘునాథరా వీ యంశమున నెంతమాత్రము పొరపడలేదు. ఆతఁడు, శుద్ధవీరుఁడు; ప్రభుభక్తియుతుఁడు; స్వామికార్యమును నరయొడలిలోఁ జీవమున్నంతవఱకుఁ జిన్నపుచ్చుటకు సాహసింపఁడు. ఏమిచేయవచ్చును? సామమునకు మీఱిన పిదప మనము దండనీతినే కొనసాఁగింపవలసి యున్నది.

కృ—దళవాయీ! నేను రఘునాథరావుపై దోషారోపణముచేయను. ఆతని యుద్గుణములన్నియు నాకుఁ జక్కఁగాదెలి

యును. అయోధ్యామిత్రునిపై ఖడ్గమెత్తవలసియున్న దే యను సంశముననట్లు చెప్పినాఁడను.

తి—"ప్రభూ! రాజధర్మము నీకుఁ గ్రొత్తకాదు; విరోధిరాజు మిత్రుఁడు శత్రువే యగుచున్నాఁడు. రాచకార్యముల నిమిత్త పఱచియే యన్యమండలముల ప్రభువులు నిగ్రహానుగ్రహస్థానంబులనిలుపఁ దగినవారగుటచే, రాజునకు మిత్రుఁడెవఁడు, శత్రుఁడెవఁడు? ఆతఁడు సామమునసాధ్యుఁడు గాకపోయెను. దినదినము గొంతకొంత తనరాజ్యమును విస్తరించుటకై పాటుపడుచున్నాఁడు. మన యాశ్రయమున జీవించు బుడతకీచుల రాజధానియగు గోవానగరమును దనకులోఁబఱచుకొనెను. ఇదివఱకే మనయిష్టమునకు విరోధముగా ముదగల్లు నపహరించెను. ఇప్పుడు బెల్గాము రాజ్యమును ముంచివేయుటకుఁ గుట్రలు పన్నుచున్నాఁడు; బెల్గాము రాణిని ఇస్మాయిల్ బానిసగాఁ గ్రయమునకుఁ గొనినట్లును, బెల్గాము రాష్ట్రమున నొండయరగండ దళపతి లేనట్లును వేఁగులవాండ్రు నిన్నటి దినము నాకుఁ జెప్పిరి. వానియందు నీవు కరుణనించుపర్యంతము వానిదుండగము లతిశయించుచు వచ్చి తుదకు విజయనగర పర్యంతము వ్యాపించునేమో యని భీతిల్లెదను. అది యటులుండ నిమ్ము—

"నాయనా, కృష్ణరాయ! వినుము. సూర్యవంశ ప్రదీపకులగు సాగరులను దరింపఁజేయు నిమిత్తము, దేవగంగను దెప్పింపవలసి యంశుమంతుఁడేమి దిలీపుఁడేమి యెంతప్రయత్నించిరి. వారిపాటులన్నియు నీటిమూటలయినవి. తనపెద్దల నుద్ధరించు విషయమున దృఢసంకల్పుఁడయి ప్రయాసపడిన భగీరథుఁ

డొకఁడే భాగీరథిని సంపాదింప సమర్థుఁడాయెను. ఆవిధముగా నీవు మనరాజ్యమును సంబంధించియుండిన రాచూరు రాష్ట్రమును నీపెద్దల శాసనము మేరకు సంపాదించు సంశమున శ్రద్ధ వహింపవలయును. అట్టి దుర్ఘటకార్యము గొనసాఁగునంతవఱకు నీశౌర్యము నామెచ్చునకు రాఁజాలదు. అదియునుగాక, నిరంకుశవృత్తిని బెచ్చు పెరుగుచున్న శాత్రవబలము నేదే నొకవ్యాజమూని యప్పటికప్పుడు మట్టుపఱచుచు వచ్చుట రాజధర్మము"

కృ—అప్పాజీ! మీ యానతికి వేఱొకటియుండదు; బిజపూరుమీఁది దండయాత్రకు సిద్ధపడియే యున్నానుగదా! అయినను దాసిమైత్రిని వీరభట విశంసనమును గూర్చియించుక జ్ఞాపకము దెచ్చికొంటిని.

ఇట్లు వారు సంభాషించుకొనుచుండఁగానే యొకజాంఘలికుఁడొకపత్రము దెచ్చి యప్పుడే రాయలసముఖమున కందింప వలయునని యచటి దౌవారికుని చేతికొసఁగఁగా వాఁడు సమయము గనిపట్టి తిన్నఁగా సార్వభౌమున కందించెను. అందలి యీదిగువ సూచించిన యంశములు గన్పట్టినవి.

ప్రకృతము మేము ముదగల్లుప్రాంత దుర్గమారణ్య గర మునందలి భూలోకనందనవనము పొంతనుండువారము. బెల్గాము రాణియు పదివేవురు వీరభటులతో నామెదళవాయియు మాయొద్దనే యుండువారు. దేవరచే జయింపఁబడి పదవినుండి దొలఁగిన మాడుగుమన్నసుల్తాను, జయసింహుఁడు. మనరాజ్యపుఁ బొలిమేరభూముల విహరించుచుఁ బ్రభువులను బ్రజలననవరతము భయకంపితులనుగాఁ జేయుచున్నవాఁడు, సరివారుఁడుగ మాయొద్దనే యిప్పుడు మెలఁగుచున్నాఁడు. ఇం

నుక దేవరపైఁ గత్తికట్టుటకు బ్రయత్నించుచుండిన జయ
ంహుఁడు గొన్ని కారణములనుబట్టి, తనపట్టిన యీ ఖడ్గ
ను దమశత్రువులపైఁ బ్రయోగింపనున్న వాఁడుగాన, మేము
మయవ్యాజకారుణ్యమును నమ్మి యాతని కాశ్రయదాన
ుసఁగితిమి. మఱియు జేకబు భూగోళశాస్త్రజ్ఞుఁడు సైత
, మాయొద్దనే మెలఁగుచుండువాఁడు. వెంటనే కర్తవ్యాం
ము చిత్తగింపవలయును.

ఇట్లు, ముఖ్యసేనాని కామానాయకుఁడు.

తి-సంతోషము! ఇంక రాచూరుదుర్గమును స్వాధీనము
కుఁ దెచ్చుకొనవలసినది యొకటే యవశిష్టము.

కొం-దళవాయి రఘునాథరావుగారును బుడుతకీచవళ
ియు నిదివఱకే గోవానగరమును ముట్టడించి యుందురని
మ్మెదను.]

కృ-[సాభిప్రాయముగా నప్పాజీ (తిమ్మరసు) ముఖమును
చెను.

తి-లేదు, కొన్ని దినములదనుక ఆపని నాఁపియుంచితిని
నఁగా, దాపుననున్న బెల్గాము సైన్యములు మనకు సాయము
యునట్టి స్థితియందు లేవు. ఈ కారణమునుబట్టియే యొడయరగం
గూర్చి విచారింపవలసివచ్చెను. ఇప్పటియుత్తరముచేత నాతఁ
ండుచోటు దెలియవచ్చెనుగదా! ఇంకనందులకై యేర్పాటు
చేయువలసినది కర్తవ్యము. దళవాయి రఘునాథరావును
ోవిడిఫిగరీడోయును ఫిరంగిబలములతో గోవానగరపుఁ గోట
ముట్టడివేయవలయును. బెల్గామునందలియిరువది వేలభటులు
రని వినికి. అందు నైదువేల భటులతో నొడయరగండఁడుపుర

రక్షణము చేసికొనుచు బెల్గామునకుఁ గొంతదూరమునందుండవ
యును; దవ్వుగా నున్న యడవులయందు బదివేలదళమునిలిపి, బి
పూరునుండి గోవానగరమునకు సాహాయ్యక సైన్యముగాఁ
లేక బెల్గామునే ముట్టడించుటకుఁగాని వచ్చునట్టి సాహాదళము
శక్యమగునంత నడ్డము వెట్టుచుండునట్లు నియమింపవలయున
తక్కిన బెల్గాము దళములోని యైదువేల భటులను దనభఁ
లము జేర్చి యొకదళము గావించుకొని, జయసింహుఁడు ము
గల్లు ప్రాంతారణ్యములయందే మెలఁగుచుండవలయును. ఆ
నికా ప్రాంతములయందలి దుర్గమనిర్గమ స్థలముల పరిచఁ
మెక్కువ రాచూరిలోని షహా సైన్యమునకుఁ బంపఁబడు సాః
య్యక సైన్యమును గూల్చుచు నడ్డువెట్టుచు నుండుట యీత
పని. ఆశూరనిధి యిట్టివాఁడని నాకుఁ జక్కఁగాఁ దెలియున
ఇస్మాయిల్ సైన్యసాగరమునకు బడబాగ్నివంటి శోషిల్లఁజేయ
యందు మిగుల సమర్థుఁడు. కామానాయకుఁడు లక్షసై
ముతో రాచూరికోటను ముట్టడింపవలయును. అతనికి కొ
మరెడ్డియు త్ర్యంబకరావును సంగరక్షకులు. కొంత సైన్యముఁ
కొండఱు యోధులనీరాష్ట్రరక్షణమునకునిలిపి బలసముగ్రులమ
మనము కృష్ణయొద్దన శిబిరమేర్పఱచికొని యుండవలయున

ఇటులే కొంతవఱకు నాముగ్వురు మేధావిధులు కాఁ
లోచనచేసి తామనుకొనినట్లే లేఖలవ్రాసి శూరనిధులకు జ
ఘూలికుల మూలమునఁ బంపిరి. అప్పుడే యొక లేఖ వ్రాసి స
సంతోషము జతపఱచి యద్దానిని, ఇప్పుడు కమ్మదెచ్చిన జ
ఘూలికుని మూలముననే కామానాయకునకుఁ బంపిరి. పి
నాముగ్వురచ్చటనుండి కదలిరి.

34-వ ప్రకరణము.

తలఁచునది యొకటి జరుగునది యొకటి.

విజయనగర రాష్ట్రరాజ్యమునందలి వనాది దుర్గములకు దుర్భ ంబులుగ నుండునట్లు కోటయందలి ధామ్ ధామ్మని ప్రస్థాన భేరీలు మ్రోఁగఁ దొడఁగెను. దండయాత్ర కనువైన యభిజిల్లగ్నము దరియుట యందలి శూరనికరమునకును దదన్యులకును బ్రస్ఫుటములగునట్లు శతఘ్నీనిచయము దిశలు బ్రద్దలగునట్లు ఫెళీలుఫెళీలుమని ప్రేలఁ దొడఁగినవి. విజయతూర్యముల యారావ మంతట నిండి వెల్లెసఁగెను

ఇంతకే సిద్ధపడియున్న శ్రీకృష్ణరాయ సార్వభౌముఁడు మిత పరివార యుతుఁడయి, పాదాచారిగా విఠలస్వామి యాలయమునకుఁబోయి యాతనికిఁ దన నిశ్చలభక్తిఁ జెల్లించి, ఆలయము వలగొని తన యశ్వము నిలుచున్న చోటికి వచ్చి నిలిచెను. ఆయుత్తమాశ్వము సార్వభౌము దర్శనమాత్రమున విజయసూచకముగా సకిలించి శరీరపు జలుపరింతతోఁ జెవులు నిక్కించి మోర పైకెత్తెను. ప్రభువా యశ్వమారోహించుటయే యడ్డి కుంగళ తూర్యములు వెల్లెసఁగినవి.

“విజయలక్ష్మీమనోనాయక, విద్యానగరపరిపాలక
జయీభవ! విజయీభవ!
చాతుర్వర్ణ్యసముద్ధరణ, జీర్ణరాజ్యసంస్థాపనచరణ
జయీభవ! విజయీభవ!
అతివిషమహార్యారూఢ, ప్రౌఢరేఖా రేవంత
జయీభవ! విజయీభవ!

ప్రచండ భండనస్తంభిత ఘోరారినికరా, వీరావతార
జయీభవ! విజయీభవ!
సమధిగతసకల రాజ్యాధిపత్యమహాప్రాభవా,
జయీభవ! విజయీభవ
చలమత్తుగండరగండ, మూరురాయరగండ, జగనొబ్బగండ
జయీభవ! విజయీభవ!
ప్రణతనరపతిమకుట మణిచుంబ్యమానచరణనఖకిరణా
జయీభవ! విజయీభవ!
వితరణగుణవినిర్జిత సురధేను కల్పద్రుమ, శ్రీకృష్ణదేవసార్వ
భౌమ జయీభవ! విజయీభవ!

అను వీరరసాంచితంబులగు బిరుదావళులఁ బఠించుచు వందిజనులు ముందేగుచుండిరి.

మూర్తీభవించిన శౌర్యరసమనఁదగి శ్రీకృష్ణదేవరాయఁ డశ్వారూఢుఁడై మెల్లమెల్లగఁ బోవుచుండెను. స్వర్ణకాంతులఁ వెదచల్లు కవచమాతని శరీరమున నొప్పెసఁగుచుండినది. రక్తవర్ణ పీతాంబరమును రక్తమాల్యానులేపనములను మణిమయోష్ణీషంబును గలిగి పొలుపొందుచుండెను. సార్వభౌముఁడు స్వాభావికముగనే సౌందర్యవంతుఁడు; తేజోనిధి. హా! యేమిచెప్పుట ఆసమయమునందాతని యంద మినుమడించెను. తేజమతిశయించెను. ఆహా! యామహనీయమూర్తి యిహలోకమున కవతరించిన సాక్షాద్రుద్రమూర్తియో యనఁ జూపఱ చూపులకు దుర్ధర్షుఁడుగఁ గన్పట్టెను.

ఐదువతనంబుగల పౌరయోషిద్బృందము, అచ్చటచ్చ నడుమఁ జొత్తెంచి హారతులొసఁగుచుండెను. మేడలపై నిలి

జయజయ ధ్వానములతోఁ బురజనులు పుష్పంబులు దమయెడ యనిపైఁ జల్లుచుండిరి.

ఇవ్విధమయిన ప్రాభవముతో సార్వభౌముఁడు దుర్గంబుల నన్నిఁటిని గడచి రాష్ట్రబాహ్యస్థలంబును జేరెను. అచ్చట, నేలయీనెనో యనునట్లు సైన్యములు నిండియుండినవి. అందలి వీరభటులును వారి పనివాండ్రును ఒకరా యిద్దరా! 60 లక్షల కుండిరి. విజయలక్ష్మికి జన్మస్థలమగు నా సైన్యార్ణవము శ్రీకృష్ణదేవుని సందర్శన మాత్రమున నానందకోలాహల ధ్వనులతోఁ జెల్లుగ ఘోషిల్లెను. ఆఘోష దుస్సహమైనదనుట యతిశయోక్తి గాదు.

వీరరసభరితమయిన, ఆప్రచండ సైన్యము ఉత్తరాభిముఖముగఁ గదలెను. ఏభయంకరారణ్యమున నా శిబిరము విడిసిన న్పటికిని అదియొక రాజధానిగాఁ జెన్నలరారుచుండెను. రాయలవారి ప్రశస్తము లయినవ్యవస్థలను వహించినదగుటచే దళములలోని సామాన్య భటునికిఁగాని యేకొఱఁతయుఁ దటస్థింప లేదు. సంచరణశీలమగు నగరమువలెనే యాస్కంధావారము వెలయుచుండెను. పురమునందువలెనే యా శిబిరమునందు నాటకశాలలు అంగడివీధులు లోనగునవి యొప్పుచుండెను.

శ్రీకృష్ణదేవరాయ లిట్లు భూలోక దేవేంద్రుఁడయి కతిపయ పయనములఁ గృష్ణవేణీ తటమును జేరెను. ఇదివఱకే యిస్మాయిల్ ఆదిల్ షహాగారిని గూర్చియు వారి బలసమగ్రతను గూర్చియుఁ బ్రశంసించియున్నాము. శ్రీకృష్ణదేవరాయుల ప్రయత్నము లతనికిఁ దెలియకుండునా? అతఁడును రాయలతో భండనముచేసి జయించి చిరకీర్తియు దక్షిణాపథమునం దఖండ

రాజ్యమును సంపాదింపవలయునను పట్టుదలతోఁ బ్రచండ సైన్యమును బట్టించుకొనివచ్చి కృష్ణయొక్క యావలి యొడ్డున విడిసెను. ఆయుభయ సైన్యము లట్లు కృష్ణానది యుభయతటంబుల విడిసినదినము క్రీస్తు శకసంవత్సరము 1520 మేనెల మొదటి తేదియగును. ఉభయ సైన్యములకు శౌర్యమునందేమి, స్థైర్యమునందేమి, యుత్సాహశక్తియందేమి యెంత మాత్రము లోపము గన్పట్టదు. ఆయుభయసైన్యములకు నడుమ నది యుండంబట్టి, దానిని దాఁటి ముందేగుటకుఁగాని పిఱిదికిఁ బోవుటకుఁగాని పురికొనక యాపరాక్రమనిధులగు సార్వభౌములు కొన్నిదినము లూరక యొండొరులఁ జూచుచు నుండవలసిన వారైరి.

ఇంకఁ గామానాయకాదుల వంకకు మరలుదము. ఇంతకు ముందు ప్రకరణమునఁ జెప్పినట్టి శ్రీరాయలవారి సంతకపుతోడి యాజ్ఞాపత్రము కామానాయకున కందెను. అందు విశదీకరించిన చొప్పున నాయుత్తమసేనాని వ్యవస్థలేర్పఱచి నప్పుడే యాతని దళములు సైతమచ్చోటికివచ్చి చేరిపోయెను. కొండమరెడ్డియువచ్చి కలిసికొనెను

శ్రీరాయల యానతి ననుసరించి యొడయరగండడు తన్మామ తన యెనిమిదివేల భటులతోఁ గూడిన దళమును వెంటఁబెట్టుకొని ముదగల్లు ప్రాంతములవదలి బెల్గామునకు దాఁటిసెను. కామానాయకుఁడు కొండమరెడ్డితోవచ్చి తన్నుఁ గలిసికొనిన లక్షవీరభటులతో నాప్రదేశమువదలి రాచూరి రాజధానికి దరలెను. జయసింహుఁడు తనభటులకును రాయలవారి వీ

భటులు గొందఱకును నాయకుఁడయి యాప్రాంతముల యందే మసలువాఁడాయెను. జయసింహుని కంగరక్షకుఁడుగా వెంకన్న దళవాయి యొప్పెను. రాచూరిదుర్గము బలిష్ఠమయినది. విజయనగర రాష్ట్రాధిపతులు తమ యధీనమునుండి యది తొలఁగిన కాలమాది చేసికొని, దానిని మరలఁ దమస్వాధీనమునకుఁ దెచ్చుకొనవలయునని ప్రబల ప్రయత్నములు చేయుచునేయుండిరి గావున, బిజాపూరుషహాలు, ఎక్కువ శ్రద్ధగలిగియే దానిని బరిరక్షించుచుండిరి. వారికి, రాచూరి దుర్గమునుగూర్చి వహించియుండిన శ్రద్ధ, తమ రాజధానియగు బిజపూరును గుఱించి యుండదనుట యదార్థమే. కాబట్టియే, ముక్కాఁకల నారి తేరిన మూలబలములు నిర్నిద్ర జాగరూకతవహించి యాదుర్గరాజమును బరిపోషించుచుండును. ఆకోటలో సర్వదా యందున్న వీరభటులకు రెండు సంవత్సరముల వఱకు లోపములేక సాగి వచ్చునంత రస్తుసామగ్రి సిద్ధముగనుండెడిది.

అందలి వీరభటులు, తమకోట ముట్టడింపఁబడినదని తెలియఁగానే దాని సుదృఢములయిన యయఃకవాటముల నన్నిఁటిని బిగించివైచిరి. అగడ్తకు నీరునింపి, దానిపైఁ గోటద్వారములయొద్దఁ బొలుపారుచుండిన యినుపవంతెనలఁ దొలఁగించివైచిరి. కోటకు నలువలంకులఁ బదిమైళ్లవఱకున్న భూమిని నిర్ధూళిచేసి వైచు పటిమగల పెద్దఫిరంగులను కోట బురుజుల పొడుగునను నిలిపిరి.

మహాశౌర్యనిధి రఘునాథరావు, దనకు క్రిస్తోవిడిఫిగరీడో యంగరక్షకుఁడుగాఁగా, నేఁబదివేల యాశ్వికులనుగల ఫిరంగి బలములతో గోవాకోటను జుట్టుముట్టెను. అదియు పహాభటుల

చేతఁ బరిరక్షింపఁబడుచున్నది. సముద్రపుగట్టునందా రాష్ట్రముండఁబట్టియు పోర్చుగీజుల సముద్రసేనలయొక్క యుద్వృత్తికి హేతువులుండఁబట్టియు నదిస్సైతము, రాచూరి కోటకు దుల్యముగా. లేకపోయినను సుదృఢములయిన సైన్యములతో బరిరక్షింపఁబడుచుండెను. ఆదుర్గమునందును రస్తుసామగ్రికి దక్కువ యుండలేదు. అందలి వీరభటులును గోట కొమ్మలపై నిల్చి తమ్ము మార్కొన్న విజయనగరపు సైన్యమును దాఁకిరి. వారి నాయకుఁడు, సుబేదారు జాఫరుఖాను. అతఁడు, ఇస్మయిల్ ఆదిల్‌షాగారి మెచ్చుకెక్కిన వీరాగ్రగణ్యుఁడు. శౌర్యమునసేమి, పరాక్రమ సంపదనేమి రఘునాథరావు దళపతికి దీసినవాఁడు గాఁడు. ఎంతయుండి యేమి? కోటలోఁ గొంచెము సైన్యముతోనే మెలఁగవలసినవాఁడు. పాపము! వారికి బాహ్యప్రపంచముతోడి తగులాటము లేకపోయెను. తమ సహాయ సంగతి దెల్పుటకును వీలుగలుగదయ్యెను. రఘునాథరావు దళములు, కోట గోడలు కంతలుపడునట్లు, ఎడవిడక ఫిరంగులను ప్రేల్పఁదొడఁగినవి. బురుజుల మీఁదనుండి యెంతగా ఫిరంగులను గాల్చినప్పటికిని యాభటుల యుద్ధతి యడఁగకపోయెను.

అయ్యో, పైపైనివచ్చి మోఁదుచున్న ఫిరంగుల గుండ్లకు జలింపక యెంతవఱకా కోటగోడలు నిలుచుండఁగలవు? ఫిరంగుల మందు మాత్రమునకు నైసర్గికములయిన పర్వతరాజములే [illegible]తము విరిగి కుప్పగూలెడినే! సుదృఢములయిన ప్రహారిగోలయం దచ్చటచ్చట పెద్దకంతలేర్పడినవి. ఖణిల్లు ఖణిల్లుమని మీఁదమీఁదఁ దెరపిలేక మోఁదుచుండిన గుండ్లకునినుపతలుపులు విరిగిపడినవి. ప్రతిభటులు లగ్గలుపట్టు[illegible] త్తము కో

కెఁగఁబ్రాకు నవసరము లేకపోయెను. ఆ క్రంతలమూలమునఁ
ోటలోనికి రాదారియేర్పడెను. శత్రువులు, అగడ్తనుదాటి
ోటలోఁ బ్రవేశించుటకు వలసియున్నంత వీలుగలిగెను.

ఒకదినము రేయి జాఫరుఖాను దుర్గమునమున్న తనసైన్య
ము నంతటిని వెంటఁబెట్టుకొని, పగవారేమఱియుండు తరు
ణముగాఁ దలఁచి వారిశిబిరముపైఁ బడెను. తెల్లగాలును
ముడుతికీచులును నా ప్రమాదమునకు లోఁబడు వారు? శత్రు
వులజాడ దెలియరాఁగానే ఖడ్గపాణులయి మార్కొనిరి. ఆహా!
ఆ ఘోరసంకుల యుద్ధమునందు రఘునాథరావు గాన్పించిన
యప్రతిమాన పౌరుషమును వర్ణింప నెవ్వనికిని శక్యము గాదు.
నయశ్వమెక్కి పగవారిమొనలోఁ దూఱి యెచ్చటఁజూచి
ను దానుగా మెలఁగఁజొచ్చెను, ఆశూరనిధి వేటునకిరువురు
మువ్వురుగాఁ గూలుచుండిరి. ఆయుద్ధము మూఁడుగంటలదనుక
కొనసాగిన దయినప్పటికిని మహావారి సైన్యమునఁ బదివే
రును రాయలసైన్యమున వేవురును రణాంగణమున వీరశయ్యన
అలంకరించిరి. అదియే తగినతరుణమని జాఫరుఖాను కొన్ని
ఆదేశములను జెప్పి యేవురు భటులను మహాయొద్దకుఁ బంపెను.
యేవురిలో శత్రువులకుఁ జిక్కకయొక్కఁడైనను మహాకుఁ
మువర్తమానమందింపలేఁడాయని యాతనితలంపు కాఁబోలును.
ారును మారువేసములతోఁ దత్క్షణమే యాచోటువదలిరి.
ాఫరుఖాను హతశేషులను బిలుచుకొని కోటలోఁదూఱి క్రంత
పొడుగునను దళములనిలిపి తనయిరువును జేరెను.

కామానాయకుఁడు, రాచూరి దుర్గము చుట్టును ముట్టడి
ని, తన కార్యమునకుఁ బ్రారంభించినవాఁడు గాఁడు.

తనయింటి కింగలముకవులుకొల్పు నట్లు తమ పూర్వీకులకు
జేరిన కోటను బడఁద్రోయుటయందు మనస్సురాక యూరకుఁ
డెననరాదు. ఎన్నివేల ఫిరంగులఁ గాల్చినప్పటికిని దానిప్రా
గోడయందొక ఱాయియైన నూడిపడదు. కోటకెగఁ బ్రాకుట
కును దగిన సౌకర్యములు కుదురలేదు. ఏవిధముగా నాలోచిం
నప్పటికిని దగినట్టి పట్టు మనస్సునకు స్ఫురింపక పోవుటచే
గామానాయకుఁడు దీర్ఘాలోచనకుఁ జిక్కి తనశిబిరమునందు
యొక పటకుటీరమునఁ గూర్చుండియుండెను. ఎంతయాలోచిం
నప్పటికి నుపాయముల్ల కపాయంబులును నపాయంబుల కుఁ
యంబులును నంతములేక కన్పట్టుచుండినవి గాని తీర్మానిం
దగిన యంశము దోఁచదయ్యెను. తుదకు, "మనము ముమ్మ
ముగా యుద్ధమునకుఁ బ్రారంభించినవారివలెనే పగవారిని రేఁ
దము. పిదప, వారి యుద్ధతికి భయపడినట్లు వెనుఁజూపి రెం
శాఖలుగా చీలి కొన్నిమైళ్లు పిఱుదికిఁ బోదము. కోటలోని వా
మనలను దరుముకొని రాఁగలరు. అప్పుడు, ఇరువైపుల మన
శముల వారు శాత్రవుల నడ్డగించి పరిమార్పవచ్చును. ఇంతల
మన మేమఱియున్న శాత్రవుల కోటలో సులభముగాఁ బ్రవేశిం
వచ్చును. ఈతరుణమున నుపాయమును దడవక శౌర్యమున
జొచ్చితిమేని యెన్నిలక్షల వీరభటుల నీ కోటకు బలియొసఁ
నప్పటికి నాఁగకపోవును" అని నిశ్చయించుకొను చుండఁగా—
జయసింహుఁడు, కామానాయకుఁ డున్నెడకు వచ్చిచేరెను.

కా—[illegible]తుఁడా! మంచితరుణమునకు వచ్చిచేరితివి
కార్యాంశమేమియుఁ బురివ్రాక తొట్రుపడుచున్న నాకు
యుత్కృష్ట కార్యాలోచన మెంతయు నుపకరింపఁ గలదని న

ను. అయినను, శత్రువులవలన నాపద కలిగి నీ విచటికి రావు దా !

జ.—నాకట్టి శ్రమయేమియుఁ గలుగదు. పహాసైన్యము న్ని వచ్చినను రూపుమాపఁదగిన ప్రయత్నముల నన్నిఁటిని జేసి నాయెను. నాపన్నిన యుపాయముల నన్నిఁటిని జాగ్రత్తతో ర్వహించుటకు నామెచ్చుకువచ్చిన దళవాయి వెంకన్నగలఁడు, వింకను యుద్ధము ప్రారంభింపని నడి వింటిని. అందులకుఁ రణ మూహించి, నాకుఁ దోఁచిన యుపాయము దెలుపుటకు డకు రావలయుననియుంటిని. అంతలో, భూలోకనందనవనము ండి, కొండారెడ్డిగారు, కొన్ని ముఖ్య విషయముల రచించి ుక లేఖ నంచెల మూలమున నాకందించిరి, దానియందు మన రువురకుఁ దప్ప నన్యులకుఁ దెలియఁదగని యంశములున్నవి.) దాని నాయకుని కొసఁగెను.

అందుఁ గొన్ని ముఖ్యాంశములు వ్రాయబడియుండుట డ ముదగల్లు కోటయొక్క పటము సైతముండెను. ఆకోట ందలి రహస్య ద్వారములును, నిగూఢములయిన ప్రదేశ ులును, ఆయా ప్రదేశములయందుంచఁ బడినవస్తు సముదా ములును విపులముగా వ్రాయఁబడి యుండినవి. ఇన్నిఁటి [illegible] ముదగల్లు కోటకును రాచూరి కోటకును [illegible]నేల సొరంగము సైతము సూచింపఁబడియుండెను. గాన మార్గముండుట పహావారికిఁగూడ తెలియదు.

జ.—మిత్రుఁడా ! ఈ పత్రములను జూచిన పిదప ొక యూహ దోఁచెను. పరాకు మాని [illegible]ము. నేను నీ ద్ధభటులలోఁగొందఱను వెంటఁబెట్టుకొనిపోయియాకోటను

సాధించెదను. పిదప, మన మనాయాసముగా నందుండి రాచూరికోటలోఁ బ్రవేశింపవచ్చును. కోటనుసాధించుట కిదియే ప్రశస్తమార్గమని గోచరించుచున్నది.

కా.—ఔను, నీవు చెప్పునదియుఁ గార్యానుకూలమున గుణమైనదే!

వీరిట్లు కార్యాలోచనకుఁ జిక్కియున్న తఱుణమున నొక యువతీమణి పెక్కు పారాలను గడచి యా శూరనిధులిరువురున్న పటకుటీరము నొద్దకు వచ్చి నిలిచెను. అంతట నది యచ్చటఁ బారాయిచ్చువానిని జూచి—

“అయ్యా ! నాయకుఁడుగారు విడిసియున్న గుడారమిదియే కదా”

“ఔను.”

“వారితో ముఖ్యములయిన కొన్నిసంగతులను గూర్చి మాటలాడవలయును. అనుగ్రహించి, వారిదర్శనార్థము వె పల మేము వేచియున్నామని మనవిచేసెదరా ?”

ముచ్చట గొలుపునట్టి యాయువతి మృదుమధుర భా ణములకు మాఱుపలుకనోడి యా పారావాఁడు, తత్క్షణా గుడారములోనికిఁ బ్రవేశించి. “దేవరా ! యొకయువతీమ తమదర్శనార్థము కాచుకొనియున్నది. ఏవొ, ముఖ్యములయి కొన్నిసంగతులు తమతో మనవిచేయఁదలఁచి వచ్చినదఁట; ఆ పాలించెదరా ?

కామనాయకుఁడు భటునివంకకుఁ జూపుఁద్రిప్పి—ఓ ఆయువతిని కొండమరెడ్డియున్న చోటికిఁ బిలుచుకొనిపోయి ప లుము; దానికోర్కి నాతఁడు నిర్వహింపఁ గలఁడు.

"లేదు : దేవరా ! ఆ సంగతులు దమకొకరికి మాత్రమే దెలియఁదగినవఁట''

''అట్లులైనఁ బిలుచుకొనిరమ్ము.''

పారావాఁడా యువతీమణిని గుడారములోనికిఁ బిలుచు ... వదలెను. అది సార్వభౌముల రాణివాసమువారు ధరింపఁగల యమూల్యమైన కాశ్మీరపు సాలువుచే నొడలును మోమును గప్పికొని యుండినది. అది యా చోటుచేరఁగానే మోమునుండి ముసుఁగు నించుక దొలఁగించెను. ఆహా! ఏమని ర్ణించుట ! ఆ యన్నులమిన్న మోము దర్శించుమాత్రాన ట్టి కవియు చంద్రమండలమే భూమికవతరించెనని ప్రౌఢ ుగాఁ బలుకకమానఁడు. ఆసౌందర్యనిధి ముహామ్మదీయ లిరఁబోణి, ఆతరుణి యసమానసౌందర్యరేఖయు నాపాదమస్తము దొడిగియున్న స్వర్ణాభరణములును దాని మాన సీయో తకులాభిజాత్యమును వేనోళ్లనుగ్గడించుచుండెను. పోతుటీఁగ నను జొఱ శక్యముగాని యంతఃపురముల వసింపఁదగినమంజు ాణి, ఒంటరిపాటున విరోధులున్నస్కంధావారమునఁ బ్రవేశించి ినినాయకుఁడున్నచోటు నారయుచు నచటికివచ్చి చేరుటయే ది పూనిన ఘనకార్యమునకు సాక్ష్యమగుచుండెను.

యు—అన్నా ! ఒకటిరెండు ఘనకార్యముల నిర్వ ంపవలసి యింతదూరము రావలసియుండెను. అట్టి నారాకను త్తవఱచి నానడవడికకు నీవు సందేహింతువో ?

గా—''సోదరీ ! మేమట్టిలఘుబుద్ధులముగాము. కూర్చుం ము; నీకు మావలనఁ గావలసినకార్యమేది ? అది మాకుఁ

జేయఁదగినదైన వంచనలేక చేసెదము భయపడక చెప్పుము అని యొక యాసనమొసఁగి కూర్చుండఁబెట్టుకొనెను.

యు—నాకుఁ బతిభిక్షయొసఁగవలయును, నాతండ్రిగ ప్రాణముల కలుగరాదు. అన్నా! ఏమి చెప్పుదును ? తం యెడల నభిమానముంచిన, భర్త, అక్కటా! నాప్రాణ ప్రాణములను దొలఁగెడును. పతినిరక్షింప సమకట్టినచో డ్రి మర్మముల వీటిపుచ్చి యాతని మరణమునకుఁ గారణ వహించెదను. సోదరుఁడా ! ప్రకృతము నేనిట్టి సంధిగ్ధావస్థఁ జిక్కి తొట్రిలుచున్నాను.

కా—అమ్మా ! వారెవ్వరు ? ఎచ్చటనున్నారు ? వారి ల యట్టి యవస్థ సంభవించెను. నీకొఱకు మాకుశక్యమయినం దనుక పాటుపడెదము చింతిల్లకుము ; చెప్పుము.

యు—అయ్యో, మీరు కాలయాపనముచేసిన కార్య చెడును. మీరు, వాగ్దత్తపూర్వకముగా నాప్రార్థనల నం రింతురేని, నాచరిత్రము సంక్షేపముగా విన్నవించెదను.

జ—ఔను, యువతీమణీ! సంగతిని దెలిసికొనక యె వాగ్దత్తము చేయుట ?

యు—అన్నా ! నేనీరాయచూరు సుబేదారువారి పు కను, వారీసుబాకుఁ బరిపాలకులయి మూఁడు సంవత్సరము చున్నవి. అంతకు మున్ను వారియన్న యీ రాష్ట్రపు సుబేదా ఆతఁడు బ్రదికియుండు నప్పుడే తన పుత్రునకు నన్నీఁ దీసికొ నట్లు చెప్పుచుండెను, అంతకు మున్నే మాయిందొరుల దయములయందుఁ బ్రణయ మధికమయి పరస్పరము ప యుంటిమి. నాపెద్దతండ్రికాలగతి నొందఁగానే యాతని కొ

ంబాటు రావలసినవాఁడు. అటులుండఁగాఁ బేరాసఁగొన్న నాజ
నకుఁడు, సుబానుదా నపహరింపఁ దలఁచెను. అన్నకొడుకు బ్రదికి
యుండునంతవఱకుఁ దనకోర్కె కొనసాఁగఁజాలదుగావున, ఆయు
నిసంహరించివైచుట కెన్నోపన్నాగములు పన్నెను. నేనా
యువుని నప్పుడు రక్షింపక వదలియుంటినాయీవేళ కాతఁడు పడిన
చోటఁ బచ్చిక మొలిచియుండును. నేనాతని మిక్కిలి రహస్య
మైన యొకచోట దాఁచియుంచి విశేషప్రయత్నమునఁ బోషిం
చుంటిని, నేను, సోదరుఁడా! లజ్జించి నప్పటికిని జెప్పకతీఱదు.
మాయిరువురకును గాంధర్వ (నిక్కా) విధిని బరిణయము జరిగిపో
యెను. మీరు ముట్టడిచేయకుందురేని నా పెనిమిటి యునికిమను
నా జనకునకుఁ దెలియరాకయే, కొన్ని సంవత్సరములు లాతఁ
కమున నుండుటకుఁ గారణమేర్పడియుండును. నా జనకుఁడు,
ట్టడివేసినపిదప, రహస్యప్రదేశములను ద్వారములను బరీక్షిం
మ వచ్చుచో, నా పెనిమిటి మెలఁగుచున్న స్థలమును గనుఁ
నెను. అతని నిరుగు చెవిని బడకతత్క్షణమే ఖైదుచేసి యుం
ను. అక్కటా, సోదరుఁడ! రేపురాత్రితో నాతనికీ 'దుని
తగులము దొలఁగిపోవుచున్నది" అని, మోమువాంచి
పికవాణి వెక్కి వెక్కి యేడ్చెను.

జయసింహుఁడును గామానాయకుఁడును సాభిప్రాయ
గా నొక్కరి మొకరు చూచువారైరి. అంతట జయ
సింహుఁడు—

"ఔను, అతివా! ఇట్టి సందర్భమునందు మమ్మేమిచేయు
దవు? మేమీగడియ మొదలు హోరాహోరి పోరాడినప్పటి
కోటలోఁ బ్రవేశింపఁ గలుగుటకుఁ గనీసమాఱు నెలలయినను

బట్టును. నీమాటలవలననే నీ పెనిమిటి ప్రాణములు రేపటికే
తీయఁబడునని తెలియవచ్చెడిని. మేమీ యఱువది గడియల
యవకాశములో నెట్లు కోటలోఁ బ్రవేశించుట? ఎట్లు నీ పెని
మిటిని రక్షించుట, అది యసాధ్యము. మేము కోటలోఁ బ్రవే
శించిన పిదప, నీభర్త బ్రదికియుండెనేని యాతని జీవితమునకు
మేముత్తరవాదులము కావచ్చును.

"అయ్యో, అన్నలార! నేననృతములాడుదాననుగాను
నా తండ్రి పట్టినపట్టు సాధించువాఁడు. రేపటికిఁ దప్పక నా భ
ర్తను సంహరించి వేయఁగలఁడు. కావుననే, యాతని రక్షణార్థము
నాజనకునకుఁ బ్రాణప్రదమయిన రహస్యమును వెలిపుచ్చు
టకు సాహసించితిని. సోదరుఁడా! పెనిమిటి నొకని రక్షించ
నిమిత్తము మిగుల సాహసమునకే లోఁబడితిని. ఆ హేతువున
బట్టియే మా తండ్రిగారి ప్రాణముల కలుగరాదని మిమ్ము వేఁ
కొనెదను.

కా—అతివా! అటులయిన సరిఁ మమ్మేమి చేయుమ
నెదవు?

యు—మీరీరేయియే కోటలోఁ బ్రవేశించుటకనువై
రహస్య మార్గము గలదు. దానిగుండా మీరు, అనాయాసమ
గాఁ గోటలోఁ జేరవచ్చును. అంతట మీకుఁ గోట స్వాధీ
నమయినట్లే చెప్పవలయును. కాఁబట్టి, మీ రప్పుడు మా తం
గారిని మన్నింపఁ గోరెదను.

జ—యువతీ! ఈయొక్క యంశమును గూర్చి మాత్రమ
మేము దృఢముగాఁ జెప్పలేము. సమయ మెటులుండునో

మాకు శక్యమైనంత యాతని రక్షించుటకే ప్రయత్నింతుము దైవిక విషయమెట్లుండునో చెప్పశక్యముగాదు.

అనంతర మామువ్వురును కర్తవ్యమును గూర్చి కొంత వఱకు ముచ్చటించుచుండిరి. పిదప, జయసింహుఁడును కామా నాయకుఁడును లేచి, ఆయువతినిజూచి, 'అతివా! మేము నీ సహాయ మపేక్షించు నంతవఱకు నీవిచ్చటనే యుండుము' అని, వేఱొక గుడారమును జేరువారైరి.

అంతట నెంతమాత్రము కాలయాపనము సేయక దమ ...శములలోని నాయకుల నందఱనురావించి, తాము తీర్మానించు ...సిన యంశమును విపులముగాఁ దెలిపి పంపివేసిరి. సేనాని ...మానాయకుని యానతి చొప్పున నడుచుకొనుటకు వారు ...రు నంసిద్ధులయిరి. ఇంతలోఁ బొద్దుగ్రుంకి చీఁకటులు నలు ...సలఁ గ్రమ్మువేస్తాను. ఆకసము నిర్మలతమమయి తేజరిల్లఁగా ...తత్రకోటి ప్రకాశవంతములయి పరిఢవిలుచుండెను. కామా ...యకుని శిబిరము సద్దణఁగియుండెను. భటులయొక్క భోజ ...బనులులోనగునవి దీఱవచ్చెను. కామానాయకుఁడు, జయ ...హుఁడు, కొండమరెడ్డి త్ర్యంబకరావు అను నలువురొక ...డారమును జేరి దమ యాహారకృత్యముల నెఱవేర్చికొనిరి. వారి ...రమాశ్రయించిన యువతీమణి సైతము యథోచిత ముపచ ...పఁబడినది.

కామానాయకాది శూరులు నలువురు, మెల్లఁగా నప్పుడు యువతియున్న గుడారము నొద్దకుఁబోయి చేరిరి. అప్పుడు, ...రమి పదునొకండు గంటలుండును. అంత నాయేవ్వ రా ...దేశమునుండి కదలి, యచటికి దక్షిణముగా నఱమైలుదూర

మునమున్న యొకగుట్ట దాపునకుఁ బోయిరి. ఏవ్వరునందున్న యొక పెద్దగుహాలోఁ బ్రవేశించిరి. ఆచిమ్మచీఁకటి నానలువురు వీరులా యింతివెంబడి నేఁగునప్పుడు విచ్చుకత్తులతో, మిగుల జాగరూకులయిపోయిరి. గుహను జేరఁగానే చేదివ్వటీ వెలిగింపఁ బడెను. ఆయువతి, అందుండి కోటకుఁబోవు మార్గమునుజూపి కోటలోఁ దన పెనిమిటియున్న స్థలమును దక్కిన స్థలములను విశదీకరించినది.

తదనంతరము జయసింహుఁడును ద్ర్యంబకరావును అచ్చ ...టనే నిలువఁగా యువతియుఁ గామానాయక కొండమరెడ్డ ...లును ఆచోటువదలి శిబిరమును జేరిరి.

జయసింహుఁడు, చాతుర్యఖని; మహాధిషణానిధి; సాహ ...సమునకుఁ బుట్టినిల్లు. ఆతఁడు, మెలఁకువతో నచటనున్న రహస్య కవాటములను దెరచి లోపలఁ బ్రవేశించెను. ఆత ...వెన్నంటి వరుసలు వరుసలుగాఁ జీమలబారునలె సేనల వా... యుధపాణులయి నడచిరి. ఒకగంట యవకాశములోనే 20,0(... వీరభటులు రాచూరి దుర్గాంతర్భాగమును బ్రవేశింపఁగలిగి ఆభటులకందఱకు వెనుక త్ర్యంబకరావుపోయి జయసింహ... గలిసికొనఁ గలిగెను.

ఆవేళ కొకగంటయుండును. ఎచ్చటఁజూచినను, కో... యందు నిశ్శబ్దమే వ్యాపించియుండెను. ఆనడికిరేయి నంద... పగవారు కోటలోఁ బ్రవేశించుటను గస్తురుదిగువారిలో నొకఁ... ననుఁ గనుఁగొనలేకపోయెను. వెంటనే శూరనిధులగు త్ర్యం... రావుజయసింహులొకటిరెండుమాటలు మాటలాడి కార్యః... నిశ్చయించుకొనిరి. త్ర్యంబకరావు జాగుసేయక పదివేలదండు

వెంటనిడుకొని యొక రహస్యద్వారమును బ్రవేశించెను. ఆ మార్గము ముదగల్లు కోటలోపలికిఁ దీసికొనిపోయి వదలునది యని మేము పాఠకుల మండలింప వలసిన యావశ్యకము లేదు.

తత్క్షణమే జయసింహామన్నదొర, మహామ్మదీయ యువతి యొక్క ప్రియుఁడున్న చెఱసాలకుఁ గొందఱు భటులను బంపెను. దాదాపుగా నైదువేల భటులను, ఆయుధశాలను ముట్టడింపఁబంచెను. నూర్గురు భటులదనుకఁ గోటకీశాన్య ముఖముగా నర్ధక్రోశము సాగిరి. జయసింహుఁడు, తక్కినపదివేలదళము కోటలోని భవనములయొద్ద నచ్చటచట నిలువఁబెట్టి, తనవచ్చిన పని నారంభించుటకుఁ దగినకాలము నిరీక్షించుచుండెను.

ఈశాన్యదిక్కున కేఁగిన వీరభటులు, చూటిగా నొక మైలుపోయి, అచ్చటనున్న పెద్దమద్దిమ్రాఁకునకు నెడమవైపుగాఁ గొన్నియడుగులదూరమునడిచిరి. అచ్చట నర్ధతాళవృక్షమునిలువునకొక పెద్దబండ పొలుపారుచుండెను. దానిదాపుననే రహస్యమి పరకమైలునకు గోయితవ్వి, గచ్చుతోనొక పాతఱ గట్టియుండిరి. దానినిండుగ ఫిరంగిమందు పీపాయలుపదులముచేయఁ డియుండినవి. భటులా పీపాయలలోఁ గొన్నిటి పై మూఁతలఁ ల్లగించి, ఒకటిరెండు పీపాయలలోని మందునుదీసి యా ప్రదేశముకందంతటను జల్లియుఁ దాముచ్చిన త్రోవపొడుగునఁ జల్లుచు నర్ధమార్గమువచ్చి యచ్చట నగ్గిచూపిరి. అది మండుచుఁ బోయి పోయిమందుపాతఱను జేరునంతలో నా భటులు పాతిమనాయకుని జేరఁగలిగిరి.

ఆహా, ఏమిశబ్దము! ఏమిధ్వానము! అయ్యో, కోటిపిడుగులొకటి చేరి ధ్వనించినప్పటికి నా శబ్దమున [illegible] ద్యము గాదే!

పాలికలనులయందు భీకరశతఘ్నుల ఘోరార్భటుల కలవాటుపడిన ధీరవరులయొక్క గుండియలవిసి నీరయ్యెననుచో. ఆకోటయందలి గర్భిణులయొక్కయు పడుచువాండ్రయొక్కయుఁ దతరులయొక్కయుఁ స్థితులెటులుండునోయూహింపుఁడు. ఆ ప్రేలుటకు రాచూరిదుర్గము పదునైదునిముసములదనుక గడగడవణకుచుండెను. ఆ యదరునకుఁ బెక్కుమైళ్లవఱకు భూమికంపించినయు నసత్యముకాదు. అక్కటా! చెప్పట కలవికాని కలఁకలము నుక్షోభయు నా కోటయందంతటను నిండెను. ఆపెనువ్వాడి కందలి వీరభటులు, ఏమిచేయుటకును దోఁచక, శయప్రదేశములనుండి వెలికి నిర్గమించి స్తంభీభూతులుగా నుండిరి. వారిహృదయమునఁ బేర్కొనుట కలవిగానిప్రభ్రామికము నిండికొని మెసఁగుచుండఁగా, హా! నేత్రలుండియుఁ జూపులుగలిగియు గ్రుడ్డివారినే యనుకరించిరి.

ఆ కోటలోని భటులట్లు గొప్పకలవరమునకుఁ జిక్కియున్న తరుణముననే యనుపమానమగు సాహసముతో విజయనగరపు వీరభటులు, చెఱసాలలోఁదూఱి యందు, సిర్వేదన్నిజిక్కి సొంపఱియున్న కారాబద్ధుని బట్టుకొని కామానాయకునొద్దకుఁగొంపోయిరి.

కోటలో మహాక్షోభనించునట్టి పెనుసవ్వడిలేచిన క్షణముననే, ముట్టడివేసి యున్న కామానాయకుని దళములు, తలుపులోనగు ప్రదేశములను గుఱిపెట్టి భీషణముగా ఫిరంగికాల్పఁజొచ్చెను.

పాఠకులారా! ఇన్నిసంభవములు పదునైదు నిముసములో జరిగిన వనుచో, ఆశూరనిధులసాహస చమత్కా

ను, రణకోవిదతను ప్రత్యేకముగ వర్ణింపవలసిన యావశ్య
ము లేదు. కోటలోని వీరభట వర్గము బాంధులను ప్రజ్ఞ
ావరించుటకు నరగంట యవకాశము కావలసి యుండెను.
రుజులమీఁద నిలిపియున్న ఫిరంగులను జేరి భటులు దెస తెలి
క గాల్పఁజొచ్చిరి. కోటలోఁ బగవారి బలములు ప్రవేశిం
టు వారికింకను దెలియదయ్యెను. దెలిసికొనుట కవకాశము
తము లేదుగదా! జయసింహుని సైన్యము చేతికి చిక్కిన
ధిభటులను నుఱుమఁజొచ్చెను. ఆకలవరములో మహమ్మ
దు భటులు దమవారిని దామేనఱికికొను స్థితియలవడెను.
దలి భవనరాజములన్నియు విజయనగరపు వీరభటులవలన
శురామప్రీతి గావింపఁబడెను. ఆహా! అగ్నిదేవునకు విజ
ని సాహాయ్యమున ఖాండవము దవిగొన్నపిదప, జయసిం
ని సాయమున రాచూరిదుర్గమును జవిగొనెననుట మిథ్య
గాదు. కృశానుఁడుద్రేకించిపటపటార్భటులతో నుద్రేకించి
దిళులను, వర్తకశాలలను, ఆయుధాగారములను, రాజ
కార్యాలయములను ఆహుతిఁ గొనఁదొడఁగెను.

మహమ్మదీయవీరుల కావేళకు దిమ్మతిరిగెను. ధీఁ ధీఁ
నినాదములతో తెలఁగాలను ఖడ్గాఖడ్గిమార్కొనఁ దలిగిరి.
చధారియగు జయసింహుఁడు దారుణఖడ్గమును ధరించినప్ప
ి కట్లుకట్టఁబంచెను. ఈశ్వరానుకూలమున నాసుదృఢమ
దుర్గరాజము కామానాయకునకు లోఁబడిపోయెను. కోట
దంతటను శ్రీకృష్ణదేవ సార్వభౌముని ధ్వజపటము లెగురఁ
బ్చనవి. ప్రమాదమెంతమాత్రము లేక కామానాయకుఁడా
లోపలను వెలుపలను సైన్యములనుంచి, తగినవ్యవస్థలను

గలిగించి, తనవిజయమునకుఁ గారణభూతుఁడైన జయసింహుని
సౌహార్దరసము పొంగి పొరలునట్లుగాఁగిలించుకొనెను. ఆ
యపూర్వమిత్రు లిరువురు. ఆప్రదేశము వదలి యిష్టాలాపము
లాడికొనుచు మందగమనములతో కోటకు వెలుపలనున్న శిబిర
మునకుఁ బోయిరి.

త్ర్యంబకరావు, రాచూరికోటలోని సొరంగము దారిని
ముదగల్లుకోటకు పదివేలదళముతో నేఁగెనని చెప్పియుంటిమి
గదా! ఆ వీరుఁడు కోటను జేరుటకు మున్నే 25,000 వేల
యాశ్విక సైన్యమునకు నాయకునిగాఁ గొండమరెడ్డిని జేసి
కామానాయకుఁడు పంపియుండెను. అతఁడు హుటాహుటిని
బోయి ముదగల్లు కోటను ముట్టడించి, కోటప్రహారులు కంతలు
పడునట్లుఫిరంగుల గాల్పఁజొచ్చెను.

ముదగల్లుదళములును కోటకొమ్మల నిలుచుండి మిగుల
సాహసవంతులయి పగవారిపై గుండ్లను వర్షింపఁ దొడఁగిరి.
భటులు వారు యుద్ధమున కుపక్రమించి యొక గంటయైనదో
లేదో, చిత్రము! పుట్టనుండి చెదలు నిర్గమించువడువున త్ర్యం
బకరావు దళములు, అందలి రహస్య ద్వారమునుండి బయలు
వెడలిరి. ఆ ద్వారముండుట యా కోటలోని వారికిఁ దెలియక
పోవుటయు, వారు తమ్ము ముట్టడించిన వారిమీఁదనే లక్ష్య
ముంచుటయుఁ దటస్థించినందున, త్ర్యంబకరావు దళముల నడ్డ
గించు వారెవరు లేరైరి. ఈ యుద్ధము, సూర్యోదయమగున
ప్పుడే యారంభించిన దగుటచే, అందలి వారు, రాచూరికోట
లోని వీరభటులు పడిన ప్రభామికమునకుఁ బాత్రులు కారైరి.
అయిననేమి? పైపైనివచ్చి మూఁగుచున్న భటులప్రోలనచటి

ొద్దిపాటి భటులశౌర్యామెటులు దలయెత్త గలుగును? ఆకోట
సైతము నాలుగుగంటల యుద్ధమునకే లోఁబడి పోయెను
త్ర్యంబకరావు కొండమరెడ్డులు జయశీలులయి, తుందలి భ
ను జెఱయుంచి కోటను దమయధీనమునకుఁ దెచ్చుకొనఁగ
రి. శ్రీకృష్ణదేవసార్వభౌముని విజయపతాకయే కోటపై నె
ఁజొచ్చెను. ఇట్టు లొక్కదినపుఁ బోరాటముననే ముదగల్లు
రాచూరు దుర్గములు రెండును శ్రీకృష్ణదేవరాయలకు లోఁబడినవి
యాయెను.

కృష్ణానది యుత్తరపుటొడ్డున మసలుచుండిన యిస్మాయిల్
ఆదిమహా వారికిఁ గంఠగత ప్రాణులగు వీరభటులు, గోవా
రాచూరు, ముదగల్లు కోటల దుస్థితులను గూర్చివిన్నవించిరి.

ఇట్టి వ్యత్యస్తస్థితి తటస్థించునని మహా స్వప్నమునందైనను
దలఁచియుండలేదు. తనకుఁ బ్రియతమములయిన కోటలుమూఁ
డునంత త్వరలో శత్రువుల పాలయ్యెననుట యుల్కాపాతము
సు కరించి కొంతవఱ కాతని నిశ్చేష్టితుని జేసివైచెననుట వింత
గాదు. తత్క్షణమే తనబలములలో లక్షసైన్యమును ముదగల్లు
మీఁదికిని రెండు లక్షలదళములు రాచూరిమీఁదికిని, లక్షయా
ృక సైన్యము గోవా మీఁదికిని బంపెను.

మహమ్మదీయ సైన్యములు మూఁడులక్షలు, శతఘ్నులు
నగు తీక్ష్ణతమ పరికరంబులను గొని మహోద్ధతులయి ముద
ల్లు రాచూరు దుర్గములకభి ముఖులయి నడచినవి. ఆకాలమున
మహమ్మదీయ భటులన్న జయశీలురని ప్రసిద్ధి. వారు, రణ
ంగమున వెన్నుఁజూపక పోరి మడియుట కయినను సమ్మతిం
తురుగాని, తెలుఁగులచే నోడిపోయినను నపఖ్యాతికి మాత్రము లొం

సారస్వత నికేతనము
వేటపాలెం
పుస్తకము పేరు ____________________
గ్రంథకర్త ____________________
పుస్తకము సంఖ్య............ వర్గ సంఖ్య............

END OF
TITLE